నమ్ర నివేదన

ప్రస్తుత గ్రంథం **'దూరియాస్ కహాస్ హైం?'** మీ అందరి స్నేహపూర్వక మరియు సౌమ్య పాఠకుల ముందుంది. అనాదికాలం నుంచే మనిషి హృదయంలో ఆ పరమ తత్త్వం లేదా పరమాత్మ పట్ల సహజమైన జిజ్ఞాస నిరంతరం ప్రవహిస్తూ వచ్చింది. కాలప్రవాహంతో పాటు ఈ పరమ జిజ్ఞాస కూడా అఖండంగా కొనసాగుతూనే ఉంది — సతతం, నిరంతరం.

బహుదేవవాదం నుంచి ఏకేశ్వరవాదం, అక్కడి నుంచి ఏకత్వవాదం వరకూ సాగిన ఈ యాత్రలో అనేక ఋషులు, మునులు, మహనీయులు తమ- తమ వంతు పాత్ర పోషించి ఈ మార్గాన్ని విశాలం చేశారు. సంత్‌మత ప్రభావం ఈ కఠినమైన మరియు దుర్గమమైన మార్గాన్ని సులభంగా, సౌమ్యంగా మార్చడమే కాకుండా, సుగమంగా, ప్రేమమయంగా కూడా చేసింది.

ఏ పరమ తత్త్వాన్ని పొందేందుకు అడవుల్లో సంచరించాలి, సంవత్సరాల తరబడి కఠిన తపస్సులు చేయాలి అన్న భావన ఉన్న చోట, సంత్‌మతం **'ఢాఈ ఆఖర్ ప్రేమ్'** అనే అద్భుత మార్గాన్ని ప్రతిపాదించింది.
"దాన్ని పొందేందుకు గృహస్థ్యాన్ని వదిలి అడవుల్లో తిరగాల్సిన అవసరం లేదు; ఇంట్లో ఉంటూనే కూడా అది లభించగలదు" — (గురు మహారాజ్).

ఆ పరమ తత్త్వాన్ని పొందేందుకు మార్గాలు ఎన్నైనా కావచ్చు, పద్ధతులు భిన్నంగా ఉండవచ్చు; కానీ అన్ని మహాత్ములు ఏకస్వరంతో అంగీకరించిన సత్యం ఒక్కటే — పరమాత్మ ఎక్కడో దూరంలో లేడు, అతడు మనకు అత్యంత సమీపంలోనే ఉన్నాడు. సర్వత్రా ఆ పరమ తత్త్వం వ్యాప్తి చెందివుంది.

"నదియా ఏక్ ఘాట్ బహుతేరా, కహే కబీర్ వచస్ కా ఫేరా॥"

పరమ భాగవత పండిత్ జీ మహారాజ్ ఆ పరమాత్మ నివాసాన్ని ఇలా వర్ణించారు —
"ఈశ్వరుని వెతకడానికి ఎక్కడికి వెళ్తావు? అతడు నీ మనస్సు తరంగాల్లోనే దాగి కూర్చున్నాడు. మనస్సు తరంగాలు శాంతించగానే, ఈశ్వరుడు ఎదురుగా ప్రత్యక్షమవుతాడు కదా?"

అటువంటి మహాత్ముల ప్రేరణతో, వారి కృపతో, జీవితపు ఈ ఉత్తరార్ధంలో కొన్ని మాటలు రాయడానికి ప్రయత్నించాను. ఎంతవరకు విజయవంతమయ్యానో అన్నది సజ్జన పాఠకులే నిర్ణయించాలి.
ఇప్పుడు నా వంతు — శ్రద్ధా సుమనస్సులతో మీ ముందర వినమ్రంగా శిరస్సు వంచి, మీ పాదాల వద్ద సమర్పించుకుంటున్నాను.

— ప్రభుదయాల్

1. సృష్టి యొక్క అభ్యుదయం ..... - 3 -

2. జీవితము యొక్క లక్ష్యము ..... - 16 -

3. యథా బ్రహ్మాండే తథా పిండే ..... - 28 -

4. ఓం పూర్ణమద: పూర్ణమిదం ..... - 38 -

5.దూరాలు ఎక్కడ ఉన్నాయి ..... - 49 -

6.మాయ అనేది ఏమిటి? ..... - 60 -

7. మనస్సు యొక్క రూపం ..... - 72 -

8. ఋతే జ్ఞానాన్న ముక్తిః ..... - 83 -

9.తత్త్వ జ్ఞానం అంటే ఏమిటి? ..... - 95 -

10.స్వధర్మం అంటే ఏమిటి? ..... - 109 -

11.సత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం ..... - 121 -

12. భగవంతుడిని పొందే మార్గం ..... - 130 -

13.సంత్ మతం యొక్క ప్రాదుర్భావము ..... - 140 -

14.గురువే ఈశ్వరుడు ..... - 150 -

15. ప్రేమ యొక్క మూలము సద్గురు ..... - 160 -

16. రెండున్నర అక్షరాల ప్రేమ ..... - 171 -

17. గురు - శిష్యుల సంబంధము ..... - 183 -

18.శరణాగతి ఒకటే ఉపాయము ..... - 193 -

19. అహంకారం నుండి రక్షింపబడాలి ..... - 203 -

20. వ్యవహారము మరియు అధ్యాత్మము ..... - 213 -

21. ప్రసన్నతే జీవితము ..... - 222 -

22.వినమ్రతే అధ్యాత్మము ..... - 231 -

1. సృష్టి యొక్క అభ్యుదయం

ఈ విశ్వం ఆ పరమాత్ముడిచే సృష్టించబడింది. దాని వలనే ప్రతి క్షణం సృష్టించబడుతోంది, పోషింపబడుతోంది మరియు సంహారం చె య్యబడుతోంది. విష్ణు పురాణంలో ప్రళయకాల వర్ణన చాలా బాగా వర్ణించ బడినది.

నాహో న రాత్రిర్న నభో న భూమిర్నాసీత్తమో జ్యోతిరభూచ్చ నాన్యత్.

విష్ణు పురాణం1/2/23

తాత్పర్యం --ఆ సమయములో ప్రళయకాలంలో పగలు, రాత్రి, ఆకాశం, పృథ్వి, చీకటి, వెలుతురు అనేవి ఏవీ లేనే లేవు. ఆ పరమేశ్వరుడు తప్ప మరేమీ లేదు. ఈ ప్రపంచం మొత్తం భగవంతుని ద్వారానే ఉద్భవించబడుతుంది. ప్రపంచాన్ని నియంత్రించే ఆ పరమాత్ముడే విత్తన రూపము నుండి ప్రపంచ రూపమైన వృక్షము లోకి మారి సర్వత్రా వ్యాపిస్తారు. ఈ క్రమంలోనే ప్రకృతి భగవంతునితో కలిసిపోవడం (లీనమవడం) ప్రారంభమవుతుంది. భూమి నీరులో , నీరు అగ్నిలో, అగ్ని గాలిలో, గాలి ఆకాశంలో, ఆకాశం అహంకారంలో, అహంకారము మహత్తత్వమూలో మరియు మహత్తత్వము ప్రకృతిలో లయమవుతుంది. పృథ్వి మొదలు ప్రకృతిలో ఉన్న అన్ని వస్తువులు, ప్రళయకాలంలో భగవంతునిలో ఇమిడిపోతాయి. అన్ని కారణాలకు పరమ

కారకుడైన ఆ పరమాత్ముడు తప్ప మరేమీ మిగలదు. ఆ పరిస్థితి యొక్క మరింత వివరణ పద్మపురాణంలో ఈ క్రింది విధంగా ఇవ్వబడింది:

న్యగ్రోధ: సుమహానల్యే యథా బీజే వ్యవస్థిత:|

సంయమే విశ్వమఖిలం బీజభూతే తథా త్వయి ||

ఎలాగైతే ఒక చిన్న విత్తనంలో ఒక పెద్ద మర్రి చెట్టు ఉంటుందో, అలాగే ప్రళయకాల సమయంలో, ప్రపంచం మొత్తం ఒక విత్తన రూపంలో భగవంతునిలో లీనమై ఉంటుంది. ఆ తర్వాత అదే సర్గ కాలములో బీజరూపంలో ఉన్న పరమేశ్వరుడి నుండి ఉద్భవించి మర్రిచెట్టులా విస్తరిస్తుంది. ఆ భగవంతునిలో ఈ కోరిక ఉన్నప్పుడే ఈ పరిస్థితి వస్తుంది – 'ఏకాకీ న రమతే' అంటే - ఒంటరిగా ఉండడం లో ఆనందంలేదు. అప్పుడే వారు ఆలోచిస్తారు. **'స ఐక్షత ఏకో'హం బహుస్యాం'** తక్షణమే భగవంతుడు ఒకరి నుండి అనేక రూపాలలో ప్రకటించాడు, ఈ సృష్టి యొక్క అభ్యుదయం అయింది, అతను ఎలా ప్రకటించాడు అనే గొప్ప సుందర దృశ్యం సూఫీ కవి భావంలో-

యే ఏకతాఈ యే ఏక రంగీ తిస పర యహ కయామత్ హై|

న కమ్ హోనా న బఢనా ఔర హజారోం ఘట్ మే బట్ జానా ||

(నజీర్ మియాస్)

తాత్పర్యము - ఆ భగవంతుడు ఒక్కడే మరియు ఒకే రంగు, నిర్వికారుడు మరియు అక్షయుడు (తరగనివాడు). అందులో రూపాంతరము జరగటం లేదు, పెరగడమూ లేదు, తగ్గడమూ లేదు, కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వారు ప్రతి ప్రాణిలోనూ, వందలాది నీటి వనరులలోనూ సూర్యకాంతి ప్రతిబింబం ఎలా కనిపిస్తుందో అదే విధంగా క్రమంగా కనిపిస్తున్నారు.

ఆ ప్రారంభ స్థితిని వివరిస్తూ, పరమ సమర్థ గురు మహారాజ్ గారు ఇలా వ్రాశారు - మాయ (ప్రకృతి) మరియు 'బ్రహ్మ'ల కలయిక కారణంగా, పరమాణువులు కదలడం ప్రారంభించాయి, ఒకదానికొకటి ఘర్షణ (రాపిడి) ప్రారంభించాయి, ఈ అగ్ని నుండి ఒక రకమైన ప్రకాశం కనిపించడం ప్రారంభించింది, అది బంగారం లాగ ఉండేది. దాని చుట్టూ బంగారు రంగు కాంతి వ్యాపించింది. ఇది మొదట కనిపించిన వస్తువు కనుక ఇది ప్రకాశం (తేజస్సు) యొక్క రూపంగా పరిగణించబడింది. వేదాలలో, మాయ యొక్క ఈ స్థితికి హిరణ్యగర్భ అని పేరు పెట్టారు. ఎందుకంటే ఆ సమయంలో ప్రకృతి యొక్క అండం బంగారంలా మెరిసిపోతూ ప్రపంచంలోని సమస్త పదార్థాలను తన గర్భంలో మోస్తూ ఉండేది. ప్రణవ్ (ఓం) అనేది దాని ప్రధాన పేరు మరియు దాని ప్రకాశమే దాని రూపంగా అనబడినది. ఇదే ప్రకృతి యొక్క అవ్యాకృత స్థితి అనబడినది. కైవల్య ఉపనిషత్తులోని ఋషులు దానిని ఈ విధంగా చూసారు -

యత్పరం బ్రహ్మ సర్వాత్మా విశ్వస్యాయతనం మహత్ |

సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం సత్వమేవ త్వమేవ తత్ ||

తాత్పర్యం- విశ్వం యొక్క ఘనపరిమాణమైన పరమాత్మ,ఆ బ్రహ్మఏ సూక్ష్మాతిసూక్ష్ముడు మరియు నిత్యుడు. వారు మీరే , మరియు మీరు మాత్రమే. ఈ విధంగా, ఆ పరమేశ్వరుడు నిరాకారుడైనప్పటికీ, ప్రపంచం అంతటా మరియు వెలుపల పరిపూర్ణుడు. వారు పూర్తిగా పవిత్రులు, జన్మ దోషాలు మొదలైన వాటికి దూరంగా ఉన్నవారు . అంగిరా వంటి గొప్ప ఋషులు, గొప్ప పండితుడైన శౌనక్ జీకి ఈ రహస్యాన్ని వెల్లడిస్తూ, ఇలా అన్నారు –సర్వశక్తి మంతుడైన భగవంతుని నుండి సృష్టి సమయంలో ప్రాణము, మనస్సు, మొత్తం ఇంద్రియాలు - ఆకాశం, గాలి, తేజస్సు, నీరు మరియు అన్ని జీవులను ధరించే భూమి - ఇవన్నీ ఉత్పన్నమవుతాయి.

అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్ర సూర్యౌ దిశ: శ్రోత్రే వాగ్ వివృతాశ్చ వేదా: |

వాయు: ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథ్వీ హ్యేష సర్వ

భూతాన్తరాత్మా ||

ముండకోపనిషద్ 2/1/4

తాత్పర్యము -ఆ నిరాకార పరమేశ్వరుడే ప్రత్యక్షముగా కనిపించే జగత్తు యొక్క విరాట స్వరూపము. ఆ విరాట స్వరూప పరమేశ్వరుడి, అగ్ని అంటే ద్యులోకమే మస్తిష్కము అనుకోండి, కళ్ళు చంద్రుడు, సూర్యుడు, దిక్కులు చెవులు, విస్తృతమైన వేదాలు వాణి, మరియు వాయువు ప్రాణము. సంపూర్ణ

చరాచర విశ్వమే హృదయము, మరియు భూమి వారి చరణాలు అనుకోండి. ఈ భగవంతుడే సమస్త జీవరాశుల అంతరంగ పరమాత్మ.

తైత్తిరీయోపనిషత్తులో సృష్టి వికాసము యొక్క వ్యాఖ్య ఇలా వివరించబడినది- **సోऽ కామయత, బహుస్యామ్ ప్రజాయేయేతి, స తపోऽతప్యత స తపస్తత్వా ఇదం సర్వంసృజత యదిదం కిం చ, తత్సృష్ట్వా తదేవాను ప్రవిశత్. తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్. నిరుక్తం చానిరుక్తం చ. నిలయం చానిలయం చ, విజ్ఞానం చావిజ్ఞానం చ, సత్యం చానృతం చ సత్యమభవత్, యదిదం కిం చ. తత్సత్య మిత్యాచక్షతే. తైత్తిరీయోపనిషత్ -2/6**

తాత్పర్యం - నేను అనేక నామాలు, రూపాలు ధరించి అనేకులుగా మారాలని ఆ భగవంతుడు భావించాడు. వారు తన సంకల్పాన్ని విస్తరించారు. ఏదైతే ఇక్కడ కనిపిస్తోందో మరియు అర్థమవుతోందో, ఇలాంటి ఈ జగత్తును ఆ పరమాత్ముడు సృష్టించారు. ఆ జగత్తును సృష్టించిన తరువాత పరమాత్ముడు స్వయంగా అందులోనే ప్రవేశించాడు, మరియు ఈ విధంగా తనే వ్యక్త మరియు అవ్యక్తమైనాడు. అవి వ్యక్త పరచగలిగేవి, వ్యక్తపరచ లేనివి, ఆశ్రయము ఇవ్వగలిగేవి, మరియు ఆశ్రయము ఇవ్వలేకపోయేవి, చేతనయుక్త మైనవి మరియు జడ పదార్థాలు, సత్య మరియు అసత్యములోనూ సత్యస్వరూపుడైన భగవంతుడే సమాహితుడు అయ్యాడు. కావున ఏదైతే కనిపిస్తుందో, అనుభవానికి వస్తుందో అది అంతా సత్యమే.

ఒక అత్యంత ఉత్సాహకరమైన మరియు అద్భుతమైన దృశ్యాన్ని చూపించబడినది అదేమిటంటే ఏ విధముగా ఆ పరబ్రహ్మ పరమేశ్వరుడు ఇంద్రియాలను మరియు వాటి దేవతలను ఎలా వెల్లడించాడు అని. ఆ హిరణ్యగర్భ పురుషుడిని పుట్టించిన తరువాత, అతని అవయవాలను మరియు ఉపాంగాలను ప్రకటించడం ప్రారంభించాడు. ప్రారంభములో గుడ్డు లాగ పగిలి ముఖ ఛిద్రము ప్రకటమైంది, ఆ ముఖము నుండి వాక్ ఇంద్రియాలు ప్రకటమయ్యాయి మరియు దానితో పాటూ వాటి అధిష్ఠాన దేవుళ్లు కూడా ప్రకటించారు. రెండు నాసికా ఛిద్రాల ద్వారా ప్రాణ వాయువు ప్రకటించింది దానితో పాటే వాయు దేవత ప్రకటించారు . ముఖము నుండి రుచి మరియు వారి దేవత ఉత్పన్నమయ్యారు, కన్నులనుంచి నేత్ర ఇంద్రియాలు మరియు వాటి దేవత సూర్యదేవత యొక్క ఉత్పత్తి జరిగింది. తరువాత శ్రోత్ర ఇంద్రియాల ద్వారా శ్రోత్ర (చెవులు) శ్రోత్ర దేవత మరియు దిశలు ఉత్పన్నమయ్యాయి దీని తరువాత త్వచ (చర్మము) ప్రకటమైనది, త్వచనుండి రోమాలు ప్రకటమయ్యాయి, వాటి ద్వారా ఔషధులు మరియు వనస్పతులు ఉత్పన్నమయ్యాయి దీని తరువాత హృదయము ప్రకటమైనది, హృదయము నుంచి మనస్సు దాని అధిష్ఠాన దేవత చంద్రుడు ప్రకటించారు. దాని తరువాత నాభి ప్రకటితమైనది, నాభి నుండి అపాన వాయువు, అపానవాయువు నుండి గుదము ప్రకటితమైనది దీనితో పాటూ అధిష్ఠాన మృత్యు దేవత ప్రకటితమైనది. ఈ ప్రకారముగా ఆ పరబ్రహ్మ ద్వారా రచింపబడిన దేవతలు వారి ఆజ్ఞానుసారముగా తమ - తమ కార్యాలు నెరవేరుస్తున్నారు. వారి గొప్ప అనుశాసనం వలనే వాయువు అహర్నిశం

ప్రవహిస్తోంది, సూర్యుడు ఉదయిస్తున్నాడు మరియు సమస్త సంసారాన్ని ఊర్జ తో పరిపూర్ణము మరియు ప్రకాశవంతముగా చేస్తూ ఉంటాడు. ఆ పరబ్రహ్మ భయము వలనే అగ్ని, ఇంద్రుడు, మృత్యు దేవతలు తమ-తమ కార్యాలను సక్రమంగా నెరవేరుస్తున్నారు. ఈ అన్ని పనులను ప్రేరేపించేవాడు ఈ వ్యవస్థను నడిపించేవాడు ఎవరూ ఉండకపోతే ఈ పని అంతా ఎలా జరుగుతుంది? వాస్తవములో వీటి అన్నింటినీ యధా యోగ్యముగా నియమములో పెట్టే వారు ఒక సత్యము, జ్ఞానము మరియు ఆనందస్వరూపుడు తప్పకుండా ఆ పరమేశ్వరుడే, ఎవరినైతే మనుష్య మాత్రులు తప్పక పొందగలుగుతారో. పరమ సమర్థ గురు మహరాజ్ గారి అమోఘమైన వాణి ఈ వైపే సంకేతము ఇచ్చి నమ్మకపరుస్తోంది , ఎప్పుడైతే మనము ఎవరైనా ఆప్త పురుషుడి సాన్నిధ్యం మరియు వారి కృపను పొందగలిగితే అప్పుడు, మనము కూడా ఆ పరమాత్ముడిని పొందడానికి సమర్థులము అవగలము - దాని కొరకే వారు ఇలా వ్రాసారు –'ఇప్పుడు ఇంకా మీరు ఈశ్వరుడిని చూడ లేదు, అందుకే వారిని పొందడం కోసం మొదట వారితో కలవండి ఎవరైతే ఆ ఈశ్వరుడిని చూశారో, వారే మీకు ఆ పరమాత్ముడి దర్శనము చేయించగలుగుతారు' ఇలాంటి సమర్థుల సాన్నిధ్యములోనే ప్రార్థనలు జరుగుతూ ఉండాలి, ఇలాంటి ప్రార్థనలతోనే ఆ పరమేశ్వరుడు ద్రవిస్తారు మరియు కృపావృష్టి కురిపిస్తారు.

భవ సింధు మే హూం ఫంస్ రహా, గురు దేవ ముఝే ఉఠాఇయే

గహి బాహస్ దీనానాథ అపరాధీ కో పార్ లగాయియే

జో దీన హొ చరణొం పడే హే నాథ్! వె సారె తరే

తేరా భిఖారీ తుమ బినా ప్రభు ఆసరా కిసకా కరే

తాత్పర్యము - భవ సింధులో మునిగి పోతున్నాను, హే గురుదేవా! నన్ను కాపాడండి. చెయ్యి పట్టి ఈ దీనుడిని, అనాథుడిని భవసాగరము దాటించండి. ఎవరైతే దీనులై మీ చరణాలపై ఆశ్రయము తీసుకున్నారో వారిని అందరినీ మీరు కాపాడేశారు. మీపై పూర్తిగా ఆశ్రితుడు అయినవాడు మిమ్మల్నికాకుండా మరి ఎవరి సహాయము కోరుతాడు?

వాల్మీకి రామాయణం లో భగవంతుని యొక్క ఈ ఉద్ఘోషణ మనుష్య మాత్రులకు ప్రేరణ మరియు భరోసా ఇస్తోంది,-

సక్రదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్ వ్రతం మమ, వాల్మీకి రామాయణ 6/18/23

తాత్పర్యం – ఎవరైనా ఒక్కసారైనా నాకు శరణాగతి చేసి, 'నేను నీవాడిని' అని అన్నవాడిని నేను అన్ని ప్రాణుల నుండి నిర్భయుడిని చేస్తాను.

ఋషులు కేవలం ఒక వాక్యంలోనే అంత గూఢమైన అర్థాన్ని అమర్చారు, దానిపై వ్యాఖ్యానించే పండితులు యుగయుగాలుగా దాని చర్చలలోనే మునిగి పోయారు. అంతులేని సాహిత్య చర్చ అనేది నిర్లక్ష్యమైన మనస్సు యొక్క

లక్షణం. ఈ ఆలోచనకన్నా తొందరగా విముక్తి కలిగించేవారు ఎవరు? పరమాత్ముడే కేవలం ఆ పరమాత్ముడే. ఆ పరమాత్ముడు ఎలాగున్నాడంటే –

వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి

తాత్పర్యము – ఎక్కడైతే వారి దయ గురించి చర్చిస్తామో , అచ్చట ఆ పరమాత్ముడు పుష్పాల కంటే మృదువైనవాడు, ఎచ్చటైతే సిద్ధాంతాల చర్చ జరుగుతుందో అచ్చట అతను వజ్రము కంటే కఠినంగా ఉంటాడు. సంత్ మహాపురుషులు కూడా ఇదే స్థితిలో ఉన్నారు. మన పరమసంత్ మఝులే భయ్యా జీ కూడా ఇలాంటి స్థితిలో ఉన్న మహా పురుషుడు, అతను కఠినమైన క్రమశిక్షణ మరియు మృదువైన హృదయం కలిగి ఉండేవారో ! ఇది మనమందరం చూసాము.

పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ గారి వాణి - ఆ వ్యాపించిన శక్తి గురించి మరింత స్పష్టంగా తెలియచేస్తుంది - 'ఈ ప్రపంచం ఒక శక్తిచే సృష్టించబడింది. ఆ శక్తి మననుంచి దాయబడలేదు, ప్రతి క్షణం మనం దానిని చూస్తూనే ఉంటాము, దానిలోనే ఉంటాము మరియు దాని ద్వారానే జీవిస్తాము మరియు మొత్తం సృష్టి దానిచే సంచలించ బడుతోంది. కానీ అది చాలా సూక్ష్మంగా మరియు ఘనీభవించి ఉంది, అందుకే మన భౌతిక ఇంద్రియాలు దానిని పట్టుకోలేవు. మన కళ్ళు చూడాలని కోరుకుంటాయి కానీ ఈ పొగమంచుతో నిండిన ఆకాశంలో ఆ సూక్ష్మమైన, నిర్మలమైన తత్వాలను చూడలేకపోతాయి' 'ప్రఖ్యాత వైజ్ఞానికుడు ఐన్‌స్టీన్- మీరు ఏ పదార్థాన్ని చూస్తున్నారో, మీరు

చూస్తూన్న ఈ ప్రపంచం అది ఒక ఊర్జ' (శక్తి) అని చెప్పి పదార్థాన్ని ఖండించారు. మీరు చూడటంలో పొరబడుతున్నారు. నిజానికి, అచ్చట పదార్థం అనేది లేనే లేదు, శక్తి మాత్రమే ఉంది'. ప్రపంచం ఉనికిలోలేదు అనే విషయాన్ని విజ్ఞానము (సైన్స్) మరియు ఆధ్యాత్మికత రెండూ అంగీకరిస్తాయి. దేనినైతే మనం ప్రపంచం అని పిలుస్తామో, చెట్లు, మొక్కలు, పర్వతాలు మరియు జీవులు అన్నింటి సూక్ష్మరూపమే ఊర్జ. అది మాత్రమే ఊర్జ (శక్తి) దాని ఘనీభవించిన స్వరూపమే ఆ పరబ్రహ్మ పరమేశ్వరుడు **'ఈశా వాస్యమిదం సర్వం.'**

రైదాస్ వంటి మహానుభావులు ఆ సర్వవ్యాపి భగవంతుని గురించి ఇలా చెప్పారు

సబ్ ఘట భీతర రమసి నిరంతర్ మైం దేఖస్ నహిం జానా

తాత్పర్యం - ప్రతి ప్రాణిలోనూ నిరంతరం నివసిస్తాడు కానీ నేను చూడడము తెలుసుకోలేదు.

ఎలా చూడాలో, కబీర్ సాహెబ్ దానికి ఉపాయం చెప్పారు-

సమ దృష్టి సతగురు కియా భరమ భయా సబ్ దూర్ |

దూజా కోఈ దేఖూం నహీం రామ్ రహా భరపూర్ ||

దిల్ హీ మే దీదార్ హైనాలో బాది బకై సంసార్ |

సతగురు దరపన శబ్ద కా రూప్ దిఖావస్ హార్ ||

తాత్పర్యం - సద్గురువు నాకు సమాన దృష్టి ప్రసాదించి భ్రమను దూరం చేశారు. రాముడు నాలోనే సమృద్ధిగా ఉండడం వలన నేను మరొకరి వైపుకి చూడను. ఈ ప్రపంచములో ఉన్న మనుషులు ఏమన్నా సరే కానీ నాకు నా హృదయంలోనే ఆ పరమాత్ముడి దర్శనము కలిగింది. సద్గురు యొక్క శబ్ద రూపమైన దర్పణమే ఆ రూపాన్ని ప్రకటిస్తోంది.

శ్రుతి వాక్యాలు అదే సూచిస్తున్నాయి –

"యద్వై తత్సుకృతం రసో వై స:| రస హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి|" ఆ పరబ్రహ్మఏ ఆ రసము, ఎవరైతే ఆ అమృతము యొక్క రసాస్వాద నము చేసేశారో వారు ఆ బ్రహ్మానందములో మునిగిపోయా రు, అలాంటప్పుడు వారికి అన్ని ఆనందాలూ చప్పగా రుచిహీనంగా అనిపిస్తాయి. వాస్తవానికి ఏదైతే కనిపిస్తుందో అది చైతన్యం యొక్క సంగ్రహావలోకనం. అసత్ అనేది లేనే లేదు, సత్యమే సత్యం ఉంది - 'వాసుదేవః సర్వం'. భగవంతుడు నిరపేక్ష తత్త్వము. సగుణుడు, నిర్గుణుడు, సాకారుడు , నిరాకారుడు మొదలైనవన్నీ సాపేక్షమైనవి. తత్త్వము సాపేక్షమైనది కాదు, అది ఉంది, రూపం వలన ఉంటుంది. వాస్తవానికి అతను ఉన్నది మరియు లేనిది రెండింటి నుండి విలక్షణ మైనవాడు. 'నిత్యం విశుద్ధం చిన్మయపరం తత్త్వం.' తాత్పర్యము ఏమిటంటే ఆ పరమేశ్వరుడు నిత్యుడు , అంటే ఎప్పటికి ఉండేవాడు , విశుద్ధ రూపమైన వాడు పరమ చిన్మయుడు , జ్ఞానమయుడు అనే తత్త్వము.

ఒక సూఫీ శాయర్ యొక్క ఈ మాటలు మనందరినీ హెచ్చరిస్తున్నాయి-

సబకో హై ఉసకే తల్బ్ -ఏ- రంగీ కీ జుస్తజూ |

యహ సోచతా నాహీస్ కోఈ తావ -ఏ నజర్ భీ హై ||

తాత్పర్యము ఏమిటంటే , అత్యంత ప్రీతిపాత్రమైన భగవంతుని అందమైన రూపాన్ని చూడాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు, కానీ ఆయనను చూసే సామర్థ్యం మనకు ఉందా లేదా ఎవరూ అనుకోరు. దాని గురించే ఒక శాయర్ ఇలా వ్రాశాడు – యహ ఇల్మ్ సీనా హై, సఫీనోం మే కహాన్?

తాత్పర్యము - 'ఈ విద్య హృదయము నుండి హృదయానికి వస్తుంది, అది కవితలు మరియు పుస్తకాలలో ఉండదు. ఆత్మ జ్ఞానం పుస్తకాలలో లేదు. ఈ బ్రహ్మజ్ఞానం లేదా 'ఇల్మ్ సీనా' అనేది గురువు యొక్క అహేతుకీ కృప మరియు ఉపదేశాల ఫలితం. జీవితంలో అంత శక్తిమంతుని సాంగత్యం, ఆశీస్సులు పొందిన వారు మాత్రమే ఆ జ్ఞానాన్ని పొంది గొప్ప కార్యాలను సాధించగలిగారు.

'సోఇ జానఇ జేహి దేహు జనాఈ। జానత్ తుంహహి తుంహఇ హోఇ జాయి'

రామ్ చరిత్ మానస్ 126/3

ఎవరైతే ఆ జ్ఞానాన్ని పొందారో వారు గురుమయం అయి పోయారు, జీవితంలో ఇంకేమీ మిగలలేదు. ఆ గోపికలు శ్రీకృష్ణుని సన్నిధిలో జీవించి కృష్ణమయము అయిపోయారు. వారి జీవితంలో కృష్ణుడు మాత్రమే మిగిలాడు.

కాన్హ భఏ ప్రాణమయ ప్రాణ భఏ కాన్హ మయ|

హియ మేం న జాని పరై కాన్హ హై వ ప్రాణ హైం ||

'కృష్ణుడు ప్రాణమయం , ప్రాణం కృష్ణమయం అయింది. హృదయములో కృష్ణుడు ఉన్నాడో లేక ప్రాణము కృష్ణుడిలో ఉందో, తెలియడము లేదు.'

హే గురో! ఇప్పుడు మా ప్రార్ధన ఏమిటంటే, మీ ఆ అహేతుకీ కృపతో ఈ జీవితం యొక్క అంతిమ దశలో మేము ఆ స్థితిని పొందగలగాలి అని. మీరు దయ చేసి కృప చెయ్యండి.

****

2. జీవితము యొక్క లక్ష్యము

పరమాత్ముడి ద్వారా అందించిన ఎనభైనాలుగు యోనులలోను సర్వశ్రేష్ఠమైన యోని మనిషి యోని ఈ విశేషమైన యోని ద్వారానే, ఆ పరమాత్ముడు ఎవరి అంశమైతే ఈ జీవుడో, వారిని పొందగలుగు తాడు. ఈశ్వరుడినుండి దూరమై ఈ జీవుడు మొద ట మనిషి శరీరములోకి వస్తాడు దీని నుండే అనేక క్రింద యోనులలోకి కర్మ వశ్యమున భ్రమణ చేస్తూ ఉంటాడు కానీ ఎప్పుడైతే ఆ జీవుడు తమ స్వరూ పము కొరకు ప్రార్థిస్తాడో అప్పుడు ఆ పరమాత్ముడు కృప కలిగించి జీవుడికి మనిషి యోని ప్రసాదిస్తాడు. మనిషి దానిని పొంది మళ్ళీ ఆ పరమాత్ముడిని పొందేస్తాడు, ఆ జీవుడు ఏ పరమాత్ముడి అంశమో.

కబహుక కరి కరుణా నర్ దేహీ|

దేత్ ఈస్ బిను హేతు సనేహీ ||

కేనోపనిషద్ యొక్క ఋషి యొక్క వాణి, మనిషి జీవితము యొక్క సార్థకత్వాన్ని బోధిస్తోంది.

ఇహ చేదవేదీదథ సత్యమస్తి
న చేదిహావేదీన్మహతీ వినష్టిః .
భూతేషు భూతేషు విచిత్య ధీరాః
ప్రేత్యాస్మాల్లోకాదమృతా భవంతి ..

కేనోపనిషద్ 2/5

తాత్పర్యము- ఎప్పటివరకైతే ఈ దుర్లభమైన శరీరము ఉందో అప్పటివరకే పరమాత్ముని కృపవలన పరికరాల పదార్థాలు అందుబాటులో ఉన్నాయి. అప్పటివరకు త్వరగా ఆ పరమాత్ముడి గురించి తెలుసుకోవాలి అలాగైతేనే శుభము - ఇదే మానవ జీవితము యొక్క పరమ సార్థకత. ఈ దుర్లభమై న అవకాశము చేజారిపోయిందంటే చాలా పెద్ద వినాశము అయిపోతుంది, ఇలాగ ఆలోచించి బుద్ధిమంతులైన పురు షులు ప్రాణిమాత్రులనే పరబ్రహ్మ పరమేశ్వరుడు అని అనుకుని ఈ లోకము నుండి ప్రయాణము చేసి అమర త్వాన్ని పొందుతారు. విశ్వము యొక్క త్రివిధ తాపాల నుండి, వివిధ శూలాలనుండి రక్షింపబడడానికి ఇదే ఏక మాత్ర పరమ సాధన. మానవ జీవితము యొక్క లక్ష్యము పరమాత్మ ప్రాప్తి ఒకటే, దాని కొరకే నిరంతర ప్రయాసము లో ఉండాలి. కన్ఫ్యూశియస్ లాంటి సంత్ మహాత్ములు వ్రాసారు 'ఎప్పుడైతే ఇది స్పష్టమైపోతుందో అది ఏమిటం టే, మనము లక్ష్యాన్ని పొందలేమని అప్పుడు లక్ష్యము లో మార్పులు చెయ్యకండి మీ ప్రయత్నాలను మార్చు కోండి'. అంటే ఇంక ఏ సంత్ మహాత్ముడి సాన్నిధ్యాన్నో పొందే ప్రయత్నము చెయ్యండి.

కఠోపనిషత్ యొక్క ఋషి యొక్క అమోఘమైన వాణి ఇదే సంకేతము ఇస్తోంది

–

ఉత్తిష్ఠత జాగ్రత

ప్రాప్య వరాన్నిబోధత |

క్షురస్య ధారా నిశితా దురత్యయా

దుర్గం పథస్తత్కవయో వదంతి|| కఠ . 1/3/14

ఋషి మానవ మాత్రుడిని జాగ్రత్త పరుస్తూ చెప్తున్నారు -- ఓ మనుషుల్లారా! మేలుకోండి శ్రేష్ఠమైన మహాపు రుషులను సంప్రదించండి, వారి దగ్గరకు చేరి వారి ద్వారా ఆ పరబ్రహ్మ పరమేశ్వరుడిని తెలుసుకోండి ఎందుకంటే వారు త్రికాలజ్ఞులు, జ్ఞాని జనులు, ఆ తత్వ జ్ఞానము యొక్క మార్గాన్ని ఏదైతే అతి తీక్ష్ణమైన క్షుర ధార లాంటిది మరియు రెండు వైపులనుండి చాలా(తీక్ష్ణమైన) పదునైన దుర్గమ మార్దము అని అంటారు. ఇలాంటి దుస్తర (రెండు వైపులా పదునైన) మార్గాన్ని దాటే సరళమైన ఉపాయము ఆ అనుభవము ఉన్న మహా పురుషులే చెప్పకలుగుతారు ఎవరైతే దీనిని ముందరే దాటేశారో. మనము ఆ లక్ష్యాన్ని పొందడానికి ఇలాంటి సంత్ మహాత్ముల ముందుకి వెళ్ళవలసి ఉంటుం ది ఎవరైతే ఆ లక్ష్యాన్ని పొందారో. దాని కొరకు స్వయంగా మేలుకుని ఇతరులను మేల్కొలపాలి. మన మంచితో పాటూ ఇతరుల శుభము కూడా కోరుకోండి. కష్టాలతో, విఘ్ను బాధలతో మరియు పరీక్షలతో కంగారు పడ కుండా నిరంతరంగా అప్పటి వరకూ నడుస్తూ ఉండాలి ఎప్పటివరకైతే మనకు మన లక్ష్యము దొరికిపోదో. ఉపని షత్తులు దీని కొరకే మనలని ప్రేరేపిస్తాయి 'చరైవేతి చరై వేతి'. లక్ష్య విహీనులైన మానవుల జీవితము ఒక పెండు లమ్(pendulum) లాగ ఇటూ-అటూ ఊగుతూ ఉంటుంది. ధర్మాన్ని జీవితము యొక్క అభిన్నమైన అంగముగా తయారు చేసుకోవాలి. ధర్మము ఎప్పటికీ ప్రతి చోటా

నిరంతరము మనతోనే ఉంటుంది అప్పుడే సమాజ ములో వచ్చిన వికృతులతో మనల్ని మనము రక్షించుకోకలుగుతాము. ఈ విశ్వములో ప్రచలితమైన రకరకాల వ్యవస్థలు ఆఖరుకి ఆ ఒక లక్ష్యానికి, పూర్ణ త్వానికే చేరతాయి. మొదట మనమందరమూ ద్వైతవాదులమే అయి ఉంటాము, అప్పుడు ఈ భావమే ఉండి ఉంటుంది అది ఏమిటంటే ఈశ్వరుడు మరియు నేను వేరు-వేరు వ్యక్తులము అని. ఇద్దరి మధ్య ప్రేమ ఏర్పడుతుంది మనిషి దేవుడి వైపుకి వెళ్లడము మొదలెడుతాడు మరియు పరమాత్ముడు కూడా మనిషి వైపుకి. ఆఖరికి ఒక స్థితి ఎలాంటిది వస్తుందంటే ఉపా స్యుడితో (ఎవరి ఉపాసన అయితే చేస్తున్నాడో) ఐక్య మైపోతాడు 'నేను' 'నువ్వు' మరియు 'నువ్వు' 'నేను' అయి పోతాము. పరమ్ సమర్థ గురు మహరాజ్ కూడా ఈ ప్రేరణే ఇస్తున్నారు 'నేను' 'నాది' వదిలి 'నువ్వు' 'నీది' అనే పాఠము నేర్చుకోండి అని. ఈ స్థితి వారి దయ వలనే సంభవమవుతుంది మన ప్రయాసము పనికిరాదు. మన అంతరాలలో వారిని పొందే బలమైన కోరిక ఉంటేనే ఆ పరమాత్ముడు దొరుకుతాడు.

ఖ్వాహిశే సాదిక్ జో హో దిల్ మే తో క్యా మిల్తా నహీస్ |

కౌస్ కహతా హై కి దునియాస్ మే ఖుదా మిల్తా నహీస్ ||

యోగ వాశిష్ఠములో మహర్షి వశిష్ఠుడు శ్రీరామ చంద్రుడికి ఈ విశ్వములో ఉండే రీతి చెప్తూ అన్నారు –'హే రామ్ ! ఈ ప్రపం చములో కర్మలు ఏ విధముగా

చెయ్యాలంటే, బయట నుండి చూసే వారికి ఏమనిపించాలంటే వీరికి కర్మపై చాలా ఆసక్తి ఉంది అని కానీ లోపల మనస్సులో అస్సలు ఆసక్తి ఉండకూడదు. ఈ విధముగా బయట వారి దృష్టిలోనైతే నువ్వు కర్త అని పించు కుంటావు కానీ అంతరాలలో మనస్సు మరియు బుద్ధితో అకర్తగా ఉండాలి, ఈ విధముగా లోకములో ఉం డి విహరించు'. సంత్ దూలన్ సాహబ్ ఈ ప్రపంచములో ఉండే తీరును చెబుతూ అన్నారు –

జగ్ రహు జగ్ తే అలగ్ రహు జోగ్ జుగతి కీ రీతి |

దూలస్ హిరదే నామ్ తే లాయి రహో దృఢ ప్రీతి ||

వ్యక్తి యొక్క వ్యక్తిగత జీవితములోనూ సామాజిక జీవితములోనూ ఏ భిన్నత (భేదము) ఉండ కూడదు ఎందుకంటే మనిషి సామాజిక ప్రాణి గనక. జన్మ-జన్మాంతరాల నుండి శాంతి మరియు ప్రసన్నత మన జీవితము యొక్క (డిమాండ్) ఆవశ్యకత. ఇందుకే అశాం తి, దు:ఖము మనకు అప్రియముగా అనిపిస్తాయి, అవి మనకు నచ్చవు. మనకు మనకొరకు నిజాయితీపరమైన వ్యవహారమే నచ్చుతుంది. ఏ మాటలైతే మనము మన కొరకు కోరుకుంటామో ఆ మాటలనే మనము మన వ్యక్తి త్వములోనూ తెచ్చుకోవాలి. నీతిశాస్త్రము యొక్క ఒక ఉద్ఘోషణ పరమకళ్యాణ కరమైనది అది ఏమిటంటే మీరు మరొకరితో అలాంటి వ్యవహారమే చెయ్యండి ఎలాంటి దైతే మీరు మరొకరితో పొందడానికి ఇష్ట పడతారో. అధ్యా త్మము యొక్క మూలము ఇదే-'ఆత్మన: ప్రతికూలాని పరేషామ్ న సమాచరేత్.' వాస్తవ ములో వ్యవహారమే అధ్యాత్మము యొక్క

వర్తించే ప్రమాణము. పరమ్ భగవత్ పండిత్ జీ మహారాజ్ గారి వాణిలో –‘ ‘శరీరాన్ని గృహస్థ రూపమైన వస్త్రాలతో కప్పిపెట్టండి కానీ మన స్సుని మాత్రము వైరాగ్యము యొక్క వస్త్రాలతో అలంక రించుకోండి, పని పూర్తి అయిపోతుంది.’ ఒక చైనా దార్శనికుడు చింగ్ చాఒ వ్రాశారు – ఏ సమయమైతే బెంగలో పోయిందో అది చెత్త బుట్టలోకి వెళ్ళింది అనుకోండి, ఏ సమయమైతే చింతనలో గడిచిందో అది లాకర్ (locker) లోకి వెళ్ళింది అనుకోండి. చింతనలో ఆ పరమాత్ముడి జ్ఞాపకము వస్తూ ఉంటుంది మరియు మన ము వారితో కలిసిపోతాము.

ఇచ్చట ఉన్నవి రెండే, ఒక వైపు ప్రకృతి అయితే రెండవ వైపు పురుషుడు, ప్రకృతిలో జడత్వము, అజ్ఞానము, అంధకారము మోహము లాంటివి వ్యాపించి ఉంటే, పురుషుడిలో చైతన్యత, జ్ఞానము, ప్రకాశము మరియు ప్రేమ నిండి ఉన్నాయి. మనిషి యోని యొక్క లక్ష్యము అయితే పరమాత్ముడిని పొందడము కానీ, ఈ ప్రకృతి యొక్క సంపర్కములో వచ్చి ఆ జీవుడు అన్నీ మర్చిపోయాడు మరియు ఈ సారము లేని విశ్వములో ఇటూ-అటూ తిరుగుతూ ఉండిపోయాడు . ముఖ్యమైన పని ఒక పక్క ఉండి పోయింది, ఈ విశ్వము యొక్క పని ముఖ్యమైనది అయిపోయింది. (మన లక్ష్యము secondary అయిపోయింది) వాస్తవికములో ఈ శరీరా నికి కావలసినది ఆహారము, ఆత్మ యొక్క భోజనము జ్ఞానము. మనము ఈ శరీరము వరకే ఆగి పోతాము లక్ష్యాన్ని మర్చిపోతున్నాము. జీవాత్మ నశింపబడేది, ఈ

సంసారముతో ఎప్పటికీ తృప్తి కలగదు. ఇందుకే ఈ నాశ వం తమైన సంసారము యొక్క ఆసరా తీసుకోకుండా ఆ అవినాశీ అయిన ఆత్మ యొక్క సహాయము తీసుకోవాలి.

ఆది గురు శంకరాచార్య గారి వాణి వైపుకి దృష్టి మరలిస్తే – జీవితము యొక్క ఆఖరి సమయములో ఏమి అర్థము అవుతుందంటే కేవలము పరమాత్ముడు తప్ప, సంబంధాలు, సంపదలు మరియు సమయము ఏవీ పనికిరాలేదు. సంత్ జ్ఞానేశ్వర్ గారు వ్రాశారు మనము స్వయంగా మనలోనే ఎక్కడో తప్పిపోయాము. ఇలాగ అనుకుని స్వయంనే వెతుక్కుంటూ ఉండాలి మరియు మనకు మనమే దొరికిపోయామని అనుకుంటూ ఆనందిస్తూ ఉండడము, ఉప్పులో ఉన్న ఉప్పతనము యొక్క అభిమానాన్ని మరచిపోయి సముద్రము అవడమే' ఒక కవి తమ హృదయము లో ఉన్న భావాలను ఇలాగ తెలిపారు ---

హమ్ హీ థే భూలే, హమ్ హీ థే భూలే |

హమ్ హీ ఢూన్ఢనే హమ్ హీ మే చలే ||

హమ్ హీ నే ఖోజా హమ్ హీ నే పాయా |

హమ్ హీ మిలే హమ్ హీ వో థే ||

కానీ ఈ స్థితి దొరకడము ఎప్పుడు సంభవము? దాని గురించే చెప్ప బడినది

జ్ఞాస్ మాస్ జహస్ ఏకఉ నాహీస్ |

దేఖ్ బ్రహ్మ సమాస్ సబ్ మాహీస్ ||

తాత్పర్యము ఏమిటంటే ఎప్పుడైతే జ్ఞానము యొక్క అహంకారము పూర్తిగా తొలిగిపోతుందో అప్పుడే ఆ పరమాత్ముడిని అందరిలోనూ ఏక రూపములో సమానంగా చూడడము మొదలెడుతాము. మన స్వరూపము యొక్క బోధము అయితే పరమాత్ముడి దర్శనము కలుగుతుందని ఎక్కడా నియమము లేదు, కానీ భగవంతుడి దర్శనాలు అయినప్పుడు మన స్వరూపము యొక్క బోధము కూడా అయిపోతుంది –

మమ దరసన ఫల్ పరమ్ అనూపా|

జీవ పాప్ నిజ సహజ సరూపా ||

ఇలాంటప్పుడు 'నాహం న త్వం నో జగత్' ఎప్పుడైతే పరమాత్ముడే కనిపించడము మొదలెడుతాడో అప్పుడు 'నేనూ' ఉండను 'నువ్వూ' ఉండవు ఈ జగత్తూ ఉండదు అప్పుడు కేవలము ఆ అఖండ జ్ఞాన స్వరూపులైన పరమాత్ముడే దృష్టి గోచరము అవడము మొదలె డుతాడు .

'గీత'లో ఆ స్థితి యొక్క వర్ణన ఈ విధముగా చేశారు-

బ్రహ్మభూత: ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి |

సమ: సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ॥ 54॥

భక్త్యా మామభిజానాతి యావాన్యశ్చాస్మి తత్త్వత: ।

తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్ ॥ 55॥

తాత్పర్యము - నా పట్ల భక్తిని ప్రేమించడం ద్వారా మాత్ర మే సత్యంలో నేను ఎవరో తెలుసుకోగలుగుతారు. అప్పుడు, నన్ను తెలుసుకున్న తరువాత, నా భక్తుడు నా గురించి పూర్తి స్పృహలోకి ప్రవేశిస్తాడు. అతీతమైన బ్రహ్మ సాక్షాత్కారంలో ఉన్న వ్యక్తి మానసికంగా నిర్మలంగా ఉంటాడు, దుఃఖించడు లేదా కోరుకోడు. సమస్త ప్రాణుల పట్ల సమదృష్టితో ఉన్నందున, అటువంటి యోగి నా పట్ల అత్యున్నత భక్తిని పొందుతాడు.

అప్పుడు ఆ సచ్చిదానంద్ ఘన బ్రహ్మతో ఏకైక భావము తో ఉన్న ప్రసన్నచిత్తులయిన యోగి, ఎవరి కొరకూ శోక పడడు మరియు ఎవరితోనూ ఏ ఆకాంక్ష పెట్టుకోడు. ఇలాంటి సమభావములో ఉన్న యోగి నా పరా భక్తిని పొందుతాడు. ఆ పరాభక్తి ద్వారా ఆ జీవుడు నన్ను అంటే పరమాత్ముడిని నేను ఎవరినో, ఎలాగున్నానో అచ్చు అలాగే తత్వము ద్వారా తెలుసుకుంటాడు మరియు ఆ భక్తి ద్వారా, తత్వము ద్వారా నన్ను తెలుసుకొని నాలో ప్రవేశిస్తాడు.

శ్రీ కృష్ణ పరమాత్మ యొక్క సాన్నిధ్యములో ఉంటూ ఉంటూ ఆ గోపికలు ఆ స్థితికే చేరిపోయారు, వారి జీవిత ము కృష్ణమయమే అయిపోయింది. వారు

ఉద్ధవ్ లాంటి జ్ఞాన పురుషుడి అహంకారాన్ని కూల్చి వేశారు మరియు అన్నారు –

శ్యామ్ గతి శ్యామ్ మతి శ్యామ్ హీ హైస్ ప్రాణపతి |

శ్యామ్ సుఖదాయి సోస్ భలాఈ శోభా ధామ్ హై ||

ఊధవ్ తుమ్ భయే బౌరే పాతీ లైకే ఆయే దౌరే |

జోగ్ కహాస్ రాఖే యహాస్ రోమ్ రోమ్ శ్యామ్ హైస్ ||

శ్యాముడే గతి శ్యాముడే మతి శ్యాముడే ప్రాణాల పతి, శ్యాముడు సుఖాన్ని మరియు మంచి కలిగించేవాడు. వారు శోభా ధాముడు. ఉద్ధవా! నీకు వెర్రి ఎక్కింది, నువ్వు కృష్ణుడి ఉత్తరము తీసుకొని పరుగెత్తి వచ్చావు ఇచ్చట వియోగము పెట్టుకునే అవకాశము ఎక్కడ? ఇచ్చటైతే మా శరీరములో అణువు అణువు నా కృష్ణుడు నిండి ఉన్నాడు.

ఈ విధముగా అనాత్మ ప్రేమ, భౌతిక ప్రేమ మరియు శారీరిక ప్రేమ ఆ భగవద్ ప్రేమ ముందు రుచి లేకుండా, నిస్సారముగా చప్పగా అనిపిస్తాయి. శ్రీకృష్ణుడి ప్రేమ రంగు లో మునిగిన కళ్ళు ఇంక ఎవరినీ చూడవు. ప్రేమికుడు ఏమి కోరతాడంటే కళ్లు ప్రతి చోటా వారినే చూస్తూ ఉండా లని. ఆ కళ్ళే ఉండొద్దు ఏపైతే ఇంకొకరిని చూడాలను కుంటాయో.

పరమ్ సమర్థ గురు మహారాజ్ గారి వాణి ఈ వైపు సంకే తము చేస్తోంది-' నువ్వు గనక వారిని ప్రేమిస్తున్నావంటే ఆ మాటని దాచి పెట్టుకో, ఎవరికీ చెప్పవద్దు నేను భక్తుడిని అని. నేను వారిని ఇష్టపడతానని. లోపల ఆ ప్రేమాగ్ని రగులుతూ ఉండనీ, దాని పొగ బయటకు రాకూడదు, గృహస్తులు మిమ్మల్ని పోల్చుకోకూడదు మీరు జిజ్ఞాసులని. మీరు ప్రేమ యొక్క వీధిలో అడుగు పెట్టారు, ప్రేమించండి కానీ వెర్రి ప్రేమ వద్దు. ప్రేమ యొక్క కుంపటి లోపల-లోపలే వెలగాలి, అందులో మీ కోరికలను నెమ్మ ది-నెమ్మదిగా హోమము చేస్తూ ఉండండి. అగ్నిని ప్రచం డము అవనివ్వండి, ఒక రోజు ప్రకాశము స్వయం గానే అన్ని దిక్కులలోనూ పాకిపోతుంది. మీ అంతరాలలో ఉన్న దీపాన్ని ప్రకాశింపచెయ్యండి రెక్కపురుగులు దీపాన్నివెతుక్కుంటూ వచ్చినట్లు మీ పై మనుషులు ప్రాణాలను అర్పించేస్తారు. నువ్వు లేని పోని ప్రశంస ఎందుకు కోరతావు? సాధుత్వము ఆర్భాటములో లేదు, అదైతే మనసా, వాచా, కర్మణా వీటిలో దాని భావము రావాలి'. హే గురో! తల వంచి ఇంక మీతో ఇదే మా ప్రార్థన – మా అందరి జీవితాలలోనూ, మీ హేతురహితమైన కృప వలన, ఈ కఠోరమైన హృదయములో ఈ స్థితి రావా లని కోరుకుంటున్నాము.

అబ్ కఛు నాథ్ న చాహిఅ మోరే|

దీన్దయాల్ అనుగ్రహ తోరే ||

ఓ దీనులపై దయ చూపే నాథుడా! నాకు ఇంక ఏమి అక్కర్లేదు మీ అనుగ్రహము ఒకటే కోరుతున్నాను.

పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ గారి వాణి లో –

'పద పంకజ్ ప్రేమ కీ చాహ రహే' ఇంక ఇంతే కావాలి, ఇదే ప్రసాదించండి, ఇంక ఇదే ప్రార్థన.

****

3. యథా బ్రహ్మాండే తథా పిండే

ఆ పరబ్రహ్మ పరమాత్ముని యొక్క సృష్టి చాలా అద్భుతమైనది, మరియు విచిత్రమైనది. ఆ సృష్టికర్త, ప్రకృతి ద్వారా ఈ చిన్న శరీరంలోనే సంపూర్ణ బ్రహ్మాండాన్ని ఇమిడ్చారు. ఏదైతే ఈ బ్రహ్మాండములో ఉందో అది అంతా ఈ శరీరంలోనూ వ్యాపించి ఉంది. ఇలాంటి అద్భుతమైన మరియు విచిత్రమైన సృష్టి గురించి ఏమైనా చెప్పడము అంటే మన తరం కాదు, కవి యొక్క హృదయంలో ఉన్న భావాలు ఈ విధంగా ఉన్నాయి.

దేఖత్ తవ రచనా విచిత్ర అతి, సముఝి మనహి మస్ రహియే |

కేశవ కహి న జాయి కా కహియే.

తాత్పర్యము –నీ అతి విచిత్రమైన సృష్టిని చూసి మరియు దానిని మీ మనస్సులోనే ఉంచుకోండి. హే కేశవా! ఎందుకంటే ఏమి అనాలో ఏమి చెప్పాలో చెప్పడానికి రావటములేదు. అటువంటి అద్భుతమైన సృష్టి గురించి భార్గవ ఋషి, మహర్షి పిప్పలాదిని మూడు ప్రశ్నలను అడిగి తెలుసుకోవాల నుకున్నారు.- ప్రాణుల శరీరాలను ధరించేవారు ఎవరు? వారిలోంచి ఎవరెవరు దీనిని ప్రకాశింప చేసేవారు? వారంద రిలో ఎవరు సర్వశ్రేష్ఠుడు? అప్పుడు మహర్షి పిప్పలాది ఇలా చెప్పారు - అన్నింటికీ ఆధారం అయితే ఆకాశమే కానీ, దాని నుండి ఉద్భవిం చిన గాలి, అగ్ని, నీరు మరియు భూమి-ఈ నాలుగు మహాభూతాలు కూడా శరీరాన్ని ధరిస్తాయి. ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రి

యాలు మరియు మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం (నాలుగు అంత:కరణాలు) ఈ పద్నాలుగూ, ఈ శరీరాన్ని ప్రకాశింపచేస్తాయి. ఇంకా, వీటి అన్నింటిలోనూ అహం ప్రబలంగా వ్యాపించి పోయింది, ఈ శరీరానికి నేను ఆశ్రయం ఇచ్చానంటే నేను ఇచ్చానని, దానిని నేనే ధరించానని తమలో తాము కలహించుకోవడం మొదలు పెట్టాయి. మహర్షి మరింత ఆసక్తికరమైన కథలాగ ఇలా చెప్పారు. ప్రాణం ఇదం తా చూడలేకపోయింది, అప్పుడు ప్రాణము ఇలాగ అంది, మీరందరూ మీలో మీరు వివాదాలు పెట్టుకోకండి, మీలో ఎవరికీ ఈ శరీరాన్ని ధరిం చే శక్తి లేదు అదీకాక సురక్షితంగా ఉంచే శక్తి కూడా లేదు, నేనే దానిని నాలోనే సృష్టించు కున్నాను (ప్రాణ్, అపాన్ , సమాన, వ్యాన మరియు ఉదాన్ రూపాలుగా) ఐదు భాగాలుగా విభజించి మరియు ఆశ్రయం ఇస్తూ దానిని ధరించి ఉన్నాను, అది నా వలనే సురక్షితంగా ఉంది. కానీ ప్రాణము యొక్క ఈ మాటలపై ఎవరికీ నమ్మకము కుదరలేదు. ఈ విధంగా ప్రాణం వారిని చాలా ఉద్బోధించింది కానీ, దాని వలన ఏ లాభమూ లేక పోయింది అప్పుడు ప్రాణము వారందరికీ తన ఆధిప త్యాన్ని చూపించడం ప్రారంభించింది. అహంకారం మూలాన, ఎప్పుడైతే ప్రాణము శరీరం నుండి బయటకు రావడానికి తిరోగమనం మొదలు పెట్టిందో అప్పుడు దేవత లందరూ ప్రాణముతో పాటు బయటకు రావ డం ప్రారంభించారు, ఎవరూ స్థిరంగా ఉండలేకపోయారు. ఎప్పుడైతే ప్రాణము దాని స్థానంలో స్థిరపడినదో అప్పుడు మిగతావన్నీ కూడా స్థిరపడ్డాయి. తదనంతరం, వాణి, చక్షు, శ్రోత్ర మొదలైన అన్ని ఇంద్రి యాలకు ఒక నమ్మకము పుట్టింది అది ఏమిటంటే ప్రాణమే శ్రేష్ఠమైనది అని. అప్పుడు

అందరూ కలిసి ప్రాణాన్ని ప్రార్థించడం ప్రారం భించారు -'ఓ ప్రాణమా! ఎలాగైతే ఒక తల్లి తన కొడుకులను కాపాడు తుందో, అదే విధంగా, నువ్వు దయచేసి మమ్మ ల్ని రక్షించు మరియు మాకు అంద రికీ కాంతి మరియు పని చేసే శక్తిని, జ్ఞానాన్ని ప్రసాదించు. మా అంద రిపై కృప చేస్తూ ఉండు.'

జీవుడు కేవలం ఆ పరబ్రహ్మ పరమేశ్వరుడి ఒక అంశము మరియు చైతన్యుడు. మానవ శరీరంలో వ్యాప్తించిన చేతన, చైతన్యా న్ని ఇచ్చే పని కాకుండా శరీరం యొక్క అన్ని క్రియలను (పనులను) స్వయంచాలకంగా నిర్వహిస్తుంది. జీవుడు పరమాణువులాగ చిన్న రూపములో ఉన్నాడు కాబట్టి అల్పశక్తివంతుడు. భగవంతుడు విభుచితుడు, అందుకే ఆయన సర్వశక్తి మంతుడు మరియు సంపూర్ణ సృష్టిలోని ప్రతి కణ-కణమున పూర్ణరూపంగా వ్యాపించి ఉన్నాడు. జీవునిలో ఒక భాగం భగవంతునిది ఉంది మరియు జడ ప్రకృతి యొక్క ఒక అంశము కూడా ఉంది. చేతన అంశము యొక్క ప్రాము ఖ్యత ఉండడము వలన ప్రాణి పరమాత్ముడిని కోరుకుంటాడు మరియు అతను ప్రధానంగా తన జడ ప్రకృతి భాగం కారణంగా ప్రపంచం వైపు ఆకర్షితు డవు తాడు. అదృష్టవశాత్తూ ఒక సమర్థ పురుషుడి కృప పొందినట్లయితే, ప్రపంచం యొక్క ఆకర్షణ తగ్గడం మొదలవుతుంది. నిజానికి, దేహం అశాశ్వతమైనది మరియు భౌతిక శరీరంలో ఉన్న ఆ పరమాత్ముడే శాశ్వతమైనవాడు, ఎవరైతే ఈ రహస్యాన్ని, ఎవరైనా ఆప్త పురుషుడి శరణులోకి చేరడము ద్వారానే, తెలుసు కుంటారో మరియు జీవుడు ఈ శరీరంలో ఉంటూనే జనన మరణాల దుఃఖం

నుండి విముక్తి పొందగలుగుతాడు. తైత్తిరీయోపనిషత్తు యొక్క ఋషి, తన అనుభవపూర్వకమైన సూక్ష్మ దృష్టితో శరీరంలో వ్యాపించిన ఇతర శరీరాలను వివరిస్తూ, ఇలా వ్రాశారు– ఈ స్థూల శరీరం కాకుండా, దీని లోపల మరొక శరీరం నివసిస్తుంది, దాని పేరు ప్రాణమయ, దీని ద్వారానే ఈ అన్నమయ శరీరం పూర్తి అవుతుంది. స్థూల శరీరం కంటే సూక్ష్మంగా ఉండటం వల్ల, దానిలోని ప్రతి భాగంలోనూ ప్రాణమయ (కీలకమైన) శరీరం వ్యాపించి ఉంటుంది. ఈ ప్రాణమయ శరీరం కూడా మనిషి ఆకారంలోనే ఉంటుంది. దేవతలు, మనుషులు, జంతువులు మొదలైనవి అన్నీ, ప్రాణాన్ని అనుసరించడం ద్వారానే సజీవంగా ఉంటాయి, ఎందుకంటే ప్రాణమే జీవుల ఆయువు, జీవితం, అందుకే దీనిని ప్రతి ఒక్కరి (జీవితం) ఆయువు అంటారు. దీనిని అర్థం చేసుకుని, ఏ సాధకుడైతే ప్రాణము యొక్క ఉపాసన బ్రహ్మ రూపములో చేస్తాడో అతను పూర్ణ ఆయుష్షును పొందుతాడు మరియు ఏ సాధకుడైతే గురువు సన్నిధిలో, గురువు యొక్క అనుగ్రహంతో ఈ ప్రాణ తత్వాన్ని తెలుసుకుంటాడో అతను అమరుడవుతాడు. ఈ ప్రాణము భగవంతుని నుండి పొందబడింది, అది అతని ద్వారానే ఉద్భవించిందని మహర్షి పిప్పలాది యొక్క అనుభవం. ఆ భగవంతుడే దానికి ఉపాదాన కారకుడు మరియు ఆయనే దాని సృష్టికర్త. దీని స్థితి భగవంతునిలో ఎలాగుంటుందంటే ఎలాగైతే మనిషి నీడ, మనిషి యొక్క ఆధీనములో ఉంటుందో. ప్రాణము మనస్సు యొక్క సంకల్పము ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది, అర్థం ఏమిటంటే, మరణ సమయంలో, ప్రాణి యొక్క

మనస్సులో వారి కర్మానుసారంగా, జీవుడి మనస్సులో ఏ సంకల్పము ఉంటుం దో, అలాంటి శరీరాన్ని వారు పొందుతారు.

యం యం వాపి స్మరన్భావం త్యజత్యన్తే కలేవరం.|

తం తమేవైతి కౌన్తేయ సదాతుద్భావభావిత: ||

తాత్పర్యము-- ఓ కుంతీపుత్రుడా! అర్జునా! మనిషి ఆఖరి సమయములో ఏ భావాలను స్మరిస్తూ శరీరాన్ని త్యజిస్తాడో వాటినే పొందుతాడు. ఎందుకంటే అతను ఎప్పుడూ ఆ భావముతోనే భావితుడై ఉంటాడు గనక. గీత 8/6

హే అర్జునా! ఈ మనిషి తన శరీరాన్ని విడిచిపెట్టే అంతిమ సమయ ములో ఏ-ఏ భావాలను గుర్తుంచుకుంటూ, శరీరాన్ని త్యజిస్తాడో అతను ఎల్లప్పుడూ ఆ భావాలను అనుభవించిన కారణమున వాటినే పొందుతాడు. జడ్‌భరత్ తన జీవితము చివరి దశలో జింక(లేడి) పిల్ల ను పెంచుకుంటూ ఉండడం వలన ప్రాణాలు పోయిన క్షణాల్లో ఆ జింక పిల్లను అతను తలచుకుంటూ తన శరీరాన్ని విడిచిపెట్టడం వల్ల జడ్ భరత్ మరొక జన్మలో, జింక పిల్లగా పుట్టాడు.

వేదాంతం ప్రకారం, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ మరియు ఆనందమయ అనే ఈ ఐదు తొడుగులు ఆత్మను చుట్టిపెట్టినట్లు కనిపిస్తాయి. అన్నమయ కోశము ఈ స్థూల శరీరము, మరియు అన్నింటి కన్నా బాహ్య ఆవరణ కూడా. దీని లోపల ప్రాణమయ కోశము ఉంది దాని

అంతర్గతములో ఇంద్రియాలు ఉన్నాయి. దీని లోపల మనోమయ కోశము ఉంది, దీని రాజు మనస్సు, దీని లోపల విజ్ఞానమయ కోశము ఉంది దీని రాజు బుద్ధి. దీని లోపల ఆనందమయకోశము ఉంది, ఎవరి రాజు అయితే అహంకారమో. ఈ అహంకారముతో అవ్యక్తము కలిసింది. వెలుపలి కోశము యొక్క లయము అనేది ఏమిటి అంటే, దాని వెనువెంటనే ఉన్న అంతర్గత కోశంలో దాని యొక్క లయము కావడము. ఆఖరున ఆనందమయ కోశం యొక్క లయం ఆత్మతో జరుగుతుంది దేనికైతే పరాత్పర్యపురుషుడు అనే సంజ్ఞ ఇవ్వబడినదో ఇదే పంచకోష్ భేదన ప్రక్రియ, దీని ద్వారా సాధకుడు, ఆత్మలో ఉపనీతుడై, లీనమై, కామరూపమై ఉన్న, బలీయమైన శత్రువుడి సంహారము చేస్తాడు. జీవునికి మరియు భగవంతునికి మధ్య ఉన్న ఏకైక అవరోధం అహంకారము, ఇదే జీవిని ఆపుతుంది. భగవంతుడు స్వయంగా శ్రీమద్ భాగవతములో తన ప్రియ శిష్యుడైన ఉద్ధవుడికి ఇలా చెప్పారు –

శోక హర్ష భయ క్రోధ లోభ మోహ స్పృహాదయ:|

అహంకారస్య దృశ్యంతే జన్మ మృత్యుశ్చ నాత్మన:||

శ్రీమద్ భాగవతము 11/28/15

హే ఉద్ధవ్! దుఃఖం, సంతోషం, భయం, కోపం, దురాశ, అనుబంధం, కోరిక మరియు జనన మరణాలు ఇవి అహంకారానికి సంబంధించినవి, ఇవి ఆత్మకు

సంబంధించినవి కావు. ఆత్మకు వీటన్నింటితో ఏ సంబంధం లేదు, ఆత్మ అనుబంధం నుండి విముక్తమైనది.

మా గురు మహారాజ్ గారు ఈ మార్గంలో చాలా విప్లవాత్మకమైన చొరవ తీసుకున్నారు. అదేమిటంటే, కింది నుంచి పైకి ఎక్కకండి, పైకి ఎక్కి కిందకి దిగండి. ధారణ, ధ్యానం ద్వారా సమాధి సాధించబడదని చాలా కొద్ది మంది మాత్రమే అర్థం చేసుకుంటారు, కానీ సమాధి ద్వారా ధారణ ధ్యానం మరియు ఆసనాలు మొదలైనవి అన్నీ సాధించబడ తాయి. ఇంతకు ముందు మనం కూడా ఇలాగే అనుకునేవాళ్ళము పుస్తకాలలో వ్రాసి ఉన్న క్రమము సరైనది అని, కానీ ఒక మహానుభావుడు (గురు మహారాజ్) దయతో మా కళ్ళు తెరిపించినప్పుడు(జ్ఞానము ఇచ్చినప్పుడు), అక్కడ రహస్యం వేరే ఉండేది, అప్పుడు మేము మా తప్పును గ్రహించాము. ఎలాగైతే పాదాల మీద నీరు పోస్తే శరీర మంతా తాజాదనాన్ని కొంచం ఆలస్యంగా పొందుతుందో, తలపై నుండి కొంచం నీరు పోసినా వెంటనే శరీరం యొక్క భాగాలన్నీ చల్లగా మరియు తేమగా అయిపోతాయి. అదేవిధంగా, సమాధి యోగానికి తల వంటిది . ముందుగా దానిలోకి (సమాధిలోకి) ప్రవేశించి, ఆ అందమైన పరమాత్ముడి ప్రసన్నవదన ము యొక్క సంగ్రహావలోకనం చేసే ప్రయత్నం చెయ్యండి. వారి మనోహరమైన చిత్రం మీ ముందు కనిపించిన క్షణమే, స్పష్టంగా లేదా అస్పష్టంగా నైనా, ఆ క్షణము మీరు ఆశ్చర్యపోతారు. ఆ సమయంలో మీ మనస్సుకు అవగాహన ఉండదు, మీ బుద్ధి ఆ రూపాన్ని చూడటంలో నిమగ్నమై ఉంటుంది. ప్రాణము

యొక్క సంచలన ఆగి పోతుంది, ఇంద్రియాలు బలహీనమవుతాయి మరియు వాటి పనిని నిలిపివేస్తాయి. శరీరం ఉన్నట్లే అనిపించదు మరియు సాధకుడు తాను కూర్చున్న దిశలోనే కూర్చుని ఉండిపోతాడు, చెడు ఆలోచనలు తలె త్తవు, మంచివి కూడా రావు, ఏ మంచి లేక చెడు కర్మలూ జరగవు. ఇలాంట ప్పుడు యోగంలో ఏ భాగం నెరవేరలేదు, ఇదే కదా పై నుండి క్రిందికి చేరడము. ఇది రాజయోగం యొక్క విపరీతకరణీ ముద్ర, దేని జ్ఞానాన్ని అయితే సంపూ ర్ణ అనుభవజ్ఞుడైన మరియు సమర్థుడైన సద్గురువు యొక్క అనుగ్రహంతో సాధ కుడు పొంద గలుగుతాడో, లేకపోతే సాధకులందరూ పోరాడి అలసిపోతారు మరి యు వారు ఏమీ పొందలేకపోతారు. గురు మహారాజ్ చాలా సరళంగా మరియు సులభంగా వివరించిన విపరీతకరణీ ముద్ర యొక్క అర్థం అదే మార్గం. ఒక అన్వేషకుడు దిగువ నుండి ఎక్కడం ద్వారా పైకి చేరుకుంటాడు మరియు అక్కడ ఉన్నాడు అనే అన్ని విషయాల గురించి జ్ఞానాన్ని పొందుతాడు, అదే విధంగా అతను పైకి ఎక్కేటప్పుడు మరియు క్రిందికి వస్తున్నప్పుడు జ్ఞానాన్ని పొందవచ్చు. కింద నుండి ఎక్కే వ్యక్తికి కనిపించిన అవే విషయాలు పై నుండి దిగినప్పుడు కూడా చూడవచ్చు.

ఈ విలక్షణమైన మరియు సులభమైన సాధన కోసం, పరమ సమర్థ గురు మహారాజ్ సాధకుని కోసం రెండు ప్రధాన కార్యాలను వ్రాశారు - 'ఒకటి సాధకు డు తమ ధ్యానాన్ని ఏ పరిస్థితిలోనూ గురువు నుండి తప్పించకూడదు, ఇటు అటు తిరుగుతున్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు, కూర్చున్నప్పుడు, తినేటప్పుడు

లేదా త్రాగేటప్పుడు గురువు నుండి తన దృష్టిని మరల్చకూడదు ప్రతి సమయ ము మనస్సు యొక్క దృష్టి గురువు వైపు ఉండాలి, తద్వారా వారి నుండి వచ్చే ప్రకాశము యొక్క ప్రవాహం ఢీకొన్న తర్వాత బయట ఉండిపోకుండా మనిషి యొక్క హృదయములోకి ప్వేశించి, ప్రభావం సృష్టించి, సాధకుడిని త్వరగా పైస్థితికి లేపుతుంది. రెండవ ముఖ్యమైన విషయం ఏమిటంటే, గురువుతో ఎల్లప్పుడూ అనుబంధం ఉండాలి. మనం పైకి ఎక్కామా, దిగజా రిపోయామా, మన పరిస్థితి బాగుందా, లేదా అనే సందిగ్ధంలో సాధకుడు ఎప్పుడూ ఈ విషయాలలో చిక్కుకోకూడదు. మీరు చూస్తూ ఉండండి. మీరు కేవలము దృష్టా మాత్రులే మంచి దృశ్యము వచ్చినా చూడండి, చెడ్డది వచ్చినా చూడండి. మీ గురువుపై పూర్తి విశ్వాసం కలిగి ఉండండి, వారు ఖచ్చితంగా మీకు మార్గాన్ని దాటడానికి సహాయం చేస్తారు మనం వారిపై ఆధారబడినప్పు డు, మనం ఎట్టి పరిస్థితుల్లోనూ క్రింద పడలేము.

కబీర్ సాహెబ్ చెప్పేది ఇదే –

ఉఠే-బైఠే ఖడే ఉతానే, కహేస్ కబీర్ హం ఉసీ ఠికానే

కబీర్ దాస్ గారు అంటారు 'నిలబడినప్పుడు, కూర్చున్నప్పుడు, మేము ఒకే స్థితిలోనే ఉంటాము అని. ఆ స్థితికి అప్పుడే చెరగలుగుతాము దేని గురించి అయితే ఈ శృతి వాక్యాలు ఉన్నాయో

అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరంపుండరీకం వేశ్మ దహరోఽ స్మిన్నన్ తరా|

కాశస్తస్మిన్ యదన్ తస్తదన్వేష్ట వ్యంతద్వావ విజిజ్ఞాసిత వ్యమితి ||

తాత్పర్యం -- ఇప్పుడు ఈ బ్రహ్మపురంలో(శరీరంలో) ఉండే, సూక్ష్మ కమల బ్రహ్మ సదృశమైన స్థానము ఉంది, ఇందులో ఏదైతే సూక్ష్మ ఆకాశం ఉందో మరియు దాని లోపల ఏ బ్రహ్మ అయితే ఉన్నారో, వారిని వెతకాలి మరియు వారినే విశేషంగా శోధించాలి మరియు ముఖ్యముగా దాని గురించి విశేషమైన జ్ఞానాన్ని పొందాలి. ఇదే కదా యథా బ్రహ్మాండే తథా పిండే దీని గురించి తెలుసుకోవడము మరియు దీనిని పొందడము గురు అనుగ్రహం ద్వారా మాత్రమే సాధ్యమవుతాయి. మన ప్రయత్నాలు ఫలించవు కానీ ఇలాంటి సమర్థ పురుషులు ఏమీ దాచుకోరని నేను విన్నాను, చూశాను -

గూఢవ తత్వ న సాధు దురావహిం , ఆరత్ అధికారీ జహం పావహిం |

తాత్పర్యము – సంత్ మహాత్ములు ఎక్కడైతే ఆర్తులను అధికారులను ఎప్పుడైతే చూస్తారో అప్పుడు గూఢ తత్వాలను దాచరు.

హే గురో ! మా పై కృప కలిగించండి.

******

4. ఓం పూర్ణమద: పూర్ణమిదం

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే|

పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే. ఓం శాంతి: శాంతి: శాంతి:

ఆ పరమాత్ముని పరిపూర్ణతను ప్రకాశింపజేస్తూనే ఈ మంత్రం మానవులకు సందేశాన్ని ఇస్తున్న ట్లుంది. ఆ పరమేశ్వరుడు అన్నివిధాలుగా సం పూర్ణుడు. ఆ సంపూర్ణమైన పరబ్రహ్మ మాత్రమే సంపూర్ణమైనది కనుక ఈ ప్రపంచం కూడా సం పూర్ణమైనది. పూర్ణము లోంచి పూర్ణము తీసేస్తే పూర్ణమే మిగులుతుంది. ఆ పరబ్రహ్మ పరమా త్ముడు సచ్చిదానంద ఘనుడు, అంటే సత్ చిత్ ఆనంద ము ఆయన స్వరూపం. ఈ జీవుడు కూడా అతనిలో భాగమే, అప్పుడు దాని లో అసంపూర్ణత్వం ఎక్కడనుండి వచ్చింది? నిజానికి, ఈ అసంపూర్ణత ప్రకృతి బంధం యొక్క బహుమతి. ప్రకృతి ప్రసాదించిన అజ్ఞానం ఒక్కటే దీనికి కార ణం, అందుకే మనిషి ఆ పరమాత్ముడి అంశము అయినాకానీ వారిని పోల్చుకో లేక పోతున్నాడు, ఈ అజ్ఞానం వల్లనే వారు దుఃఖంతో, బాధలతో, కష్టాలతో చిక్కుకు పోయారు. అహంకారముతో ఇలా చెప్పుకునేవాడు, నేను ఆ బ్రహ్మాను తెలుసుకున్నానని, నిజానికి అతను తెలుసుకోనేలేదు, కేనోపనిషత్లో ఋషి యొక్క వాణిలో ఇలా సూచించినట్లు తెలుస్తుంది-

యస్యామతం తస్య మతం మతం యస్య న వేద స:|

అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్ కేన. 2/3.

అంటే ఎవరైతే బ్రహ్మను తెలుసుకోలేనని నమ్మేవాడో అతడికి బ్రహ్మ ఎవరో తెలుసు, కానీ ఎవరైతే బ్రహ్మ నాకు తెలుసు అని నమ్ముతాడో అతడికి తెలియ దు. నిజానికి తెలుసు అన్న అహంకారం ఉన్నవారికి ఆ బ్రహ్మతత్త్వం తెలియ దు మరియు తెలుసు అనే అహంకారం లేనివారికి ఆ బ్రహ్మతత్త్వం తెలుస్తుంది, అంటే వారికి అది ప్రత్యక్షంగా తెలుస్తుంది. ఆ పరమేశ్వరుడిని సాక్షాత్తుగా తెలుసుకోవాలనే కోరిక ఉన్న మహా పురుషులు మాత్రమే ఆ భగవంతుడిని తెలు సుకోగలుగుతారు, ఎవరిలోనైతే లేషమాత్రము అహంకారం కూడా మిగలలేదో. నిజానికి అక్కడ, ఇక్కడ ఎన్నో పుస్తకాలు చదివాక, అవి తనకు తెలుసునని గర్వపడడం, వాదించుకోవడం అలవాటు చేసేసుకుంటాడు. పరమ భాగవత్ పండిట్ జీ మహారాజ్ గారి ఒక సంస్మరణ నా మదిలో మెదులుతోంది. ఒకసారి వారణాసిలో చాలా మంది మేధావులైన, పండితుల సమావేశం జరిగి నప్పుడు, పరమ భాగవత్‌జీని ఆహ్వా నించారు. వారిని ప్రజలు ప్రశ్నలు అడగ డం ప్రారంభించారు మరియు వారు సమాధానాలను పొందుతూనే ఉన్నారు. అక్కడ చాలా సబ్జెక్టులలో ఎం.ఏ చేసిన ఒక పెద్దమనిషి తన పాండిత్యానికి గర్వపడి వాదించడం అలవాటు చేసు కున్నాడు, అసహనంతో మళ్లీ మళ్లీ మాట్లాడే అవ కాశం రావాలనుకున్నాడు. ఆ విద్వాంసులు పం డిట్‌జీ మహారాజ్‌కి తమ పుస్తక జ్ఞానం గురించి చాలా గర్వంగా చెప్పారు. పండిట్‌జీ మహారాజ్ ఆ పెద్దమనిషితో,

మొదట మీరు మీ హృదయ రూపంలో ఉన్న స్లేట్‌ను (పలకను)శుభ్రం చేసుకోం డి, అప్పుడే మీరు నా ఉద్దేశాన్ని అర్థం చేసుకో గలరు. ఈ వాదనలో మీరు ఏమీ నేర్చుకోలేరు అని అన్నారు. అందుకు ఆ పెద్దమనిషి చాలా సిగ్గుపడ్డాడు. నిజానికి ఈ అరకొర జ్ఞానం మనల్ని ఎక్కడా బ్రతకనివ్వదు.

మానవులే కాదు, దేవతలు కూడా తమ ప్రతిష్ట, పదవి, విజయం మొద లైన వాటి గురించి గర్విస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహంవల్లనే దేవతలు రాక్షసులపై విజయం సాధించారు. ఈ విజయం ఆ దేవుడిదే, దేవుళ్లు కేవలం నిమిత్త మాత్రులు, కానీ వారు దీనిని పట్టించుకోలేదు. ఆ పరమేశ్వరుని కృపను మరచి, తమ స్వశక్తితో, పరాక్రమంతో రాక్షసులను ఓడించినది తమ మ హిమ గా భావించారు. అహంకారంతో, వారంతా మనం చాలా శక్తివంతులమని మరి యు మన శక్తితో రాక్షసులను ఓడించామని నమ్మడం ప్రారంభించారు. వారి ఈ అహంకారము ఆ పరమే శ్వరుడి దగ్గర దాగలేక పోయింది మరియు పరమా త్ముడు వారి అహంకారాన్ని (అజ్ఞానాన్ని) తొల గించడానికి యక్ష రూపంలో కనిపించాడు. భగ వంతుడు గర్వాన్ని హరించేవాడు, భక్తుల అహంకారాన్ని నాశనం చేసేవాడు. నీవు 'జాతవేద' పేరుతో ప్రసిద్ధుడవు అని ఇంద్రుడు అగ్నిదేవునికి చెప్పాడు. నీవు అత్యంత తెలివైనవాడివి, సర్వజ్ఞుడివి, ఈ యక్షు డు ఎవరో మీరు తెలుసుకోండి. అగ్నిదేవుడు వెంటనే ఆ యక్షుడి దగ్గరికి చేరు కున్నాడు, ఆ దివ్య యక్షుడు అగ్ని దేవుడిని చూసి - 'ఎవరు నువ్వు?' అని అడిగారు, నేనే ప్రసిద్ధ అగ్నిదేవుడని, నేను జాతవేదం పేరుతో ప్రసిద్ధుడను అని

గొప్ప గర్వంతో చెప్పడం ప్రారం భించాడు. ఆ యక్షుడు చాలా ప్రశాంతంగా అడి గాడు 'నీలో ఏ శక్తి ఉంది? నీవు ఏమి చేయగలవు?' అగ్ని గర్వంగా చెప్పడం ప్రారంభించాడు – అరే! నేను కోరుకుంటే, ఈ భూమిని పూర్తిగా బూడిద చేయగలను అని అన్నాడు. ' ఆ దివ్య యక్షుడు ఒక గడ్డిపోచని అగ్ని ముందు పెట్టి కాల్చు అన్నాడు. అగ్నిదేవుడు తన పూర్తి శక్తిని ఉపయోగించాడు కానీ ఆ గడ్డి పోచ అలాగే ఉండిపోయింది. అప్పుడు అతను చాలా సిగ్గుపడుతూ వెళ్లిపోయాడు. వాస్తవానికి, అగ్నిలో మండే శక్తి దేవుని నుండి పొందబడింది. ఆ భగవంతుడు ఆ శక్తిని ఆపేశాడు, అప్పుడు అగ్నికి ఏమి శక్తి ఉంది? ఇంద్రుని ఆ జ్ఞతో వాయుదేవుడు ఆ యక్షుని ముందు చేరు కున్నాడు. అప్పుడు యక్షుడు వాయుదేవుడిని అడిగాడు, నీవు ఎవరు, నీ శక్తి ఏమిటి? అప్పుడు వాయుదే వుడు గర్వంగా' నేను ప్రసిద్ధ వాయు దేవుడిని, నేను మాతరిశ్వా అనే పేరుతో ప్రసిద్ధు డిని, నేను కావాలంటే, భూమిపై ఉన్నదాన్ని ఎంచుకొని ఆకాశంలోకి ఎగురవేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాను. అప్పుడు ఆ దివ్య యక్షుడు ఆ గడ్డి పోచని వాయుదేవుని ముందు పెట్టి దానిని ఊదమని అడిగాడు. వాయుదే వుడు తన పూర్తి శక్తిని ఉపయోగించాడు కానీ ఆ గడ్డిపోచ అలాగే ఉండి పోయింది. ఆ వాయుదేవుడు కూడా అగ్ని లాగే సిగ్గుపడి వెళ్లిపోయారు. అప్పుడు ఇంద్రుడు స్వయంగా అక్కడికి చేరుకున్నాడు. యక్షుని స్థానంలో ఒక చాలా అందమైన షోడశి అమ్మాయి ఉమాదేవి సాక్షాత్తుగా కూర్చుని ఉంది అని వారు చూశారు. ఇంద్రుడు ఆ దేవిని అడిగాడు! ఈ దివ్య యక్షుడు ఎవరు? దేవత చెప్పారు వారైతే పరమాత్ముడే, అతను అగ్ని మరియు వాయువు రెండింటి

అహంకారాన్ని నాశనం చేయడానికి మాత్రమే దివ్య యక్ష రూపంలో కనిపించాడు, ఎందుకంటే మీరు ఆ దివ్య విజయాన్ని మీ మహిమ అని అను కోవడం ప్రారంభించారు. ఆ రహస్యమైన బ్రహ్మవిద్యను ఆ ఉమాదేవి నుండి స్వీకరించిన తర్వాత ఇంద్రుడు కృతజ్ఞతడు ఉన్నాడు. ఆ నిగూఢ జ్ఞానాన్ని వి న్నంత మాత్రాన బ్రహ్మ స్వరూపం యొక్క రహస్యం అర్థం కాదు, అందుకు ప్రత్యేక సాధనాలు కావాలి –

తస్యై తపో దమః కర్మేతి ప్రతిష్ఠా వేదా: సర్వాంగాని సత్యమాయతనమ్. కేన.

4/8

ఆ విద్య కొరకు తపః -తపస్సు (సాధన) దమ: - మనస్సు-ఇంద్రియాల-క్రియ-కర్మలను నిగ్రహిం చడానికి ఆధారం. విని, చదివి, బట్టీ పట్టి నేర్చుకు ని బ్రహ్మజ్ఞాని అవడం అంటే ఇది కేవలం బ్రహ్మ విద్యను అపహాస్యం చేసి మిమ్మల్నిమీరు మో సం చేసుకోవడమే. మహారాజా గోపీ చంద్ రాజు భవనాన్ని వదిలి అడవికి బయలుదేరినప్పుడు అతని తల్లి అతనితో క్లుప్తంగా ఇలా చెప్పింది - 'కుమారా! కోట లోపల ఉండడం అంటే బాహ్య శత్రువుల (లోపాలు మరియు దుర్గుణాల) నుండి తనను తాను రక్షించుకోవడం మరియు ఒకరి అంతర్గత బలాన్ని (సత్సంగము -జపము-తపము, సద్గురు శరణము) బలోపేతం చేసుకుంటూ ఉండాలి. సాధకుడు ప్రపంచం యొక్క దాడిని కూడా తప్పించుకోవాలి మరియు తన సాధనను బలంగా చేసుకుంటూ ముందుకు సాగాలి.

దీనికి ఒకేఒక్క ఉపాయము ఉంది-

'కవచ్ అభేద్ విప్ర గురు పూజా|

యహ సమ్ విజయ్ ఉపాయ న దూజా||

ఈ విజయానికి మరో ఉపాయము లేదు. అంటే శ్రీ గురువు పాదాల అఖండ ధ్యానమే అందమైన అభేద్యమైన కవచం. అటువంటి కవచాన్ని ధరించినవాడి సాధన సఫలమవుతుంది. పరమ్ భాగవత్ పండిత్ జీ మహారాజ్ ఇలా వ్రాశారు- 'గురువు సాధకుడిని లోపలి నుండి నిలకడగా ఉంచుతారు. ఇలా కాకపోతే, మంచి సాధకుడు కూడా జారుడు దారిపై ఆగలేకపోతాడు. అటువంటి జారే వాలుపై గొప్ప-గొప్ప యోగులు యతులు కూడా ఆగలేక పోయారు. నిజా నికి భగవంతుడే తన విశిష్టతను తెలియజేసేందుకు గురువు రూపంలో వస్తాడు.'

ఆత్మ భగవంతునిలో ఒక భాగం మరియు చైతన్యం కలిగి ఉన్నది. మానవ శరీరంలో ఉన్న చేతన మూలకం శరీరానికి స్పృహను అందించడమే కాకుండా, శరీరం యొక్క అన్ని విధులు మరియు కార్యకలాపాలను స్వయంచా లకంగా నిర్వహిస్తుంది. ప్రకృతితో సంబంధము కలిగి ఉన్నందువలన జీవుడు పరమాణువు, అందుకే శక్తి తక్కువ, జ్ఞానం తక్కువ. భగవంతుడు సర్వవ్యాపి (విభుచిత్) అందుకే అతను సర్వశక్తిమంతుడు మరియు సర్వజ్ఞుడు, మొత్తం సృష్టిలోని మూల-చైతన్యం మరియు ప్రతి కణంలో పూర్తిగా వ్యా పించి ఉన్నాడు.

భగవత్ ప్రాప్తి అనేది సాధించబడినది, అదైతే ప్రాప్తించని అజ్ఞానాన్ని తొల గించ డం మాత్రమే. ఈ సహజమైన అజ్ఞానాన్ని తుడిచివేయగల సామర్థ్యం గురు వుకు మాత్రమే ఉంది, ఈ అజ్ఞానం భగవంతుడు ఇచ్చిన జ్ఞానాన్ని కప్పివేసింది. గురువు ఆ అజ్ఞానపు తెరని తొలగిస్తాడు. అటువంటి సమర్థులైన గురువులు ఆ భగవంతుని జ్ఞానానికి ఘనీభూత రూపాలు, వారు సాధకుని అపరిపూర్ణతను ఆ పరిపూర్ణతలో మాత్రమే విలీనం చేస్తారు. స్వామి వివేకానంద గారి వాణి లో - 'ఆత్మ, స్వభావంతో సంపూర్ణ మైనది, కానీ ఈ సంపూర్ణత మాయతో కప్పబడి ఉంటుంది. ఆత్మ యొక్క స్వచ్ఛమైన రూపంపై, ప్రకృతి యొక్క ఆవరణ కప్ప బడి ఉంటుంది. అప్పుడు అలాంటి పరిస్థితిలో మనం ఏమి చెయ్యాలి? నిజానికి, మనం మన ఆత్మను ఏమాత్రం అభివృద్ధి చేసుకోలేము. సంపూర్ణమైన దానిని ఎవరు అభివృద్ధి చేయగలరు? గురువు యొక్క దయతో మనం కేవలం ముసుగును దూరం చేస్తాము మరియు ఆత్మ తన నిత్య స్వచ్ఛమైన, నిత్యముక్త రూపంలో కనిపిస్తుంది. ఈ శాశ్వతమైన విచక్షణ మన స్వచ్ఛమైన ఆత్మపై ఉన్న మాయ యొక్క ముసుగును తొల గిస్తుంది. ఏది సత్యం ఏది మిథ్య, ఏది శాశ్వతము? ఏది అశాశ్వతము ఈ భేదము గురించి తెలియబరచేది వివేకమా? ఈ విచక్షణ లేదా జ్ఞానాన్ని కేవలం గురువు అనుగ్రహం ద్వారా మాత్రమే పొందవచ్చు, మరొక ఇతర మూలం లేదు-

'గురు బిను హోఇ కి జ్ఞాస్ జ్ఞాస్ కి హోయి విరాగ్ బిను.

గావహిం వేద పురాణ సుఖ కి లహీఅ హరి భగతి బిను॥ 7/89 (క)

గురు బిబేక్ సాగర్ జగు జానా జిన్హహి బిస్వకర బదర్ సమానా॥ 2/181/1

రామ్ చరిత్ మానస్

నిజానికి మన స్వరూపం, ఆత్మ, స్వచ్ఛమైన చైతన్యం. మనము దేహము కాదు, మనస్సు కాదు, ఇంద్రియములు, బుద్ధి అహం కారము, అజ్ఞానము వలన మరియు మన స్వభావమును మరచిపోవుట వలన మనము దేహ ము, మనస్సు, బుద్ధినే మన అస్తిత్వముగా భావించి లోకములో చిక్కుకొని లోకముతో ముడిపడి ఉన్నము. ఆత్మయే నాశనము కానిది, అజ్ఞానము వలన నశించే ఈ శరీరాన్ని నేను, నాది అని భావిస్తుంది. తనకున్నఈ నమ్మ కంవల్ల ప్రకృతిజన్య (సహజమైన), సత్,రజ్,తమ్ అనే మూడు గుణాలకు అంటు కుపోయి మనిషి తన స్వభావాన్ని మరచిపోతాడు. రామకృష్ణ పరమహంసజీ ఒక కథ చెప్పేవారు. ఒక బాటసారి తన ఇంటి వైపు వెళుతున్నాడు, దారిలో ఒక భయంకరమైన అడవి ఉంది, అది రాత్రి, అతను దారి మరచిపోయాడు. అతను తన వైపుకు వస్తున్న ముగ్గురు దొంగలను చూశాడు, ఆ దొంగలని చూసి భయముతో వణికిపోయాడు అంతలో వారు అతని దగ్గర ఉన్నవాటిని దోచుకున్నారు, వారిలో ఒకడు బాగుతో చంపాలనుకున్నాడు, మరొకడు అతన్ని ఆపి -అతని రక్తం తో నీ చేతికి ఎందుకు మరకలు అంటించు కుంటు న్నావు, అతన్ని కట్టి ఇక్కడ వదిలి వేయడం మంచిది, అన్నాడు వారు అలాగే చేసి బాగా కట్టి వెళ్లిపోయారు. ఆ ప్రయాణికుడు తన మరణ గడియలను లెక్కిస్తున్నాడు, ఒక వ్యక్తి తన వైపుకు వస్తున్నట్లు చూశాడు. అతను దగ్గరికి వచ్చి అన్నాడు -

సోదరా! నన్ను క్షమించండి, నేను మూడవ బందిపోటుని, మిమ్మల్ని ఇలా కట్టివేయాలని నేను కోరుకోలేదు. ఇప్పుడు నేను మీ బంధాలను విప్పుతున్నాను. మీ ఊరిక దారి కూడా చూపిస్తాను. ఈ విధంగా బాటసారి అతన్ని అనుసరించి ఆ అడవి నుండి బయటకు వచ్చి ఇలా అన్నా డు. నువ్వు నాకు గొప్ప ఉప కారం చేశావు, ఇప్పుడు మీరు నా ఇంటికి వస్తే, నేను మీ కోసం ఏదైనా సేవ చేస్తానని ప్రార్థిస్తున్నాను. అప్పుడు దొంగ అన్నాడు ఇంతవరకే నా సీమ, నేను ఈ అడవి దాటి వెళ్లలేను.

నిజానికి, ఈ ప్రపంచంలోని అరణ్యంలో సంచరించే జీవి కేవలం బాటసారి మాత్రమే. ఈ మూడు గుణాలు తమోగుణం, రజోగుణం మరియు సతోగుణాలు బందిపోటుల లాంటివి అవి అతనిపై దాడి చేసి అతని నుండి ప్రతిదీ లాగేసుకుం టాయి. తమోగుణుడు అతనిని చంపాలని అనుకుంటాడు కానీ రజోగుణుడు అతన్ని కట్టి పడేయమని సలహా ఇస్తాడు కానీ సతోగుణుడు ఆ కట్టబడిన ప్రయాణికుడిని చూసి జాలిపడి అతని బంధాలను తెంచుతాడు. ఇది మాత్రమే కాదు, సద్గుణుడు అతనికి ఈ ప్రాపంచిక అరణ్యా న్ని దాటి తన (జీవ) లక్ష్యానికి పరమాత్ముడి దాకా చేరే మార్గాన్ని చూపిస్తాడు, కానీ సద్గుణుడికి పరమా త్మను చేరుకునే శక్తి లేదు, ఎందుకంటే అతని పరిమితి ప్రాపంచిక అరణ్యం వరకు మాత్రమే, ఈ సద్గుణం నిర్మలమైనది, నిర్వికారమైనది మరియు ప్రకాశమైనది, ఆ ఆనందం మరియు జ్ఞానం యొక్క ఆసక్తి వలన మనిషిని బంధనాలలో పడేస్తుంది. ఈ ఆసక్తి నుండి బయటపడటం మనిషికి సాధ్యం కాదు. ఈ కోరిక

మరియు ఆసక్తి యొక్క ఉత్పత్తి చిత్తములో రజో కారణంగానే పుడుతుంది. ఈ రజో గుణము రాగ స్వరూపంలో మాత్రమే ఉంటుంది. తమోగుణం మనిషిని అజాగ్రత్త, సోమరితనం మరియు నిద్ర ద్వారా మనిషిని బంధిస్తుంది. ఈ తమోగుణం అజ్ఞానం వల్ల పుట్టింది, మనలని తప్పు దారి పట్టిస్తుంది. మనిషికి సత్-అసత్ కర్తవ్యం-అకర్తవ్యం యొక్క జ్ఞానం దూరమవుతుంది. భగవంతుడు స్వయంగా ఇదే అంటారు అది ఏమిటంటే ఈ మూడుగుణాల కార్య రూపము సాత్వికము రజస్సు మరియు తామసము ఈ మూడు విధములైన భావాల ద్వారా ఈ మొత్తం ప్రపంచములోని అన్ని ప్రాణులు మోహములో పడి పోతున్నాయి, అందుచేతనే ఈ మూడు గుణము లను మించి నన్ను అవినాశిని తెలుసుకోడు అని భవంతుడు స్వయంగా చెప్పారు.

శ్లోకము -- దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।

మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ।। 7/14 ।।

- 'సుగుణాలతో నిండిన నా ఈ దివ్య భ్రాంతి అధిగమించలేనిది. నన్ను మాత్రమే ఆశ్రయించిన వారు ఈ భ్రాంతికరమైన శక్తిని దాటిపోతారు.

ఈ అలౌకికమైన, అంటే అత్యంత అద్భుతమైన త్రిగుణమయి మాయ చాలా దుర్భరమైనది, కానీ నన్ను మాత్రమే నిరంతరం పూజించే పురుషులు ఈ మాయను దాటేస్తారు, అంటే వారు ప్రపంచం నుండి తరించిపోతారు.

భగవంతుడు తనను తాను పొందే మార్గాలను స్వయంగా వివరించారు.

శ్లోకము : తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ ।

మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయమ్ ।।

కావున ఎల్లవేళలా నన్ను స్మరించుము మరియు పోరాడుము. మీ మనస్సు మరియు బుద్ధి నాపై స్థిరంగా ఉంటే, మీరు నిస్సందేహంగా నా వద్దకు వస్తారు.

8/7

హే అర్జునా! ఎల్లవేళలా నన్ను నిరంతరం స్మరించు మరియు యుద్ధము కూడా చేయి. ఈ విధంగా మనస్సు మరియు బుద్ధిని నాకు అర్పించినట్లైతే, నువ్వు ఖచ్చితంగా నన్ను పొందుతా వు. సంత్ పలటూ సాహబ్ ఇలా అంటున్నారు –

'దీపక్ బారా నామ్ కా మహల్ భయా ఉజి యార్ |

పలటూ అంధియారీ మిటీ బాతీ దీనీ టార్ ||

ఇది మాత్రమే జీవితంలో ఏదో ఒక విధంగా చేస్తూ ఉండాలి, అప్పుడే ఈ జీవితం సార్థకమవుతుంది. గురు మహారాజ్ గారితో ఇదే ప్రార్థించాలి, అది ఏమిటంటే మా అందరిపై ఇలాగే కృప చేస్తూ ఉండండి ఎందుకంటే **'గురు కృపా హి కేవలం'** ఆయన గొప్ప కృప మాత్రమే మనకు సహారా.

******

5.దూరాలు ఎక్కడ ఉన్నాయి

దూరాలు అనుకున్నవే కానీ ఎక్కడ ఉన్నాయి? ఇది మన భ్రమ మరియు అజ్ఞానమే అనిపించకోబడు తుంది. వారైతే దగ్గర కన్నా దగ్గర (అత్యంత సామీప్యము) ఉన్నారు ఎంత దగ్గర అంటే హృదయములోనే వచ్చి నివ సించారు, అయినాగానీ వారిని దూరముగా ఉన్నారని అనుకోవడము ఎంతవరకు సముచితము? మరొకరు మాట వదిలేయండి, భగవంతుడు స్వయంగానే తమ ప్రియ భక్తులను హెచ్చరిస్తూ ప్రబోధించారు-

ఈశ్వర: సర్వభూతానాం హృద్దేశేకఅర్జున తిష్ఠతి |

భ్రామయన్సర్వభూతాని యంత్రారూఢాని మాయయా||

హే అర్జునా! శరీర రూపమైన యంత్రముపై ఆరూఢమై (ఎక్కి) సంపూర్ణ ప్రాణులకు అంతర్యామిఅయిన ఆ పర మేశ్వరుడు తమ మాయతో, వారి కర్మానుసారము గా భ్రమణ చేయిస్తూ అన్ని ప్రాణుల హృదయాలలోనూ ఉన్నారు. ఇందువలన నువ్వు అన్నివిధాలా ఆ పరమే శ్వరుడి శరణులోకి చేరు. ఆ పరమాత్ముని కృపకారణము గానే నువ్వు పరమ శాంతిని మరియు పరమ ధామాన్ని పొందుతావు. ఆఖరున భగవంతుడు భక్తుడిని ఆశ్వస్తప రుస్తూ అంటారు –ఈ గోపనీయము కన్నా అతి గొపనీ యమైన జ్ఞానాన్ని నేను నీకు చెప్పాను. ఎందుకంటే నువ్వు నాకు అతి ప్రియుడవు. గోపనీయమైన జ్ఞాన మేమిటంటే నువ్వు భ్రమవశమున ఏమి అర్థము చేసుకున్నావంటే ఆ

పరమేశ్వరుడు దూరముగా ఉన్నాడని. వాస్తవమనము వారి సామీప్యాన్ని అర్థమే చేసుకోలేదు. పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ గారు చాలా సులువుగా వారు ఎక్కడున్నారో చెప్తూ అన్నారు --- 'ఈశ్వరుడిని వెతుకుతూ ఎక్కడకి వెళ్తావు వారైతే నీ మనస్సు యొక్క తరంగాలలోనే దాగి కూర్చున్నారు, ఎప్పుడైతే మనస్సు యొక్క తరంగాలు శాంతపడతాయో పరమేశ్వరుడు మీ ముందే ఉంటారు'. సంత్ శిరోమణి నానక్ మహరాజ్ గారు మానవ మాత్రుడిని జాగ్రత్ పరుస్తూ, ప్రేరేపిస్తూ ఇలా అన్నారు

నియరే హై సూఝత్ నహీస్ లానత ఐసే రింద్ |

నానక్ యహ సంసారకో హుఆ మోతియాబింద్ ||

ఆ పరమేశ్వరుడు అయితే దగ్గర కన్నా దగ్గర ఉండి కూడా మీకు ఎందుకు కనిపించడు? ఎలాగనిపిస్తోందంటే మానవ మాత్రుడికి కంటిశుక్లాలు (cataract) ఏర్పడి నట్లు ఉన్నాయి. ఈశావాస్య ఉపనిషత్ యొక్క ఋషి ద్వారా ఆ పరమాత్ముడి ఊహించలేనంత శక్తిని (potentiality) మరియు సమగ్రతను వైవిధ్యంగా వివరించబడినది-

తదేజతి తన్నైజతి తద్దూరే తద్వంతికే .

తదంతరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః

తాత్పర్యము ఏమిటంటే ఆ పరమేశ్వరుడు, నడుస్తాడు, నడవడు కూడా, (నిశ్చలంగా, అనిశ్చలంగా) ఒకే సమయములోనే పరస్పర విరోధభావ గుణాలు, క్రియలు ఎవరిలో ఉంటాయో వారే పరమాత్ముడు కదా! ఇది వారి ఊహించ లేనంత శక్తి యొక్క మహిమే కదా! ఆ పరమా త్ముడు దూరము కన్నా దూరము అంటే సర్వత్ర ఉన్నా రు, ఎక్కడ లేరు? వారు అంతర్యామి గనక వారు సామీ ప్యము కన్నా సామీప్యముగా ఉన్నారు. భక్త రైదాస్ గారి వాణి ఈ విధముగా ఉంది –

'సబ్ ఘట్ అంతర్ రమసి నిరంతర్ మైస్ దేఖస్ నహీస్ జానా'

తాత్పర్యము – పరమాత్ముడి విస్తరణ సర్వత్ర వ్యాపించి ఉన్నది, ఎంతవరకు అంటే ప్రతి ప్రాణి యొక్క హృదయములోనూ నివసించి ఉన్నాడు, కానీ మనము వారిని గుర్తించే కళను తెలుసుకోలేకపోయాము. ఒక శాయర్ వారిని చూసే స్థానాన్ని చూపిస్తున్నారు ---

దర్-ఐ-దిల్ ఆరజూ దరబాజ్-ఐ కాబే సే బెహతర్ థా|

అరే ఓ గఫ్లత్ కే మారే తూనే పేశానీ కహాస్ రఖ్ దీ ||

అరే ఓ అమాయకూడా! నువ్వు ఇలాహీ యొక్క దర్శనా ల కొరకు భ్రమలో పడి ఎక్కడ కాబా ద్వారానికి తలవంచ డానికి వెళ్ళేవు. కాబా ద్వారము కన్నా మించినది అయితే నీ హృదయము యొక్క ద్వారము. అర్థాత్ పరమాత్ముడి దర్శనము హృదయ మందిరములోనే కలుగు తుంది. ఈ స్థూల జగత్తులో ఉన్న

దేవాయాల లో మస్జిద్లలో వారి దర్శనము చేయించే సామర్థతలేదు. ఒక శాయర్ వారిని పొందే పద్ధతి చెప్తున్నారు–

బేఖుదీ హో జాయ్ ఐసీ, దిల్ సే మిట్ జాయే ఖుదీ|

ఉస్కో పానే కా తరీకా, ఖుద్ కో ఖో జానే మే హై ||

రహీమ్ లాంటి భక్తుడు అన్నారు- ఏ కళ్ళలోనైతే వారు వచ్చి నివసించారో అక్కడ మరొకరికి స్థానమే ఉండదు.

జిస్ సైనని ప్రీతమ్ బస్యో, తహస్ కిమి ఔర సమాయ్

భరీ సరాయ్ రహీమ్ లఖి, పథిక్ ఆపు ఫిరి జాయ్ ||

ఆ పరమేశ్వరుడు ఎచ్చటైతే ఉన్నాడో అచ్చటకి మన దృష్టి వెళ్ళనే వెళ్ళదు మనము అన్యత్రా వెతుకుతూ తిరుగుతున్నాము ఎలాగ ఆ పరమాత్ముడి దర్శనము లభిస్తుంది అని?

బేబస్ గిరే హువోస్ కే బీచ్ తూ ఖడా థా|

మైస్ స్వర్గ దేఖతా థా, ఝుకతా కహాస్ చరణ్ మే||

ఆ పరమాత్ముడు ఆపన్నుల(దు:ఖితుల) ద్వారాన్న నిలబడి మన దారి చూస్తాడు కానీ మనము మాత్రము వారిని కొండలపై, గుహలలో వెతుకుతూ ఉంటాము అలాంటప్పుడు ఎలాగ దొరుకుతాడు? భగవంతుడికి ఏ ఇల్లూ లేదు,

వారైతే సృష్టి యొక్క కణ-కణమున నివసిం చి ఉన్నారు. మనమైతే దీనులను, దు:ఖితులను తిర స్కరించి దేవాలయాలలో ఆ పరమాత్ముడిని వెతుకుతూ ఇటూ-అటూ తిరుగుతూ ఉంటాము. వాస్తవములో ఆ పరమేశ్వరుడి అసలైన ద్వారము ఇలాంటి దీనుల హృద యాలలోనే ఉంది. వారు దీనుల ఆర్త నాదములో, ఆకలిగా ఉన్న వారి ఆకలిలో, పీడితుల వస్త్రాలలో దొరుకుతారు. శ్రీ రామకృష్ణ పరమహంస అనేవారు –ఆ పరమేశ్వరుడిని చర్మ చక్షులతో ఎవరూ చూడలేరు. సాధన చేస్తూ-చేస్తూ ఈ శరీరము ప్రేమదే (ప్రేమమయము) అయిపోతుంది. కళ్లు ప్రేమవి, చెవులు ప్రేమవే. ఆ కళ్ళతోనే వారు కనిపిస్తారు, ఆ చెవులతోనే వారి వాణి వినిపిస్తుంది. ఈశ్వరుడిని చాలా విపరీతంగా ప్రేమిస్తేగాని వారి దర్శనము కలగదు. ఎక్కువ ప్రేమించడము వలన నలువైపులా ఈశ్వరుడే కనిపిస్తాడు . అంతిమ సమయములో వారు ఇదే అన్నారు –'ఈ అరణ్యములో మురళీ నాదము మ్రోగుతోంది, నేను అచ్చటకి చేరకుండా ఉండలేను, నా శ్యాముడు దారిలో నా కొరకు వేచి ఉన్నాడు. ఓ నా ఆత్మా! అంతస్తలములో నిమగ్నమైపో, సౌందర్యసాగ రములో మునిగిపో నీకు ప్రేమరత్నము ప్రాప్తిస్తుంది'. వాల్మీకి ఆశ్రమానికి చేరి రాముడు ఋషిని తమ నివాస స్థానము గురించి అడిగారు, మహర్షి చాలా సంకోచపూర్వ కముగా చెప్పారు-

పూన్చహు మోహి కి రహోస్ కహస్ మైస్ పూన్చ త్ సకుచాఉస్ |

జహోస్ న హోహు తహస్ దేహు కహి తుమ్హహి దేఖావోస్ ఠాఉస్ ||

రామ చరిత మానస్ 2/27

ఋషి ఇదే భగవంతుడిని అడిగేరు మీరు ఎచ్చటలేరో ఆ స్థానము ముందర చెప్పండి, మీరైతే సర్వత్ర ఉన్నారు అయినా కానీ మీరు ఉండగలిగే స్థానము చెప్తాను మీరు అచ్చట నివసించండి –

జినకే శ్రవణ సముద్ర సమానా, కథా తుమ్హరి శుభగ్ సరి నానా |

భరహిం నిరంతర్ హోహిస్ న పూరే, తిన్హకే హియ తుమ్హ కహుస్ గృహ రూరే ||

తుమ్హతే అధిక గురహిస్ జియస్ జానీ, సకల భాయ సేవహిస్ సన్మానీ ||

జాహి న చాహియ కబహుస్ కఛు తుమ్హ సుస్ సహజ సనేహు |

బసహుస్ నిరంతర తాసు మన సో రాఉర్ నిజ్ గేహు ||

తాత్పర్యము- ఎవరి చెవులైతే సముద్రము లాగ విశాల మైనవి ఉన్నాయో ఎవరికైతే మీ మనోహరమైన కథా రూపమైన నదులతో నిరంతరమూ నిండుతూనే ఉంటుం ది కానీ ఆ స్థితి రాదు, ఎప్పుడైతే ఆ జలము ఇంక చాలు అనే భావము వస్తుందో, అవి ఎప్పుడూ పూర్తిగా నిండిపో వు, ఇలాంటి మనుషుల హృదయాలలోను మీ కొరకు ఉత్తమమైన స్థానము ఉంది. ఎవరైతే

నీకన్నా ఎక్కువగా గురువుని భావిస్తారో అందరి పట్లా సన్మానము మరియు సేవా భావము ఉంటుందో, ఎవరికైతే ఎప్పుడూ ఏమీ కో రికలే ఉండవో అందరి కొరకు సహజమైన ప్రేమ ఉంటుం దో మీరు వారి హృదయములో నిరంతరముగా నివసిం చండి అదే మీ గృహము.

సంత్ వాయజీద్ బుస్తామీ తమ సమయములో ఒక ప్రసిద్ధి పొందిన సంత్, మాతృ భక్తుడు ఉండేవారు, ఎప్పుడూ తల్లి సేవలోనే నిమగ్నమై ఉండేవారు. ఒక మారు వారి మనస్సులో 'హజ్' యాత్ర చేయాలనే కోరిక కలిగినది. వారు బయల్దేరారు వారి అడుగడుగునా 'అల్లాహ' నామమే ఉండేది. వారి హృదయము చాలా నిర్మలమైనది ఉండేది కొన్ని రోజులు నడిచిన తరువాత వారు తిరిగి వచ్చేసారు. జనాలద్వారా కారణము అడిగినప్పుడు వారు చెప్పారు, దారిలో ఒక సైనికుడు కనిపించాడు, అతను అడిగాడు మీరు ఎక్కడకి వెళ్తున్నారు అని. నేను అతనితో చెప్పాను, హజ్ చేయడము కొరకు వెళ్తున్నాను అని , అప్పుడు అతను అన్నాడు –"అరే! నువ్వైతే ఖుదాని బుస్తామీ ఇంట్లో వదిలేసి హజ్ కొరకు మక్కా వెళ్తున్నావా"? ఇది వినగానే వారికి తమ ద్వారా జరిగిన తప్పు అర్థమై ఇంకా తిరిగి వచ్చి అమ్మ చరణాలపై పడిపోయారు. అమ్మ చాలా ఆశీర్వచనాలు ఇచ్చింది. అమ్మ యొక్క ఆ అనిర్వచ నీయమైన ప్రేమలో నిమగ్నమై ఆ పరమేశ్వరుడి దర్శనము పొందడము మొదలెట్టారు.

మహా జ్ఞాని ఉద్ధవ్, శ్రీకృష్ణుడి మిత్రుడు ఉండేవారు , అతను వారితో కూడా- కూడా ఉండేవారు కానీ కనిపిం చేది ఏమిటంటే దగ్గర ఉన్న వాళ్ళు

అంత జ్ఞానము పొందలేక పోతారు ఎంతైతే దూరమున్నవాళ్ళు పొందేస్తారో . ఎలాగైతే సూర్యుడి దగ్గరగా ఉన్నవారు దాని మెరుపు మూలాన్న సూర్యుడిని చూడలేక పోతారో, ఇలాగే మహా పురుషుల దగ్గర ఉంటూ కూడా వారి కృప లేకపోతే వారిని చూడలేక పోతారు, వారిని అర్థము చేసుకోలేక పోతారు. మహాజ్ఞాని ఉద్ధవుడు భగవంతుడితో పాటూ ఉండేవారు కానీ వారిని ఎక్కడ గుర్తించకలిగారు? వారు సాక్షాత్ ఆ పరమాత్ముడి సమక్షములోనే ఇదే అంటూ ఉండేవారు 'ఈశ్వరుడు నిరాకారుడు' అని. భగవంతుడు కూడా అనేవారు అవును 'ఈశ్వరుడు నిరాకారుడు' అని. భగవంతుడు తమ ప్రియమైన సఖుని పై కృప చెయ్యాల ని అనుకుంటూ ఉండేవారు, వారు ఏమి కోరేవారంటే ఏ విధముగానైనా జ్ఞానముతో దగ్ధమైన హృదయము ప్రేమ తో నిండిపోవాలని. ఇందుకే వారు ఉద్ధవుడిని గోపికల దగ్గ రకి పంపి గోపికలకు జ్ఞానము ఇవ్వమని చెప్పారు. ఈ మాట వినగానే ఉద్ధవ్ లాంటి జ్ఞాన పురుషుడి అహం పెరి గిపోయింది మరియు వారు గోపికలకు జ్ఞానము ఇవ్వడా నికి బయల్దేరారు. జ్ఞాన కో సందేశో దేతే న నైక తుమ్, దేఖి లేతే కాన్హా జు హమారీ అఖియన్ సోన్|గోపికలు ఉద్ధవుడితో అన్నారు- మీరు కృష్ణుడిని మా కళ్ళతో చూసివుంటే మీరు జ్ఞానము యొక్క సందేశము ఇవ్వ కపోదురు. ఆ ఉద్ధవుడి జ్ఞానము ఎక్కడ మిగిలింది? వారు పూర్తిగా కృష్ణమయము అయిపోయారు. ఇంక సర్వత్ర అందరిలోనూ కృష్ణుడే కనిపించడము మొదలైంది.

వాస్తవములో పరమాత్ముడు సర్వత్ర ఉన్నాడు. మన నలువైపులా పరమాత్ముడే కదా ఉన్నారు, వారు కాక ఇంక ఎవరూ లేనే లేరు. ఆ పరమాత్ముడి ఉపస్థితి ఎంత దగ్గరగా ఉంది అంటే, ఎలాగైతే ఒక చీకటి గదిలో ఎవరైనా దాగుడుమూతల ఆట ఆడుకుంటున్నట్లు. పర మాత్ముడి భక్తుడు అవ్వాలంటే మనకు వారిని చూసే అవసరము లేదు. భక్తి యొక్క అర్థము మనకు తెలు సు, అదేమిటంటే ఈశ్వరుడు ఈ బ్రహ్మాండము యొక్క అంధ కారమయమైన పొడుపు కథలోలాగ సర్వవ్యాపి మరియు మనతోపాటే ప్రతి అంగములోనూ ఉన్నారు కానీ చూసేది ఎలాగ? దీని కొరకు ఎవరైతే వారిని చూశారో వారి అనుభవము చేశారో వారి సాన్నిధ్యము మరియు కృప పొందకలగాలి. మనము వారిని సంతోషింపకలిగితే ఆ ఈశ్వరుడు అయితే మన అంగాలలోనే కనిపించడము మొదలవుతాడు. పరమ సమర్థ గురు మహారాజ్ గారు అయితే ఇదే వ్రాసారు- ఇంకా మీరు ఈశ్వరుడిని చూడనే లేదు, వారిని పొందడానికి ముంద ర వారిని కలవండి, ఎవరైతే ఈశ్వరుడిని చూశారో వారే మీకు ఈశ్వర దర్శనము చేయించగలుగుతారు. ఇలాంటి సమర్థుల ద్వారానే ఆ దృష్టి ప్రాప్తిస్తుంది అప్పుడే వారు అందరిలోనూ, సర్వత్ర కనిపించడము మొదలెడుతారు.

'దృష్టి జ్ఞానమయి కృత్వా పశ్యేద్ బ్రహ్మమయం జగత్'

ఒక శాయర్ (కవి) యొక్క పదాలు కూడా ఇదే అంటున్నాయి –

జాహిర్ కీ ఆఖోస్ సే తమాషా నా కారే కోయి|

హో దేఖనాతో దీదయే దిలవర్ కరే కోయి ||

గురువే ఆ దృష్టిని ఇస్తారు, ఆ దృష్టి మనము పొందగానే వారు సర్వత్ర , అన్నింటిలోనూ నిండి ఉన్నట్లు కనిపిస్తారు. గురు భక్తుడైన సంజయుడు వారి గురువు గారైన వ్యాసుడితో ఆ దృష్టి పొంది భగవంతుడైన కృష్ణుడు మరియు వారి భక్తుడైన అర్జునుడి రహస్యమయమైన సంవాదాన్ని వినడము మరియు చూడడము జరిగినది. వారు స్వయంగా ఇదే అన్నారు -నేను వ్యాస గురువు గారి కృపతో దివ్య దృష్టి పొంది, కృష్ణ పరమాత్ముడి మరియు అర్జునుడి మధ్యలో జరిగిన రహస్యమైన సంవా దాన్ని ప్రత్యక్షముగా విన్నాను మరియు చూశాను. హే రాజన్! శ్రీకృష్ణుడి ఆ అత్యంత విలక్షణమైన రూపాన్ని పున:-పున: స్మరిస్తూ వుంటే నా చిత్తములో చాలా ఆశ్చ ర్యము కలుగుతోంది మరియు నేను చాలా - చాలా సం తోషపడుతున్నాను. ఇదే గురువు యొక్క అహేతుకీ కృప.

పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ గారు వ్రాశారు-దీని కొరకు భాష ఉపయోగపడదు, దాని కొరకు నిశ్శబ్దముగా మౌనము వహించి మన హృదయాన్ని వారి వైపుకి తెరిచి ఉంచాలి, ఇలాంటప్పుడు దూరాలు ఎక్కడ మిగిలి పోయాయి? కొంత సేపు మౌనము వహించి చూస్తూ ఉండండి, గురు శక్తి మీలో ఎలా పనిచేస్తోందని? దానిని వదలకండి. పనిచెయ్యనివ్వండి మరైతే-

జిస్ సిమ్తు నిగాహెస్ ఉఠతీ హైం దీదార్ తుమ్హారే హోతె హైం|

హర శై మే తజల్లీ, హై పైదా, హర శై మే నజారే హోతె హై స్ ||

ఓ గురు మహారాజ్ గారూ! జీవితములో మాకు ఇదే కావాలి. మీరు మా అందరిపై కృప కలిగించండి.

****

6.మాయ అనేది ఏమిటి?

మాయ అనేది ఏమిటి? ఇది ఎలాంటిది? ఇది ఏ విధముగా మానవమాత్రులను రాత్రింబవళ్ళు భ్రమలో పడేస్తూ ఉంటుందో. మాయ అనేది సంస్కృత పదము దీని అర్థము–ఏదైతే ఏమీ లేదో, 'మా' యొక్క అర్థము లేదు. 'యా' యొక్క అర్థము – ఏదైతే అంటే ఏదైతే లేనే లేదో, దేనిదై తే అస్తిత్వమే లేదో. వాస్తవములో మాయ సృష్టి లోవ్యాపించిన ఒక మంత్ర శక్తి,(magical power) దేనివలనైతే అపరిమితమైన ఇంకా అవిభేద్యమైన (ఏదైతే విభజించబడదో) ఈ రెండింటి మధ్యలో నూ ఒక సీమ (పరిమితి) మరియు భేదము యొక్క సమానత్వములోను ఒక స్పష్టమైన అనుభూతిని కలిగిస్తోందో. ఒక పాశ్చాత్య దార్శని కుడు ఇమర్శన్ గారి దృష్టిలోను–మాయ అభే ద్యమైనది, అది సాలె గూడు కట్టినట్లు అల్లుతూ పోతుంది దాని మనోహరమైన చిత్రాలకు ఏ అంతూలే దు . ఒక పొరపైన అనేక పొరలను అల్లేస్తుంది. ఇది ఎలాంటి మంత్రగత్తె అంటే, అత్యాశపరమైన మానవుడు మోసపోవడానికి దీనిపై నమ్మకము పెట్టేసు కుంటాడు.

జాసు సత్యతా తేస్ జడ్ మాయా, భాస్ సత్య ఇవ మోహ సహాయా|

రామ్ చరిత్ మానస్ 1/166/8

తాత్పర్యము – దేని సత్యత యొక్క మూలము లోనే మాయ ఉందో అది మోహము యొక్క సహాయము వలన సత్యము లాగే కనిపిస్తుంది (ఆభాసమవుతుంది).

పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ ఒక కథ చెప్పేవారు- ఒక మహాత్ముడు పిచ్చుకలను ఒక వేటగాడి వలలో పడుతూ ఉండడం రోజు చూసేవారు, వారికి వీటిపై చాలా జాలి వేసేది. ఒక రోజు వారు కొన్ని పిచ్చుకలకు ఒక పాఠము చెప్పారు. వేట గాడు వస్తాడు, వల వేస్తాడు, గింజలు వేస్తాడు, మేము అందులో చిక్కుకోము. ఈ పాఠాన్ని పిచ్చుకలు చాలా బాగా కంఠస్థము చేశాయి. ఒక రోజు ఇలాగే జరిగింది. వేటగాడు వచ్చాడు, వల విసిరాడు, గింజలు వేశాడు. పిచ్చుకలు ఆ వైపు కే ఎగిరి వెళ్లిపోతూ ఉండేవి, ఇదే అంటూ ఉండేవి మరియు ఆ వలలోనే చిక్కుకుంటూ ఉండేవి. ఇదే కదా మాయ యొక్క మోహనమైన రూప ము. మనిషి అకారణముగానే ఆ వలలో చిక్కు కుంటూ వెళ్ళిపోతాడు మరియు ఎలాగ చిక్కుకు పోతాడంటే ఆ మోహనమైన వలనుండి బయటకు రాలేకపోతాడు.

మాయా బస్య జీవ అభిమానీ, ఈస్ బస్య్ మాయా గుస్ ఖానీ ||

పర బస్ జీవ స్వబస్ భగవంతా, జీవ అనేక ఏక శ్రీకంతా||

జౌస్ సబకే రహ్ జ్ఞాన ఎక రస్, ఈశ్వర్ జీవహిస్ భేద కహాహూ కస్ ||

ఈ మాయ యొక్క పట్టులో చిక్కుకున్న ఆ జీవుడు ఎవరైతే ఆ పరమాత్ముడి అంశమో, అహం మూలాన్న ఆ పరమాత్ముడిని మర్చి పోయాడు, ఏ విధముగానైనా ఆ జీవుడికి ఈ జ్ఞానము కలిగితే, ఈశ్వరుడే సర్వస్వము, మాయ యొక్క అస్తిత్వము లేదు అని, అప్పుడు జీవుడిలోనూ ఈశ్వరుడిలోనూ ఏమి తేడా మిగిలింది? కానీ మాయ యొక్క ఆకర్షితమైన వలలో చిక్కుకున్న ఆ జీవుడు ఆ మాయని తెలుసుకోలేక పోతున్నాడు దేని బంధము లోనైతే జీవుడు చిక్కుకుని ఉండడ వలన ఆ పరమాత్ముడినే తెలుసుకోలేక పోతున్నాడు మరి యు తనను తానే తెలుసుకోలేకపోతున్నాడు ఎవరి అంశమో ఆ జీవుడు అని. వాస్తవములో ఇదంతా మాయా కృతమైందే, ఇక్కడ సంసారములో ఏదైతే నలువైపులా వ్యాపించి ఉందో.

'మాయా కృత్ గుణ దోష అనేకా, మోహ మనోజ్ ఆది అవివేకా. కామము, క్రోధము, లోభము మోహము ఇవన్నీ కూడా మాయ ద్వారా చేయ్యబడినవే వీటినుంచి ఎవరు బయట పడ గలిగేరు? ఇచ్చట నారదుడి లాంటి భక్తుడికి కూడా కామము బాధ పెట్టేసింది మరియు ఆ రాజకుమారిని పొందడము కొరకు భగవంతుడి స్వరూపాన్నే అడిగేశారు. –

'ఆపస్ రూప్ దేహు ప్రభు మోహీ. ఆస్ భాంతి నాహీన పావంస్ ఒహీ'||

అస్ కహి పరెఉ చరస్ అకులాఈ, నిజ్ తను ప్రగటి ప్రీతి ఉర ఛాఈ||

భగవంతుడు నారదుడి లాంటి భక్తుడి ఆర్త దశ చూసి వారికి నమ్మకము కలిగించారు అదే జరుగుతుంది ఏదైతే మీ కొరకు హితకరమైనదో కానీ ఆ భక్తుడు ఆ మాయ వశ్యమున భ్రమలో పడిపోయారు, బుద్ధి ఎక్కడ పని చేస్తుంది అది కూడా మాయ యొక్క బంధనములో ఉండి భక్తుడిని భ్రమలో పడేసేస్తుంది. అదైతే భగవంతుడి లీల ఉండేది మాయ ఉండేది, ఎక్క డా ఏ స్వయంవరమూ ఉండేదే కాదు ఆ కల్పిత రాజకుమారి కూడా ఉండేది కాదు. నారదుడు ఆ రాజకుమారిని పొందలేకపోయా డు ఇందుకు కోపము వచ్చి తను పరమాత్ముడినే శపించే స్తాడు. భగవంతుడు కూడా ఆ భక్తుని ద్వారా ఇవ్వబడిన శా పాన్ని స్వీకరించి వారిపై కృప కలిగించారు. మాయ యొక్క ఆవరణ ఏదైతే నారదుడి లాంటి భక్తుడిని దు:ఖ పరుస్తూ ఉండేదో, దానిని తొలగించారు ఇదే మాయ యొక్క ప్రపంచము, ఎక్కడైతే నారదుడిలాంటి జ్ఞాని మరియు భక్తుడు కూడా భ్రమలో పడిపోయాడో. ఇంక భక్తుడు భగవంతుడితో పలుమారులు ఇదే ప్రార్థించారు మాయ యొక్క ప్రకోపములో, బంధనములో ఇంక తిరిగి చుట్టుముట్టుకోకూడదని.

ఇంతవరకే కాదు హనుమంతుడిలాంటి భక్తుడు మరియు వీర పురుషుడు కూడా ఈ మాయ యొక్క ఆవరణాల భ్రమలో పడ్డారు. రాముడూ, లక్ష్మణుడూ సీతమ్మతల్లిని వెతు క్కుంటూ ఇక్కడా అక్కడా భ్రమణ చేస్తూ ఉండేవారు. బాలి తమ నమ్మకమైన వీర పురుషులతో సహా ఋష్యమూక పర్వతముపై, తమ సహోదరుడు సుగ్రీవుడి భయము కారణముగా ఉండేవాడు. రామ లక్ష్మణులు

ఆ వైపుకి వస్తూ ఉండడము చూసి హనుమంతుడితో అడిగారు ఈ రాజకుమారులు ఎవరని. ఇటు వైపుకి ఎందుకు వస్తున్నారు? మీరు బ్రాహ్మణ రూపము ధరించి కొంచము తెలుసుకోండి అని. హనుమంతుడు ఎప్పుడైతే ఛద్మరూపములో వారి సమక్షముగా చేరి వారి పరిచయము అడిగారో అప్పుడు రాముడు తమ పరిచయము ఇచ్చి వారి పరిచయము కూడా తెలుసుకోవడానికి కోరారు. భక్తుడు తమ ఇష్టుడిని పోలిక పట్టి చరణాలపై పడిపోతారు మరియు అంటారు , నేను మీ పరిచయము అడగడము న్యాయసమ్మతమే కానీ, మీరు ఒక సాధారణ మనిషి లాగా తెలుసుకుందామనుకున్నారు, మీరైతే త్రికాలజ్ఞులు, నేనైతే జీవుడిని, ఈ మోహనమైన మాయ వలన మిమ్మల్ని మర్చిపోయాను. ఇలా అంటూ-అంటూ భావ విభోరులు అయిపోయి తమ ఛద్మవేశాన్ని త్యజించి తమ అసలైన రూపాన్ని ధరించారు , భగవంతుడు ఆర్ద్ర చిత్తులు అయిపోతారు.

మోర్ న్యాయు మైస్ పూఛా సాఈస్, తుమ్హ పూఛహు కస్ నర్ కీ నాఈస్||

తబ్ మాయా బస్ ఫిరఉస్ భులానా, తా తే మైస్ నహిన ప్రభు పహిచానా ||

అస్ కహి పరెఉ చరస్ అకులాఈ, నిజ్ తను ప్రగటి ప్రీతి ఉర్ ఛాఈ ||

వాస్తవములో జీవుడు ఆ పరమాత్ముడిలోనే ఉన్నాడు కానీ అజ్ఞానవశమున ఆ పరమాత్ముడినే మరచిపోయి ఉన్నాడు ఎవరి అంశమైతే ఆ జీవుడో, అజ్ఞానముతో చుట్టబడి ఉండడము వలన ఏమీ తెలుసుకోలేక పోతున్నాడు, కింకర్తవ్యవిమూఢ స్థితిలో ఉన్నాడు. కబీర్ దాస్ గారి వాణిలో - మా అందరి దశ

ఆ చేప లాగే ఉంది, ఏదైతే నీటిలో ఉండి కూడా దాహముగా ఉందో మరియు దు:ఖ పడుతోందో.

జల్ బిచ్ మీస్ పియాసీ,మోహి సుని సుని ఆవే హాసీ|

వాస్తవములో ఎక్కడైతే అజ్ఞానము ఉందో అక్కడకు దు:ఖము ఎలాగ వచ్చి ఉంటుంది, ఆ చేప అజ్ఞానము వలన దాహముతో దు:ఖపడుతూ ఉండేది, దానికి ఎవరైనా జ్ఞానము ఇచ్చేవారు కావాలి, నువ్వు బోర్లాపడు, అప్పుడు నువ్వు నీళ్ళు తాగగలుగుతావు అని. ఇలాగ ఏ జ్ఞాని అయినా జ్ఞానము ఇవ్వగలుగుతారు, అరే! ఎక్కడికి పారిపోతున్నావు ఆగు. అప్పుడే తెలుస్తుంది.

పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ గారు మానవ మాత్రుడికి ఈ మాయతో జాగర్త పడే ఉపాయము తెలియబరుస్తూ వ్రాశారు – ఆగితే తెలుస్తుంది, దీనికొరకు కొంచము ఆగండి, ఇటు చూడండి ఎక్కడ నుండి శబ్దము వస్తోంది? ఎవరు పిలుస్తున్నారు? వారి మాట వినండి, వారి మాట పై విశ్వాసము పెట్టుకోండి, ఆగాలి అంతే -- ఆ పరమేశ్వరుడి వైపుకి కొంచము సేపు చూడండి, కాళ్ళు ఆగిపోతాయి, మనస్సు ఆగి పోతుంది. దృష్టి విడుతుంది, పని అయిపోతుంది, అవును నిజము ఓ అనంత యాత్రీ! ఇంతే సాధన.

ఎలాగైతే మధ్యాహ్నపు ఎండలో తపించిన మనిషికి నీడ ఇచ్చే చెట్ల క్రిందకి చేరినప్పుడు అన్ని కష్టాలూ మర్చిపోతాడు. ఈ విధముగానే ప్రపంచము యొక్క పెద్ద త్రయ తాపాలతో తపించి ఉన్న ఆ ప్రాణి, సంత్ మహాత్ముల దగ్గరకు చేరి

శాంతిని మరియు తృప్తిని పొందుతారు. వారి దర్శనాల నీడను మరియు శీతలమైన వచనాలు అమృతములాంటి లాభాన్ని ప్రసాదిస్తాయి, ఏ శాంతి కొరకైతే యజుర్వేదములో ఇలాంటి వర్ణన వచ్చిందో—

ఓం ద్యౌ: శాంతిర్-అంతరిక్షం శాంతిః

పృథవీ శాంతిర్-ఆపః శాంతిర్-ఔశధయః శాంతిః |

వనస్పతయః శాంతిర్-విశ్వే-దేవాః శాంతిర్-బ్రహ్మ శాంతిః

సర్వం శాంతిః శాంతిరేవ శాంతిః సా మా శాంతిర్-ఏధి: |

ఓం శాంతిః శాంతిః శాంతిః ||

యజు. 36 / 17

తాత్పర్యము – మా కొరకు ఆకాశము, అంతరిక్షము, పృథ్వి, జలము, ఔషధాలు, వనస్పతులు, విశ్వేదేవా మరియు బ్రహ్మ అందరూ శాంతి ప్రసాదించేవారు అవ్వాలి, నలువైపులా శాంతే ఉండాలి. సంత్ మహాత్ముల దగ్గరకి చేరినప్పుడు సర్వత్ర ఇంకా అందరిలోనూ శాంతి వ్యాపించి పోతుంది. ఈ మానసిక వ్యాధులు కామము, క్రోధము, లోభము, మోహము, మద, మాత్సర్యాలు అన్నీ శాంతపడిపోతాయి, పురుషుల సుగంధము అయితే కొంత సేపటివరకే ఉండగలుగుతుంది కానీ సంత్ మహాత్ముల సుగంధము యుగ యుగాంతరాలవరకు సుగంధితముగా చేస్తూ వెళ్ళిపోతుంది.

మీకు తెలుసా! ఈ ప్రపంచము అంటే మీకు ఇంత మోహము ఎందుకు అయిపోయిందో? ఒక్క క్షణము కూడా దీనిని వదలాలని ఉండదు. అది ఎందుకంటే వాస్తవములో ఈ ప్రపంచమంతా ఆ పరమానంద స్వరూపుడైన ప్రభు యొక్క నీడ, ఆ పరమాత్ముడు వారి ఐశ్వర్యాలతో పాటూ ఈ విశ్వములో వ్యాపించి ఉన్నాడు, ఈ ఐశ్వర్యములో ఆ పరమాత్ముడు దాగిపోయినట్లు ఉంది, మనము వారి ఐశ్వర్యము యొక్క మెరుపులో వారిని ఎక్కడ చూడగలుగుతాము? వారి ఐశ్వర్యములోనూ మరియు నీడలోనూ వారిని మర్చిపోయాము, ఆ నీడ మరియు వెలుగుతోనూ విపరీతమైన ఆత్మీయత కలిగిందంటే మనము వారి ఆకర్షణలో దారి తప్పిపోయాము. దీనికి కారణము 'నేను' మరియు 'నాది'. జీవుడిలో 'నేను' నిండిపోయింది ఈ నేను(అస్మిత) కారణముగానే ఆ పరమాత్ముడిని మర్చిపోయి ఉన్నాము. ఈ 'నేను' నే కదా 'మాయ'. ఎంతవరకు అంటే బ్రహ్మ కూడా ఈ మాయ యొక్క చక్రవ్యూహములో చిక్కుకోకుండా ఉండలేకపోయారు.

హరి మాయా కర అమిత్ ప్రభావా, బిపుల బార్ జెహిస్ మోహి నచావా||

అగ జగమయ జగం ఉపరాజా, నహిస్ ఆచరజ్ మోహ ఖగరాయా||

వైనతేయ సంకర పహిం జాహూ, తాత్ అనత్ పూఛహు జని కాహూ||

బ్రహ్మ స్వయంగా ఈ 'నేను' (మాయ) తో నివృత్తి కొరకు కాగభుశుండిగారి ని శివుడి దగ్గరకు పంపడానికి ప్రేరేపించారు. పరమాత్ముడు వారికి భరోసా ఇస్తూ

అంటారు–అది ఏమిటంటే ఒక సంత్ కాగభుషుండి నీలగిరి పర్వతము మీద విరాజితులై ఉంటారు అక్కడకు చేరి చాలా సమయము వరకూ సత్సంగము యొక్క లాభాన్ని పొందండి అప్పుడు ఈ మోహ, మాయ, నుండి నివృత్తి కలుగుతుంది. ఇంత కన్నా ఇంక ఏ ఉపాయమూ లేదు.

తబహిస్ హోయి సబ్ సంసయ భంగా, జబ్ బహుకాల కరిఅ సతసంగా||

ఇంక ఇలాంటి జ్ఞాని పురుషుడి సాన్నిధ్యము పొంది గరుడగారు కృతకృత్యులు అయిపోయారు— అప్పుడు అందుకే స్వయంగా ఇలాగన్నారు—

మాయా జనిత బిపతి సబ్ గయి||

మెయిస్ కృతకృత్య భయఊస్ తబ్ బానీ|

సుని రఘుబీర్ భగతి రస్ సానీ ||

రామ్ చరస్ నూతస్ రతి భఈ |

మాయా జనిత బిపతి సబ్ గఈ ||

మోహ జలధి బోహిత తువ్హ భయే |

మొ కహస్ నాథ్ బిబిధ సుఖ దఏ ||

మో పహిస్ హొఇ న ప్రతి ఉపకారా |

బందఉస్ తవ పద బారహిం బారా ||

ప్రకృతి యొక్క మూడు గుణాలతో మోహిత మైన ఈ సమస్త జగత్తు, ఈ గుణాలపై ఆ పరమాత్ముడి గురించి ఏమీ తెలుసుకోలేదు అంటే వారికి పరమాత్ముడి గురించి ఏమి తెలియనే తెలియదు. సత్వ, రజ, తమ, మూడు గుణాల వృత్తులు ఉత్పన్నమవడము మరియు లీనమవడము అవుతూ ఉంటుంది. ఈ విధముగా మానవ మాత్రుడు ఈ మూడు గుణాలతోనూ మోహ జనితుడై పరమేశ్వరుడిని మరచి పోయాడు. ఈ గుణాల యొక్క వేరే అస్తి త్వము లేక రాజ్యము ఉంది అని ఒప్పుకుంటే ప్రాణి మాత్రుడు మోహములో పడిపోతాడు కానీ వారు గనక ఈ గుణాలను భగవద్ స్వరూపము అని అనుకుంటే ఎప్పటికీ మోహములో పడలేరు. పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ గారు ఇదే అనేవారు మాయను భోగ్య అనుకుంటే మాత్రము అది నిన్నే భోగిస్తుంది, ఆ మాయను తల్లి స్వరూపములో చూస్తూ ఉంటే మీకు శుభమే చేస్తుంది. రావణుడి ద్వారా అపహరించబడిన సీతమ్మ తల్లి తమ ఆభూషణాలను క్రింద పడేస్తూ వెళ్ళింది దీనివలనైతే భగవంతుడికి ఆ మార్గము తెలుస్తుంది, ఏ మార్గముపై ఆవిడ తీసుకువెల్లబడ్డారో. భగవంతుడు రాముడు లక్ష్మణుడికి ఆ ఆభూషణాలు అన్నీ చూపిస్తారు మరియు అడుగుతారు ఇవి అన్నీ సీతవేనా? లక్ష్మణుడు చాలా సహజమైన భావముతో అన్నారు, వీటిలోగనుక చరణాభూషణాలు ఉంటే నేను చెప్పగలుగుతాను ఎందుకంటే నేను ఎప్పుడూ అమ్మను వారి చారణాలకన్నా పైకి చూడనే లేదు. నేనైతే అమ్మ చరణాలనే చూస్తూ ఉన్నాను. ఇదే మాయను అమ్మ రూపములో చూడడము.

భగవంతుడు స్వయముగా ఇదే అంటారు అది ఏమిటంటే నేను ఈ మూడు గుణాలకన్నా పై స్థితి లో ఉన్నాను, సర్వతా అసంబద్ధుడిని, నిర్లిప్తుడిని. ఇలాంటి నా స్వరూపాన్ని గుణాలతో మోహితులైన మనుషులు తెలుసుకోలేరు, ఎందుకంటే ఏఏ గుణాలు మాయ కృతమైనవి, ఇందుకే అనబడినది.

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా |

మామేవ యే ప్ర పద్యన్తే మాయామేతాం తరంతి తే ||

తాత్పర్యము -నా (భగవంతుడి) ఈ గుణమయి మాయ చాలా దురత్యయము, దీనిని దాటడము చాలా కఠినము, ఎవరైతే నా శరణులో ఉంటారో వారే ఈ మాయను దాటగలరు. మామేవ పదానికి అర్థము ఏమిటంటే వారు అనన్య భావముతో నా శరణములోనే ఉంటారో.

ఆఖరున పరమేశ్వరుడు అంటారు

'మామేకం శరణం వ్రజ' – నా ఒక్కరి శరణములోకే రండి

యే త్యక్త లోక ధర్మాశ్చ మదర్థే తాస్ బిభర్మ్యహమ్ శ్రీమద్రా 10/46.4

తాత్పర్యము ఏమిటంటే ఏ మనుషులైతే నా కొరకే లౌకిక మరియు పారలౌకిక (లోక సంబంధమైన మరియు దైవ సంబంధమైన)

ధర్మాలను త్యజించుతారో వారి భారము పోషణాలు నేను స్వయముగా చేస్తాను.

యోగ క్షేమం వహామ్యహం గీత 8/227

భగవంతుడే శరణ్యుడు మరియు వరేణ్యుడు (శరణ్యుడు మరియు పూజ్యనీయుడు).

కబీర్ సాహబ్ శరణు పొందే మార్గాన్ని తెలిపారు

కబిరా హన్సనా దూర కరి రోనే సే కరి ప్రీతి |

బిస్ రోయే పాయే నహీస్ అపనా ప్యారా మీత్ ||

ఇదే కదా మనం అందరమూ చెయ్యాల్సింది అది ఏమిటంటే మన సమర్థ గురుదేవులను హృదయ పూర్వకముగా ప్రార్థిస్తూ ఉండాలి , ప్రాధేయ పడుతూ ఉండాలి అప్పుడే మనము ఈ మాయ అనే చక్రవ్యూహమునుండి బయట పడే సమర్థులము కాగలము. దాని కొరకే ధర్మదాస్ జీ లాంటి భక్తుడి వాణిలో –

ధర్మదాస్ కీ అరజ్ గుసాఈస్ అబకీ ఖేప్ నిభాయ్ దీజో జీ|

ఇదే ప్రార్థన మరియు అరదాస్ మీ శ్రీ చరణాలకు|

******

7. మనస్సు యొక్క రూపం

మనస్సు అంటే ఏ పదార్థము? ఇది ఆత్మ మరియు అనాత్మ మధ్య జీవించే ఒక విలక్షణమైన మరియు అద్భు తమైన వస్తువు. ఇది స్వయంగా అనాత్మ మరియు జడ మైనది, కానీ బంధం మరియు ముక్తి దీని అధీనములో ఉన్నాయి.

"మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః " ||

బంధాయ షయాసక్తం ముక్తం నిర్విషయం స్మృతం

బ్రహ్మవిందు ఉపని. 2/3

నిజానికి, మానవుల బంధానికి మనస్సే కారణం, విషయాలపై ఆసక్తి ఉన్న మనస్సు బంధానికి మరియు విషయాలపై ఆసక్తి లేని మనస్సు స్వేచ్ఛగా ఉన్నట్లు పరిగణించబడుతుంది, మనస్సు పై ప్రకృతి యొక్క మూడు గుణాల, (సత్వగుణము, రజోగుణం మరియు తమోగుణం) యొక్క ప్రభావము పడుతుంది వీటి వలన అది అపవిత్రం అవుతుంది. ఎప్పుడైతే అది రజోగుణాన్ని, తమోగుణాన్ని విడిచిపెట్టిందో, అది శుద్ధ సత్వగుణ యుక్తమైనప్పుడు మోక్షానికి కారణం అవుతుంది. వివేక ము మరియు వైరాగ్యము, లాంటి గుణాల ఔన్నత్యం ద్వారా స్వచ్ఛమైపోయిన మనస్సు, ముక్తికి కారణం అవు తుంది. కావున ముందుగా జ్ఞాని పురుషుల జ్ఞానము మరియు వైరాగ్యము దృఢపడాలి. ఆద్య

గురు శంకరా చార్య జీ మహారాజ్ మనస్సును ఒక భయంకరమైన పులిగా భావించి తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు -

'మనో నామ మహావ్యాఘ్రో విషయారణ్య భూమిషు.

చరత్యత్ర న గచ్ఛన్తు సాధవో యే ముముక్షవః ॥ - వివేక.చూడామణి . 178

అనగా మనస్సు అనే పేరుగల ఈ ఉగ్రమైన పులి విషయ రూపమైన వనంలో తిరుగుతుంది, ఎవరైతే ముముక్షులో, సాధువులో వారు అక్కడికి వెళ్లకూడదు, అంటే మోక్షాన్ని పొందాలనుకునే వారు విషయాలలోపడి ఆహ్లాదపడకూడదు, ఎందుకంటే ఈ మనస్సు ఎల్లప్పుడూ విషయాలతో తిరుగుతూ ఉంటుంది. విషయాలపై ఆసక్తి ని విడిచిపెట్టడం ద్వారానే మనస్సును జయించవచ్చు, ఇంక వేరే మార్గం లేదు, వాశిష్ఠునికి యోగ ఆద్యుడైన వశిష్ఠుడు శ్రీరామునితో ఇలా అంటారు - ఓ రామా! ఈ మనస్సు ప్రపంచానికి సృష్టికర్త మరియు సంరక్షకుడు. మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు, జీవితంలో పరమ శాంతి వస్తుంది మరియు ప్రపంచం యొక్క అనుభవం మసకబారుతుంది. మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడు, జీవుడు బ్రహ్మత్వాన్ని పొందుతాడు మరియు ప్రాణాల స్పందన కూడా ఆగిపోయినట్లు అనిపిస్తుంది. మనస్సే, ప్రపంచ రూపంలో ఉన్న మాయా చక్రానికి నాభి అంటే కేంద్ర బిందువు. ఈ మనస్సును జయించడం ద్వారా, ప్రతిదీ జయించబడుతుంది. **'జితే జగత కేనమనో హి యేన'**. ఇది పూర్తిగా నిజం. ఈ మనస్సు నాశనము అయినప్పుడు ప్రపంచము ఏ విధముగా లయమవు తుంది అంటే, ఎలాగైతే ఘటము

నాశనమైనప్పుడు, ఘటాకాషము నాశనమయిపోతుందో. ఈ ప్రపంచంలోని దుఃఖాల నుండి విముక్తి పొందాలంటే మనస్సును అదు పులో ఉంచుకోవడం ఒక్కటే మార్గం.

మనస్సు యొక్క రూపాలు

మనస్సు స్థూలంగా ఉండటం ద్వారా పరిమిత జీవిగా మారుతుంది మరియు మనస్సు సూక్ష్మంగా మరియు విశాలంగా మారి బ్రహ్మంగా మారుతుంది. ఏ కారణాల వలనైతే మనస్సు స్థూలత్వాన్ని పొంది దు:ఖ పడు తుందో. అవి ఏమిటంటే- అనాత్మవస్తువులో ఆత్మభా వము, స్థూల శరీరంపై విశ్వాసం, స్త్రీ, కొడుకు మరియు కుటుంబం పట్ల మమత్వము, నీది, నాది అనే భావము, వృద్ధాప్యము మరియు మరణ భయం, లోకం నుండి ఆనందం పొందాలనే ఆశ మొద లైనవి. ఏదైనా సాధిం చడానికి మరియు ఏదైనా త్యాగం చేయడానికి ప్రయత్నా లు, భోగాల కోసం తృష్ణ మరియు విషయాల ఆనం దాలలో చిక్కుకోవడం మొద లైనవి మనస్సుకు సంబం ధించిన విషయాలు. శరీరం, ఇంద్రియాలు, మనస్సు మరి యు బుద్ధి ఆత్మతత్త్వ సామీప్యతచే ప్రేరేపించబడి, అవి తమ తమ విషయాలతో ప్రవర్తిస్తాయి. ఆత్మ లేకుండా, ఇవన్నీ తమ తమ పనిని చేయలేవు. నిజానికి అజ్ఞానం అనేది మనస్సు తప్ప మరేమీ కాదు, భవ బంధాలకు మనస్సే కారణము అవిద్య . అజ్ఞానమైన మనస్సే అన్ని విషయాలలో అనుబంధాన్ని ఊహించుకుని మనిషిని జంతువులా తాడుతో బంధిస్తుంది, ఆపై ఇది ఈ విషపూరితమైన విషయాలలో మనసుపెట్టి, అనాసక్తిని

(ఘృణా) సృష్టించడం ద్వారా అది బంధం నుండి విముక్తులను చేస్తుంది. అజ్ఞానం వల్లనే మనస్సు విషయాలతో ముడిపడి ఉంటుంది, విషయాలు దానిని బంధించవు, వాస్తవానికి ప్రపంచం మనస్సుకు ఒక వైపు మరియు ఆత్మ మరొక వైపు ఉంటుంది. పరమ సమర్థ గురు మహారాజ్ మనస్సు యొక్క స్థానాన్ని మరియు దాని వివిధ రూపాలను వివరించారు. గుండెకు ఎడమ వైపున, ఛాతీకి ఒక అంగుళం దిగువన, దాని స్థానాన్ని ఆంగ్లంలో హార్ట్ అంటారు, ఇది రక్త పిండము, దీని పని మొత్తం శరీరానికి రక్తాన్ని రవాణా చేయడం, దాని పేరు మనస్సు కాదు. మనస్సు అనేది ఒక సూక్ష్మ శక్తి, అది కనిపించదు, ఏ యంత్రం కూడా దానిని చూడలే దు, యోగ దృష్టి ఉన్నవారు మాత్రమే దాని రూపాన్ని చూడగలరు. సాధారణ ప్రజల మనస్సు యొక్క రంగు నలుపుగా కనిపిస్తుంది, అభ్యాసకుడిలో మరియు సాధకుడిలో, నలుపు రంగుతోపాటు కాంతి కనిపించడం ప్రారంభమవుతుంది మరియు మహాపురుషుల మనస్సు యొక్క రంగు శుభ్రముగా ప్రకాశవంతంగా మారుతుంది, మనస్సు యొక్క శక్తి యొక్క నిజమైన స్థానము బ్రహ్మాండములో లేక తలపై ఉంటుంది, కానీ ప్రవర్తన సమయంలో, అది ఆజ్ఞాచక్రము నుండి పిండములోకి దిగి హృదయ స్థానములో నివసిస్తుంది. ఇంద్రియాలను ఆదేశించడం మరియు శరీరాన్ని ఆచరణలో పెట్టడం దీని పని, జీవుడికి ఈ మనస్సుపై అధికారం లేనందున ఆత్మ కలత చెందుతుంది, యజమాని (జీవుడు) యొక్క హుకుం చెల్లదు, జీవుడికి మనస్సుపై అధికారం ఉన్న ప్పుడు, అది అధికారి అయిపోతుంది. దీని కొరకే ఇవన్నీ సాధనాలు మరియు కార్యకలాపాలు.,

మనస్సు యొక్క స్వభావం

నిజానికి మనస్సు మోసానికి మూలం, ప్రపంచం మొత్తం అక్కడ నుండి ఉద్భవిస్తుంది, దానిని ఎవరు నమ్ముతారో, వారిని అబద్ధాలను నమ్మేలాగ చేస్తుంది.

మస్ లోభీ మస్ లాలచీ మస్ చంచల్ మస్ చోర్ |

మస్ కే మత్ చలియే నహీస్, పలక్ పలక్ మస్ ఔర్

'మనస్సు అత్యాశైనది, చంచలమైనది, మనస్సు దొంగ. మనస్సు యొక్క సూచనలను అనుసరించవద్దు, రెప్ప వేసి తీసేలోపున ఈ మనస్సు (క్షణక్షణం) మారు తూ ఉంటుంది. భగవంతుని ప్రియ శిష్యుడైన అర్జునుడు ఈ మనస్సులో నిండిన అశాంతిని తొలగించడానికి మాత్ర మే భగవంతుడిని ప్రార్థిస్తాడు-

చంచలం హి మన: కృష్ణ ప్రమాథి బలవద్ధృఢం |

తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ||6/34||. గీత

'ఓ కృష్ణా, మనస్సు చంచలమైనది, ఉద్రేకపూరితమైనది మరియు దృఢమైనది. దానిని అదుపు చేయడం ఎంత కష్టమో గాలిని అదుపు చేయడం కూడా అంతే కష్టమని నా అభిప్రాయం. అర్జునుడి వంటి ధైర్యవంతులు మరియు భక్తులు కూడా ఇలా అంటారు, మనస్సు యొక్క ఇటు వంటి చర్యలతో

బాధపడుతున్న హృదయాన్ని ఓదా ర్చుతూ, ఓ అర్జునా! నిస్సందేహంగా, ఈ మనస్సు చాలా చంచలమైనది మరియు నియంత్రించడం కష్టం, కానీ ఈ అదుపులేని మనస్సును అభ్యాసం మరియు వైరాగ్యము ద్వారా దీనిని నియంత్రించవచ్చు. గురువు ఇచ్చిన సాధ నను ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం భక్తితో మరియు విశ్వాసంతో చేయడమే అభ్యాసము, వైరాగ్య ము అంటే ఏదైతే మనము పొందుతున్నామో అది నాకు పరమాత్ముని కృపవలనే దొరుకుతోంది ఇందులో నాదంటూ ఏమీ లేదు. అభ్యాసం, ఒక కుండలో నీరు నింపడం వంటిది మరియు నిరాసక్తత దాని రంధ్రా లను మూసివేయడం వంటిది. ఈ రంధ్రాలు, క్రోధ ము, కామము, లోభము మోహాది, వాటిని మనం తప్పిం చుకుంటూనే ఉండాలి, దీని కొరకు గురువు యొక్క అనుగ్రహం మరియు అతని సహాయం పర మావ శ్యకం, దాని కోసం మనం ప్రార్థిస్తూనే ఉండాలి.

మనస్సు ఎక్కువగా రెండు రకాల స్థితులలో ఉంటుంది, ఒకటి అశాంతి మరియు మరొకటి అపవిత్రత. నిజానికి ఈ మనస్సే ప్రపంచం, అది స్వచ్ఛంగా ఎలా ఉంటుంది? దీని వర్ణన మైత్రేయి ఉపనిషత్తులో ఇలాగ వస్తుంది-

చిచమేవ హి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్

యచ్చిత్తస్తన్మయొ భవతి గుహ్యమెతత్ సనాతనమ్.

ఈ మనస్సే (చిత్త) ప్రపంచము, ఇందుకే దానిని శుద్ధ పరచడానికి ప్రయత్నించాలి. ఎవరి మనస్సు (చిత్తము) ఎలాంటిదైతే అలాగే వారు ప్రవర్తిస్తారు

ఇది సనాతన రహ స్యము, చిత్తము ప్రశాంతపడ్డప్పుడు శుభాశుభ కర్మలు నశించిపోతాయి మరియు ప్రశాంతమైన మనస్సు కలిగి నవారు ఎప్పుడైతే ఆత్మలో నివసిస్తారో అప్పుడు ఆనం దాన్ని పొందుతారు. మనిషి యొక్క మనస్సు ఇంద్రియా లకు సంబంధించిన విషయాసక్తిలో ఎంత లీనమై ఉంటుం దో అదే మనస్సు పరమాత్మలో చేరితే, బంధాల నుండి విముక్తి పొందలేనివారు ఎవరు? తోతాపురి జీ మహారాజ్ శ్రీరామకృష్ణ దేవ్ యొక్క వేదాంత గురువు. అతను తన ఆధ్యాత్మిక సాధన యొక్క బలంతో నిర్వికల్ప సమాధిని, అనుభూతిని పొందినవారు, అయిన ప్పటికీ, అతని ఆధ్యాత్మిక సాధన నిరంతరాయంగా కొనసాగింది. ఒకరోజు శ్రీరామకృష్ణ పరమహంస ఆయన ను అడిగారు – మీరు సమాధివంతులు అయినా కానీ మీరు ఇంత సాధన ఎందుకు చేస్తారు? తోతాపురి జీ అన్నారు, 'ఈ బిందెను చూడండి , ఇది ఎలా మెరుస్తోందో? ఇది ఇత్తడితో చేయబడినది, నేను దీనిని ప్రతిరోజూ తోముతూ ఉంటాను, అందుకే ఇది చాలా మెరుస్తోంది. రోజూ శుభ్రం చేయకపోతే, అది క్రమంగా మురికిగా మారుతుంది మరియు దాని మెరుపు మసకబారుతుంది. ఇలాగే ప్రతిరోజూ ధ్యానం ద్వారా మనస్సును తోమాలి. దీని వలన, మనస్సు యొక్క ప్రకాశము (మెరుపు) అలాగే ఉంటుంది, సమాధిలో దాని ప్రవృత్తి అక్షుణ్ణముగా (నాశనముకాకుండా) ఉంటుంది, లేకుంటే అది మళ్ళీ మైలబడి మరలా విక్షేపాన్ని పొందు తుంది. శ్రీరామకృష్ణుడు తన కుతూహలాన్ని వ్యక్తం చేశారు - కలశము బంగారంతో చేసినదైతే? అప్పుడు తోతాపురి గారు ఇలా అన్నారు - ఓ నాయనా! అప్పుడు ప్రతి రోజూ పరిమార్జన (తోమడం) అవసరం

ఉండదు, కానీ ఎవరి హృదయం బంగారంతో తయారు చేయబడింది?' దీని తాత్పర్యము ఏమిటంటే మనందరి హృదయాలు ఇత్తడి లాగే ఒక్క రోజైనా తోమకపోతే మైలబడిపోతాయి. ఇందుకే ఆధ్యాత్మిక సాధన ఫలితంగా మనస్సు ఉన్నత స్థితికి చేరుకున్నట్లు అనిపించినా, మనం ఆధ్యాత్మిక సాధనలో విశ్రాంతి తీసుకోకూడదు. సాధకుడు యోగము యొక్క ఉన్నత స్థితిని పొందినప్పటికీ, సాధనను కొన సాగించాలి. ఈ మనస్సును ఎలాగ పరిశుభ్రపరచడ ము?

ప్రేమ భగతి జల్ బిను రఘురాయి |

అభిఅంతర్ మల కబహు న జాయి ||

ఓ రామా! ప్రేమ-భక్తి లేని నీరు, అంతరాల మలాన్ని ఎప్పటికీ తొలగించలేదు.

'మనసులో ఉన్న అశాంతిని ఎలా తొలగించాలి? స్వామి శ్రద్ధానంద్ జీ దాని కోసం ఇలా వ్రాశారు- 'ప్రస్తుతం మొత్తం మానవ జాతి అనారోగ్యబడిపోతోంది. దీని కోసం శాంతి కావాలంటే అంతర్యాత్ర చేయాల్సి ఉంటుంది. దీని కోసం, మీరు మిమ్మల్ని తెలుసుకోవాలి లోతైన ధ్యానంలోకి వెళ్లాలి. పరమ భాగవత్ పండిట్ జీ మహారాజ్ గారు శాంతిని పొందే పద్ధతి గురించి కూడా ఇలా వ్రాశారు - 'శాంతి అనేది ఒక సూత్రము (సిద్ధాంతము) (principle) కాదు, ఇది ఒక పరిస్థితి, పంచశీల సూత్రం లాంటి సూత్ర ముతో శాంతి గురించి మాట్లాడవచ్చుగానీ , శాంతి అయి తే అంతరాలలో ఉంది. ఇది లోపలికి ప్రవేశించడం ద్వారా మాత్రమే కనుగొనబడుతుంది, బాహ్య ప్రయత్నాలు ప్రభావవంతంగా ఉండవు. లోతుగా

వెళ్లడం ద్వారానే శాంతి స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుంది. ..... ఆత్మను మేల్కొలపడానికి సమాధి అంటే శాంతి కావాలి, దాని కోసం సాధన సత్సంగం మరియు గురువు యొక్క ఆవశ్యకత ఉంది, అప్పుడు మాత్రమే పని జరుగుతుంది, లేకపోతే జన్మలు గడిచిపోతాయి మరియు ప్రతిరోజు ఉదయము అజ్ఞానముతో మేల్కొంటాము. అజ్ఞానం, ఈ మానసిక రుగ్మతలు, అశాంతి మరియు అపవిత్రత మొదలైనవి కేవలం గురు కృపతోనే తొలగిపోతాయి.' ఒక మహాత్ముడు తన శిష్యులను అడిగాడు, గురువు జీవి తంలో ఏమి ఇస్తాడు మరియు ఏమి చేస్తాడు? శిష్యులు బదులిచ్చారు, దేవా! మనస్సు ఒక అద్దం - గురువు దానిపై ఉన్న ధూళిని తొలగిస్తాడు, ఇది దాదాపు అందరి శిష్యుల సమాధానం. గురువు అసంతృప్తితో అన్నారు మీరు ఆ శిష్యుడి దగ్గరకు వెళ్ళి అడగండి ఎవరైతే బియ్యం దంపుతున్నాడో, సేవ చేస్తూన్న శిష్యులను అడగండి అని తన కోరికను వ్యక్తం చేశాడు, శిష్యులందరూ అతనిని చేరుకుని, మీరు ఏమనుకుంటున్నారు? అని అడిగారు. అతను సోదరులారా, నేను నిరక్షరాస్యుడిని, మీరు అందరూ ఏమి జవాబు చెప్పారో చెప్పండి. అందరూ అదే చెప్పారు. ఆ శిష్యుడు చెప్పడం మొదలుపెట్టాడు - మిత్రులారా! గురువు దొరికినప్పుడు మనస్సు ఎక్కడ ఉండిపోయింది? గురువు మనస్సును దోచుకునేవాడు, అంటే ప్రతిదానికీ గురువు బాధ్యత వహిస్తాడు. గురు మహారాజ్ ఆ శిష్యుని వద్దకు మొదటిసారిగా మరియు చివరిసారిగా వచ్చి తన హృదయంతో హత్తుకున్నారు మరియు గురు పదవి ఇచ్చారు. మిగతా శిష్యులందరూ చూస్తూనే ఉండిపోయారు, ఇది మీ మనస్సును గురు వుకు అప్పగించడం,

అప్పుడు ఎక్కడ అశాంతి మరియు అపవిత్రత? భగవంతుడు తన ప్రియ భక్తుడైన అర్జునుడికి తన మనస్సును మరియు బుద్ధిని అప్పగించమని పదే పదే ప్రేరేపిస్తాడు.

'మయ్యర్పిత మనో బుద్ధిర్మా మే వైశ్యస్య సంశయం' గీత 8/9

అంటే, నాకు అర్పించిన మనస్సు మరియు బుద్ధితో యుక్తమై నాకు (దేవునికి) లొంగిపో వడం ద్వారా మీరు ఖచ్చితంగా నన్ను పొందుతారు. మనస్సు మరియు బుద్ధిని భగవంతునికి లేదా గురువు కు అప్పగించినప్పుడు, వారు కోరుకున్నది జరుగు తుంది. అందుకే చివరికి పద్దెనిమిదవ అధ్యా యంలో మళ్ళీ చెప్పారు - హే అర్జునా! నా రహస్యమైన వచనా లను మళ్ళీ విను ఎందుకంటే నువ్వు నాకు చాలా ప్రియ మైనవాడివి కాబట్టి, ఇది నేను నీకు పరమ హితకరమైన వచనాలు చెబుతున్నాను. ఎల్లప్పుడూ నన్నే స్మరిం చుము, నా పట్ల భక్తితో ఉండుము, నన్ను పూజిం చుము మరియు నాకు నమస్కరిం చుము. ఇలా చేయటం వలన నీవు తప్పకుండా నన్నే చేరుకుం దువు. నేను నీకిచ్చే వాగ్దానం ఇది, ఎందుకంటే నీవు నాకు చాలా ప్రియమైనవాడివి.

'మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు.|

మామేవైశ్యసి సత్యం తే ప్రతిజానే ప్రియోకసి మే ॥ , గీత 18/65

ఇది శరణాగతి స్థితి, ఇందులో నాదంటూ ఏమీ ఉండదు. మీరు మరియు మీది మాత్రమే మిగిలి ఉంటుంది, అప్పు డు సుఖము లేదు, దుఃఖం లేదు,

అనుబంధం లేదు, ద్వేషం లేదు మరియు స్వంతం కాదు, పరాయిది కాదు, ప్రతిదీ వారిది మాత్రమే. మనం వారికి చెందినవాళ్ళము మరియు ప్రపంచం మొత్తం వారిది, అప్పుడు మనస్సు మరియు దాని దుర్గుణాలు ఎక్కడ మిగిలి పోతాయి.

హే గురో! మేము కూడా ఈ మనస్సును మీ పాదాలచెంత అర్పించగలగాలని వినయపూర్వకమైన రెండు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాము.

******

8. ఋతే జ్ఞానాన్న ముక్తిః

'ఋతే జ్ఞానాన్న ముక్తిః' అంటే జ్ఞానం లేకుండా ముక్తి లేదు. ఆత్మ ఎప్పటికి స్వచ్ఛమైనది మరియు స్వేచ్ఛకలిగినది, అది ఎప్పటికీ బంధములో చిక్కుకోదు, బంధము మరియు మోక్షము ఈ రెండు అజ్ఞానములోనే కనిపిస్తాయి. మనస్సు ప్రశాంతముగా ఉన్నప్పుడు బంధం, మోక్షము లేష్ మాత్రమైన ఉండవు. మనస్సును ఆత్మలో లయం చేయడం ద్వారా జగత్తు మొత్తం లయమ అయిపోవుతుంది. అంటే జగత్తు అనేది ఉనికిలో ఉండదు. అందుకే జ్ఞానులు ఎల్లప్పుడూ ఆత్మలోనే నివసిస్తారు. జ్ఞానులు అయిన తత్త్వవేత్తలు ఇంద్రియాల విభజనను తెలుసుకుంటారు మరియు ఇంద్రియాలు తమ-తమ కర్మలలో నిమగ్నమై ఉంటాయి. నేను వారికి సాక్షిగా ఉన్నాను, వారితో నాకు ఎలాంటి సంబంధం లేదు. ఇది జ్ఞానులకు కూడా తెలుసు. వస్తువుల సంగ్రహణ మరియు వాటితో అనుబంధమే, మొహం యొక్క ప్రతీక. లేమి ఉన్నప్పుడే మోహము కలుగుతుంది, లేమి అంటే మనిషి లోపలనుంచి ఖాళీగా ఉండడము, ఎక్కడో అతనిలో శూన్యత ఉండడం, లోపల ఉన్న డొల్లతనాన్ని ఆపడానికి బయట వస్తువులను సేకరించే మోహములో పిచ్చివాడైపోతాడు. ఈ లోకంలో వెతకవలసినది ఏదైనా ఉంటే అది ఆత్మతత్వమేనని ఉపనిషత్తులు చెబుతున్నాయి. కానీ ఈ మోహము ఏమిటంటే నేను మరియు నా స్నేహితుడు (ఆత్మ) ఒకే చోట నివసిస్తున్నాము కాని ఎందుకో తెలియదు మేము కలవడానికి తహతహలాడుతూ

ఉంటున్నాము. మనిషికి ఏ వస్తువు మీద అయినా మోహము ఏర్పడినప్పుడు పశ్చాత్తాపము తప్ప ఇంక ఏమి మిగలదు. మోహ కారణముగా ఏ వస్తువు పైనైనా అనుబంధము ఏర్పడినప్పుడు అదే కష్టానికి కారణమూ అవుతుంది. అందుకే ఈ మోహ రూపమైన మసిపూరితమైన మన మనస్సును పవిత్రము చేసుకోవాలి, అప్పుడే ఆ ప్రియతమ (భగవంతుడి) ఆగమనము సంభవమవుతుంది.

ఒక షాయర్ యొక్క వాణి –

దిల్ కా హుజరా సాఫ కర జానా కే ఆనే కే లిఏ |

ఖ్యాల్ గైరోన కా హటా ఉసకో బిఠానే కే లిఏ ||

తాత్పర్యము - ప్రియతముడిని మీ హృదయములోకి రప్పించడానికి, ముందు మీ హృదయ గుహను శుభ్రపరుచుకోండి, ఇతరుల పై ఉన్న ధ్యానాన్ని తొలగించి, వారిని కూర్చోబెట్టడానికి.'

ఆది గురు శంకరాచార్య జీ మహారాజ్ యొక్క వాణిలో - **'అహం మమేతి చాజ్ఞానం'** తాత్పర్యము ఏమిటంటే మరియు నేను అనే కల్పనే అజ్ఞానం, అజ్ఞానం అంటే అవిద్య లేక మాయ. **'మమేతి బంధ్యతే జంతుర్నిర్మమేతి విముచ్యతే'** .

తాత్పర్యం ఏమిటంటే జనన మరణాల బంధానికి నేను మరియు నాది అనేదే కారణం మరియు ప్రతిదీ, నేను స్వయంగా మరియు నాదంతా కూడా భగవంతునిదే, ఇదే ముక్తి. మహాన్ విదుషీ గార్గీ యాజ్ఞవల్క్యునితో ఇలా అన్నారు – అతను 'పురుషుడు' అయినప్పటికీ హృదయంలో ఉన్న ఆత్మను గుర్తించని వాడు పురుషుడైనా నపుంసకుడే. ఆ ఆత్మయే, పురుష స్వరూప స్వయం ప్రకాశమైన ఉత్తమ ఆనందముక్తమైనది మరియు వ్యక్త పరచలేనిది. దానిని పొందే ప్రయత్నమే పౌరుషం' అని భగవంతుడు తన ప్రియ శిష్యుడైన అర్జునుడికి కూడా ఇదే కదా చెబుతున్నాడు -

క్లైబ్యం మా స్మ గమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే ।

క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప ॥ గీత 2/3

ఓ పార్థా, ఈ పౌరుషహీనత్వానికి లోనుకావటం నీకు తగదు. ఓ శత్రువులను జయించేవాడా, ఈ నీచమైన హృదయ దౌర్బల్యం విడిచిపెట్టి, యుద్ధానికి లెమ్ము. గీత 2/3

హే పార్థ్! నీవు నపుంసకత్వా న్ని పొందకు , అది నీకు ఉచితము కాదు. హే పరంతప్! హృదయము యొక్క తుచ్ఛమైన బలహీనతను పక్కనపెట్టి, యుద్ధం కోసం నిలబడు. పరమ భగావత్ పండిత్ జీ మహారాజ్ గారి అమోఘ మైన వాణి - ' రాగ ద్వేషాలలో మీ జీవితాన్ని వృధా చేసుకోకండి. మీరు మార్గాన్ని కనుగొన్నారు, త్వరగా పరుగెత్తండి మరియు మీ ఇంటికి చేరుకున్న తర్వాత

ఆనందించండి. నదిలో పడి ఉన్న కలప ఏదో ఒకరోజు సముద్రంలోకి చేరుతుందన్న పూర్తి విశ్వాసం ఉంది. ఏమీ సాధించకపోయినా ఈ సత్సంగం యొక్క ధార, మిమ్మల్ని లక్ష్యానికి చేరుస్తుంది. .....మనము పశువులను బంధించినవి అని అనుకుంటాము ఎందుకంటే వాటి మెడలో తాడు లేదా ఇనుప గోలుసుతో రాటకి బంధింపబడిన వాటి దుర్భర జీవితాన్ని చూసి జాలి వేస్తుంది. కానీ మనం, ఆ జంతువులను బంధించేవాళ్ళము మనం, మనల్ని స్వేచ్ఛగా బతుకుతున్నామని అనుకుంటాము కానీ నిజంగా మనము స్వతంత్రముగా ఉన్నామా మనము మన అదృశ్య సంకెళ్లను విచ్ఛిన్నం చేసామా? సాధారణ పదాలలో ముక్త అనే పదానికి స్వాతంత్ర్యం అనే అర్థం. స్వేచ్ఛగా విడిచిపెట్టిన పశు-పక్షులను చూడండి, అవి ఎంత సంతోషంగా ఉన్నాయి, అవి ఎలాంటి ఆనందాన్నికలిగి ఉన్నాయి? తాడుతో కట్టబడిన జంతువు లేదా పంజరంలో బంధింపబడిన పక్షులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఆనందాన్ని పొంద లేవు. మనం కోరుకున్నది లభించక, కోరుకున్న చోటికి వెళ్లలేని దుఃఖంతో ఉన్నాము ఎందుకంటే మనము కట్టివెయ్యబడి ఉన్నాము.

భారతదేశంలోని ప్రజలు సరళమైన జీవితాన్ని గడపడం మరియు జ్ఞానార్జనకు ప్రాముఖ్యత ఇవ్వడం భారతదేశ పురాతన సంప్రదాయం, వారి ఆలోచనానుసారంగా జీవితంలో ఒక మంచి ఉద్దేశ్యం కొరకు ఎలాగైతే మోక్షాన్ని పొందడము లేదా పాండిత్యం లేదా మతపరమైన సాధన ద్వారా కీర్తిని పొందడం మరియు సంతుష్టి, లేక శాంతి పొందేందుకు చేసే సాధన.

వాస్తవంలో ప్రపంచం ఆ సత్ (భగవంతుడు)తో నిండి ఉంది- 'ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యా మ్ జగత్', అంటే ఈ సమస్త విశ్వంలో ఏదైతే జడ చేతన రూపమైన జగత్తు ఉందో మొత్తం భగవంతునిచే వ్యాపించి ఉంది. ఇక్కడ, ప్రతి కణంలో, అదే సత్ (భగవంతుడు) వ్యాపించి ఉంది, కాబట్టి అసత్ ఎక్కడ నుండి వచ్చింది, అంటే అసత్ అస్సలు లేనే లేదు, ఈ ప్రకృతి యొక్క సంపర్కములో ఉండడం మూలాన్న, ఆ సత్ అసత్ లాగ అనిపింస్తోంది . గీతలో రెండవ అధ్యాయంలోని పదహారవ శ్లోకంలో భగవంతుడు ఇలా వివరించారు: **'నాసతో విద్యతే భావో నభావో విద్యతే సతః'** - అంటే అసత్యానికి ఉనికి లేదు. ఈ విధంగా సత్యానికి లోటు లేదు. అలా ఈ రెండింటి సారాంశాన్ని జ్ఞానులైన మహానుభావుల ద్వారా చూడబడినది. . సంత్ తులసీదాస్ జీ మహారాజ్ గారు కూడా అదే చెప్తున్నారు:

జాసు సత్యతా తేం జడ్ మాయా, భాస్ సత్య ఇవ మోహ సహాయా |

ఎహి బిధి జగ హరి ఆశ్రిత రహాయీ జదపి అసత్య దేఖ దుఖ అహఈ ||

జో సపనే సిర్ కాటై కోఈ , బిను జఆగే న దూరి దుఖ హొఈ |

జాసు కృపా అస్ భ్రం మిటి జాఈ, గిరిజా సోయి కృపాల్ రఘురాఈ ||

రామ్ చరిత్ మాన117/103

అంటే ప్రకృతి ప్రసాదించిన ఈ అవాస్తవమైన భ్రమలో మానవమాత్రులు బాధలు పడుతున్నారు, భగవంతుని రూపంలో ఉన్న గురువు మాత్రమే ఈ భ్రాంతిని తొలగించగలరు, వారి హేతురహిత కృపతోనే ఈ భ్రాంతి నశిస్తుంది, మన స్వంత ప్రయత్నం వల్ల ప్రయోజనం లేదు. ఆత్మ, జ్ఞానం యొక్క స్వరూపం, దాని పై ప్రకృతిజన్యమైన అజ్ఞానరూపమైన ఒక తెర లాగంటిది వచ్చేసింది ఆ తెరను తొలగించడానికి గురువే సమర్థులు. గురు మహారాజ్ యొక్క ఈ కృపకు తనని తాను కృపా పాత్రుడిగా భావించి, తన స్వీయ-పదాలతో ఈ ప్రార్థన చేశారు -

అజ్ఞాన కా పర్దా పడా వహ దూర్ తుమనే కర్ దియా |

అవ్యక్త యాగమ్ అనూప్ క సబ్ భేద ప్రకటిత్ కర దియా ||

'నువ్వు అజ్ఞానపు తెరను తొలగించావు. అవ్యక్తమైన, అగమమైన, అనఊపమైన వీటి అన్నిటి భేదాలను ప్రకటింప చేశావు .

ఒక గొప్ప విచారములు కలిగిన మౌలానా రూమ్ ఇలా వ్రాశాడు - 'నేను ఎవరో మరియు నేను ఎవరు కాదో ఇదే తెలుసుకోవడంలో, నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. నేను ఎవరో మరియు నేను ఎవరు కానో తెలుసుకోవడంలో చాలా విషయాలు పోగొట్టుకున్నాను. నిజానికి మనం తెలుకోవాలసినది ఏమిటంటే, మనము ఎవరు, మన ఉనికి ఏమిటి? మనం శరీరంతో గుర్తించబడినవాళ్ళము మరియు ఏదో ఒక పేరుతో సంబోధించబడ్డ వాళ్ళమా? లేక శరీరధారణ పొందక ముందు మనం ఎలా ఉన్నామో మరియు

శరీరాన్ని విడిచిపెట్టిన తర్వాత కూడా అలాగే ఉంటామా లేదా మన ఉనికి వీటికి మించినది, అది కాక ఇంక ఏమైనా ఉన్నదా? ఎప్పటి వరకైతే ఈ ప్రశ్నలకు సమాధానం దొరకదో, మనం ఎవరు, మన ఉనికి ఏమిటి? అప్పటి వరకు మనం జీవించే జీవితం అర్థరహితమైనది. వాస్తవములో మన రూపం ఆత్మ, స్వచ్ఛమైనది, చైతన్యమైనది. మనం శరీరం, మనస్సు, ఇంద్రియాలు, బుద్ధి మరియు అహంకారం ఏమీ కాదు. ప్రకృతి ప్రసాదించిన అజ్ఞానం వల్ల, వ్యక్తిగత స్వభావాన్ని మరచిపోవడం వల్ల ఈ శరీరాన్నే మన అస్తిత్వంగా భావించి లోకంలో చిక్కుకుని దానితో ముడిబడి సాంసారికులగా ఉండిపోతాం. ఒక జిజ్ఞాసుడు ఒక మహాత్ముడిని ఇలా అడిగాడు – మహారాజా! మనకు ముక్తి ఎప్పుడు లభిస్తుంది? ఆ మహాత్ముడు చాలా ఖచ్చితమైన మరియు సారగర్భితమైన సమాధానం ఇచ్చాడు – ఎప్పుడైతే 'నేను' అనేది వెళ్ళిపోతుందో అప్పుడు.' భగవంతుడు అన్నీ చేస్తున్నాడని, మనం నమ్మే రోజు. నేను ఒక యంత్రం, అతను ఆ యంత్రాన్ని నడిపేవాడు, నేను కేవలం నిమిత్తమాత్రుడినే, అని అనుకున్నప్పుడు జీవితం ముక్తిని పొందినట్లే. మనకు ఎన్నోసార్లు ధర్మశాల మొదలైనవాటిలో ఉండే అవకాశం వస్తుంది కానీ అది నాది అని అనిపించక, ఉదయం రాగానే వదిలేస్తాం. అలాగే ఈ ప్రపంచాన్ని ధర్మశాలగా భావించి మనం ఇక్కడికి వచ్చినది కొద్ది కాలం కోసమే అని భావించాలి, ఇక్కడ ఒక వ్యక్తికి అనుబంధం మరియు ఆప్యాయత వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇలాంటి ఆలోచనలు మనకు కూడా వస్తే ఎంత బాగుంటుంది! కానీ రావు కదా! ఇదే కదా మాయ, ఒక పాశ్చాత్య ఆలోచనాపరుడు మిస్టర్ ఇమర్సన్

ఇలా వ్రాశాడు - మాయ అభేద్యమైనది, ఇది సాలెగూడు లాగ అల్లుకుంటూనే ఉంటుంది. అతని మనోహరమైన చిత్రాలకు అంతం లేదు. అది ఒకదానిపై ఒకటి తెరల సమూహాన్ని తయారు చేస్తూనే ఉంటుంది. అది ఎంతటి మంత్రగత్తె అంటే మోసపోవడానికి తహతహలాడే మానవుడు ఆమెను నమ్మేస్తాడు. ఇలా అనబడినది --

కో న పర్యో బవజాల మే 'కత్ కురంగ్ అకులాత్ |

జ్యోం -జ్యోం సురఝి భజ్యో చహత త్యోం-త్యోం ఉరఝుత్ జాత్ ||

ఈ భవజాలంలో ఎవరు చిక్కుకోకుండా ఉండగలరు, అందులోంచి బయటపడే ప్రయత్నంలో వారు మరింత చిక్కుకుపోతారని కవి భావన. ఇదే కదా మాయ. దీనినుండి బయటపడే మార్గాన్ని భగవంతుడు తన ప్రియ శిష్యుడైన అర్జునుడికి తెలిపారు. ఓ పార్థా, ఈ యొక్క పౌరుషహీనత్వానికి లోనుకావటం నీకు తగదు. ఓ శత్రువులను జయించేవాడా, ఈ నీచమైన హృదయ దౌర్బల్యం విడిచిపెట్టి, యుద్ధానికి లెమ్ము. దైవీ హ్యేషా

గుణమయీ మమ మాయా దురత్యయా|

మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ॥ 14 ॥ గీత 7/14

నా ఈ దివ్య భ్రాంతి, సద్గుణాలతో నిండి ఉంది, అధిగమించలేనిది. నన్ను మాత్రమే ఆశ్రయించిన వారు ఈ భ్రమను దాటిపోతారు.

ఈ అతీంద్రియ మరియు అద్భుతమైన త్రిగుణమయీ నా మాయ (దేవునిమాయ) చాలా కష్టమైనది, కానీ ఎవరైతే కేవలం నన్ను మాత్రమే పూజిస్తారో వారు ఈ మాయను ఉల్లంఘిస్తారో, అంటే వారు ఈ సంసారం నుండి తప్పించుకుంటారు. ఎలా అనిపిస్తుంది అంటే ఎంత వరకైతే మనము ఏదో సాధించాలనే పరుగెదుతూ ఉంటామో అప్పటి వరకూ మనము అహంకారమయములై ఉంటాము. అహంకారం ఉన్నంత వరకు అజ్ఞానం ఉంటుంది. ఆ జ్ఞానము మన అంతరాలలోనే ఉన్నది అది బయట లేదు. జ్ఞానంలో మరేదీ మిగిలి లేనప్పుడు, అదే ముక్త స్వరూప ఆత్మ. మన అహంకారమే ఆత్మజ్ఞానానికి ఆటంకం కలిగిస్తుంది. 'స్వ,' కాకుండా ఏదైతే ఉందో అది అంతా 'పర' (ఇతరులదీ). దీనిని అంగీకరించడం మరియు సంగ్రహించడంలోనే అహంకారం మనుగడ సాగిస్తుంది. అహంకారాన్ని సాక్షిగా చూడడమే దానిని నాశనం చేసే సాధన. ఈ సాధనలో, నిరీక్షణ శ్రమ కాదు, సహాజ శాంతి, ఈ సాధనలో శ్రమ అవసరము లేదు సహజమైన శాంతి యొక్క అపేక్ష, ఆలోచనలు కాదు, నిర్వికారము యొక్క అపేక్ష. ఏదైతే మన కళ్ల ముందు ఉందో (పరమాత్మడు) దానిని ఆగి చూడాల్సిన అవసరం ఉంది. ఎవరైతే ఎల్లవేళలా, సర్వత్ర, ప్రతిదానిలో, ఇప్పుడు మరియు ఇక్కడ ఉన్నవారే సనాతన సత్య, భగవంతుడు, "స్వ" లో మనలో నిరంతరం స్థిరపడినవాడు. ఈ

అహంకారము నాది, నేను దానితో ఎలాగ నివృత్తి పొందగలను? ఇందుకొరకే , పరమ సమర్థ గురు మహారాజ్ గారు ఇలా వ్రాశారు - 'మరణానికి ముందే, మనకు ఈ బంధాలను తెంచుకునే ప్రయత్నము చేయాలి మనం అన్ని ప్రయత్నాలు చేయాలి. గురుదక్షిణగా ఈ 'నేను' మరియు 'నాది' అనే వాటిని దానం చేసి స్తిమిత పడండి. మీ తలపై భారంగా ఉన్న కోరికల భారాన్ని విసిరేయండి, అప్పుడే మీరు ముక్తి అనే మార్గంలో ముందుకు వెళ్లగలరు. ఎవరైతే ఈ జన్మలోనే తన బంధాన్ని ఛేదించారో వారి భాగ్యములోనే మోక్షము ఉంది. మనకు కేవలం మన తలపై ఉన్న ఆ అహంకారాన్ని తొలగించుకునే సాధన చేయాలి. ఏ క్షణములోనైతే మన అహంకారం తొలగి పోతుందో ఆ క్షణమే పరమ గురువు యొక్క కృప వృష్టి లో తడిసి కృత్యకృత్యులమైపోతాము మరియు మన ప్రతి రోమ- రోమాలనుండి ప్రేమ బిందువులు నిరంతరం ప్రవహిస్తూ ఉంటాయి. ఇదే జీవన ముక్త శిష్యుడి యొక్క స్థితి. అటువంటి సాధకులు గురు ముఖులు.

ముక్తి అంటే ఏమిటి, దానిని ఎలా పొందాలి? ముక్తిని పొందటానికి అనేక మార్గాలు కూడా శాస్త్రాలలో పేర్కొనబడ్డాయి. వాస్తవానికి, ముక్తి యొక్క సాహిత్యపరమైన అర్థం ముక్తి, ఈ బవబంధన నుండి విముక్తి పొందడం. సాలోక్య, సామీప్య, సారూప్య మరియు సాయుజ్య అనే నాలుగు రకాల ముక్తిని శాస్త్రాలు ప్రత్యేకంగా వివరిస్తాయి. ఇవన్నీ మరణానంతరమే లభిస్తాయి కానీ జీవితము ముగిసిన తర్వాత ఎవరు చెప్పగలరు ముక్తి లభించిందో లేదో ?

ఎప్పుడైతే శిష్యుడు పూర్తిగా గురువుపై ఆశ్రితుడు అయిపోతాడో (వారి వాడే అయిపోతాడో) అప్పుడు, సమర్థ గురువు యొక్క సాన్నిధ్యములో (ఆ శిష్యుడికి) ముక్తి యొక్క నాలుగు దశలు పొంద గలుగుతారు. ప్రారంభంలో, శిష్యుడు గురువు యొక్క రూప మాధుర్యాన్ని చూసి ఆకర్షితుడవుతాడు. ఎటువంటి కారణం లేకుండానే, వారి పట్ల ప్రేమ భావన హృదయంలో మెలకెత్తడం ప్రారంభమవుతుంది, ఇప్పుడు వారితో ఉండాలనే కోరిక మేల్కొవడం మొదలౌతుంది, ఇది సాలోక్య ముక్తి స్థితి. నెమ్మ-నెమ్మదిగా శిష్యుడు తన దగ్గరికి రావడం మొదలెడుతాడు, గురువు కూడా నా దగ్గరికి వస్తున్నారన్న భావన శిష్యుడిలో రావడము మొదలవుతుంది. ఇదే సామీప్య ముక్తి. ఇటువంటి సమర్థుల సామీప్యత పొందుతూ- పొందుతూ గురువు యొక్క భవ్య మరియు మాధుర్య రూపము కూడా అతని లో దిగడము మొదలైపోతుంది. నడక మరియు ముఖాకృతి కూడా గురువు గారి లాగే అయిపోతుంది. ఇది సారూప్య ముక్తి యొక్క అవస్థ ఏ అవస్థనైతే పరమ సమర్థ గురు మహారాజ్ గారు పొందారో. దీని తరువాత శిష్యుడు తన ఉనికిని గురువులో విలీనం చేయాలనుకుంటాడు, ఆ అవస్థ గురించి ఇలాగ అనబడినది – **'దేఖత మే ద్వై యౌం లాసేం జ్యోం సూరజ్ ఔర ధూప'** చూస్తే, రెండు లాగ కంటికి అనిపిస్తుంది ఎలాగైతే సూర్యుడు మరియు ఎండ కనిపిస్తాయో. చూస్తే వేరే-వేరే అనిపిస్తాయి కానీ ఒకటే అయిపోతాయి. జీవించి ఉండగానే పరమ భాగవత్ పండిత్ జీ మహరాజ్ గారు ఈ స్థితిను సాధించారు. శరీరాలు వేరే- వేరే ఉన్నాగానీ స్వయం

గురువులోనే లీనమై ఉండేవారు. గురు మహారాజ్ గారు , దయచేసి మమ్మల్ని కూడా అంగీకరించాలి. ఇంతే ప్రార్థన.

******

9.తత్త్వ జ్ఞానం అంటే ఏమిటి?

నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః ।

ఉభయోరపి దృష్టోకన్తః త్వనయోస్తత్త్వదర్శిభిః ।। 2/16 ।।

తాత్పర్యం -అశాశ్వతమైన దానికి స్థిరత్వం లేదు, మరియు శాశ్వతమైన దానికి అంతం లేదు. ఈ రెండింటి స్వభావాన్ని యథార్థముగా అధ్యయనం చేసిన తత్త్వజ్ఞానులు ఈ విషయాన్ని నిర్ధారించి ఉన్నారు. గీత 2/16

అసత్యానికి ఉనికి లేదు, అంటే అసత్యం లేనిది మాత్రమే ఉంది మరియు సత్యం లేనిది ఉనికిలో లేదు, అంటే సత్య భావన మాత్రమే ఉంది. ఈ విధంగా, ఈ రెండింటి సారాంశాన్ని తత్వజ్ఞాని పురుషుల ద్వారా చూడబడినది. కానీ మనందరి దృష్టిలో (సామాన్యులందరి దృష్టిలో), ఇది ప్రతిచోటా అసత్యంగా కనిపిస్తుంది, కారణం ప్రకృతితో ఉన్న సంబంధమే. ఈ అవాస్తవం సత్ రూప ములో కనబడుతోంది. తులసీదాస్ జీ మహారాజ్గారికి దీని పరిష్కారం తెలుసు, మరియు దానికిగల కారణాన్ని వివరిస్తున్నారు.

జాసు సత్యతా తేస్ జడ మాయా|

భాస్ సత్య ఇవ మోహ సహాయా || 1/116/8

మాయ శక్తి తనలో తాను జడ పదార్థము కానీ ఎప్పుడైతే భగవంతుని ఆజ్ఞ పొంది ఈ విధముగా తన పని ప్రారంభిస్తుందో , ఎలాగైతే ఇది చైతన్యవంతమైనదో . ఉదాహరణకు ఇది వంట ఇంట్లో పడి ఉన్న పట్టకారు (చింటా)లాగ.

నేను ఎప్పటికీ జీవించాలి, మృత్యువురాకూడదు- ఇది సత్య సంకల్పం. సత్ అంటే ఆది, మధ్యం, అంతు లేనిది, అంటే శాశ్వతం, నేను అన్నీ తెలుసుకోవాలి, అజ్ఞానంగా ఉండకూడదు, ఇది మనస్సు యొక్క కోరిక మరియు నేను ఎప్పుడూ సంతోషంగా ఉండాలి, ఎప్పుడూ విచారంగా ఉండకూడదు. ఇది ఆనందం యొక్క కోరిక. ఈ విధంగా ఆ సత్- చిత్- ఆనంద (సచ్చిదానంద) భగవంతుని యొక్క కోరిక జీవునిలో ఉంటుంది, కానీ ఈ మూల స్వభావంతో ఉన్న సంబంధం కారణంగా, మనిషి నశించే ప్రపంచం నుండి కోరికలను తీర్చుకోవాలనుకున్న పొరపాటు (అజ్ఞానం వల్ల) చేస్తాడు. దానితోనే జీవించాలని కోరుకుంటాడు, అతను తెలివితేటలతో జ్ఞానాన్ని పొందాలని కోరుకుంటాడు మరియు అతను ఈ ఇంద్రియాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. ఒక సూఫీ కవి (శాయర్) యొక్క వాణి :

సబకో హై ఉసకే తల్బ-ఏ రంగీ కీ జుస్తజూ |

యహ సోచతా నహిస్ కోయి తాబ్ -ఏ నజర్ భీ హై ||

తాత్పర్యము ఏమిటంటే ఆ ప్రియతమ పరమాత్ముడి సుందర స్వరూపాన్ని దర్శించాలనే అభిలాష ప్రతి ఒక్కరికీ ఉంటుంది, కానీ దాని దర్శనసామర్థ్యం మనలో ఉందా లేదా అని ఎవరూ ఆలోచించరు. ఆ తత్త్వం యొక్క జ్ఞానం కలిగి ఉండటం అంటేనే ఆ దర్శన భాగ్యము కలిగినట్లు దాని దర్శనము ఎలాగ పొందుతాము? ఎవరు చేయించగలరు? నిజానికి, మన ప్రతి జ్ఞానేంద్రియము జ్ఞానాన్ని పొందుతుంది మరియు చూస్తుంది. ఎలాగైతే పాలు ఉన్నట్లుగా మన

కళ్ళు చూస్తున్నాయి, కానీ మన నాలుక మాత్రమే అది తియ్యగా ఉందా లేదా అని తెలుసుకుంటుంది, అలాగే మన శబ్దము, స్పర్శ, రూపం, రుచి మరియు వాసనల జ్ఞానం పొందడానికి మన శరీరములో చెవులు, చర్మం, కళ్ళు, జిహ్వా మరియు నాసిక ఉన్నాయి కానీ ఇవి ప్రకృతిజన్య జ్ఞానానికే పరిమితం. ఆ పరా జ్ఞానము (అత్యున్నతమైన జ్ఞానం) లేదా పరమాత్మ తత్వాన్ని ఆత్మ మాత్రమే తెలుసుకోగలదు. ఆత్మ అంటే ఆత్మజ్ఞానమే దీనికి కావలసినది. దానికి భగవంతుడు గీతలో పరిష్కారం చెప్పారు

" తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా |

ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః || "

తాత్పర్యం--**" తత్త్వదర్శనులైన వారికీ, జ్ఞానులకూ, సాష్టాంగ నమస్కారం చేసి, వినయంతో ప్రశ్నించి, శుశ్రూష చేసి, ఆత్మతత్వం తెలుసుకోవాలి. " గీత 4/34**

మీరు (అర్జునా!) ఆ జ్ఞానాన్ని తత్త్వదర్శీ జ్ఞానుల వద్దకు వెళ్ళి , వారికి సక్రమంగా నమస్కరించి, కపటత్వాన్ని విడిచిపెట్టి, సరళపూరితమైన పద్ధతిలో ప్రశ్నించినట్లైతే, పరమాత్మ తత్త్వాన్ని బాగా తెలిసిన ఆ జ్ఞాని మహాత్ములు మీకు ఆ తత్త్వ జ్ఞానాన్ని బోధిస్తారు. ఆ జ్ఞానాన్ని పొంది అతను ఆ పరమానంద నిధిని పొందుతాడని భగవంతుడు చెప్పారు. విపత్కర పరిస్థితుల్లో కూడా అతను ఎప్పుడూ చలించడు. అప్పుడు అతను అన్య వస్తువులలో దేనిలోనూ ఆనందాన్ని అనుభవించడు. అన్ని సందేహాలూ తొలగిపోతాయి. దాని కోసం, గరుడ జీ కాగభుషిండి జీ ని అభ్యర్థిస్తూ ఇలా అన్నారు –

సంత్ బిసుద్ధ్ మిలహిస్ పరి తేహీ|

చితవహి రామ్ కృపా కరి జేహీ ||

రామ్ కృపా తవ దరసన భయఊ |

తవ ప్రసాద్ సబ సంశయ గయఊ ||

రామ్ చరిత్ మానస్ 7/68/7 తాత్పర్యం

అసలైన నిజమైన సంత్ మహాత్ములు వారికే దొరుకుతారు ఎవరినైతే శ్రీరాముడు కృప చేసి చూస్తారో. శ్రీరాముడి దయ వలన నాకు మీ దర్శనాలు కలిగాయి మరియు మీ దయ వలన నా సందేహము తొలగిపోయింది. అదే విధంగా, అటువంటి జ్ఞానుల మాటల నుండి వెలువడే జ్ఞానపు స్పార్క్ (spark) మన చెవుల ద్వారా అంత:కరణానికి చేరుకున్నప్పుడు వారి పాపాలన్నీ భస్మం అయిపోతాయి. నిజానికి భగవంతుడు, మరియు భక్తుడి మధ్య ఏ తేడా ఉండదు. **'తస్మిన్తజ్జనే భేదాభావాత్'** నా. భ. సూ.41

ఆ అనంతమైన ఆనందము ఇంద్రియాల ద్వారా అతీతమైన యోగ బుద్ధి ద్వారానే అనుభవించబడుతుంది. దాన్ని పొందిన తరువాత ప్రపంచంలో ఏదీ గొప్పగా అనిపించదు. ఇదే మనిషి ద్వారా పొందవలసిన చివరి ఉత్తమమైన ప్రాప్తించ వలసిన విషయం, ఇదే జ్ఞానం. అలాంటి ఆ స్థితిలో ఉన్న యోగి గొప్ప దుఃఖానికి కూడా చలించడు, ఇది ఆ జ్ఞానం –

యమ్ లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః|

యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే|| 6/22 గీత

మనకు ఎంత సంతోషం లభించినా, అంత కన్నా ఎక్కువ సంతోషం ఉంది అనుకున్నప్పుడు, ఏదో అసంతృప్తి భావన ఉంటుంది. కానీ, యోగ స్థితి యందు పొందిన ఆనందం అనేది ఆ భగవంతుని యొక్క అనంతమైన ఆనందం. దాని కంటే ఇంకా ఏదీ ఉన్నతమైనది లేదు కాబట్టి, ఆ అనంతమైన ఆనందాన్ని అనుభవించి నప్పుడు, ఆత్మ సహజంగానే తన లక్ష్యాన్ని చేరుకున్నట్టు గ్రహిస్తుంది.

భగవద్ గీత 6/22

ఒక భక్తుడు మానవ మాత్రులను ప్రోత్సహిస్తూ ఇలా ప్రేరేపిస్తాడు:

పంఛీ దో పర పాయకే ఉడ్ జాతా ఆకాశ |

తూ మస్ బుద్ధి యోగ లఖి ఆనంద్ ప్రకాశ ||

ఓ మానవా! నీకు ఆ రెండు రెక్కలు ఉన్నాయి మరియు వాటి ద్వారా నువ్వు ఎక్కడెక్కడికో చేరుకోగలుగుతావు. ఆ రెక్కలు ఏమిటంటే సంకల్పము మరియు చింతన, ఈ సంకల్పము మనస్సుకు సంబంధించినది మరియు చింతన బుద్ధికి సంబంధించినది. గురువు యొక్క సానిధ్యము మరియు అనుగ్రహంతో, మనస్సు యొక్క శుద్ధీకరణము అవడం ప్రారంభమవుతుంది,

అప్పుడు మనస్సు యొక్క సంకల్పము శివ సంకల్పము అవుతుంది మరి యు బుద్ధి నిర్మలమైనప్పుడు చింతన ప్రబుద్ధం (జ్ఞానోదయం) అయిపోతుంది, అప్పుడే చింతన మరియు సంకల్పము ఎలాంటి రెక్కలుగా మారుతాయంటే మనిషి ఎంత కావాలంటే అంత ముందుకు వెళ్లగలుగుతాడు. ప్రథమ పురాణంలో ఋషులు దీన్ని మరింతగా వర్ణిస్తూ, అలాంటి రెండు రెక్కలను కలిగి ఉన్న మనిషి భూమి నుండి అంతరిక్షానికి, అంతరిక్షం నుండి ఆపైకి 'ద్యో' కి చేరుకుంటాడు. దీని తరువాత, అతను ఆకాశం నుండి మరింత ఎగురుతాడు మరియు అనంతమైన ఆనందంలోకి, అనంతమైన కాంతిలోకి ప్రవేశించి మరియు అనంతమైన ఆనందంలో మునిగిపోతాడు. అటువంటి అవస్థను నిగ్రహ అవస్థ అంటారు. ధ్యాత, ధ్యానం మరియు ధ్యేయము కలిసి ఏకం చేయడాన్ని నిగ్రహం అంటారు. పరమ సమర్థ గురు మహారాజ్ ఈ సంయమన శక్తి గురించి ఇలా వ్రాశారు, 'ఈ నిగ్రహ శక్తి సహాయంతోనే మనం ఆ అమరలోకానికి చేరతాము దానికి మించినది మరొకటి లేదు. సంయమనం యొక్క శక్తి మాత్రమే మనలను జగత్ పితా అయిన భగవంతుని ఒడిలోకి తీసుకువెళుతుంది, అక్కడ ఆనందమే ఆనందము మరియు అన్ని సుఖాలూ ఉంటాయి. సంయమనం యొక్క శక్తి ఎటువంటి ఆయుధమంటే , దాని ద్వారా ఇహలోకము మరియు పరలోకాన్ని జయించవచ్చు.' నిజానికి, చిత్తమే ప్రపంచం, దానిని గురువు సాన్నిధ్యములో ప్రయత్నపూర్వకముగా శుద్ధ పరచాలి. సనాతన రహస్యము ఏమిటంటే ఎవరి చిత్తము ఎలా ఉంటుందో వారు అలాగే అయిపోతారు, చిత్తము ప్రశాంతంగా మారినప్పుడు, అన్ని శుభాశుభ (మంచి మరియు చెడు కర్మలు)

నశించిపోతాయి మరియు ప్రశాంతమైన మనస్సు ఉన్న వ్యక్తి ఎప్పుడైతే తన ఆత్మలో నివసిస్తాడో అప్పుడు అతను శాశ్వతమైన ఆనందాన్ని పొందుతాడు.

ఈశావాస్య ఉపనిషద్ యొక్క ఋషి పరమాత్ముని ప్రార్థిస్తారు ఓ ఆందరి భరణ పోషణ చేసే పరమాత్ముడా! అందరినీ ఆదుకునే దేవా! - మీ శ్రీ ముఖము ప్రకాశించే కిరణాలతో సూర్య గోళం రూపమైన ఒక పాత్రతో కప్పబడి ఉంటుంది. మీ భక్తిరూపమైన సత్యధర్మ వ్రతం చేస్తున్న నాకు దర్శనమివ్వడానికి దయచేసి ఆ ఆవరణను తీసివేసి, ఆ మీ సచ్చిదానంద స్వరూపాన్ని ప్రకటించే కృప చేయండి. ఆ తరువాత భక్తుడు ప్రార్థిస్తున్నప్పుడు రహస్యాన్ని వెల్లడిస్తాడు

పూషన్నేకర్షే యమ సూర్య ప్రాజాపత్య వ్యూహ రశ్మీన్ సమూహ।

తేజః యత్తే రూపం కళ్యాణతమం తత్తే పశ్యామి యోఽసావసౌ పురుషః సోఽహ

మస్మి ||16||ఈశావాస్య ఉపనిషద్

జ్ఞాన స్వరూపుడైన భక్తులను పోషించే ఓ దేవా! మీ ఈ కిరణాలను తీసివేయండి, మీ యొక్క ఈ తేజస్సును పోగు చెయ్యండి లేక మీ తేజస్సులో కలుపుకోండి. ఇది మీ అతిశయమైన మంగళమయమైన , దివ్య స్వరూపం, మీ అనుగ్రహంతో ధ్యానం ద్వారా మీ ఆ దివ్య స్వరూపాన్ని చూస్తున్నాను, అతడే పరమాత్మ (అతని స్వరూపం నీదే) నేను కూడా ఆ పరమాత్ముడినే, భక్తుడికి నేనే అని తెలిసినాగానీ అతను ఇంకా ఆ స్వరూపాన్ని చూస్తూ ఉండాలను కుంటున్నాడు. పరమ భక్తుడైన హనుమంతుడిని భగవంతుడు వినోదంగా

అడిగినప్పుడు, ఆ పరమ భక్తుడు, ఆ పరమ తత్వాన్ని వెల్లడిస్తూ, మీరు ఎవరో నేనూ వారినే అని అంటారు. నిజానికి భగవంతుడు, ఆయన భక్తులు ఒక్కరే, కానీ ఈ రహస్యాన్ని ఎంత మంది గుర్తించారు.

హరి హరి భక్త ఏక , నహీస్ దోయ్|

పై యహ జానత్ బిరలా కోయ ||

'హరి మరియు హరి భక్తుడు ఒక్కరే , ఇద్దరు కాదు.

ఈ విషయం చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు.'

ఇక్కడ కనిపించేది చైతన్యం యొక్క సంగ్రహావలోకనం మాత్రమే, ఇది (అసత్) అవాస్తవం కాదు, కేవలము సత్ మాత్రమే 'వాసుదేవః సర్వం' - 'వాస్తవములో 'చూసేవాడు ఉన్నాడు' కానీ ఆ కనిపించే వాడే లేడు అంటే చూసేవాళ్ళము మనమందరము ఉన్నాము మరియు ఎవరినైతే చూడాలో అతనే లేడు -

హై సో సుందర్ హై సదా, నహీస్ సో సుందర్ నాహిన.|

నహీస్ సో పరగట దేఖియే హై సో దీఖే నాహిం ||

మన దృష్టి వారి వైపుకి పడనప్పుడు కూడా వారు ఎంత పరిపూర్ణముగా ఉన్నారో అలాగే మన దృష్టి వారి వైపుకి పడినప్పుడు కూడా వారు అంతే పరిపూర్ణముగా ఉన్నారు. ఆ తత్వములో మార్పు ఎక్కడ ఉంది? ప్రపంచంలో, ఒక విభజన జడ ప్రకృతిది (శరీర-ప్రపంచం) అయితే మరొక విభజన చేతన తత్వ

(జీవాత్మ-భగవంతుడు) విభజన. ప్రకృతిలో సహజమైన నివృత్తి మరియు తత్త్వములో సహజమైన ప్రాప్తి ఉంది. ప్రకృతి నిరంతరం మార్పు చెందుతూ ఉంటుంది అది ఏ స్థితిలోనూ నిష్క్రియంగా ఉండదు. ప్రవృత్తి మరియు నివృత్తి లేక సర్గ- మహాసర్గ మరియు ప్రళయము-మహాప్రళయము యొక్క రెండు దశలలోనూ, ప్రకృతి యొక్క కార్యాచరణ(సహజ్ నివృత్తి) అలాగే ఉంటుంది. అందువల్ల, అది అలాగ అనిపిస్తుంది కానీ ప్రాప్తించబడలేదు. ఇంతకు ముందు కూడా నాకు నా స్వంత శరీరం, భార్య, కొడుకు, మనవరాళ్లు, ఇల్లు మొదలైనవి ఉండేవి కావు. ఆ తరువాత కూడా అవి మనతో ఉండవు, అవి ఎల్లప్పుడూ మన నుండి విడిపోయే ఉన్నాయి, కానీ ఆ తత్త్వము స్వయంగా సాధించబడుతుంది ఎందుకంటే అది మన నుండి ఎప్పటికీ విడిపోదు.

తత్వ జ్ఞానాన్ని పొందేందుకు అనేక జన్మలు పట్టవు; బలమైన భావాలు ఉంటే, అది వెంటనే జరుగుతుంది ఎందుకంటే తత్త్వము సర్వదా ఉంది. తత్త్వజ్ఞానము అభ్యాసము ద్వారా సాధించబడదు. కానీ అది వివేకతకు ప్రాముఖ్యత ఇవ్వడము ద్వారా సాధించబడుతుంది, అభ్యాసం ద్వారా ఒక కొత్త అవస్థ సృష్టించబడుతుంది, కానీ తత్త్వము లభించదు. తత్వ జ్ఞానాన్ని కలిగి ఉండటం వలన, **'నేనే బ్రహ్మ'** అనే అనుభూతిని పొందడు, బదులుగా ఆలోచనలు చల్లార్చబడతాయి, సంతృప్తి కలుగుతుంది. ఆర్భాటం ఉండదు. . ఆ సాధకుడు అంతరాలలో పరమ శాంతిని అనుభవిస్తూనే ఉంటాడు మరియు దానిలోనే నిమగ్నమై ఉంటాడు.

‘నామ్ ఖుమారీ నానకా చఢీ రహే దిస్ రాత్|’

‘జ్ఞాస్ జహాస్ తహాస్ ద్వంద్వ న కోయా |’

వాద- వివాద నహీస్ కాహూ సోస్

గరక గ్యాస్ మే గ్యానీ సోఈ

"జ్ఞానం ఉన్న చోట ద్వంద్వం (సంఘర్షణ) ఉండదు, చర్చలు ఉండవు , జ్ఞాని జ్ఞానంలోనే నిమగ్నమై ఉంటాడు." ఆ స్థితి ఎలాంటిది అంటే చెప్పడానికి, వినడానికి ఏమీ మిగలదు.. అందుకే ఇలా అంటారు

హిరదే భీతర లో బలై ధుఆస్ న పరగట హోయ |

జాకే లాగీ సొ లఖై కై జిస్ లాయీ సోయ||

'హృదయంలో అగ్ని ప్రజ్వలితము అవుతూ ఉండాలి కానీ పొగ బయటకు కనిపించ కూడదు. ఈ అగ్ని యొక్క జ్వాలనశీలత యొక్క అనుభూతి అయితే వారికి కలుగుతుంది ఎవరైతే ఆ అగ్నిని ప్రజ్వలితం చేశారో, ఎవరి అంత:కరణములో అది రగులుతోందో లేకపోతే వారికి తెలుస్తుంది ఎవరైతే దీనిని ప్రజ్వలితం చేశారో.’

ఒక భక్తుని యొక్క ఇటువంటి వ్యక్తీకరణలు చూడముచ్చటగా కనిపిస్తాయి –

హటే వహా సామనే సే తబ్, కహీం మైస్ అన్య కుఛ దేఖూస్ |

సదా బసా రహతా మస్ మే, తో కైసే అన్య కో దేఖూస్ ||

ఉసీ సే బోలనే మే హీ , ముఝు ఫుర్సత్ నహీస్ మిల్తీ |

తో కైసే అన్య చర్చా కే లియే , ఫిర్ జీభ యహ హిలతీ ||

తాత్పర్యం - ఆ భగవంతుడు కంటిముందు నుంచి తొలగితే కదా నేను ఇంకేదైనా చూడగలుగుతాను. వారు ఎల్లప్పుడూ నా మనస్సులో ఉన్నారు, కాబట్టి నేను ఇతరులను ఎలా చూడగలను? వారితో మాట్లాడుతూ -మాట్లాడు తూనే నాకు సమయం దొరకడం లేదు. అలాంటప్పుడు నాలుక ఎలా కదులు తుంది, వేరే చర్చ ఎలా జరుగుతుంది ?

కబీర్ సాహెబ్ వాణి ఆ సాంకేతాన్నే సూచిస్తున్నాయి.

హం తో లఖా తిహుం లోక మే తూ క్యూస్ కహే అలేఖ |

సార్ శబ్ద జానా నహిస్ ధోఖే పహిరా భేఖ ||

హెరత్ హెరత్ హే సఖీ రహా కబీర్ హిరాయ |

బూన్ద సమానీ సముద్ర మే సో కత్ హేరీ జాయ్ ||

మేము మూడు లోకాలలో వారిని చూశాము కానీ నీవు కనిపించడం లేదు అని ఎందుకు అంటున్నావు, సారాన్ని తెలుసుకోకుండా మనుషులను మోసం చెయ్య డానికి వేషం ఎందుకు? ఓ సఖీ! వెతుకుతూ వెతుకుతూ ఆ కబీర్ ఎక్కడో

తప్పి పోయాడు , నీటి చుక్క సముద్రంలో పడినప్పుడు , దానిని ఎలాగ వెతకడము.

ఆ తత్త్వము అయితే సర్వత్ర వ్యాప్తించి ఉంది,

'ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్ | '

దానిని చూడడము ఎలా సంభవము, దాని కొరకే ఇలా అన్నారు--

జాహిర్ కీ ఆఖోస్ సే తమాషా నా కారే కోఈ | హో దేఖనా తో దీదయే దిలవర్ కరే కోఈ ||

యే దీదయే దిలవర (వివేక చక్షు) గురువును సంతోషపెట్టిన తర్వాత మాత్రమే పొందగలము. భక్తుని యొక్క విపరీతమైన జిజ్ఞాసను చూసి గురువు సంతోషించినప్పుడు, ఆ వివేక చక్షులు కలుగుతాయి. అర్జునుడి వంటి భక్తుడు చాలా కుతూహలపడి **'ద్రష్టుమిచ్ఛామి తే రూపమైశ్వరం'** అని ప్రార్థించడం ప్రారంభించినప్పుడు, భగవంతుడు జాలిపడి దివ్య దర్శనం ప్రసాదిస్తాడు అప్పుడు భక్తుడు పరమానందభరితుడవుతాడు.

శ్లోక – **న తు మాం శక్యయసే దృష్టుమనేనైవ స్వచక్షుషా |**

దివ్యం దదామి తే చక్షు: పశ్య మే యోగమైశ్వరం ..గీత11/8

కానీ, నా యొక్క విశ్వ రూపమును నీ ప్రాకృతిక కళ్ళతో చూడలేవు. కాబట్టి, నీకు దివ్య దృష్టిని ప్రసాదిస్తున్నాను.

గూఢఉ తత్త్వ న సాధు దురావహిస్.

ఆరత్ అధికారీ జహస్ పావహిస్

అటువంటి ఆర్తుడి జిజ్ఞాసను చూసినప్పుడు, గురువు గూఢాతిగూఢమైన (రహస్యమైన) తత్వాలను దాచలేక, వాటిని బహిర్గతం చేసేస్తారు -

గీత చివరలో, సంజయుడు స్వయంగా తన గురువైన వ్యాస మహారాజ్ దయతో, శ్రీకృష్ణుడు మరియు అతని భక్తుడైన అర్జునుడికి మధ్య జరిగిన అద్భుతమైన, రహస్యమైన మరియు ఒళ్ళు గగుర్పొడిచే దివ్య సంభాషణను నేను చూసే మరియు వినే దివ్య దర్శనం నాకు లభించిందని చెప్పాడు.

తచ్చ సంస్మృత్య సంస్మృత్య రూపమత్యద్భుతం హరే: |

విస్మయో మే మహాస్ రాజస్ హృష్యామి చ పున: పునః: || 18/77||.

అర్థం—ఓ ధృతరాష్ట్ర మహారాజా! అద్భుతమైన శ్రీకృష్ణ భగవానుడి విశ్వరూపాన్ని మళ్ళీ-మళ్ళీ తల్చుకుంటూ మహా ఆశ్చర్యం పొంది ఎంతో సంతోషిస్తున్నాను. గీత18/77

ఓ రాజా! శ్రీ హరి యొక్క ఆ విలక్షణమైన రూపాన్ని మళ్లీ-మళ్లీ స్మరించుకోవడం నా చిత్తానికి గొప్ప ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది మరియు నేను మళ్లీ-మళ్లీ ఉల్లాసాన్ని పొందుతున్నాను. పరమ సమర్థ గురు మహారాజ్ దీని కొరకే ఇలా వ్రాశారు, 'శిష్యుడిని పైకి లేపడానికి గురువు యొక్క ఒక్క చూపు

చాలు. ఒక్క క్షణంలోనే వారు శిష్యుడిని ఎక్కడినుంచి ఎక్కడికో చేర్చేస్తారు.' అటువంటి కృప శ్రీ వ్యాస మహారాజ్ గారిది సంజయ్ వంటి భక్తునికి లభించింది. దాని వలన అతను దివ్య దృష్టి పొంది, శ్రీకృష్ణుని లీలలను చూడగలిగాడు. నిజానికి సువాసనగల పూలతో అల్లిన దారం కూడా మాల రూపంలో అలంకరించబడినట్లే, సత్పురుషుల సాంగత్యం వల్ల సామాన్యులకు కూడా ప్రాముఖ్యత, గౌరవం లభిస్తాయి.

హే గురో! మేము కూడా ఆ గుణరహితమైన ధారము లాంటి వారమే. మీ అహేతుకమైన (ఏ కారణమూ లేని) అనుగ్రహం వల్లనే మేము జీవితంలో ఏదైనా సాధించగలమని మీ పాదాలనంటి ప్రార్థిస్తున్నాము.

******

10.స్వధర్మం అంటే ఏమిటి?

శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥ 3/35 గీత

ఇతరుల ధర్మాన్ని చక్కగా చేయటం కన్నా, లోపాలతో కూడి ఉన్నా సరే తన సహజ ధర్మాన్ని నిర్వర్తించటమే అత్యుత్తమము. నిజానికి, స్వధర్మాన్ని నిర్వర్తించటంలో మరణించినా మంచిదే, కానీ ఇతరుల మార్గం అనుసరించటం ప్రమాదకరమైనది.

శ్రీకృష్ణ పరమాత్మ తన గొప్ప భక్తుడైన అర్జునుడికి ధర్మము యొక్క రహస్యాన్ని వివరిస్తూ ఇలా చెప్పారు. బాగా ఆచరించిన ఇతరుల ధర్మం కన్నా, గుణరహితమైనా కానీ మన స్వంత ధర్మము, అతి ఉత్తమమైనది. స్వధర్మం లో చావడం కూడా కళ్యాణకరం , మరో కరి ధర్మం భయం పుట్టిస్తుంది, ఈ స్వధర్మం ఏమిటి? అది ఎలా పొందవచ్చు? వాస్తవానికి, మరొకరి ధర్మాన్ని అంగీకరించడం వల్ల మనం స్వధర్మం నుండి ఎలాగైనా తొలగిపోతాము మరియు మరొకరి ధర్మముమీద కూడా స్థిరపడలేక పోతాము. ఇది జీవితానికి సంబంధించిన పెద్ద మనోవైజ్ఞానిక సత్యం. పరమాత్ముడు మరియు వారి అంశము జీవాత్మరెండూ ఒకటే స్వయం, ప్రకృతి మరియు దాని పనులు (శరీరం మరియు ప్రపంచం) వేరు-వేరు. ఒకరి స్వంత ధర్మాన్ని స్వధర్మమని, ఇతరుల ధర్మాన్ని పరధర్మమని అంటారు. కాబట్టి, సూక్ష్మ దృష్టితో చూస్తే, నిర్వికారిత, అవినాశిత, నిత్యత , నిష్కామత మొదలైనవి అన్నీ ఏవైతే మన ధర్మాలో అవి అన్నీ

స్వధర్మాలని అనిపించుకుంటాయి. పుట్టడము, ఎదగడము, క్షీణమవడము, నష్టమవడము ఇవన్నీ శరీరము యొక్క, జగత్తు యొక్క ధర్మాలు, ఇవి అన్నీ పరధర్మాలు. - **'సంసారధర్మైరవిముహ్యమానః'.** ఆత్మలో (స్వయంలో) ఎప్పుడూ మార్పు ఉండదు, అందుకే అది నాశనం కాదు, కానీ శరీరంలో నిరంతర మార్పు ఉంటుంది, కనుకనే అది నాశనం అవుతుంది. ఈ దృక్కోణంలో, స్వధర్మం ఆవినాశి అంటే నాశనము కానిది మరియు ఇతర ధర్మం నశించేది. సేవ చేయడం స్వధర్మము, మరియు ఏదైనా కోరుకోవడం పరధర్మము . ప్రేమగా ఉండడం స్వధర్మము మరియు కోరికలు ఉండడము అనేది పర ధర్మము. మనుష్యమాత్రులలో రెండు కోరికలు మాత్రమే ఉన్నాయి – సాంసారిక కోరికలు అంటే భోగము మరియు సంగ్రహించే కోరిక మరియు పారమార్థిక అంటే మన స్వంత సంక్షేమం కోసం కోరిక స్వధర్మం, ఎందుకంటే భగవంతుని అంశము అయిన కారణంగా స్వంత కోరిక భగవంతుని ఇచ్చ మాత్రమే ఉంటుంది కానీ ప్రపంచంది కాదు. ఎప్పుడైతే మనిషి దేవుణ్ణి తనవాడిగా అంగీకరిస్తాడో అప్పుడు అది అతని కొరకు స్వధర్మం అయిపోతుంది మరియు ఎప్పుడైతే మన శరీరము -ప్రపంచాన్ని తన స్వంతం అనుకుంటుందో అప్పుడు అది వారి కొరకు పర ధర్మము అయిపోతుంది ఏదైతే శరీరం యొక్క ధర్మమో . ఈ మానవ శరీరం స్వధర్మ సిద్ధి కోసమే ఇవ్వబడింది. పరధర్మం అయితే మిగిలిన అన్ని యోనులలోనూ వ్యాపించి ఉంది. ప్రకృతి నుండి పుట్టిన వస్తువు పట్ల కోరిక మరియు వాటి లేమి వలన దు:ఖము కలుగుతుంది దానిని పొందిన తరువాత, ఆ వస్తువుపై పరాధీనత అంటే దానిపై ఆధారపడడము మొదలవుతుంది ఏదైతే

పరధర్మమో. **జిమి ప్రతి లాభ లోభ అధికాయి** ఎలాగైతే ప్రతి సారీ లాభాన్నిచూసి మోహము పేరుగుతుందో ఉదాహరణకు సంపత్తి, సుఖము, పేరు ప్రతిష్ఠలు- అన్నట్లుగా పరిస్థితి తయారవుతుంది. కానీ ప్రకృతి నుండి పుట్టిన వస్తువులపై కోరికలు నశించినప్పుడు, అంటే వాటి అభావము ఉన్నప్పుడు పరాధీనత శాశ్వతముగా (పూర్తిగా దూరమైపోతుంది), ఇది స్వధర్మం. ఇలాంటి ఈ స్వధర్మములో ఉంటూ ఎన్ని కష్టాలు వచ్చినా, మన దేహం మనని వదిలేసినా, అది మన కొరకు కళ్యాణకారకమే అంటే మనకు శుభము చేసేదే అవుతుంది, కానీ, పరధర్మములో సుఖాలు, సౌకర్యాలు ఉన్నా ప్రమాదమే, అంటే మళ్లీ-మళ్లీ జనన మరణ చక్రంలోకి చిక్కించేసేది.

ప్రపంచములోని దుఃఖాలు, శోకాలు, చింతలు మొదలైనవన్నీ పరధర్మాన్నిఆశ్రయించడం వల్లనే కలిగేవి . పరధర్మము యొక్క ఆశ్రయాన్ని విడిచిపెట్టి, తన స్వంత ధర్మాన్నిఆశ్రయించడం ద్వారా, ఒక వ్యక్తి సర్వదా శాశ్వతమైన ఆనందాన్ని సహజముగానే పొందగలడు, ఎందుకంటే అది స్వతహాగా సిద్ధమైనది. మనము ఏమి చూస్తామంటే ఆలోచనాపరుడు పాపకార్యాలు చేయడానికి ఇష్టపడడు, కానీ లోపల ప్రాపంచిక సుఖాల కోసం కోరిక మరియు సంగ్రహణ కోరిక (పోగువేసుకునే కోరిక) అతనిలో ఉండడం వల్ల అతను చేయవలసిన కర్తవ్యాన్ని చేయలేక పోతాడు మరియు చేయకూడని పాప కర్మలు చేసేస్తాడు. మనిషి అనుకుంటాడు నేనైతే ఇది పాపమని తెలిసిన తర్వాత దాని నుండి బయటపడాలని కోరుకుంటాను, కానీ ఎవరో నన్ను

బలవంతంగా పాపములోకి ఈడ్చి తీసుకుని వెళ్లి పోతున్నాడు ఎలాగైతే దుర్యోధనుడి ఆంతరిక భావాలు సూచిస్తున్నాయో-

జానామి ధర్మం న చ మే ప్రవృత్తి-ర్జానామి పాపం న చ మే నివృత్తిః।

కేనాపి దేవేన హృది స్థితేన యథా నియుక్తోఽస్మి తథా కరోమి|| గర్గ సంహితా ॥50/36॥

తాత్పర్యము - నేను (దుర్యోధనుడిని), నాకు ధర్మం గురించి తెలుసు కానీ నాకు ఆ వైపుకి ప్రవృత్తి లేదు, నాకు అధర్మము గురించి కూడా తెలుసు కానీ నాకు దానితో నివృత్తి లేదు. నా హృదయంలో ఏ శక్తిశాలి దేవుడో వచ్చి కూర్చొన్నారు వారు ఎలా ఆజ్ఞాపిస్తే నేను అలాగే చేస్తాను. -- ఇదే వివశ్యత అంటే , దేనినైతే తెలిసుండి కూడా దూరం చేయడంలో అసమర్థుడిని అయిపోయానో , ఇదే పరధర్మం. వాస్తవములో రాగ-ద్వేషాలు ఏవైతే కామం మరియు కోపం యొక్క సూక్ష్మ రూపాలో అవి సాధకుడి యొక్క గొప్ప శత్రువులు, ఈ రెండూ పాపపు కార్యకలాపాలకు కారకులు. ఈ రెండూ ప్రకృతిజన్యమైనవి అంటే ప్రకృతి ద్వారా ఇవ్వ బడినవే, వీటికి ముఖ్యమైన కారణము అజ్ఞానమే. మనస్సే మోసపోవడా నికి ముఖ్యమైన కారణము, అక్కడనించే సంపూర్ణ జంజాటం మొదలవుతోంది, ఎవరైతే దానిమాట వింటారో అది అబద్ధాన్నే ఒప్పిస్తుంది. మనస్సు మాయ మరియు దాని అన్ని జవాబులు వ్యర్థమే. **ఋతే జ్ఞానాన్న ముక్తి:** జ్ఞానము లేకుండా ముక్తి లేదు. అప్పుడప్పుడు గొప్ప-గొప్ప విద్వాంసులు కూడా ఈ అజ్ఞానము యొక్క తుమ్మెదలో చిక్కుకు పోతారు .

మహాభారత యుద్ధము మధ్య- మధ్యలో దుర్యోధనుడు తల్లి గాంధారి తో విజయము కొరకు యాచన చేస్తూ ఉండే వారు. మహారాణి గాంధారి గొప్ప విదూషీ మరియు ధర్మము యొక్క రహస్యాలు తెలిసిన ఆవిడ. అందుకే వారు అనేవారు **యతో దర్మస్తతో జయ:** అర్థాత్ ఎచ్చట ధర్మము ఉంటుందో అచ్చట విజయము ఉంటుంది. ఎప్పుడైతే వారి అందరి కొడుకులూ ఒకరి తర్వాత ఒకరు చని పోయారో అప్పుడు ఆమె చాలా దు:ఖ పూరితముగా ఉండేవారు. ఒక రోజు వేదవ్యాసుడు పాండవులతో సహా ఆమెకు సాంత్వన చెప్పడానికి వెళ్లారు, వారిని చూడగానే గాంధారి యొక్క హృదయము తమ కొడుకుల మృత్యు కారణముగా శోక సప్తమవడము మొదలైంది, అజ్ఞాన వశమున ఆమె శపించడానికి తయారు అవగానే శ్రీ వ్యాసుడు ఆమెకి గుర్తు చేయించారు, మీరే కదా మీ పుత్రుడు యుధిష్ఠరుడికి చెబుతూ ఉండేవారు 'యతో ధర్ మస్తతో జయ:' అని. పాండవుల విజయము ధర్మము యొక్క విజయము కాదా? ఈ మాట వినగానే వారు శాంతించారు, అజ్ఞానము యొక్క మబ్బులు విడిపోయాయి. ఇలాగే ఈ ప్రకృతి జన్య అజ్ఞానము మహాపురుషుల సాన్నిధ్యముయొక్క కృపవలన తొలగిపోగలదు ఇంకే ఉపాయము లేదు. పరమ్ భాగవత్ పండిత్ జీ మహారాజ్ గారు అనేవారు -గురు కృప ఏ మనలకు సహాయము చేయగలదని.

ఉస్తీస్ కీ కిరణ్ సే మిలీ జీవన కి రాహ |

వర్నా యహాస్ భటక చుకె లాఖోం మశాలవాలే ||

మహారాజు యుధిష్ఠిరుడు మరణశయ్యపై ఉన్న భీష్మ పితామహుడిని ఎన్నో ప్రశ్నలు వేశారు –ధర్మము దేనిని అంటారు? మరియు ధర్మముతో జీవితములో ఏమి దొరుకుతుంది? అప్పుడు వారు విస్తారంగా ధర్మము యొక్క వ్యాఖ్య చేస్తూ ఈ వచనాలు చెప్పారు –

ధారణాద్ ధర్మమిత్యాహు ధర్మేణ విధృతా ప్రజా:|

య:స్యాద ధారణ సంయుక్త: స ధర్మ ఇతి నిశ్చయ| |

అహింసార్థాయ భూతానాం ధర్మ ప్రవచనం కృతం |

య: స్యాదహింసా సంపృక్త:సధర్మ ఇతి నిశ్చయ:||

తాత్పర్యము ఏమిటంటే ప్రాణుల అభ్యుదయము మరియు కల్యాణము కొరకే ధర్మం యొక్క ప్రవచనము చేయబడినది. అంటే ఏదైతే ఈ ఉద్దేశ్యముతో కూడినదో , అంటే దేనివలనైతే అభ్యుదయము మరియు శ్రేయస్సు నిశ్రేయస్సు, నిరూపించబడతాయో అదే ధర్మం, ఇలాగ శాస్త్ర పేత్తలు నిశ్చయించారు అదేమిటంటే, ధర్మం పేరు ధర్మము అని ఎందుకు పడింది అంటే అది అందరినీ నిలబెడుతుంది, అధోగతికి చేరకుండా రక్షిస్తుంది మరియు జీవితాన్ని రక్షిస్తుంది. ప్రజలందరినీ నిలబెట్టింది అది ధర్మమే. అందుకే దేనివలనైతే ధారణ మరియు పోషణ నిరూపించబడుతుందో అదే ధర్మము అని ధర్మవేత్తల నిశ్చయము, జీవుల పట్ల హింస జరగకుండా ఉండేందుకు ధర్మము ఉపదేశించబడినది, (ప్రబోధించబడింది), అందుకే ఏదైతే అహింసతో కూడినదో అదే ధర్మము అని

ధర్మాత్ముల విచారణ. భారతీయ ఆధ్యాత్మిక వేత్తల ద్వారా ఆధ్యాత్మిక సాహిత్యము యొక్క సృజన (రచన) గురు-శిష్యుల సంభాషణల రూపంలో చేయబడినది.-- జనక అష్టావక్ర సంవాదం, కృష్ణార్జున సంవాదం, భీష్మ పితామహ, యుధిష్ఠిర సంవాదము, యమ నచికేత సంవాదము, ఆమనదేవి కబీర్ సాహెబ్ సంవాదము మొదలైనవి. శిష్యుని జిజ్ఞాసను తెలుసుకుని గురువు వారి జిజ్ఞాసను శాంతపరుస్తారు. ఈ దివ్య విశ్వచేతన (విశ్వజాగృతి)

సమానంగా దేనివలనైతే అభివృద్ధి చెందగలదో ఆ చర్య లేదా పద్ధతినే ధర్మమని అష్టావక్ర జీ మహారాజ్ చెప్పారు. మరియు దేని వలనైతే ఆత్మచేతన క్షీణించి, అధో స్థాయికి వెళుతుందో, అదే అధర్మం. దీని కోసం, జ్ఞానులు మానవుల కోసం వివిధ నియమాలు మరియు విభిన్న ప్రవర్తన నియమావలునను సృష్టించారు, దాని సమగ్రరూపమే ధర్మము. శ్రీమద్ భగవత్ గీత శాస్త్రం, ధర్మం అనే పదంతోనే ప్రారంభమయింది.

ధర్మక్షేత్రే కురుక్షేత్రేసమవేతా యుయుత్సవః |

మామకాః పాండవాశ్చైవకిమకుర్వత సంజయ ||

తాత్పర్యం ..ఓ సంజయా ! ధర్మస్థలమైన కురుక్షేత్రంలో యుద్ధం కోసం సిద్ధంగా ఉన్న నా పుత్రులైన కౌరవులు మరియు పాండు కుమారులైన పాండవులు ఏం చేస్తున్నారు? గీత 1/1

గీత యొక్క ఆఖరున ఇచ్చిన శ్లోకము కూడా ధర్మము యొక్క అభిప్రాయాన్నే వ్యక్తపరుస్తోంది.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః |

తత్ర శ్రీర్విజయో భూతిర్ధువా నీతిర్మతిర్మమ ||

ఎచ్చట యోగేశ్వరుడు శ్రీకృష్ణుడు ఉన్నాడో, ఎచ్చట ధనుర్ధరుడు అర్జునుడున్నాడో అచ్చట విజయముండును, ఐశ్వర్యముండును, అని దృఢమగు నీతియు ఉండునని నా అభిప్రాయము. గీత 18/78

శ్రీమద్ గీత లాంటి గొప్ప గ్రంధం ప్రారంభం మరియు ముగింపును పరిశీలిస్తే మనకు ధర్మము మాత్రమే కనిపిస్తుంది. దీనిని ధర్మం లేక కృష్ణుడు అని పిలవండి, ఇవి ఒకే తత్త్వము యొక్క రెండు పేర్లు. అర్జునుడు క్రియ యొక్క స్వరూపుడు మరియు శ్రీకృష్ణుడు స్వయంగా ధర్మ స్వరూపుడు. శ్రీ కృష్ణుడు ఎచ్చట ఉన్నారో అచ్చట శ్రీ విజయము మరియు దృఢమైన నీతి ఉంది.

ఆ రోజుకి మనం ఎంత కృతజ్ఞతలు చెప్పినా తక్కువే ఏ రోజైతే తమసా నది ఒడ్డున మహర్షి వాల్మీకి యొక్క ఈ స్వరాలలో (ఈ మాటల్లో) ఆ ధర్మమే పలకబడి ఉంటుందో.

మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమః శాశ్వతీః సమాః|

యత్ క్రౌంచ మిథునా దేక మవధీః కామమోహితమ్||

అలనాడు ప్రభవించిన ఆ శ్లోక మహిమ ఏమొ నిషాదా! నీకు ఎప్పటికీ శాంతి దొరకకూడదు, ఎందుకంటే నీవు కామములో మోహితులైన కొంగ పక్షుల జంట లోంచి ఒక పక్షిని ఏ అపరాధము లేకుండానే హత్య చేసేశావు. ధర్మము యొక్క ఈ భావన వాల్మీకి గారిని ప్రథమ కవిని చేసింది.

భగవాన్ శంకర్ చరిత్ర నుండి ఏ శిక్ష (పాఠము) దొరుకుతుం దంటే-మీరు స్వయం విషపానము చేసి ఇతరులకు అమృతపానం చేయించండి. సముద్రమథనంలో హాలాహలం (విషం) ప్రత్యక్షమైన ప్పుడు ఉగ్రమైన అగ్నిజ్వాలలు నలువైపులా పాకిపోవడముతో గందరగోళం మరియు త్రాహి-త్రాహి వాతావరణం సృష్టింపబడినది, అలాంటప్పుడు అందరూ శివుడిని తమ రక్షకుడిగా చూశారు, వారి శరణులోకే వెళ్లారు వారి ఆశ్రయమే పొందారు, ఏదైనా ఆలస్యం జరిగితే, విషం ప్రపంచాన్ని నాశనం చేసేస్తుందని శంకరుడు చూశాడు. అప్పుడు వారు వెంటనే ఆ విషకూటమును తన కంఠములో ధరించారు, శంకరుడు విషం తాగి ప్రపంచాన్ని రక్షించాడు, ఇదే శంకరుడి యొక్క శంకరత మరియు ధర్మం. ప్రపంచానికి జ్ఞానాన్ని అందించేవాడు ఆ శంకరుడే. వారే గురువు, పరం సమర్థ గురు మహరాజ్ గారు ఇలా వ్రాశారు – ఎప్పుడైతే ఆ బంధం ఎంత ఎత్తుకు ఎదిగిందో, ఆ క్షణమే శిష్యుడు తనను తాను గురువులోకి లయము చేసేసుకుంటాడో, అప్పుడే గురువులోని అన్ని శక్తులు అతనిలో దిగజారిపోతాయి ఆ యనే గురుస్వరూపం అయిపోతారు. సంత్ మహాత్ములు

దీనినే భృంగీ సాధన అన్నారు, ఈ సాధన ద్వారా చాలా మంది ఏమీ చేయకుండానే సత్ స్థితిని పొందారు.

మహర్షి వ్యాస్ జీ మహారాజ్ ధర్మము యొక్క సారాంశాన్ని వివరిస్తూ మరియు మనల్ని హెచ్చరిస్తూ ఇలా అన్నారు.

శ్రూయతాం ధర్మ సర్వస్వం శ్రుత్వా చైవావధార్యతాం |

ఆత్మన:ప్రతికూలాని పరేషాం న సమాచరేత్ ||

పద్మ పురాణం 19/355

ఓ మానవులారా! మీరు ధర్మము యొక్క సారాన్ని వినండి, విని దాన్ని ధరించండి అది ఏమిటంటే ఏదైతే మనకు ఇష్టముండదో, నచ్చదో అది ఇతరులకు ప్రతి చేయకండి , మనం మన మంచి మాత్రమే కాకుండా ప్రపంచంలో పరోపకారం కూడా చేయాలి, మనం మన కోసమే జీవించకూడదు మరొకరి కోసం కూడా జీవించాలి. ఇది మన బాధ్యతతో పాటు మనం తీర్చుకోవాల్సిన ఋణం కూడా ఏదైతే మనము తీర్చుకోవాలో. మహర్షి పరశురాముడు కృష్ణుడికి సుదర్శన చక్రము ఇస్తూ అన్నారు- వాసుదేవ కృష్ణా! నువ్వు చాలా వెన్న తినేశావు, చాలా లీలలు చేసేసావు మరియు వేణువు చాలా వాయించే శావు. ఇంక మీరు భూమిపైకి ఎందుకు వచ్చారో ఆ పని చేయండి. పరశురామ్ జీ

చెప్పిన ఈ మాటలు జీవితం యొక్క ఆశను ప్రతిబింబి స్తున్నాయి. విధి ఒక సారి ఒక క్షణం మాత్రమే ఇస్తుంది మరియు మరొక క్షణం ఇచ్చే ముందే దానిని వెనక్కి తీసేసుకుంటుంది. గుర్తుంచుకోండి, వర్తమానం భవిష్యత్తుతో కాదు, గతంతో ఏర్పడుతుంది.

పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ గారి వాణిని చూడండి-- నీడనిచ్చే చెట్టు కింద మధ్యాహ్నపు వేడితో బాధపడుతూన్న వ్యక్తి తన కష్టాలను మరచిపోయి ఆనందాన్ని పొందినట్లుగా, ప్రపంచంలోని అత్యంత తాపముతో (వేడితో) పరితపించిన (బాధపడుతున్న) ప్రాణులు సంత్ జనుల దగ్గరికి చేరి శాంతిని పొందుతారు. వారి దర్శన ము, నీడ మరియు వారి వచనాలు ఒక చల్లని అమృతం వలె పనిచేస్తాయి. కులమత భేదాలు మరచి, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా, మానవ ధర్మం మరియు ప్రేమ యొక్క పాఠం నేర్చుకుంటారు, ఎందుకంటే ఈ ఫకీరానా దర్బార్‌కు అపూర్వమైన మహిమ ఉంది, ఎందుకంటే ఈ దర్బార్ లో అహేతుకీ సేవ మరెక్కడా దొరకని అమూల్యమైన దీవెనలు ఇస్తుంది ఏదైతే మరొక చోట దొరకదో .

పర ఉపకార వచన మన కాయా

సంత సహజ్ సుభాఉ ఖగరాయా .

హే గురూ! ఇప్పుడు స్వధర్మం ఇదే అని కనిపిస్తుంది, ఒక భక్తుడి యొక్క వాణిలో --'బ్రహ్మానందా ! తెరను తొలగించండి, తద్వారా నేను నిన్ను ప్రతి

ప్రాణిలోనూ చూడగలిగేలాగ', దాని కోసమే మీ శ్రీ పాదాల వద్ద వినయపూర్వకమైన ప్రార్థన. నేను నిన్ను ప్రార్థిస్తున్నాను. ప్రభూ!

******

11.సత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం

ఈ దేహంలో జీవిస్తున్నప్పుడే ఆ పరబ్రహ్మను తెలుసుకుంటే క్షేమం, లేకుంటే సర్వనాశనం అని సకల సంత్ మహాత్ములు, గ్రంధాలు మానవులను హెచ్చరిస్తున్నాయి. అది వాస్తవమే కానీ మనిషి యొక్క అహం ఎక్కడ తెలుసు కోనిస్తుంది? జీవాత్మ మరియు పరమాత్మ మధ్య ఉన్న ఈ అహంకారమే ఒక అడ్డు ఇదే మనిషికి బాధ కలిగిస్తోంది. చాణక్యుడు వంటి మహాత్ములు ఇలా అన్నారు: **'నాత్యాక్వాపి స్తోతవ్యః'** అనగా తమను తాము ఎప్పుడూ పొగుడు కోకూడదు. శ్రీ రవీంద్రనాథ్ ఠాకుర్ వంటి గొప్ప కవి తన గొప్ప రచన గీతాంజలి ముగింపు సందర్భంగా ఈ అహం తనను పట్టుకోకూడదని భగవంతుడిని ప్రార్థించారు. వారు ఈ విధముగా ప్రార్థించారు -**'సకల్ అహంకార్ హే ఆమార్ డుబాయ్ చోఖేర్ జలే'... 'ఆమార్ మాథా నత కరే దాఓ'** అంటే ఓ దేవుడా! నా కన్నీళ్లలో నా అహంకారాన్ని ముంచెయ్యండి, నేను గొప్ప వ్యక్తిని అని అనుకోకుండా నా తలను వంచండి. నిజానికి, ఎప్పుడైతే నాకు ఏమీ తెలియదని, తెలిసిపోతుందో అప్పుడు, ఆ రోజే జ్ఞానాన్ని పొందేందుకు జ్ఞానము యొక్క ద్వారము తెరుచుకుంటుంది. సంత్ గుజరియఫ్ గారి జీవితము యొక్క ఒక సంస్మరణ –ఒక రోజు ఒక గొప్ప విద్వాంసుడు అస్పెన్సకీ వారి దగ్గరకు చేరారు మరియు వారి జిజ్ఞాస భావమును వారి సమక్షమున పెల్లడించారు. గుజరియఫ్ గారికి వారి గురించి ఒక మాట ముందునుంచి తెలిసి ఉండేది అది ఏమిటంటే వీరు గొప్ప మహాత్ములు, ఏ మాటైనా వీరిని తిన్నగా అడిగేమంటే

లాభము లేదు ఏ ప్రయోజనము లేదు అందుకు వారు ఈ యుక్తిను ప్రయోగించేరు, వారికి ఒక పేపర్ (కాగితము) చేతిలో పెట్టి అన్నారు మీకు ఏమేమైతే వచ్చునో అవన్నీ దీని పై వ్రాసె య్యండి ఎందుకంటే ఏవైతే మీకు వచ్చునో వాటి చర్చ చేయడము వ్యర్థము కదా! ఇంక మీకు ఏదైతే రాదో దాని విషయము గురించి చర్చిద్దాము అని అన్నారు. ఇంకయితే అస్పెన్సకీ భ్రమలో (ఆలోచనలో)పడిపోయారు, వారి జ్ఞానాభిమానము పూర్తిగా నశించిపోయింది మరియు వారు చాలా ఆలోచించిన తరువాత ఖాళీ కాగితం తిరిగి ఇచ్చేశారు మరియు ఇలా అనడం మొదలు పెట్టారు – మహారాజా! నాకు ఏమీ రాదు మీరు అయితే నా కళ్ళు తెరిపించేసారు. అప్పుడు ఆ సంత్ మహాత్ముడు ప్రసన్న చిత్తులై అన్నారు –'బాగుంది, ఇంక మీరు తెలుసుకోవలసిన మొదటి విషయం తెలు సుకున్నారు అదేమిటంటే, మీకు ఏమి తెలియదు (ఏమిరాదు) అని. ఇదే జ్ఞానాన్ని పొందే మొదటి మెట్టు. ఇంక మీకు ఏదైనా నేర్పవచ్చు'. వాస్తవానికి మనకు ఏమీ రాదు కానీ మనం మన సర్వవిజ్ఞత్వం, యొక్క మదాన్ని (గర్వము) మోస్తు న్నాము. మన పరిస్థితి నూతిలో ఉన్న కప్పలాగ ఉంది, ఏదైతే సాధారణ జలాశయాన్నే చాలా పెద్దదిగా భావిస్తోంది. సంత్ మహా త్ములు ఈ కూపస్థ మండూకా న్ని తొలగించి, వారిని మహాసముద్రం ముందు నిలబెట్టేస్తారు, వారిని విశాలత్వానికి తీసుకువస్తారు. కానీ ఇది అప్పుడే సాధ్య మవుతుంది ఎప్పుడైతే సాధకుడు తన జ్ఞానం యొక్క అహాన్ని మరచిపోతాడో.

,

జ్ఞాన మాస్ జహస్ ఏకఉ నాహీస్,

దేఖ్ బ్రహ్మ సమాస్ సబ్ మాహీస్|| రామ్ చరిత్ మానస్3/14/7

తాత్పర్యము - ఎక్కడైతే జ్ఞానము, మానము ఏమీ ఉండవో అలాంటప్పుడు మనము అందరిలోనూ ఆ బ్రహ్మాను సమానముగా చూడగలుగుతాము.

వేదాలలో, భగవంతుడిని ఆనందం, ఆనందమయ భూమా, ఆనందము మరియు రస్ తో సంబోధించారు-**'ఆనందం బ్రహ్మణో న విభేతి** కుతశ్చన దీని తాత్పర్యము ఏమిటంటే ఆ ఆనందమయ బ్రహ్మాను తెలుసుకుని సాధకుడు భయము తో విముక్తుడు అయిపోతాడు. **'రసో వై స:'.** ఆ పరమాత్ముడు రస స్వరూపుడు లేక 'విజ్ఞానం ఆనందం బ్రహ్మా' అంటే బ్రహ్మా విజ్ఞాన మరియు ఆనంద స్వరూ పుడు. ఈ ఆనందం, సమృద్ధిని బోధిస్తుంది. నారదుడి హృదయములో చాలా వేదన ఉండేది అందుకు వారు సనత్ కుమార్ ఋషుల ముందుకు చేరి వారి హృదయములో ఉన్న వారి వేదనను ఈ విధముగా ప్రకటించారు. నేనైతే కేవల ము మంత్రాల జ్ఞాతను నాకు పరమాత్ముడి ఆనందము మరియు జ్ఞానము తెలియవు కాబట్టి, ఆ ఆనందాన్ని మీ నుండి పొందాలని కోరుకుంటున్నాను, సనత్ కుమారులు నారదుడికి భరోసా ఇస్తూ (నమ్మకపరుస్తూ) ఇలా అన్నారు – నారదా! జీవుడి ప్రతి ప్రవృత్తి, ప్రతి ప్రయత్నము సుఖము పొందడానికే ఉంటుంది అయినా కానీ సుఖపడ లేక పోతాడు ఎందుకంటే అతని ప్రతి ప్రయత్నము క్షణిక సుఖము కొరకే ఉంటుంది. ఆ భూమా సుఖము ఏదైతే అమృతంమో , అనంతమో (అంతులేనిదో)

శాశ్వతమైనదో అదే పరమాత్ముడు, అందుకు పరమాత్ముడిని పొందే ప్రయత్నము చెయ్యాలి. ఎప్పుడివరకైతే సాధకుడు ప్రయత్నము చేసేటప్పుడు కామ, క్రోధ, లోభ మొహాదులతో కూడి ఉంటాడో అప్పటి వరకు ఆ పరమాత్ముడి అనుభూతి కలగదు. ఎచ్చటైతే ఆత్మను తప్పించి ఇంక దేని గురించీ తెలుసుకోరో , వినరో మరియు చూడ రో వారే భూమా అనిపించుకుంటారు. ఇలాంటి అనుభూతిని పొందిన అతను మళ్ళీ ఆత్మలోనే రమించడము (ఆనందించడము) మొదలు పెడతాడు. వాస్తవములో జీవు డికి ఆ సత్ చిత్ ఆనంద స్వరూపుడైన పరమాత్ముడిని తెలుసుకునే ఇచ్ఛ ఉంటుంది. సత్ యొక్క కోరిక ఏమిటంటే నేను ఎప్పటికీ బతికి ఉండాలి, ఎప్పటికీ మరణించ కూడదని, నేను అంతా తెలుసుకోవాలి అజ్ఞానిగా ఉండిపోకూడదు అని. చిత్ యొక్క కోరిక ఏమిటంటే నేను ఎప్పటికీ సుఖముగా ఉండాలి నేను ఎప్పటికీ దు:ఖపడకూడ దు, కానీ జడ ప్రకృతితో సంబంధము ఉండడము వలన మనిషి ఈ మూడు కోరికలను ఏవైతే నశించిపోయేవో వాటిని ఈ సంసారమునుండే పొందుదామనుకుంటాడు. కానీ అది శరీరము వరకే సీమితమై ఉంది కాబట్టి శరీరాన్ని తీసుకునే జీవించాలని కోరుకుంటుంది, బుద్ధిని తీసుకుని జ్ఞానవంతుడు అయిపోదాము అనుకొంటాడు మరియు ఇంద్రియాల ద్వారా సుఖాన్ని అనుభవిద్దామని అనుకుంటాడు. జీవాత్మ అవినాశి మరియు ఈ ప్రపంచము నశించిపోయేది, ఈ ప్రపంచముతో ఎప్పటికీ తృప్తి కలగదు. ఇందుకే నశింపబడే ఈ ప్రపంచము యొక్క ఆశ్రయము తీసుకోకుండా ఆ ఆవినాశి పరమాత్ముడి సహాయము తీసుకోవాలి. నచికేత లాంటి బాలుడైన మరి యు

తెలివైన శిష్యుడిని భగవంతుడు యముడు ఇలా అన్నాడు – ఓ నచికేతా! ఎప్పుడైతే సాధకుని హృదయంలోని అహంకార, అజ్ఞాన రూపమైన గ్రంథులు (ముడులు) కరిగిపోతాయొ అప్పుడు, ఈ మరణధర్మ్మడైన మనిషి దేహంలోనే అమరుడు అవుతాడు. ఇదే సనాతన ఉపదేశము. మహర్షి అష్టావక్రుడు జనక మహారాజుని చాలా అర్థపూరితమైన మాట అడిగారు, దాన్ని విని వారు జీవన ముక్తులు అయిపోయారు. 'మీరు మీ శరీరమునుండి వేరు పడి చైతన్యములో విశ్రామము చెయ్యకలిగితే మీరు తక్షణమే సుఖశాంత వంతులు మరియు బంధన ముక్తులయిపోతారు .' ఇలాంటి ఆ పరమాత్ముడు ఎవరైతే సర్వత్ర వ్యాపించి ఉండి కూడా అదృశ్యముగా అంటే కనిపించకుండా ఉన్నాడో వారి గురించి తెలుసుకునేది ఎలాగ ? ఇదే మన అందరి ముందు ఉన్న యక్ష ప్రశ్న. శ్రీకృష్ణ పరమాత్ముడు దీని కొరకే గీతలో ఈ ఉపాయము చెప్పారు –

జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే

జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ గీత ॥ 13/17 ॥

తాత్పర్యము ఏమిటంటే ఆ పరబ్రహ్మ పరమాత్ముడు మాయకు మించినవాడని, వారు బోధస్వరూపులు వారు తెలుసుకునే యోగ్యులు, తత్త్వ జ్ఞానము ద్వారా పొందగలిగే యోగ్యులు మరియు అందరి హృదయ క్షేత్రములోను ముఖ్య ముగా వు న్నవారు. ఎలాగైతే మహాకాశము విభాగములేనిదైనాగానీ ప్రతి ఘటములోనూ వేరే-వేరే ఉన్నట్లుగా అనిపిస్తుందో అలాగే పరమాత్ముడు అన్ని ప్రాణులలోనూ ఒకే రూపములో ఉండి కూడా వేరే-వేరే ఉన్నట్లు అనిపిస్తాడు. ఒక

విచారకుడు -తరతూలియన్ వ్రాసారు –'ఎప్పటివరకైతే దర్శనము కలగదో అప్పటివరకు ఆ విశ్వాసమే ఉంటుంది, వీరు పరమాత్ముడు అని, ఇది ఎలా సంభవము ? అది అసంభవం. అనుభవము కలగనప్పుడు విశ్వాసము, నమ్మకము ఎలాగ కలుగు తాయి? మరియు ఎప్పుడైతే పరమాత్ముడి అనుభూతి కలుగుతుందో అప్పుడు నమ్మకమే కుదరదు, ఇంత ఆనందము కూడా సంభవమా? అని అనిపిస్తుంది అప్పటికీ అంతా అసంభవమే అని అనిపిస్తుంది' పరమ సమర్థ గురు మహారాజ్ గారు వ్రాశారు-మీ లోపల అనంత (అంతులేనన్ని) శక్తులు నిండి ఉన్నాయి వాటిని ఇంకా పెంచుకుంటూ వెళ్ళండి, శాంతి మీకు చేరుతుంది. ఆలోచనలను ఆపడం వల్ల శక్తులు పుడతాయి. ఈ సమయంలో అవి సుషుప్తావస్థలో (నిద్రాణస్థితిలో) ఉన్నాయి, అవి స్థూల రూపములో జడ రూపములో పడి ఉన్నాయి, వీటిలోకి చైతన్య ధారను ప్రవేశింపచేసి వాటికి గతిని ఇవ్వండి. వాటిని సూక్ష్మరూపంగా మార్చి, సూక్ష్మ తత్వాలను శోధించండి. అప్పుడు ఆ రోజు వస్తుంది ఎప్పుడైతే మీరు పూర్తి జ్ఞానాన్ని పొందేస్తారో మరియు మీరు ఎప్పటికీ శాంతి యొక్క రహస్యాన్ని పొందేస్తారో. ఇందుకోసం మనం ఒక ధ్యేయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాం... కష్టం ఏమీ లేదు, ధైర్యం కూడగట్టుకుని నడుం బిగించుకుని ఆ వైపుకు ముందుకు సాగండి. ఇంతకుముందు పూర్వ పురుషులు ఏ మార్గాన్ని అనుసరించి దానిని పొందారో మీరు కూడా అదే మార్గాన్ని అనుసరించండి, మీరు ఖచ్చితంగా అక్కడికి చేరుకుంటారు మరియు శాంతిని పొందగలుగు తారు, ఏ మనిషైతే ఒక సత్పురుషుడి ఆశ్రయము తీసుకుంటాడో, వారు వారి శక్తి ద్వారా,

అతనిని పైకి లేపి పరమ ధామానికి తీసుకుని వెళ్తారు. అప్పుడు ఒక క్షణంలోనె వారు, ముసుగు తొలగించి మరియు ఆ నటనాగరుడి దర్శనము కలిగిస్తారు. ఇదే నిజమైన జ్ఞానాన్ని పొందే సరళమైన ఉపాయము.

రమణ మహర్షి మానవ మాత్రుడికి ఆత్మానుసంధానము యొక్క మార్గము గురించి చెబుతూ ఇలా వ్రాశారు--'మిమ్మల్ని మీరు తెలుసుకోండి, ఆత్మ జ్ఞానమే పరమశ్రేష్ఠ, పరమ ఉచ్చ జ్ఞానము. ఈ జ్ఞానాన్ని పొందిన తర్వాత మీరు ఇకపై తెలుసుకోవడానికి ఏమీ మిగలదు'. ఆ తత్వ జ్ఞానాన్ని పొందాలంటే, ఆత్మ జ్ఞానులైన సంత్ మహాత్ములద్వారానే సంభవము, దాని కొరకు అలాంటి సమర్థుల సమక్షం చేరాల్సి ఉంటుంది, ఇలాంటి సంత్ మహాత్ములు ఏ పరిస్థితిలో ఉన్నాగానీ ఆ పరమాత్ముడిలోనే ఉంటారు. కబీర్ సాహబ్ గారి వాణి ఈ విధముగా ఉంది –**'ఉట్ఠే బైఠే ఖడే ఉతానే , కహే కబీర్ హమ్ వహీ ఠికానే'**

సమర్థ రామదాస్ గారు తమ గ్రంథము దాస బోధములో సంత్ మహాత్ముల స్థితి యొక్క వర్ణన ఇలా చేశారు – 'సంత్ యొక్క ముఖ్యమైన లక్షణము ఏమిటంటే వారు ఎప్పుడూ తమ స్వరూపం యొక్క అనుసంధానం చేస్తూనే ఉంటారు, వారి దృష్టి వారి స్వరూపముపైనే ఉంటుంది. వారి ప్రాపంచిక చింతలు నష్టమైపోతాయి మరియు అధ్యాత్మ నిరూపణ వైపుకు మమకారం ఉద్భవిస్తుంది.' ఇలాంటి సంత్ మహాత్ముల సమక్షము చేరడము వలనే మహాపురుషులు జ్ఞానాన్ని పొందేరు, ఎవరైతే ఇలాంటి సంత్ మహాత్ములను

సంతోషపరిచేశారో వారు అంతా పొందేస్తారు కానీ ఎలాగ సంతుష్ట పరచడము? దీని కొరకే భగవంతుడు ఈ ఉపాయము చేబతున్నారు –

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।

ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥4 / 34 ॥

తాత్పర్యము ఏమిటంటే హే అర్జునా ! ఆ జ్ఞానాన్ని నువ్వు తత్త్వదర్శి జ్ఞానుల దగ్గరకు వెళ్లి తెలుసుకో వారికి సాష్టాంగ నమస్కారం చేసి, వారి సేవ చేసి , కపటాన్ని వదిలి, సరళతపూరితముగా ప్రశ్నించినప్పుడు వారు ఎవరైతే పరమాత్మ తత్త్వాన్ని తెలిసిన జ్ఞాని పురుషులో వారు నీకు ఆ తత్త్వ జ్ఞానాన్ని ఉపదేశిస్తారు. అలాంటి జ్ఞానాన్ని పొందిన తరువాత నువ్వు మళ్ళీ ఇలాంటి మోహములో పడవు. ఇచ్చట ప్రణిపాతేన యొక్క సాంకేతిక అర్థము ఏమిటంటే ఆ తత్త్వజ్ఞానాన్ని పొందడానికి గురువు సమక్షముగా చేరి వారికి సాష్టాంగ ప్రణామము చేసి నమ్రత పూర్వకముగా సరళత మరియు జిజ్ఞాస భావముతో వారి దగ్గర ఉండి మరియు వారి సేవ నిష్కామ భావముతో చెయ్యాలి.

సరళ సనేహ స్వామి సేవకాయి| స్వారథ ఫల ఫల్ చారి బిహాయి ||

స్వార్థం, మోసం మరియు నాలుగు ఫలితాలలో దేనిపైనా (ధర్మ,అర్థ,కామ మోక్ష,) లేని సేవే, సేవ అనిపించుకుంటుంది. భరత్ జీ దేవుని (రాముడి) రాజ్యాన్ని పాలించాడు, కానీ దానిని అనుభవించలేదు, దాని యజమాని కాలేదు. పద్నాలుగు సంవత్సరాలు సేవ చేసిన తర్వాత కూడా, అతను

యథావిధిగా దేవునికి తిరిగి ఇచ్చేశాడు. చివరికి, తను నడుపుతున్న రాజ్యాన్ని తనే స్వాధీనం చేసుకోవాలనే ఆలోచన అతని మనస్సు లోకి రాలేదు. పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ వాణి ఈ విధము గా సూచిస్తోంది --'మీ అభివృద్ధి గురించి చింతించకండి మరియు జగత్తులో మీ పేరుప్రతిష్ఠల కొరకు ఏ ప్రయత్నమూ చెయ్యకండి కానీ ఇంక మన పరిధిని తగ్గించి ఆ భగవంతుని చరణారవిందాలవైపుకి మన మనస్సుని కేంద్రీకృతం చేసే ప్రయత్నము చేయాలి మరియు గురువు యొక్క పేరును నలువైపులా విస్తరించాలి ఇందులోనే మీ హితము ఉంది. ఇందుకే ఎలాగైనా గురువు తోటి ఎలాంటి గట్టి సంబంధము జోడించుకోవాలంటే, దూరం చేద్దామంటే దూరమవకుండా, కదిపితే కదల కుండా ఉండే లాంటిది ఉండాలి అలాంటప్పుడు ఈ ఈశ్వరీయ జ్ఞానము మీ ఇంట్లోనే ఉండిపోతుంది.

హే గురో! మాకు కూడా ఆ దృష్టి ప్రసాదించే కృప చెయ్యండి దేని వలనైతే మేము అందరమూ కూడా చాలా-కపట రహితులమై మీరు చూపిన మార్గాల ను అనుసరించడానికి సామర్థ్యాన్ని మాలో తెచ్చుకోగలమొ.

******

12. భగవంతుడిని పొందే మార్గం

స్వామి రామతీర్థ జీ అమెరికాకు ప్రయాణం పై వెళ్ళినప్పుడు, ఒకరోజు ఆయనను **'దేవుని సాక్షాత్కారానికి మార్గం'** "Way to God Realization" భగవద్ ప్రాప్తి యొక్క మార్గము అనే విషయము పై ప్రవచనము ఇవ్వమన్నారు. ప్రవచనము యొక్క ప్రారంభంలోనే వారు ఇలా అన్నారు, 'భగవంతుని పొందటానికి ఎక్కడైనా ఏ మార్గమైనా ఉంటుందా? ఎందుకంటే ఆ తత్త్వము సర్వత్ర పరిపూర్ణమై ఉంది మరియు ప్రతిచోటా ఉంది. మార్గమైతే ప్రాపంచిక విషయాల కొరకు, స్థానాల కొరకు ఉంటుంది. భగవంతుడిని పొందాలనే కోరిక గానీ, జిజ్ఞాస గానీ ఉన్నప్పుడు భగవంతుడు కనిపించకపోవడము అనేది అసంభవము, ఎందుకంటే ఆయన అన్ని చోట్లా, సర్వత్ర ఉన్నారు. భగవత్ తత్త్వం సులభమైనది ఎందుకంటే ఏ మానవుడూ దానిని పొందడానికి అసమర్థుడు కాడు, దేవుడు ప్రతి ఒక్కరి వారు, ప్రతి ఒక్కరికీ స్వంతం. మనది మనకే దక్కకపోతే మరి ఇంక ఏమి దొరుకుతుంది? కాబట్టి, భగవంతుడిని పొందడం కష్టమైనది అని భావించకండి మరియు నిరాశ చెందకండి. ఆ సచ్చిదానందఘనుడు పరబ్రహ్మ పరమేశ్వరుడు సదా ఆన్ని విధాలా పరిపూర్ణుడు. ఈ సంపూర్ణ జగత్తు ఆ పరబ్రహ్మతోనే పూర్ణమై ఉంది ఎందుకంటే ఈ పూర్ణము ఆ పరమేశ్వరుడి ద్వారానే ఉద్భవించింది. **'ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్.'** అంటే ఈ అఖిల బ్రహ్మాండములోనూ ఏదైతే జడ చేతన స్వరూపములో ఉన్న జగత్తు ఉందో అది అంతా ఈశ్వరుడితోనే వ్యాప్తించిఉంది. ఇలాంటి

ఆ పరమేశ్వరుడి ఊహించలేని శక్తి మరియు వ్యాప్తి యొక్క వర్ణన ఋషి చాలా సూక్ష్మ మైన దృష్టితో చూసి వర్ణించారు .

తదేజతి తన్నైజతి తద్దూరే తద్వంతికే|

తదంతరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః || ఈశోపనిషద్ 5

అర్థం: పరమేశ్వరుడు చలించే వాడు, చలించనివాడు. ఒకే కాలములో వ్యతిరేక భావము, గుణము మరియు క్రియ ఎవరిలోనైతే ఉండగలుగుతుందో వారే పరమేశ్వరుడు. ఇది వారి అచింత్య మహిమే కదా ఇలాగే వారు చాలా దగ్గరగానూ ఉంటారు, మరియు చాలా దూరముగానూ ఉంటారు ఇలాంటి ఏ చోటు లేదు ఎక్కడైతే వారు లేరో. ఈ సమస్త జగత్తులో, లోపల కూడా పరిపూర్ణమై ఉన్నారు, సంపూర్ణ జగత్తు యొక్క బయట కూడా వ్యాపించి ఉన్నారు. అంటే వారు ఎక్కడ లేరు? ఇందుకే గురు మహారాజ్ గారు వారిని సర్వత్ర శక్తి రూపములో వ్యాపించి ఉన్నారని చూస్తూ ఇలాగ వ్రాశారు – ఈశ్వరుడు ఒక శక్తి (పవర్) వారికి ఏ పేరూ, రూపమూలేదు. గీతలో, భగవంతుడు తన గురించి స్వయంగా ఇలా చెప్పారు..

మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ ।

మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ।। 7 ।। గీత 7/7

తాత్పర్యము -- ఓ అర్జునా! నా కన్నా ఉన్నతమైనది కించిత్ మాత్రము కూడా ఏమీ లేదు. పూసలన్నీ దారము పై గుచ్చి ఉన్నట్టు సమస్తమూ నాయందే ఆధారపడి ఉన్నది.

అంటే ఓ అర్జునుడా! నేను తప్ప మరొకటి లేదు. ఈ సమస్త ప్రపంచం సూత్రపు పూసల వలె నాలో అల్లబడింది. ఇలాంటి ఆ భగవంతుడు ఎక్కడ ఉన్నాడు, ఎలా ఉన్నాడు, వారిని మనం తెలుసుకొని ఆయనను పొందగలమా? దాని గురించి చాలా స్పష్టంగా ప్రస్తావించబడింది, అది అందరూ ఎలా తెలుసుకో గలరు?

జ్యోతిషామపి తజ్జ్యోతిస్తమసః పరముచ్యతే ।

జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ।। 18 ।।

ప్రకాశవంతమైన అన్నింటిలో ప్రకాశానికి మూలము ఆయనే, మరియు ఆయన అజ్ఞానపు చీకటికి పరమ అతీతుడు. జ్ఞానము ఆయనే, జ్ఞాన విషయమూ ఆయనే మరియు జ్ఞాన లక్ష్యమూ ఆయనే. ఆయన సమస్త ప్రాణుల హృదయములలో స్థితుడై ఉటాడు.

ఆ పరబ్రహ్మ పరమాత్ముడు జ్యోతులకు జ్యోతి మరియు మాయాతీతుడు అని చెప్పబడింది. ఆ పరమాత్ముడు బోధ స్వరూపుడు, తెలుసుకునే యోగ్యుడు మరియు తత్త్వ జ్ఞానము ద్వారా పొందబడే యోగ్యుడు, అందరి హృదయాలలోనూ విశేష రూపములో స్థిరబడి ఉన్నవాడు. వాస్తవములో జీవుడు మరియు బ్రహ్మ యొక్క సంబంధము మూడు విధాలుగా ఉంటుంది అని ప్రస్తావించబడినది.-- 1. జీవుడు మరియు బ్రహ్మ ఒకటేనని జీవో బ్రహ్మ నా పర: 2. జీవుడు బ్రహ్మ యొక్క ఒక అంశము మమైవాంశో జీవ లోకే మరియు 3. చరాచర జగత్తులో అంతా బ్రహ్మ ఏ – సర్వం ఖల్విదం బ్రహ్మ. సత్యము యొక్క దర్శనము కలిగినప్పుడు ఏమి తెలుస్తుంది అంటే జ్ఞానము అయితే ముందరే

ఉండేది, కేవలం చూడగలిగే దృష్టి ఉండేది కాదు, వారిని చూడగలగడానికి ఒక మాధ్యమము కావాలి ఎవరైతే వారిని చూశారో, వారే మీకు ఈశ్వర దర్శనము కలిగించ గలుగుతారు.

పరమ భాగవత్ పండిత్ జీ మహరాజ్ ని ఒక జిజ్ఞాసుడు అడిగాడు- మహారాజా! – పరమార్థము యొక్క మార్గాన్ని నేను ఎలాగ అనుసరించగలుగుతాను? నాకు అయితే దీని గురించి ఏమి తెలియదు. అప్పుడు వారు అన్నారు – మార్గము చూసినది కాదు గనక ఎవరి పెనుకనైనా నడవడము మొదలు పెట్టు మరియు వారి చేతుల్లో మీ చెయ్యి అప్పగించు, అప్పుడు సులువుగా దారి దాటేస్తావు. ఆందోళన చెందవద్దు, ఎక్కడైతే చాలా మార్గాలు కలుస్తాయో అక్కడ దారి చూపించేవారు కూడా నిలబడి ఉంటారు, వారు దారి చూపిస్తారు అప్పుడు మీరు మీ లక్ష్యానికి చేరిపోతారు. ఎలాగైతే ఈ జగత్తు ఉందో అలాగే ఆలోచనల జగత్తు కూడా ఉంది. ఎలాగైతే ఈ ప్రపంచంలో అడవిలో చిక్కుకుని, మీరు మీ దారి తప్పిపోయినట్లే, మీరు ఆలోచనల అడవిలో మరింత మరచిపోతారు. ఎక్కడికి వెళ్లాలో, ఎవరి మాట వినాలో, ఎవరికి లోబడాలో, ఎవరిని నమ్మాలో గందరగోళానికి గురవుతారు. అందువలన మీరు ఎవరి సహాయంతో అడవిని దాటుతారో, అదేవిధంగా మీరు సత్పురుషుడి సహాయంతో ఆలోచనల అడవిని దాటుతారు. అక్కడ వారు మీ మార్గాన్ని మార్చరు కానీ మీరు ఆలోచనల ప్రపంచాన్ని దాటేస్తారు. 'గురువు కాక మీకు

మార్గము ఎవరు చూపించగలరు?' ఒక షాయర్ వచనాలు- ఎవరి వెనుకనైనా వెళ్తే గమ్యం దొరుకుతుంది అని ఆశ్వస్తబరుస్తున్నాయి.

మంజిల్ సే హమేస్ క్యా కామ్ అయే కాఫిలోస్ వాలోస్ |

హమ్ తో సాహిబే మంజీలే కే కదమ్ దేఖ రహే హైస్ ||

అర్థాత్ 'ఓ కారవాన్ ప్రజలారా! గమ్యంతో మనకు ఏమి పని? నేనైతే సాహిబ్ యొక్క గమ్యము యొక్క దారిని అనుసరిస్తూ నడుస్తున్నాను నేను వారి అడుగులను చూస్తున్నాను . మూడు రకాల వ్యక్తులు నడవాలనే కోరికతో ఈ దారిపై నడుస్తూ ఉంటారు. మొదటి రకం వ్యక్తులు ఎవరినీ దారి కూడా అడగని వారు, యథేచ్ఛగా సాగి పోతున్నవారు, అలాంటి వారు ఎక్కడికి చేరుకుంటారు? కబీర్ సాహబ్ ఇలాంటి వ్యక్తుల గురించి ఇలా అన్నారు --

చలో చలో సబ్ కోఈ కహేస్ మోహి అందేశో ఔర |

సాహిబ్ సోస్ పరిచయ నహీస్ పహుంచేంగే కిస్ ఠౌర ||

రెండవ రకం మనుషులు ఎవరైతే దారి అడుగుతూ-అడుగుతూ జీవితము అంతా గడిపేస్తారు, ఇలాంటి వారికి ఎవరిపైనా నమ్మకమే రాలేదు అన్నమాట. మూడవ రకము మనుషులు మార్గమూ అడుగుతారు, నమ్మకమూ కుదురుతుంది కానీ కదలరు నడవరు. ఈ విషయము పై ఒక కథ ఉంది. ఒక ప్రయాణీకుడికి చాలా దూరం వెళ్లాల్సి ఉండేది అందుకు నడుచుకుంటూ

వెళ్తున్నాడు. ఇంతట్లోకి చీకటి పడింది అప్పుడు ఒక సంత్ మహాత్ముడు అక్కణ్ణుంచి వెళ్తూ ఉండేవారు, వారు అడిగారు -నీకు ఇంకా ముందుకు వెల్లాలా? అతను అన్నాడు అవును అండీ కానీ చాలా చీకటిగా ఉంది ముందుకు ఎలా వెళ్ళను? మహాత్ముడికి జాలి వేసి ఒక దీపము వెలిగించి ఇచ్చారు. చీకటి ఒక సమస్య అయితే దీపము సమాధానము. నువ్వు నడుస్తూ ఉంటే నీ మార్గాన్ని దీపము ప్రకాశితము చేస్తుంది కానీ ఆ మనిషి దీపాన్ని పట్టుకుని అలాగే నిలబడి ఉండిపోయాడు నడిచే కోరికే లేదు. సద్గురు జ్ఞాన దీపమును మన చేతికి అందిస్తారు ఇంక దీనిని చేతులో పట్టుకొని సంకల్పము చేసి బయలుదేరు. యాత్ర మొదలు పెట్టు, సద్గురు మార్గ దర్శన చేస్తారు కానీ మనుషులు దీపాన్ని చేతిలో పట్టుకుని నుంచుని ఉండి పోతారు, నడవనే నడవరు, నడవాల్సి ఉంటుంది అప్పుడే దారి తగ్గి గమ్యానికి మనము చేర గలుగుతాము.

మనం ఎక్కడున్నామో అక్కడి నుండే భగవంతుని వైపుకి మార్గం తెరుచుకుంటుంది. కానీ నడవాలి, అప్పుడే గమ్యానికి చేరగలుగుతాము. మీరు జీవితాన్ని విజయవంతం చెయ్యాలని అనుకుంటున్నారు, మీకు చేరాలనే కోరిక ఉంది, మీకు అంకితభావం ఉంది, మీకు సంకల్పం ఉంది, అయితే దానిని దృఢ సంకల్పంలోకి మార్చండి ఇంతే చరైవెతి చరైవెతి (నడుస్తూ నడుస్తూ ఉండండి). లోకంలో బద్ధులు, ముముక్షులు, ముక్తులు అనే మూడు రకాల మనుషులు ఉంటారు. దీనిని ఈ విధంగా అర్థం చేసుకోండి, ఒక మత్స్యకారుడు నీటిలోకి వల విసిరిన ప్పుడు, కొన్ని చేపలు దానిలో చిక్కుకొగానే చచ్చినట్లు అయిపోతాయి

దాని నుంచి బయట పడే ప్రయత్నము కూడా చెయ్యవు, అలాగే ప్రపంచంలో సోమరితనం ఆధారంగా జీవించే వ్యక్తులు ఉన్నారు మరియు వారు జీవితాం తము అన్ని బాధలను అనుభవిస్తూ ఉంటారు. నిజానికి సోమరితనం మనిషికి అతి పెద్ద శత్రువు. కొందరు ఇలాంటి చేపలు లాంటివారు ఉంటారు, ఆ చేపలు వల నుండి తప్పించుకోవడానికి సంపూర్ణ ప్రయత్నము చేస్తాయి, ఇటువంటి వారికి ఏమి కోరిక ఉంటుంది అంటే ఎలాగైనా ఈ కష్టాలనుండి బయట పడాలని మరియు స్వతంత్రగా బతకాలని, ఇలాంటి మనుషులే ముముక్షులు అనిపించుకునే అధికారులు, ఇలాంటి మనుషులు కష్టాలను అర్థం చేసుకుంటారు, అందులో చిక్కుకున్న కారణాన్ని కనిబెట్టి, దానినుండి బయట పడే ఉపాయాన్ని వెతికేసుకుంటారు . నిజానికి ముముక్షులే ముక్తి పొందడానికి అధికారులు. ఎప్పుడైతే మనిషి హృదయములో గురుకృప వలన వివేకము యొక్క ప్రకాశము విస్తరిస్తుందో అప్పుడే అతను తనను తాను అన్నిమాటల నుండి రక్షించుకుంటూ ఈశ్వరుడి శరణు లోకి చేరే అధికారి చేసుకోగలుగుతాడు, గురువు యొక్క సాన్నిధ్యములో వివేకాన్ని పొంది వైరాగ్యము యొక్క స్థితికి చేరిన తరువాతే షట్ సంపత్తులు (శం ,దం , తితీక్షా ,ఉపరతి, శ్రద్ధ మరియు సమాధానము) జీవితములో వస్తాయి అప్పుడే సాధకుడు ముముక్షుత యొక్క స్థితికి చేరతాడు. ఇలాంటి ముముక్షులే గురు కృప వలన భవసాగరాన్ని దాటి కృతకృత్యులు, కృతార్థులు అయిపోతారు . పరమ సమర్థ గురు మహరాజ్ గారి అమోఘ వాణి ఇదే సంకేతము ఇస్తోంది, ఏదైతే మనుష్య మాత్రుడిని హెచ్చరిస్తోందో –మనకు మృత్యువు వచ్చే ముందరే

బంధాలను తెంపెసు కునే గట్టి ప్రయత్నము చేసేసుకోవాలి. 'నేను' మరియు 'నాది' అనేదాన్ని గురు దక్షిణగా దానము చేసి మననును మనము తేలికగా చేసేసుకోవాలి. కోరికల బరువైన మూతను ఏదైతే తలపై ఉందో దాన్ని తీసి పారెయ్యాలి అప్పుడే ముక్తి యొక్క అంతస్తుపై ఎక్కగలుగుతావు. ఎవరైతే తన జీవితములోనే బంధాలను తెంపేసుకున్నారో వారి భాగ్యములోనే మోక్షము, ఎవరైతే ఇక్కడ చిక్కుకుని, కట్టిబడి ఉండిపోయారో వారికి అక్కడా బంధమే ..... అన్ని అహంకారాలను త్యజించి అమాయకుడి లాంటి భావముతో సహజ జ్ఞానముతో కూడి వారి సమ్ముఖముగా చేరితే అప్పుడు దాని ఫలితము మీకు కలుగుతుంది. గురుముఖ అవ్వండి అంటే –'గురు ఫెరే తైసే ఫిరే త్యాగే అపనీ ఖోట్' అర్థాత్ తమ కపటాన్ని వదిలి గురువు ఎలాగ చెబితే అలాగే చెయ్యండి. ఈ మార్గములో అనుమానము -ప్రమాణము పనికిరావు ' తర్క వితర్కాలకు ఏ స్థానము లేదు, శ్రద్ధ మరియు విశ్వాసము పెట్టుకుని ముందుకి బయలుదేరండి. ఆజ్ఞాపాలన కొరకు గట్టి ప్రయత్నము చెయ్యండి, మీ అన్ని విఘ్ను బాధలను వారే తొలగి స్తారు మరియు లక్ష్యానికి చేరుస్తారు.

నిజానికి, మనిషి యొక్క అహంకారమే అతన్ని భగవంతుని నుండి వేరు చేస్తుంది. నేను విద్వాంసుడిని, పండితుడిని, నేను భక్తుడిని, నేను జ్ఞానవంతుడిని అనే ఆలోచన మనసులోకి వస్తుంది. భక్తుల మరియు జ్ఞానవంతుల అహంకారం భగవంతునిపై ప్రభావం చూపిస్తుంది, అందుకే వారు తమను తాము అల్పంగా భావిస్తారు. జ్ఞాన వంతుడు తనను తాను ఏదో గొప్పగా భావించుకోడు

మరియు భక్తుడు తనను తాను అల్పుడిగా భావించుకుంటాడు, తద్వారా అహంకారం తలెత్తదు, జ్ఞానం యొక్క అహంకారం ఒకరి పతనానికి కారణము అవుతుంది. జ్ఞానంతో గర్వించే వారి పతనాన్ని మనం చూశామని వేదాలు చెప్పాయి. గీతలో శ్రీకృష్ణ పరమాత్మ చాలా స్పష్టముగా చెప్పారు-- వారే ఆ అవ్యయ (ఆవినాశి) పదాన్ని వెతుకుతారు మరియు ఈ పదాన్ని వెతగడానికి వారిలో ఏ మార్పులు తెచ్చుకో వాలి, ఏ దారిపై నడవాల్సి ఉంటుంది?

నిర్మానమోహా జితసంగదోషా

అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః ।

ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైః

గచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్ ।। 15 / 5 ।।

అర్థాత్ దురభిమానము మరియు మోహము లేకుండా ఉన్నవారు, మమకారాసక్తి అనే అరిష్టాన్ని జయించినవారు, సతతమూ ఆత్మ, (భగవంతుని) చింతనలోనే ఉన్నవారు, ఇంద్రియ భోగములను అనుభవించాలని కోరికలు లేని వారు, సుఖ దుఃఖములనెడి ద్వంద్వములకు అతీతులై ఉన్నవారు, ఇటువంటి ముక్తజీవులు నా పరమపదమును చేరుకుంటారు.

సూరదాస్ జీ వంటి భక్తుడు దీని కొరకే ప్రార్థిస్తున్నారు –

సూర్ దాస్ కీ సబై అవిద్యా దూరి కరో నందలాల్ హే గురో! మీ కృప వలనే ఈ అవిద్య దూరమవగలుగుతుంది.

******

13.సంత్ మతం యొక్క ప్రాదుర్భావము

స్వామి వివేకానంద చెప్పారు-'మానవజాతి యొక్క ఆధ్యాత్మిక పురోగతి (అభివృద్ధి) ఆ విముక్తి పొందిన ఆత్మలపై (గురువులపై) ఆధారపడి ఉంటుంది. వారు ఆ దీపాల లాంటి వారు ఎవరి వలనైతే ఇతర దీపాలు వెలిగించబడతాయో వెలుగు అందరిలోనూ ఉంటుందనేది నిజమే కానీ చాలా మందిలో అది దాగి ఉంటుంది. గురువుల సంపర్కములో వచ్చిన వారు వారితో తమ దీపాల ను వెలిగించుకుంటారు. దీని వలన మొదటి దీపానికి ఎటువంటి హాని కలగదు, అయినప్పటికీ ఇది ఇతర దీపాలకు దాని కాంతిని ప్రసారం చేస్తుంది. ఈ విధం గా కోట్ల దీపాలు వెలిగిపోతాయి మరియు మొదటి దీపం ఆనంద కాంతితో ప్రకా శిస్తూనే ఉంటుంది. ఆ మొదటి దీపమే గురువు మరియు ఆ దీపం నుండి వెలి గించే దీపం శిష్యుడు'.

న వినా జ్ఞాన విజ్ఞానే మోక్షస్యాధి గమో భవేత్|

న వినా గురు సంబంధం జ్ఞానస్యాధిగమః స్మృతః ॥

-- మహా శాంతి 326/22

ఎలాగైతే జ్ఞానం, విజ్ఞానము లేకుండా మోక్షాన్ని పొందలేమో, అలాగే సద్గురువుతో సంబంధం లేకుండా జ్ఞానాన్ని పొందలేము. గురువే ఈ ప్రాపంచిక సాగరాన్ని దాటించేవారు మరియు వారి జ్ఞానము నౌక లాగా చెప్పబడినది. ఆ జ్ఞానాన్ని పొందిన తరువాత, మనిషి ఆ భవసాగరాన్ని దాటి కృతకృత్యుడు అవు

తాడు. అందుకే మహాపురుషులు అన్నివిధాలుగా ఆసక్తిని త్యజించాలని అన్నారు, దానిని వదులుకోలేకపోతే సత్పురుషుల సాంగత్యం చేయాలి ఎందుకంటే అది దానికి ఔషధం కాబట్టి. కోరికను పూర్తిగా విడిచిపెట్టాలి, కానీ దానిని వదులుకోలేకపోతే, ఎవరైనా ముముక్షతను (ముక్తి కోసం కోరిక) కోరుకోవాలి, ఎందుకంటే ఆ కోరికను నిర్మూలించడానికి ముముక్షే ఔషధం.

'మహత్సంగస్తుదుర్లభేకగమ్యోకగోధశ్చ. (నారద,భక్తి సూత్ర 39) అనగా మహాపురుషుల సాంగత్యము దుర్లభమైనది, అగమ్యమైనది మరియు అమోఘమైనది. 'లభ్యతేత్కృపయైవ' – ఆ భగవంతుని అనుగ్రహం వల్లనే అటువంటి సాంగత్యాన్ని పొందగలము ఎందుకంటే భగవంతునిలో మరియు వారి భక్తులలో భేదము ఉండదు. 'తస్మింస్తజ్జనే భేదా భావాత్', కాబట్టి, ఆ మహత్సంగ్ యొక్క సాధనను మాత్రమే చేయండి, - **'తదేవ సాధ్యతాం తదేవ్ సాధ్యతాం' (నారద భక్తి సూత్రం 42).** ఋగ్వేదంలోని వాక్యం కూడా జ్ఞానులతో కలవాలి, వారితో సత్సంగం చేయాలి అనే సందేశాన్ని ఇస్తోంది. 'జానతామ్ సం గమేమహి'. ఇలాంటి సద్గురులు గుణాతీతులు (గుణాతీతః సః ఉచ్యతే). ఇటువంటి జ్ఞానుల వాణి నుండి వెలువడే జ్ఞానపు నిప్పురవ్వలు, ఎవరి చెవుల ద్వారా అంత:కరణానికి (హృదయాన్ని) చేరుకుంటాయో వారి అన్ని పాపాలూ బూడిదయిపోతాయి. 'సంత్ దరస్ జిమీ పాతక్ తరఈ.'

మన దేశంలో జ్ఞాన, ఆధ్యాత్మిక సాహిత్యం ఏదైతే ఉన్నదో అది గురు-శిష్యుల రూపంలో మాత్రమే కనిపిస్తుంది, దానిని మనం ఇద్దరి మధ్య సంభా

షణగా చూస్తాము. ఖురాన్ మరియు బైబిల్ లో మనం చూసే విధంగా జ్ఞానం ఎక్కడా నేరుగా బోధించబడలేదు. శిష్యుని ఉత్సుకతకి ముఖ్యమైన స్థానం ఇవ్వబడింది, గురువు శిష్యుని జిజ్ఞాసను చూసి దానిని పరిష్కరిస్తాడు. అందుచేత, గురు-శిష్యుల సంవాదాలలో ఎక్కువ భాగం జనక అష్టావక్ర-సంవాదం, కృష్ణ-అర్జున్ సంవాదం (గీత), భీష్మపితామహ-యుధిష్ఠిర్ సంవాదం, యమ-నచికేత సంవాదం, ఋషి అంగిర-శౌనక సంవాదం, ఎనభై ఎనిమిది వేల ఋషుల సంవాదం వంటివి నైమిషారణ్యంలో కనిపిస్తాయి. వీటితో పాటూ ఆ లోతైన జ్ఞానాన్ని చాలా అర్థవంతమైన కథల ద్వారా సరళంగా వివరించే ప్రయ త్నం చేశారు. సంత్ మహాత్ముల శైలి హృదయానికి హత్తుకునేలా, చాలా సరళ ముగా మరియు సహజముగా ఉంటుంది. వీటితోపాటూ ఆ మధ్య కాలములో దేశంలో ఇటువంటి సంత్ మహాత్ములు ఉద్భవించారు, వారు సామాన్య ప్రజల మధ్య ఉంటూ వారికి తమ ప్రేమ మరియు భక్తిని ఇస్తూనే ఉన్నారు. కబీర్ సాహెబ్, రైదాస్ జీ మహారాజ్ మొదలైన వారు ప్రజల మధ్య లోనే ఉంటూ జీవి తాన్ని కొనసాగించారు. ఈ సంత్ మహాత్ములు జన సాధారణ భాషలో అత్యున్న త రహస్యాలను వెల్లడిస్తూ ఆ సరళమైన మరియు సులభ మైన మార్గాన్ని అనుసరించడానికి ప్రతి ఒక్కరినీ ప్రేరేపించారు. వారిలో కొందరు భక్తి మార్గంలో, మరికొందరు జ్ఞానమార్గంలో నడిచేవారు. భక్తి మార్గములోని మహాపురుషుల లో సూరదాస్, తులసీదాస్ , మీరా జీ, అష్టఛాపలో మహా కవులు. జ్ఞానమార్గ ములోని సంత్ మహాత్ములలో కబీర్ సాహెబ్, నానక్ జీ, రైదాస్, జ్ఞానేశ్వర్, తుకారాం, నామ్‌దేవ్, పలటూ సాహెబ్, మలూకదాస్ జీ, దూలన్‌హా దాస్ జీ

తదితరులు ఉన్నారు. వీరంతా సగుణ పరమాత్మ మరియు నిర్గుణ బ్రహ్మాను పొందే తాత్త్విక మాటలే చెప్పడము కాకుండా అక్కడకి తీసుకు వెళ్లేందుకు అర్థ వంతమైన కృషి చేశారు. నిరాధారమైన ఉపాసన ద్వారా ఆ సంపూర్ణ బ్రహ్మాను పొందే మరియు సగుణ, సాకార ఉపాసన ద్వారా పరమాత్ముడిని పొందే, ఉన్న తమైన ఉచ్చస్థితి ఉన్నవారి ఇద్దరిలోనూ అంతిమంగా ఒకే స్థితి ఉంటుంది ఎందుకంటే ఇద్దరి ఉద్దేశ్యము ఒకటే కనుక. సాధకుడి భావానుసారంగా సగుణ మరియు నిర్గుణుల ప్రాప్తి అవుతుంది ఏదైతే శబ్దాలకన్న మించినదో కేవలము అనుభవగమ్యమైనదో .

సంత్ మతంలో, గురువు మరియు భగవంతుని మధ్య ఏ తేడాలేదు, రెండూ ఒకే నాణేనికి రెండు వైపులా ఉంటాయి. భగవంతుడు నిరాకారుడు, గురువు సాకారుడు అనే తేడా కనిపించింది. నిజానికి ఆ అవ్యక్త భగవంతుని స్వరూపమే గురువు. ఆ నిరాకారుడే అనుగ్రహించి నరాకార రూపంలో మన ముందు ప్రత్య క్షమవుతాడు. గురువు ఆ భగవంతుని అనంత శక్తులతో అవతారమెత్తాడు. అలాంటి సంత్ మహాత్ములు ఆధ్యాత్మిక శక్తులతో సమృద్ధిగా ఉంటారు మరియు ప్రేమ, దయ, ఆప్యాయతలతో కూడిన ఘనీ భవించిన స్వరూపులుగా ఉంటారు. అటువంటి సంత్ మహాత్ముల సహవాసంలో, సాధకునిలోని కళంకం మరియు చీకటి మాయమై హృదయం ప్రకాశిస్తుంది. పరమ సమర్థ గురు మహారాజ్ గారి వాణిలో -'గురువు యొక్క కృపను పొందినవాడే, గురువును సేవించే పారవ శ్యాన్ని అనుభవించినవాడే దాని మాధుర్యాన్ని తెలుసుకోగలడు. గురు సేవ

లేకుండా ఏ సాధకుడూ ఏమీ సాధించలేడు. శ్రీగురువు పాదాల ధూళి అంట కుండా ఇప్పటి వరకు ఎవరూ కృతకృత్యులు కాలేదు. శ్రీ గురువు మాట్లాడుతూ నడిచే బ్రహ్మ. గురువు మరియు శిష్యుల మధ్య ఉన్న సంబంధం పూర్వజులు మరియు వారసుల మధ్య సంబంధము లాంటిది. శ్రద్ధ, వినయం, శరణాగతి, మరియు గౌరవంతో గురువు యొక్క మనస్సును ఆకర్షించినప్పుడు ఆధ్యాత్మికంగా పురోగమించగలం. స్వీయ-అనుభూతి జ్ఞానం యొక్క అంతిమ పరిమితి, ఆ స్వీయ-అనుభూతి పుస్తకాల నుండి పొందలేము, మరియు భూ పరిక్రమణ ద్వారా కూడా పొందలేము. శ్రీగురువు అనుగ్రహం లేకుండా త్రికాల ములో కూడా స్వానుభూతి (ఆత్మసాక్షాత్కారానికి) సంబంధించిన నిజమైన రహస్యం తెలుసుకోలేము. శ్రీ కబీర్ సాహెబ్ వాణి లో- .

సతగురు కీ మహిమా అనత్, అనత్ కీయ ఉపకార |

లోచస్ అనత్ ఉఘూడియా , అనత్ దిఖావస్ హోర్ ||

ఆయా థా సంసార మేం , దేఖస్ జగ కా రూప్ |

సంత్ సమాగమ సే పడా నజర్ అలేఖ అనూప్ ||

పూరే సోస్ పరిచయ భయా సబ్ దుఖ మెతయా దూర్ |

నిర్మల్ కీన్హీ ఆతమా తాతే సదా హుజూర్ ||

అర్థాత్- 'సద్గురువు యొక్క మహిమ అనంతమైనది, వారు చేసిన ఉపకారం అనంతమైనది. వారు నేత్రాలను బట్టబయలు చేశారు, ఎవరైతే అనంతాన్ని చూపించేవారో. ఈ లోకంలోకి వచ్చి, సంత్ సమాగంలోకి చేరినప్పుడు అజే యమైన అద్వితీయమైన వారి మీద దృష్టి పడింది. ఆ పూర్ణుడితో పరిచయం అయింది, అప్పుడు వారు అన్ని దుఃఖాలను తొలగించారు. ఆత్మను నిర్మలం చేశారు. ఇందుకే వారు మహానుభావులు.

సంత్ మత్ ప్రేమించడం నేర్పుతుంది, ఇది ప్రపంచం పట్ల ఉన్న ప్రేమను మరియు రాగమును భగవంతుని వైపు తిప్పాలని కోరుకుంటుంది. అది దానిని నాశనం చెయ్యదు, ఇది మనస్సు యొక్క అంకితభావానికి సంబంధించినది, అది దేనిపై దృష్టి సారిస్తుందో, అది అదే పొందుతుంది. అందుకే ఈ మనసు రూపమైన తీగను ఇక్కడి నుంచి అక్కడికి కట్టిపడేయాలి అని సంత్ మహా త్ములు ప్రేరణ ఇచ్చారు. దీనికి ఎక్కువ సమయం పట్టదు, ఇదైతే కృప ద్వారా సాధించే విషయము. ఎవరైతే తన సేవాభావాలతో గురువును తన వైపుకు ఆకర్షింపచేసేసుకుంటారో వారే విజయవంతమయ్యారు. నామ్‌దేవ్‌జీకి గురువు లభించినప్పుడు, అతనికి అన్నీ లభించాయి. ఒక్క చూపులో గురువు అతనిని అన్ని విధాలా తృప్తి పరిచారు మరియు అతను కూడా వెంటనే తనను తాను గురువుకు అప్పగించి అంతా పొందేశాను అనే స్థితికి చేరారు. పరమభాగవత్ పండిత జీ మహారాజ్ చెప్పిన అమోఘమైన వాణి ఇలా సూచిస్తోంది - 'ఒక

విత్తనము పెద్ద వృక్షంగా మారడానికి ముందు, అది కొన్ని రోజులు భూమాత గర్భంలో దాగి ఉండవలసి వస్తుంది, ఆపై ఆమె ఆశీర్వాదంతో అది ఈ విశాల తను పొందుతుంది. అందుకే నీవు వారి చరణ-శరణలో దాగి ఉంటే, ఏదో ఒకరోజు నిన్ను వారే ఆశీర్వదించి పైకి లేపి అగ్రస్థానం ప్రసాదిస్తారు. మనకు మనమే తలపైకి ఎత్తడం ద్వారా ఎవరూ ఉన్నతులు అయిపోరు. సంత్ మహా త్ములు, సంసారములో నిమగ్నమై ఉన్న మనుషులను ఎటువంటి ప్రయత్నం లేకుండా భగవంతుని వైపుకు తిప్పగల సామర్థ్యం కలిగి ఉంటారు. ఎవరైతే జీవి తంపై అసంతృప్తితో ఉన్న వ్యక్తులో వారు సంత్ మహాపురుషుల ఆశ్రయాన్ని చేరుకో గానే సార్థకతను పొందారు. సంసారములోని వ్యక్తులకు వస్తువుల పట్ల ఉండే అనుబంధం, రాగము, మమత్వము, అనుకూలమైన వాటి పట్ల ఆసక్తి మరియు ప్రతికూలమైన వాటి పట్ల విరక్తి ఉంటే, దానినే మమకారం అంటారు. ఈ మోహాసక్తి ఎంత విశాలంగా ఉందో ఆలోచిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఇది అసం ఖ్యాకమైన వస్తువుల పట్ల-ఎలాగైతే శరీరంతో అనుబంధం, కుటుంబంతో అను బంధం, సంపదతో అనుబంధం, హోదా, ప్రతిష్ట వంటి వాటి పట్ల ఉంటుంది.

యహ సబ్ మాయా కర పరివారా | ప్రబల అమిత్ కో బరనే పారా ||

అర్థాత్ – 'ఇదంతా మాయ యొక్క కుటుంబం. ఇది ఎంత ప్రబలమైనదంటే వర్ణించనలవికానిది.'

పరమ సమర్థ గురు మహారాజ్ గారు ఇలా వ్రాశారు - 'ఎవరినీ ప్రేమించవద్దు, అందరినీ మిథ్యగా పరిగణించండి, ఇది జ్ఞానులకు ప్రధాన సాధనం.

ప్రేమ మార్గం దీనికి చాలా భిన్నంగా ఉంటుంది. నిన్ను నువ్వు ప్రేమించుకున్నట్లే అందరినీ ప్రేమించు అని ఇది అంటుంది. ఈ ప్రేమ యొక్క క్షేత్రము ఎంతగా పెరుగుతూ ఉంటుందో, అంతగా మీరు భగవంతునికి దగ్గ రవుతారు. మీరు ఈ ప్రేమను ఏ ఆప్త పురుషుని నుండి పొందుతారో, వారే సద్గురువు అవుతారు.'... భగవంతు డు మనిషిని స్త్రీ, ధనము, కీర్తి, కుటుంబం మొదలైన వాటి వలలో ఎందుకు బంధించాడు అంటే, తద్వారా అతను ప్రేమిం చడం నేర్చుకుంటాడని, ప్రేమ యొక్క స్రోతము వారిలోపల పగిలి ప్రవాహ రూపంలో బయటకు ప్రవహిస్తుంది. తదుపరి దానిని మరొక వైపుకు మరలిం చాలి అప్పుడు పని పూర్తయింది అనుకో వాలి. ఉదాహరణకు- ఒక గుర్రం వేగ ముగా దక్షిణ దిశకు పరుగు పెట్టడం ప్రారం భించింది, మీరు పగ్గాలుపట్టి లాగి నంత కాలం, అది అదే వేగంతో ఉత్తరం వైపు దూసుకుపోతుంది. ఎవరికైతే ప్రపంచం లోని జీవుల పైన ప్రేమ లేదో ఎవరికైతే భగవంతుని ద్వారా ఇవ్వబడిన వస్తువు ల పై ప్రేమ లేదో, అటువంటి కఠోర హృదయులు వంద జన్మలలో కూడా భగవంతుని దర్శనం పొందలేరు'. అలాంటి ఒక కథ ఉంది – వల్లభాచార్య జీ మహారాజ్ గారి మనవడు శ్రీ గోకుల్‌నాథ్ జీ వద్దకు ఒక వ్యక్తి చాలా ధనము తో వచ్చి ఇలా అన్నాడు-మీ నుండి దీక్ష తీసుకోవాలని కోరుకుంటున్నాను మరియు సకల సంపదలను దక్షిణగా ఇవ్వాలనుకుంటున్నాను. అప్పుడు వారు అడిగారు మీరు దీక్ష ఎందుకు తీసుకోవాలనుకుంటున్నారు?. అతను అన్నాడు-నేను భగవంతుడితో ప్రేమలో పడాలి అని. ఇంతకు ముందు ఎక్కడైనా ఎవరినైనా ప్రేమించారా అని గోకుల్‌నాథ్ జీ అడిగారు. అతను అన్నాడు ఎక్కడా ఏ ప్రేమా లేదని. వారు మళ్ళీ

ప్రశ్నించారు ఎక్కడో అక్కడ ప్రేమ ఉండే ఉంటుంది అని-దేహము, గృహము, భార్య, పుత్రులు పౌత్రులు, సంపత్తి , పదవి ప్రతిష్ఠలలో, ఎక్కడో ఒకచోట ప్రేమ ఉండే ఉండాలి. నాకు ఎక్కడా ఎవరిపైనా ప్రేమ లేదు. నేను ప్రాపంచిక వ్యక్తులను లేదా వస్తువులను ప్రేమించాలని కూడా అనుకోను అని అన్నాడు. అప్పుడు గోకుల్‌నాథ్ జీ ఇలా చెప్పడం ప్రారంభించారు-అలాంటప్పుడు మీ హృదయంలో ప్రేమను పుట్టించడం నా వశములో లేదు. ఇచ్చట ప్రేమ పుట్టించడము అనేది జరగదు, అంతే కాకుం డా ముందు నుంచి ఉన్న ప్రేమ యొక్క ధారను జగత్తునుండి తొలగించి భాగ వంతుడివైపు మరలించబడుతుంది. మీలో ప్రేమించాలనే ప్రవృత్తే లేనప్పుడు ఎవరైనా ప్రేమను ఎలా సృష్టించగలరు?' నిజా నికి, ఈ లౌకిక ప్రేమను భగవం తుని వైపు తిప్పగల శక్తి సమర్థుడైన గురువుకు మాత్రమే ఉంటుంది. నిజానికి అలాంటి సద్గురువులే ఆ దివ్య ప్రేమకు మూలం. సంత్ మహాత్ములే స్వయంగా అజామిళుడు, గీధ , గణిక మొదలైన వారిలో ఉన్న లౌకిక ప్రేమను ఆ దివ్య ప్రేమగా మార్చేశారు, అప్పుడు వారు కృతార్థులు అయిపోయారు.

ఓ అంతర్యామి గురుదేవా! ఇంక మా లాంటి నరకప్రాణులు కూడా మీలాంటి సమర్థుల ఆశ్రయం పొందాలని నా ప్రార్థన. మాలో కూడా ఈ ప్రాపం చిక ప్రేమ, రాగము మరియు ఆసక్తిని ఆ పరమాత్ముడి వైపు మార్చే అహేతుకీ కృప చెయ్యండి, మీరు సమర్థులు, అలాంటి అప్పుడు మీరు మమ్మల్ని ఎందు కు ఉపేక్షిస్తున్నారు, దయచేసి ప్రభూ కృప చెయ్యండి .

తుమ్ తో సమరథ సాయియాస్, గహకర్ పకాడో బాహాస్|

ధుర్ హీ పై పహుస్ చాయియాస్, మత్ ఛొడో మమ మాహీస్ ||

అర్థాత్ – మీరు సమర్థుడైన స్వామి, నా చేతిని గట్టిగా పట్టుకోండి. మమ్మల్ని ఇలా వదిలెయ్యకుండా లక్ష్యానికి చేర్చండి'

******

14.గురువే ఈశ్వరుడు

అహో భాగ్యమహో భాగ్యం జానాతి గురుమీశ్వరం |

నిషేవేత్సతతం ప్రీత్యా సోప్యన్యేషాం శుభప్రదః ||

ఎవరైతే గురువునే ఈశ్వరుడిగా భావించి, సావధానంగా అత్యంత అనురాగముతో వారిని సేవిస్తారో వారు మహాభాగ్యవంతులు. వారు వారి మంచి (శుభము) ఎలానో కలిగించుకుంటారు, వారి దర్శనము వలన అన్య జీవులకూ శుభము కలుగుతుంది. ఒక సంత్ యొక్క అభిప్రాయము –" గురువు ఒక తత్వము, గురువు సాధారణ మానవుడు కాదు". ఇందుకే చెప్పబడినది ఏమిటంటే గురువుని సాధారణ మనిషి లాగ భావించ డము మరియు, ప్రతి సాధారణ మనిషిని గురువ లాగ భావించడము పెద్ద అపరాధము. శుభము గురువు వలన కలగదు, గురుభక్తి వలన శుభము కలుగుతుంది. మనకు గురువుపై నమ్మకమే లేకపోతే వారు మనకు శుభము చేస్తారా? శుభము పొందడమైతే శిష్యుడి అధీనములోనే ఉంది. అజ్ఞాన రూపమైన పాముకాటు వేసిన వారికి, బ్రహ్మజ్ఞాన రూపమైన ఔషధమే పనిచేస్తుంది. దానిని గురువు నుండే పొందగలము, అన్యత్ర దొరకదు. గురు అనే పదములో 'గు' అనే అక్షరము అంధకారాన్ని ప్రకటిస్తుంది, మరియు 'రు' యొక్క అర్థము జ్ఞానము లేక ప్రకాశము. గురువు యొక్క అంతరాలనుండే బ్రహ్మ విద్య శిష్యుడి హృదయములోకి ప్రకాశింపబడుతుంది, అదే ఏకమాత్రమైన మాధ్యమము. ఇలాంటి సమర్థులైన, ఉత్తములైన గురువుకి సమతుల్యులు ఈ త్రిభువనములో

ఎవరూ లేరు. పారసమణి అస్తిత్వము యొక్క కల్పనను నిజమనుకుంటే అది ఇనుమును సువర్ణ ముగా మార్చకలదు కానీ రెండవ పారసమణిగా మార్చ లేదు. కానీ ఏ శిష్యుడైతే గురు చరణాలను ఆశ్రయిస్తాడో వారిని సద్గురు తనలాగే మార్చేస్తారు, ఇందుకే గురువు అనుపమతుల్యులు, అలౌకికులు. ఇందుకే ఇలాంటి గురువు కొరకు ఏమనబడిందంటే .

'బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాది లక్ష్యం.

ఏకం నిత్యం విమలమచలం సర్వధీ సాక్షి భూతం , భావాతీతం త్రిగుణ రహితం సద్గురుం తన్నమామి .

తాత్పర్యము- వారు పరమానంద స్వరూపులు, పరమ సుఖదాత, కేవలము జ్ఞానమర్తి, ద్వంద్వాలను (సుఖ-దు:ఖాల లాంటిని) దాటేసినవారు, ఆకాశసమానులు, నిర్లిప్త, "తత్వమసినే"లక్ష్యముగా కలిగినవారు. నిత్య నిర్మల, కూటస్థ (ఏదైతేమారదో) సమస్త బుద్ధులకు సాక్షి మరియు భావాతీతులు అయిన, ఇలాంటి త్రిగుణరహిత గురువుకి శతకోటి ప్రణామాలు. అలాంటి గురువులైతే అఖండ ఆనందమయ బోధస్వరూపులు. తాత్పర్యము–బోధమే వారి స్వరూపము, వారు శరణాగతుల దుఃఖాన్ని హరించేవారు, సచ్చిదానంద స్వరూపులు. ఒక గురు భక్తుడు తన ఉపాస్య గురుదేవుని కొరకు తన హృదయములోని భావాలను ఈ విధముగా వ్యక్త పరిచేడు.

మన్నాథ: శ్రీ జగన్నాథో మద్గురు: శ్రీ జగద్గురు: |

మమాత్మా సర్వభూతాత్మా తస్మై శ్రీ గురవే నమ:||

తాత్పర్యము –ఎవరైతే నా నాథుడో, విధాత మరియు రక్షకుడు, వారే జగన్నాథుడు, వారే నా ఆత్మ, వారే మా గురువు మరియు వారే చరాచర ప్రాణులయొక్క గురువు. అలాంటి పరమ పవిత్రమైన చరణాలకు శతకోటి వందనాలు.

గురు మూరతి గతి చంద్రమా సేవక్ చిత్త చకోర్ |

ఆఠ పహర్ నిరఖత్ రహూ గురు మూరతి కీ ఓర్ ||

ఆ సమర్థ గురువుని అహర్నిశము ఎవరైతే చూస్తూ ఉన్నారో వారికే ఆ జ్ఞానము దొరుకుతుంది. యాచించడము, పరీక్షించడము ఏమీ ఉండదు, ఎలాగైతే చకోర పక్షి చందమామను చూస్తూనే ఉంటుందో. భక్త ప్రహ్లాదుడు భగవంతుడితో అంటాడు—**'యస్త ఆశాస్తే న స భృత్య: స వై వణిక్'** తాత్పర్యము – ఏ సేవకుడైతే మీ ద్వారా తన కోరికలను నేరవేర్చుకుందామనుకుంటాడో, వాడు సేవకుడే కాడు, వైశ్యుడు. ఇదే నిజము, మన అంతరాలలో ఎన్ని ప్రకృతిజన్య కోరికలు నిండి ఉన్నాయి, మనము ఇలాంటి సమర్థ సద్గురువు సమక్షములో ఇలాంటివి అన్నీ కోరుకుంటాము, ఏదైతే పొందవలసిఉన్నదో అది కోల్పోతాము.

తులసీదాస్ లాంటి భక్తులు ఇలాగ కోరుకుంటారు --

చహౌ న సుగతి సుమతి సంపతి కఛు,

రిధి సిధి విపుల్ బడాయీ|

హేతు రహిత్ అనురాగ్ రామ పద్

బడే అనుదిస్ అధికాయీ ||

తాత్పర్యము – నేను సుగతి, సుమతి, సంపత్తి, రిద్ధులు-సిద్ధులు, కీర్తి, ఏమీ కోరను రాములవారి పాదాలపై నాకు హేతు రహితమైన అనురాగము అనుదినమూ పెరగాలి అని ప్రార్థించారు. పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ ఇలా వ్రాసారు – అరే! మీరు ప్రపంచాన్నికోరితే ప్రపంచమే దొరుకుతుంది కానీ, భగవంతుడిని కోరితే సంసారము పరమార్థము రెండూ దొరుకుతాయి. ఆ భక్తులు చాలా తెలివైనవారు ఎవరైతే, ఆ పరమా త్ముడిని తప్ప మరొకటి ఏమీ అడగనే అడగరు. ఎప్పుడైతే ఆ పరమాత్ముడు ప్రత్యక్షమవుతాడో అప్పుడు ఇంక ఏమి కావాలి? మాయ మరియు మాయ యొక్క వైభవ ములు భగవంతుడితో పాటే నడుస్తాయి. అడగకపోతే మాత్రము ఏమీ దొరకదు, కోరకపోతే ఏమీ, ఏదీ ఇవ్వబడదు మరియు వెతకకపోతే (పరిశోధించకపోతే) చిరునామాలు కూడా దొరకవు అని ఖచ్చితముగా తెలుసుకోండి. తండ్రిని అవసరమైనది అడగనివారు, తల్లిని కావలసినది కోరనివారు, గురువు దగ్గర యాచన చెయ్యనివారు ఎవరైనా ఉన్నారా?

శివుడు స్వయముగా రాముడుతో యాచన చేసేడు.

'బార్-బార్ బర్ మాన్గవు, హరషి దేవు శ్రీ రంగ్ |

పద సరోజ అనపాయనీ భగతి సదా సతసంగ్ ||

ప్రతి సారీ ఒకే వరము కోరతాను-హే శ్రీరంగ! మీ చరణ కమలాలపై నిశ్చలమైన భక్తి, సంతోషపూర్వకముగా నాపై ప్రసాదించండి. ఈ భావాన్ని పొందడము కొరకే గురువుగారి ద్వారా ఇవ్వబడిన సాధన. ఈ సాధన చేస్తూ-చేస్తూ సాధకుడు గురుకృప వలన వారి సమీపత్వాన్ని పొందుతూ ఉంటాడు. గురువుపై విశ్వాసము దృఢపడుతుంది.

పరమ సమర్థ గురుమహా రాజ్ గారు తన వాణి ద్వారా ఇదే సంకేతము ఇచ్చారు– 'సాధన కొరకు ఎలాంటి విశ్వాసము ఆవష్యకరమైనది అంటే, ఏదైతే ఆకాశము కన్నా విశాలమైనదో, సముద్రముకన్నా గంభీరమైనదో, సుమేరు కన్నా బరువైనదో మరియు వజ్రము కన్నా కఠోరమైనదో. కానీ ఇలాంటి సాధనలో నిష్ఠ ఉండడము మాటలు కాదు, చాలా కష్టంగా దొరకగలుగుతుంది. మరొక రహస్యమైన మాట ఏమిటంటే – సాధకుడిలో గురువే ఈశ్వరుడు, ఈశ్వరుడి సమానంగా కాదు సర్వత్ర సాక్షాత్ పరమాత్ముడే అని. ఆ సర్వశక్తివంతుడు మనకు శుభము కలిగించడము కొరకే ఇచ్చట అవతరించాడు. ఎప్పటి వరకైతే ఈ భావము పూర్తి నమ్మకముతో శిష్యుడి హృదయములో ఉద్భవించదో, అప్పటి దాకా శిష్యుడు శిష్యుడే కాదు. గురువు సమ్ముఖంగా ఆసీనమై, నేను సాక్షాత్

భగవంతుడి ఎదురుగా కూర్చుని ఉన్నాను, వీరి శరీరము భగవంతుడి శరీరమే, వీరు కాక ఇంక ఎవరూ భగవంతులు లేరు' అనే భావము రావడము ఆవష్యకరము. ఇలాంటి గురుకృప వలన జీవితములో ఆ స్థాయికి చేరుతాము, ఎక్కడైతే సర్వత్ర (ప్రతిచోటా) ఆ గురువు యొక్క దర్శనమే అవుతుందో.

'దర్ దీవార్ దరపస్ భయే జిత దేఖూస్ తిత తోయ.

కాంకడ్ పాథర్ ఠీకరీ భయా ఆరసీ మోయ.'

తాత్పర్యము---గోడలూ, ద్వారబంధాలూ, భక్తుడి కొరకు అన్నీ అద్దాలు అయిపో యాయి. అతని కొరకైతే గులక రాళ్ళు, గాజు ముక్కలు (స్సిరేమిక్ ముక్కలు లేక మట్టి పాత్ర యొక్క ముక్కలు) అన్నీ అద్దములోకి మారిపో యాయి. అతనికి వీటి అన్నింటిలోనూ పరమాత్ముడే కనిపిస్తున్నాడు. తాత్పర్యము- అతను ఆత్మజ్ఞా నాన్ని పొందేసేడు. గురుభక్తురాలు 'సహజోబాయి' ఆ స్థితికే చేరి ఈ విధముగా అంది --- గురు కీ అస్తుతి కహాన్ లో కీజై, బదలా కహాన్ గురున్ కో దీజై .

గురు కా బదలా దియా న జాయా, మస్ మే ఉపజతి హై సకుచాయా||

అజై దాన దీనన కో దీన్హే , దేఖత ఆప సరీఖే కీన్హే||

తాత్పర్యము—గురువు యొక్క స్తుతి ఎక్కడవరకు చెయ్య బడుతుంది,

గురువుకు తిరిగి ఇవ్వడము ఎలాగ|

గురువుకు ప్రతిఉపకారము చేయలేక పోవడము వలన,

మనస్సులో ఒక సంకోచము ఉద్భవిస్తోంది ||

దీనులకు అభయ దానము ప్రసాదించారు ,

చూస్తూ-చూస్తూనే తనలాగ చేసేసారు ||

భక్తుల్లో ఇలాంటి భావముతో భక్తి, భక్తితోటి విశ్వాసము, విశ్వాసముతో పరమాత్ముని యొక్క భావము మనస్సులో దృఢమవుతుంది. శ్రద్ధ మరియు విశ్వాసము విలయమైపోయినా కానీ 'అహం' సూక్ష్మ రూపములో ఉంటుంది, కానీ సాధకుడికి పరమ సూక్ష్మావస్థలోకి చేరడానికి ఏ బాధ ఉండదు, దానికి కారణము ఏమిటంటే సమస్త శాసనము, శ్రద్ధ మరియు విశ్వాసము యొక్క నియంత్రణలో ఉంటుంది. సమాధి యొక్క స్థితిలో ఈ అహం అయితే దూరమే ఉంటుంది కానీ తరువాత అస్తిత్వానికి వచ్చేస్తుంది. ఈ అహమే(నేను) దుఃఖానికి కారణము. ఈ 'నేను' తో ముక్తి పొందే సహజమైన మార్గము, 'నువ్వు' అయిపోయే ప్రక్రియలోనే దాగిఉన్నట్లు అనిపిస్తోంది. ఇదే భక్తి యొక్క సహజావస్థ అనిపించుకోగలదు, కానీ ఈ స్థితి దుర్లభము. గురుకృప వలనే సాధకుడికి ప్రాప్తము అవకలుగుతుంది— 'దుర్లభ: సహజావస్థా సద్గురు కరుణా వినా'|

రామ కృష్ణపరమహంస ఆ తల్లితోను (సమస్త ప్రజానీకముతోను) పుత్రుడి యొక్క సంబంధాన్ని ఏర్పరచుకున్నారు. పరమ భక్త హనుమంతుడు-

రాములవారిని స్వామి, తమను దాసుడని భావించేడు, ఈ 'నేను' అనే దర్పణములో ఎప్పుడైతే 'నువ్వు' యొక్క దర్శనము అవుతుందో, అప్పుడే సాధకుడికి 'నువ్వే నేను, నేనే నువ్వు' అనేది బోధమవుతుంది. ఇందుకే గురు మహారాజ్ గారు పరమార్థ పథానికి పది ఆలోకాల లో ఇలా వ్రాసారు – నేను మరియు నాది వదిలేసి, నువ్వు మరియు నీది అనే పాఠము నేర్చుకొమ్మన్నారు. ఈ (అహం) 'నేను' అనేదే కదా బంధానికి కారణము, ఇదే కదా ఈశ్వరుడు మరియు జీవుడి మధ్య వచ్చే అడ్డంకి. గురువే ఈ 'అహం' ను తనలో లయం చేసేసుకుంటారు. అప్పుడే నువ్వు మరియు నీది అనే స్థితి జీవితములో రాగలుగుతుంది. ఇచ్చట మన ప్రయత్నము పనికి రాకపోగా ఇంకా ఎక్కువ చిక్కులలో పడేస్తుంది.

మహర్షి పతంజలి మొదటే సాధకుడిని హెచ్చరిస్తూ చెప్పారు – పరమ తత్వముతో ఏకాకారమవడము ఒక్కటే లక్ష్యమై ఉండాలి, విభూతిలను (శక్తులను) పొందడము కాదు. అప్పుడప్పుడు విభూతిలైతే ఈ పవిత్ర మార్గాన్ని అనుసరించేవారికి పుష్పాలు దొరికినట్లు చాలా సులభముగా, సులువుగా దొరికిపోతాయి. ఆఖరి వరకూ కేవలం ఆ దాతనే వెతకాలి కానీ, వారి అలౌకికమైన దానాలను కాదు. భగవంతుడు ఆ భక్తుడికి ఎప్పటికీ దర్శనము ఇవ్వడు ఎవరైతే వారి కన్నా తక్కువగా ఏ ఉపలబ్ధినైనా పొంది సంతుష్టి పడిపోతాడో. ఇందుకే యోగులు ఎవరైతే కైవల్యము యొక్క చరమ సీమకు చేరే ప్రయత్నములో ఉన్నారో, వారు అలౌకికాల ప్రయోగము చెయ్యకుండా అతి

జాగ్రతగా మసులుకుంటారు. ఎందుకంటే దాగి ఉన్న అహంకారము ఉద్భవించి, ఆ స్థాయికి చేరనివ్వకుండా ఆపెయ్యకూడదు అని. ఎప్పుడైతే ఆ యోగి చరమ లక్ష్యాన్ని పొందేస్తాడో, అప్పుడు తన ఇష్టానుసారంగా విభూతుల ప్రయోగము చేసుకున్నా, మానినా అది తన ఇష్టము. అప్పుడు వారి అన్నిపనులూ చమత్కారపూర్వకంగా ఉన్నా, లేక పోయినా, వారు కర్మ బంధనాలతో ముక్తులు అయి ఉంటారు. ఎక్కడైతే అంధకారరూపమైన చుంబకము (అయస్కాంతము) ఉంటుందో, అక్కడే కర్మ యొక్క లోహ కణాలు ఆకర్శింప బడతాయి.

పరమ భాగవత్ పండిత జీ మహారాజ్ ఇలాంటి భక్తుల గురించి ఏమంటారంటే – నిండు కుండ శబ్దము చెయ్యదు, తొణకనూ తొణకదు. ఈ విధముగానే పూర్ణత్వాన్ని పొంది, సాధకుడు శాంతపరుడైపోతాడు. అతను బ్రహ్మాస్మి, తత్వమసి అనే పదాలు కూడా మరచి పోతాడు. ఎప్పుడైతే నేనే బ్రహ్మనో! అలాంటప్పుడు ఎవరితో చెప్పేది? అని ఎవరైనా చెప్తే మాత్రం వారిలో ఇంకా ఏదో లోపము ఉండి పోయినట్లే. తను పూర్ణ త్వ ము లో విలీనమైపోయే సాధన తెలుసుకోనేలేదన్న మాట. గురువునుండి ఎవరైతే ఆ స్థాయిని పొందారో వారి జీవితము బ్రహ్మమయమైపోతుంది.

‘భక్తి భక్త భగవంత గురు నామ చతుర్ బపు ఏక|

ఇనకే పద బందన కియే నాసత విఘ్ను అనేక ||

భక్తీ, భక్తుడు, భగవంతుడు, గురువు – నామాలు నాలుగు ఉన్నాయి కానీ శరీరం ఒకటే. వీరి చరణ వందనము చేస్తే అనేక విఘ్నాలు నశింపబడతాయి. శరీరము ఒకటే ఉన్నాకానీ నామాలు వేరు-వేరు అయిపోతాయి, భక్తి యొక్క ఘనీకృత స్థాయే భక్తుడు, భగవంతుడు మరియు గురువు. దాని కొరకే అనబడినది—

'దేఖత మే ద్వై యో లసే జ్యూస్ సూరజ్ ఔర్ దూప్'

కబీర్ సాహబ్ దాని కొరకే అంటారు-**'నదియా ఏక ఘూట్ బహుతేరా కహే కబీర్ వచస్ కా ఫేరా.** నది ఒకటే కానీ వాటికి అనేక ఒడ్డులు, కబీర్ గారు దీనిని వచనాల మార్పు (పరివర్తన) అన్నారు . హే గురో! ఈ జీవితములో ఈ స్థాయికి చేరాలి, ఇదే మీతో నా ప్రార్థన. ఈ జీవితములో మీ కృప ఏ నా అవలంబన .

****

15. ప్రేమ యొక్క మూలము సద్గురు

ఈ విశ్వములో ఏ మార్గమైనా, జ్ఞానమైనా, కర్మఅయినా, యోగమైనా, తంత్రమైనా లేక భక్తి మార్గమైనా కానివ్వండి, పరమ ప్రేమ లేకుండా ఈశ్వర ప్రాప్తి ఆకాశ కుసుమములాగే అనిపిస్తుంది (ప్రతీతమౌతుంది). మహాత్మా కబీర్ లాంటి సంత్ కి ఇవన్నీ తెలిసి వున్నా కూడా తన అంతర్భావమును ప్రకటిస్తూ ఇదే మానవ మాత్రుడికి సందేశము ఇస్తున్నారు

పోథీ పఢి పఢి జగ్ ముఆ పండిత్ భయా న కోయ|

ఢాయీ ఆఖర్ ప్రేమ్ కా పఢై సో పండిత్ హోయ్ ||

పెద్ద పెద్ద గ్రంథాలు చదివి-చదివి ఎంత మంది వెళ్లి పోయారో కానీ ఎవరూ విద్వాంసులు అవలేక పోయారు. రెండున్నర అక్షరాల 'ప్రేమ' అనే పదాన్ని చదివినవారు తాత్పర్యాన్ని అర్థము చేసుకున్నవారు, పండితులు అయ్యారు.

ఆ "రెండున్నర అక్షరాల ప్రేమ" నే చదవాలి, చదవడమే కాదు మనన చెయ్యాలి, మనన చేసాక నిధిభ్యాసన(నిదిధ్యాసన) అంటే మన అంతరాలలో ఇమడ్చాలి, ఆ రంగులో మనని పూర్తిగా లయము చేసేయ్యాలి. ఎలాగైతే గురు మహారాజ్ గారు పాండవులకు, కౌరవులకు **సత్యం వద, ధర్మం చర స్వాధ్యాయాన్మాప్రమద:** ప్రథమ పాఠము కంఠస్థము చేయడానికి ఇచ్చారో, అప్పుడు అందరూ రామ చిలుకలాగ కంఠస్థము చేసి గురువు గారికి అప్ప చెప్పేశారు. కానీ యుధిష్ఠిరుడు మాత్రము అందరిలాగ వినిపించలేక పోయాడు, వారికైతే సత్యం వద ను

అంతరాలలో నింప వలసి ఉండేది, ఆఖరికి అంతరాలలో ఇమడ్చడములో సాఫల్యము దొరికింది. ఇలాగే ఆ రెండున్నర అక్షరాల " ప్రేమ " ను మన అంతరాలలో లయము చేసె య్యాలి. ఇందుకే సహజో బాయి లాంటి గురు భక్తురాలు ఈ విధముగా సూచిస్తున్నారు.

ప్రేమ ప్రేమ సబ్ హీ కహే ప్రేమ న చీన్హే కోయ|

ఆఠ పహర్ భీనా రహే ప్రేమ కహావే సోయ ||

తాత్పర్యం—ప్రేమ-ప్రేమ అని అందరూ అంటారు కానీ ప్రేమ ఎవరికీ తెలియదు. ఎవరైతే ఎనిమిది ప్రహరాలు (ఆ ఈశ్వరిడిలో) నిమగ్నమైవుంటారో అదే ప్రేమ. ఈశ్వరుడు ప్రేమ మయుడు. ఈజీవాత్మ ఈశ్వరుడి అంశం. అంశీ యొక్క గుణము అంశములో సహజముగానే దృష్టిగోచరము అవుతుంది.

ప్రేమ హరీ కౌ రూప హై త్యో హరి ప్రేమ స్వరూప్ |

ఏక హోయి ద్వి యో లసై జ్యో సూరజ్ అరు ధూప్ ||

ప్రేమ హరి యొక్క రూపము అలాగే హరి కూడా ప్రేమ యొక్క స్వరూపము, ఒకటే వస్తువు కానీ చూడడానికి రెండు లాగ అనిపిస్తుంది ఎలాగైతే సూర్యుడు దాని వేడిమి.

పరమ సమర్థ గురు మహారాజ్ గారి వాణి లో ప్రేమయొక్క సంగ్రహావలోకనం (గ్లింప్సె) చెయ్యండి. " భక్తి ఒక వస్తువు అయితే ప్రేమ ఉన్నొక వస్తువు. భక్తి

సాధన అయితే ప్రేమ సిద్ధి. ఎవరైతే భక్తినే ప్రేమ అని అర్థము చేసుకున్నారో వారు తప్పు చేస్తున్నారు జ్ఞానము, భక్తీ మరియు యోగము ఎక్కడైతే సమాప్తమైపోతాయో అచ్చట ప్రేమ యొక్క అభ్యుదయము అవుతుంది. ప్రేమ లో కర్మ ఉండదు, ఆలోచన ఉండదు, కేవలం ప్రియుడి జ్ఞాపకము, కలుసుగునే తీవ్రమైన కోరిక ఉంటుంది. ప్రేమ రసము యొక్క ఒక చుక్క అయినా గొంతు నుండి కిందకి దిగిందంటే మత్తు ఎక్కుతుంది. ఇదే వేదాల సోమరసం, ప్రేమ లో అహంకారం లోపిస్తుంది, బుద్ధి ఆ స్థానానికి క్రింద ఉండిపోతుంది, ఆలోచన, వివేకము శాంతపదిపోతాయి. ప్రేమలో ఆకర్షణ ఉంది ఆనందము ఉంది. ప్రేమే ఆనందమయ కోశము".

జహా బాజ్ బాసా కరై పంఛీ రహత న కోయ|

ప్రేమ భాప్ పరకాసియ సబ్ కఛు గయా బిగోయ్ ||

ఎక్కడ అయితే డేగపక్షి నివసిస్తుందో అచ్చట ఏ పక్షీ ఉండదు |

ఎచ్చటైతే ప్రేమ భావము ప్రకాశిస్తుందో అచ్చట ఇంక ఏమీ మిగలదు.

ప్రేమ ఒక కైన్వాస్ దేనినైతే ప్రకృతి అలంకరించిందో, మరియు ప్రేమి యొక్క కల్పనలను తీర్చి దిద్దాయో – ఒక విచారకుడు వాల్టైర్ |

ఖలీల్ జిబ్రాన్ లాంటి విచారకులు వ్రాస్తారు-'ఎప్పుడైతే ప్రేమ నిన్ను పిలిచే సంకేతము ఇస్తుందో అప్పుడు దాని అనుచరుడు అయిపో, ఆ భూమి ఎన్ని రాళ్ళతో నిండి ఉన్నా మరియు ఎంత పల్లమైన దారైనా, అది ఎప్పుడైతే దాని రెక్కలు నిన్ను కప్పడానికి పరుస్తుందో, అప్పుడు నిన్ను అందులో ఇమిడించేసుగో, అందులో ఉన్న ముళ్ళ వలన నీ శరీరము గాయపడినా, రోజా పుష్పాలు ముళ్ళలోనే ఉంటాయి, ఆ ముళ్ళతో వాటి రేకలు గాయపడినా, వాటికి వాటితోనే ఆప్యాయత, ఆదైతే ఆ ముళ్ళల్లోనే పూస్తుంది, చిరు నవ్వు నవ్వుతుంది, గట్టి గట్టిగా నవ్వుతూన్నట్లు అనిపిస్తుంది, అది అందులోనే ఆనందిస్తోంది, దానికి ఆ ముళ్ళ తోనే ప్రేమ, ఎలాగైతే లేపాక్షి (చాతక పక్షి) కి దాని ప్రియమైన స్వాతి నక్షత్రము యొక్క మబ్బులలో ఉన్న దోషాలు కనిపించవో.

<u>చడత</u> న చాతక్ చిత కబహు ప్రియ పయోద్ కే దోస్ |

తులసీ ప్రేమ పయోధి కీ తాతే నాప్ న జోఖ్ ||

చాతక్ పక్షి యొక్క చిత్త (మనస్సు) కి దాని ప్రియమైన మబ్బులలో ఉన్న దోషము ఎప్పుడూ కనిపించదు. తులసీదాస్ జీ అంటారు ప్రేమ యొక్క సాగరానికి ఏ కొలతా లేదు.

ఇలాగే ప్రేమికుడికి ప్రియమైన వారి దోషాలలో కూడా గుణాలే కనిపిస్తాయి, ఎందుకంటే ఆ అగాధమైన ప్రేమ పయోధిలో వారు విలీనమైపోతారు, వారైతే

ప్రియమైనవారిని చూస్తూనే ఉంటారు, రసఖాన్ లాంటి ప్రేమికుడి పరిస్థితి ఎలాగుండేదో వారే స్వయం చెప్తున్నారు –

కాహూ సో మొయీ కహ కహియే, సహియే జు సొఇ రసఖాస్ సహవై |

నేం కహ జబ ప్రేమ కియో, తబ నాచియే సొఈ జో నాచ్ నచావే ||

ఎవరితోనైనా నేను ఏమి అనాలి? రసఖాన్ కవి అంటారు, దేనిని అయితే సహించమంటారో దానిని సహించడమే, ఎప్పుడైతే ప్రేమించేమో, అప్పుడు నియమాలు ఎక్కడ? అప్పుడు, ఎలాగ నృత్యము చేయిస్తే అలాగే నృత్యము చెయ్యండి.

చాహత్ హై హమ్ ఔర్ కహ సఖి, క్యో హూ కాహూ ప్రియ దేఖస్ పావే |

చరియే సో గుపాల రచ్యో తౌ చలౌరీ సబై మిలి చేరీ కహావే ||

హే సఖీ! నాకు ఇంకా అనాలి అని అనిపిస్తుంది, కానీ ఎందుకు అనాలి ప్రేమికుడిని చూడగలిగితే బాగుండేది అనా ? అలాగే నడుద్దాము ఎలాగైతే గోపాలుడు రచించేడో, అలాగైతే మనము అందరమూ కలిసి కృష్ణుడికి దాసీలమైపోదాము.

ఇలాగే భరతుడి లాంటి భక్తుడి హృదయములో ఉన్న మంట,రామ చరణాల దర్శనముతో తొలిగిపోగలదు, అందుకే వారు తన దీనతను ఈ విధముగా ప్రకటించారు –

ఆపని దారుస్ దీనతా కహఉ సబహి సిరు నాయి, దేఖే బిను రఘునాథ్ పద్ జియ్ కే జరని న జాయి –

తన దారుణమైన దీనతను భరతుడు తల ఒంచి అందరితోనూ చెప్తున్నారు, శ్రీ రఘునాథుడి పాదాలను చూడకుండా, హృదయములో ఉన్న మంట తొలగదు అని.

ఇంకా భక్తుడి హృదయములో ఒకటే తీవ్రమైన కోరిక ఉంది -

"ఎకహి ఆంక్ ఇహయి మాస్ మాహీస్ ప్రాతకాల్ చలిహుస్ ప్రభు పాహీ" ఒకటే కోరిక ఈ మనస్సులో ఉంది ప్రాత:కాలము వెళ్లి ప్రభుని పొందుతాను.

ఇవి ఒక భక్తుడి హృదయోద్గారము ఎచ్చటైతే జీవితములో ఆ ఇష్టుడే వ్యాప్తమైపోయాడు.

ఒక విచారకులు వ్రాస్తారు – వాస్తవములో మేము అసలు ఎవరు ? మన మూల ప్రకృతి ఏమిటి? దీని అనుభవము మనిషికి సూక్ష్మావలోకనము వలెనే దొరుకుతుంది. ఖాళీ సమయములో మనము ఏమి చేస్తాము? ఏకాంతములో మా అభిరుచి ఏముంటుంది? ఎలాగైతే భోజనము చేసేవారికి ప్రతి ముద్దతో

పాటూ తుష్టి, పుష్టి, మరియు క్షుధా నివృత్తి, మూడూ లభిస్తాయి అలాగే మనిషి భగవంతుడి శరణు పొంది వారి ధ్యానము చేస్తాడు. అతనికి ధ్యానము యొక్క ప్రతి క్షణములో భగవంతుడిపై ప్రేమ, తన ప్రభువు స్వరూపము యొక్క అనుభవము మరియు సంసారము యొక్క అన్ని విషయాలనుండి వైరాగ్యము ఈ మూడింటి ప్రాప్తి అవుతుంది. అసలైతే ఈ మనస్సు అత్యంత చంచల,చపల, వేగవాన్, బలశాలి మరియు మొండిది, దానిని వశములో పెట్టడము చాలా కష్టకరము కానీ వైరాగ్యము మరియు అభ్యాసము ద్వారా దానిని వశములోకి తీసుకురావచ్చు. ఇంద్రియాలను వశములో పెట్టి మనస్సుని నియంత్రణ లో పెట్టడము సంభవము కాదు, కానీ మనస్సుని వశంలో పెట్టి ఇంద్రియాలను నియంత్రణ లో పెట్టగలము. ప్రేమ జెండా పైకెత్తుతూన్న ఆ "బ్రజ" లో ఉండే చదువుకొని గోపికలు తమ మనస్సుని కృష్ణుడికి సమర్పించేసి దాని వలనే ఆ పరబ్రహ్మ పరమేశ్వరుడిని మజ్జిగ నిండి ఉన్న చిన్న కుండ పై నర్తన చేయించారు, సమర్పణ ఐతే గురు కృపవలనే సంభవము, శిష్యుడి ప్రయాసము పనికి రాదు. "గురు కృపా హి కేవలం"యొక్క సహాయం మాత్రమే.

పరమ్ భాగవత్ పండిత్ జీ మహారాజ్ గారి అమోఘమైన వాణి లో గురు యొక్క ఆశీర్వచనము యొక్క ఫిలాసఫీ మాత్రమే కనిపిస్తోంది, ఇందుకే వారు వ్రాసారు –"విశాల వృక్షము అవకముందు దానిని (గింజను) పృథ్వీ మాత గర్భములో కొన్ని రోజులు ఉండవలసి వస్తుంది, అయినా అదే ఆశీర్వచనము ఇచ్చింది. ఇంకా అది ఆ విశాలతను లభించింది. ఇందుకే నువ్వు ఎవరి

చరణాలలోనైనా దాగి కూర్చో, ఎదో ఒక రోజు వారే ఆశీర్వచనము ఇచ్చి నిన్ను పైకి ఎత్తే స్తారు. తన అంతట తనే తల పైకి ఎత్తితే ఎవరూ ఎదిగిపోరు.

ఒక షాయర్ యొక్క సాహిత్యం దీని కొరకే ప్రేరేపిస్తోంది

మిటా దే అపనీ హస్తీ కో గర్ కుఛ మర్తబా చాహే|

కి దానా ఖాక్ మే మిలకర్ గూలె గుల్జార్ హోతా హాయ్ ||

నీ ప్రాముఖ్యతను కొన్నిసార్లు తోలిగించెయి, ఎందుకంటే గింజ

మట్టిలో కలిసినప్పుడే పువ్వుల తోట తైయ్యారు అవుతుంది.

కారలాయి యొక్క విచారములో –“Love unexpressed is sacred.” అవ్యక్తమైన ప్రేమే పవిత్రమైనది. ఎవరి హృదయములోనైనా ఏదైనా బాధ ఉంటే, వారు ఎక్కడపడితే అక్కడ కేక పెడుతూ తిరుగుతూ ఉంటారు. వీధిల్లో కేకలు పెడుతూ వారే తిరుగుతూ ఉంటారు, ఎవరి హృదయములోనైతే ఆ ప్రేమ యొక్క మధురమైన రసముతో కూడిన “ఓహ్” అనే శబ్దము రాదో! ఇలాంటి ప్రేమికులకు వారి దర్శనము ఎక్కడ?

దాదూజి మహారాజ్ గారి వాణి ద్వారా దొరుకుతూన్న సంకేతాన్ని

చూడండి – అందర్ పీర్ న ఉభరై, బాహర్ కరై పుకార్ |

దాదూ సో క్యా కరి లహై, సాహిబ్ కా దీదార్ ||

తాత్పర్యము-- లోపల ఏ బాధాలేదు , బైట కేక పెడతారు, ఇలాంటి వారికి, దాదూ గారు అంటారు సాహిబ్ యొక్క దర్శనము ఎందుకు దొరుకుతుంది?

దీపము ఇంటిలోపలే నిశ్కంపముగా, నిశ్చలముగా ఉంటుంది. గుమ్మము బైటకి వస్తే దాని జ్యోతి, క్షీణింస్తుంది లేకపోతే ఆరిపోతుంది. వాస్తవములో పవిత్ర ప్రేమ ఒక దీపము లాంటిది. ఇందుకే అన్నారు ప్రేమ అయితే మూగది, ఒక పాశ్చాత్య విచారకుడు ఏమంటారంటే –Love's language is in the eyes. తాత్పర్యము ప్రేమ యొక్క నాలుక కళ్ళల్లో ఉంటుంది, ఇక్కడైతే కళ్ళే మాట్లాడతాయి నాలుక కాదు. ఎవరైతే ఆ ప్రియుడిని చూసేసారో వారు ఇంక ఏమి అనరు, ఎవరైతే వారి గురించే చెబుతూ తిరుగుతూ ఉంటారో, అతనికి వారి దర్శనము కలగనే లేదు.

కబీర్ సాహెబ్ గారి సాఖీ ప్రకటిస్తోంది---

జో దేఖే సో కహై నహి కహై సో దేఖే నాహి|

సునై సో సమఝూపై నహీ రసనా దృగ శ్రుతి కాహి||

తాత్పర్యము --- ఎవరైతే చూసేరో వారు చెప్పారు, ఎవరైతే చెప్తున్నారో వారు చూడ లేదు, ఎవరైతే విన్నారో అర్థము అయ్యేలాగ చప్పరు, ఎందుకంటే నాలికకి కళ్ళు ,చెవులు ఎక్కడ?

వస్తుత: ఆ ప్రేమ అయితే అత్యంత గోపనీయమైనదే. ఇలాంటి ఆ ప్రేమ నే పరా భక్తి అంటారు ఏదైతే అన్నింటికన్నా ఆఖరిని వస్తుందో. ప్రేమ యొక్క ఆత్యంతిక అనుభవమే పరమాత్ముడు. ప్రేమించండి, ప్రేమిస్తూ ఉండండి, మీ పిల్లలతో, భార్యతో, పరివారముతో, అందరి ప్రియజనులతో, మనుషులతో, పశువులతో, వృక్షాలతో –చెట్లతో, పర్వతాలతో, ఎంతవరకైతే, అన్నింటా ఆ ప్రేమని వ్యాపిమ్చండి. ఎలాగైతే ఈ ప్రేమ యొక్క వ్యవహార-క్షేత్రము పెరుగుతూ ఉంటుందో అలా-అలాగ వారిలో పరమాత్ముడి దర్శనము, ఒక చూపులో కనిపించడము మొదలోతుంది. పరం సమర్థ గురు మహారాజ్ గారు దీనిని ఇంకా స్పష్టము చేస్తూ అంటారు --- ఈశ్వరుడు ప్రేమ కోరతాడు ప్రేమ యొక్క నాడి మనిషిలో అణిగి పడి ఉంది. పరమాత్ముడు అంటాడు నన్ను ప్రేమించు, అందరినీ ప్రేమించు, నిన్ను నువ్వే ప్రేమించు, కానీ మనమే మన శత్రువులమై కూర్చున్నాము.....స్త్రీ, ధనము, సంతానము, వైభవము, కుటుంబము, తేగల యొక్క వలలో మనిషిని ఎందుకు ఇరికించారంటే వారు ప్రేమించడము నేర్చుకోవాలని, ప్రేమ యొక్క మూలము(source) పగిలి, బద్దలై దాని నుండి ప్రేమ, ధార రూపములో ప్రవహించాలని , తరువాత దానిని రెండో వైపుకి తిప్పెయ్యాలి –అంతే, పని పూర్తీ అయిపొయింది. గుట్టము దక్షిణ దిశకు తీవ్ర గతితో పరుగెడుతూ ఉండేది కళ్ళెము లాగేసరికి అది ఆ వేగముతోనే ఉత్తర దిశ వైపుకి పరుగెత్తడము మొదలెడుతుంది. ....ఎవరికైతే ఈ సృష్టిలో ఉన్న ప్రాణులపై ప్రేమ లేదో, భగవంతుడు ప్రసాదించిన వస్తువులపై ప్రేమ లేదో,

ఇలాంటి కఠోరమైన హృదయమైన మనుషులకు ఈశ్వర దర్శనము నూరు జన్మలు ఎత్తినా అసంభవము.

వస్తుత: గురువే ఆ ప్రేమ యొక్క మూలము, ఎలాంటి కఠోరమైన హృదయమైనా, ఇలాంటి సమర్థుల శరణుకి వెళ్ళినప్పుడు, నమ్రత, సరళత, సహజత పొందేస్తారు. అన్గులిమాల్, వాల్మీకి, ఎలాంటివారు ఉండేవారు? క్షణ మాత్రము దొరికిన సాన్నిధ్యము వలన మారి పోయారు. గురువు అయితే అగాధమైన ప్రేమ సాగరులు, ప్రేమను పంచుతూనే ఉంటారు, వారు ప్రేమ యొక్క రసాయనులు.

ప్రేమామ్బుధిం ప్రేమ రసాయనంచ ప్రేమ ప్రదానం నిధిమద్వితీయం|

మృత్యుం జయం మృత్యు భయాపహారం శ్రీ సత్య దేవం నితరాం నమామి||

హే గురుదేవా! అందుకే మీ శ్రీచరణాల వద్ద వినమ్ర ప్రార్థన — 'హృదయం కఠోరం, కళ్లు గర్వంతో నిండినవి — వాటిని కోమలంగా చేయండి।

శ్రీ గురుదేవా, మీ చరణ రజస్సును ప్రసాదించండి।'

16. రెండున్నర అక్షరాల ప్రేమ

రెండున్నర అక్షరాల ప్రేమ అంటే ఏమిటి, అది ఎలా ఉంటుంది ? ఎవరైతే ఇలాంటి ప్రేమను చదివారో , అర్థం చేసుకున్నారో , హృదయాన్న నింపేశారో అలాంటి వారికి ఏమి జరిగింది? దానికి కబీర్ సాహబ్ ఇలా అంటారు - 'ఢాయి ఆఖర్ ప్రేమ్ కా పఢే సో పండిత్ హోయ్'. అలాంటి ప్రేమను చదివిన వ్యక్తి సర్వజ్ఞుడు అయ్యాడు, అన్ని ధర్మగ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు మొదలైన, వాటిని చదివినా కానీ పొందగలగడము అసంభవము. వాటిలో నేతి-నేతి మాత్రమే కనిపిస్తుంది. ఆ నేతి-నేతి ఎక్కడ ముగుస్తుంది? ప్రతి మానవ మాత్రుడి శుష్క మనస్సులో ఈ ద్వంద్వ సంఘర్షణ అతన్ని అశాంతి మరియు బాధకు గురిచేస్తోంది, అందుకే ఇలా అంటారు-

జెహి బిను జానేస్ కఛు హి నహిస్ జాన్యో జాత విసేష |

సోయి ప్రేమ జెహి జాని కే రహి న జాత్ కఛు సేష్ ||

తాత్పర్యము-- దేనినైతే తెలుసుకోకుండా ఏ విశేష వస్తువునైనా తెలుసుకోలేమో, అలాంటి ఆ ప్రేమను తెలుసుకున్న తరువాత, తెలుసుకోవడానికి ఏమీ మిగలదు.

అలాంటి ప్రేమ కోసం, పరమ భగవత్ పండిత్ జీ మహారాజ్ ఇలా వ్రాస్తున్నారు - ' ఆహారంతో కడుపు నిండిపోతుంది కానీ మనస్సు అనంతమైన సంపదలతో కూడా నిండిపోదు, ఎందుకంటే మనస్సుకు ఆహారం డబ్బు కాదు, మనస్సుకు ఆహారం భగవంతుని ప్రేమ.' జీవితంలో అలాంటి ప్రేమను పొందిన వ్యక్తికి, చేయడానికి, తెలుసుకోవడానికి లేదా సాధించడానికి ఏమీ మిగిలి ఉండదు. ఒక భక్తుడు, ఉత్సుకతతో, అలాంటి ప్రేమను బోధించే దేవర్షి నారదుడిని, ఆ ప్రేమ ఎలా ఉంటుంది, ఆ ప్రేమ యొక్క స్వభావం ఏమిటి అని అడుగుతాడు? నారద్ జీ ఇలా అంటారు- **'అనిర్వచనీయ ప్రేమ స్వరూపం'** (న. భ. సూ. 51) మళ్ళీ అతని ప్రశ్నకు సమాధానమిస్తాడు- 'మూక స్వాదనవత్' అనేది మూగ వ్యక్తి రుచిలాగ ఎందుకంటే అతను పొందిన ఆనందాన్ని వ్యక్తపరచలేడు. మళ్ళీ నారద జీ, భక్తుని యొక్క ఆతురతను చూసి అంటారు - **'ప్రకాశతే క్వాపి పాత్రే'** (నా. భ. సూ. 53) అటువంటి జిజ్ఞాసువు యొక్క తీవ్రమైన జిజ్ఞాసకు పులకించి పోయిన నారద్ జీ, ఆ ప్రేమను ఇలా వర్ణించారు - **'గుణరహితం కామనా రహితం ప్రతి క్షణ వర్ధమానం విచ్ఛిన్నం -' సూక్ష్మతరమనుభవరూపం'** (నా. భ. సూ.54) అంటే అటువంటి ప్రేమ గుణరహితమైనది, కోరికలేనిది మరియు ప్రతి క్షణమూ పెరుగుతూనే ఉండేది.

ఇది విచ్ఛేదింపబడనిది మరియు సూక్ష్మాతి సూక్ష్మమైనది, అనుభవ రూపమైనది. అటువంటి ప్రేమను పొందిన ప్రేమికుడి స్థితిని ఇలా వర్ణించారు- **'తత్ప్రాప్య తదేవాలోకయతి తదేవశ్రణోతి తదేవ్ భాషయతి తదేవ్ చింతయతి'** (న. భా. సూ. 55) అంటే అలాంటి ప్రేమలో మునిగిపోయిన ప్రేమికుడు ఆ అవస్థను

(స్థితిని) ఇలా వర్ణిస్తారు- **'తత్ ప్రాప్య తదేవాలోకాయతి తదేవ శ్రుణోతి తదేవ భాషయతి తదేవ చింతయతి'** (నారద భక్తి సూత్ర 55) అంటే దానిని (ఆ ప్రేమను) పొందిన తరువాత ప్రేమను మాత్రమే చూస్తాడు, ఆ ప్రేమను మాత్రమే వింటాడు, ఆ ప్రేమను మాత్రమే వర్ణిస్తాడు మరియు ప్రేమ గురించిన ఆలోచనలలోనే నిమగ్నమై ఉంటాడు.

జీవితం అంతా ప్రేమమయమే అయి ఉండిపోతుంది, ఒక శాయర్ అలాంటి అద్భుతమైన ప్రేమ గురించి ఇలా అన్నాడు-

అసాం కాంతీ అతి ఘనీ జో ఏక సే దో కరే |

బహలోల కాంతీ ప్రేమ కీ జో దో కో ఏక కరే ||

అంటే, ఒకరిని రెండుగా విభజించే ఇలాంటి కత్తులు మనకు చాలానే కనిపిస్తాయి, కానీ ప్రేమ అనే ఖడ్గం ఇద్దరిని ఒకటిగా చెయ్య గలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

పురాతన కాలంలో, ఋషులు మరియు మునులు ప్రకృతి అందించిన వస్తువులలో పరమాత్ముడినే చూసి పూజించేవారు. అదేవిధంగా, శ్రీమద్ భాగవతంలోని కృష్ణ ద్వైపాయన వ్యాసజీ ఋషి అభిప్రాయాన్ని చూడండి -

ఖం వాయుమగ్నిం సలిలం మహీం చ, జ్యోతీషి సత్వాని దిశో ద్రుమాదీన్.

సరిత్సముద్రాంశ్చ హరేః శరీరం, యత్ కిఞ్చ భూతం ప్రణమేదనన్యః ॥

(శ్రీమద్. భాగవత్ 11/2/41)

అంటే, అటువంటి పురుషుడు ఆకాశం, వాయు , అగ్ని, నీరు, భూమి, గ్రహాలు, నక్షత్రాలు, జీవులు, దిశలు, చెట్లు, నదులు, సముద్రాలు మొదలైనవన్నీ పరమాత్మ యొక్క శరీరాలే అని భావించి, పరమాత్మను ప్రతిదానిలోనూ ఉన్నాడని నమస్కరిస్తాడు -

సియా రామ్ మయ సబ్ జగ జానీ|

కరఉం ప్రాణాం జోరి జుగ్ పాణీ || రామ్ చరిత్ మానస్ 1/7/2

ప్రేమ మార్గము ఎటువంటి మార్గము అంటే దేనిలోనైతే ఎటువంటి అడ్డంకులు లేవో ప్రతిష్టంభనలు లేవో, దీనికి ముఖ్యమైన కారణము ఏమిటంటే పరమాత్ముడు సర్వత్ర వ్యాపించి ఉండడము. ఆ పరమాత్ముడితో మనము తండ్రి-కొడుకుల సంబంధాన్ని కలిగి ఉన్నాము, అయినప్పటికీ మన అహంకారం కారణంగా మనం ఆయనను మరచిపోయాము మరియు ఆయన ప్రేమ మనందరి పట్ల ఏమిటో కూడా మనం మరచిపోయాము, సంత్ మహాత్ములు మాత్రమే మనకు వారిని గుర్తు చేయించగలరు. నిజానికి ఈ ప్రేమ మార్గం చాలా కఠినమైనది మరియు అందరూ దీన్ని దాటలేరు, అని ఇలా చెప్పబడింది

ప్రేమ పంథ ఐసో కఠిన సబ్ కొఉ నిబహత నాహిం|

చఢికే మోమ్ తురంగ్ పై చలిబో పావక్ మాహీన్

తాత్పర్యము 'ప్రేమ మార్గం చాలా కష్టమైనది, దానిని ఎవరూ నిర్వహించలేరు.

మైనపు గుర్రంపై సవారీ చేస్తూ అగ్నిలోకి వెళ్ళినట్లే .'

పరమ సమర్థ గురు మహారాజ్ గారి వాణి ద్వారా ఇదే సూచించబడింది- 'పరమాత్ముడు ప్రేమను కోరుకుంటాడు, ప్రేమ యొక్క వాణి మనిషిలో దాగిఉంది. వారు అంటారు ప్రేమించు, నన్ను ప్రేమించు, నిన్ను నీవు ప్రేమించు, కానీ మనమే మనకు శత్రువులుగా మారాము. పరమాత్ముడు మనిషిని భార్య, పిల్లలు, సంపద, వైభవము, కుటుంబం అనే వలయంలో ఎందుకు చిక్కించాడంటే , తద్వారా అతను ప్రేమించడం నేర్చుకుంటాడని, ప్రేమ యొక్క మూలం అతనిలో విస్ఫోటనం చెంది ప్రవాహంలా ప్రవహించాలని. తరువాత దానిని మరొక వైపుకు తిప్పాలి, అప్పుడు పని పూర్తి అయిపోతుంది . గుర్రం పరుగెత్తడం ప్రారంభించింది, అది దక్షిణం వైపు పరుగెత్తుతోంది, దాని పగ్గాలు లాగితే, అది అదే వేగంతో ఉత్తరం వైపుకి పరుగెత్తడం ప్రారంభిస్తుంది...ఎవరైతే జీవులను ప్రేమించరో, పరమాత్ముడు ప్రసాదించిన వస్తువులను ప్రేమించనివారో , అటువంటి కఠిన హృదయులు వంద జన్మలలో కూడా పరమాత్ముని దర్శనం పొందలేరు.' శ్రీ వల్లభాచార్య జీ మనవడు శ్రీ గోకులచంద్ర జీ మహారాజ్ జీవితంలో ఇలాంటి ఒక కథ ఉంది. ఒక వ్యక్తి చాలా ధనముతో వచ్చి, ఇదంతా తీసుకొని మీరు నాకు దీక్ష ఇవ్వండి అని ప్రార్థించడం ప్రారంభించాడు. అంత ధనము ఇచ్చి నువ్వు దీక్ష ఎందుకు తీసుకోవాలనుకుంటున్నా వని వారు అడిగారు. నేను ఏదో విధంగా దేవుడితో ప్రేమలో పడాలి అని అనుకుంటున్నాను అని అతను అన్నాడు. వారు అడిగారు – నీకు దీని ముందు ఎవరితోనైనా ప్రేమ ఉందా? నాకు ఎక్కడా ప్రేమ లేదని అతను అన్నాడు. వారు మళ్ళీ అడిగారు – ఎక్కడో అక్కడ ప్రేమ ఉండే ఉంటుంది – శరీరంపై, ఇంటిపై, భార్యపై, కొడుకులపై,

మనవలపై, ఆస్తిపై, పదవిపై మరియు ప్రతిష్టపై. నేను ఎక్కడా ఎవరినీ ప్రేమించడం లేదని అతను అన్నాడు. అప్పుడు మీ హృదయంలో ప్రేమను సృష్టించడం నా శక్తిలో లేదని శ్రీ గోకుల్నాథ్ జీ అన్నారు. ఇక్కడ ప్రేమ సృష్టించబడదు, కానీ ఇప్పటివరకు ఉన్న ప్రేమ ప్రవాహాన్ని ప్రపంచం నుండి దిశను మార్చి ఆ జగదీష్వరుని వైపుకి మరలించబడుతుంది. మీలో ప్రేమ వైఖరి (వృత్తి) లేనప్పుడు ఎవరైనా ప్రేమను ఎలా సృష్టించగలుగుతారు? వాస్తవానికి సమర్థుడైన గురువు మాత్రమే ఈ ప్రాపంచిక ప్రేమను ఆ పరమాత్ముని వైపుకి మళ్ళించే శక్తి ఉంటుంది. ప్రేమను పొందాలనే నిజమైన కోరిక ఉన్నప్పటికీ, ప్రేమ లభించకపోతే, దానిని పొందకపోవడం వల్ల లోతైన బాధ ఉండాలి. ఆ బాధ ఖచ్చితంగా ఉంటే, ప్రేమ అన్వేషకుడికి ప్రేమను పొందేలా చేస్తుంది. ప్రేమ కోసం కోరిక ఉన్నప్పటికీ, దానిని పొందలేకపోవడం వల్ల తీవ్రమైన బాధ లేకపోతే, నా జీవితంలో ప్రేమను దూరం చేసే వేరే రకమైన ఆనందం ఉందని అన్వేషకుడు అర్థం చేసుకోవాలి. భోగాలలో ఆనందం ఉన్నంత వరకు, ప్రేమ కోసం నిజమైన కోరిక ఉండదు. ఇవి ఒక ప్రేమికుడి వ్యక్తీకరణలు-

యహ ప్రేమ కో పంథ నిరాలో మహ,తరవారి కీ ధర్ పై ధావనో హై|

'ఈ ప్రేమ మార్గం చాలా ప్రత్యేకమైనది. కత్తి అంచున పరుగెత్తినట్లే'

నిజానికి, భక్తుడి హృదయంలో గురువు ప్రేమ కోసం నిజమైన ఆకాంక్ష ఉన్నప్పుడే ప్రేమ విత్తనం హృదయంలో వికసించడం ప్రారంభిస్తుంది. అలాంటి ప్రేమ అంతరాలలో అనుభూతి చెందడం ప్రారంభించినప్పుడు, భక్తుడు మైమరచిపోతాడు, తన్మయత్వములో పడిపోతాడు. ఇదైతే

'దయా' లాంటి భక్తుడి పరిస్థితి లాగ అయిపోతుంది. --

‘కహూస్ ధరత పగ పరత్ కహుస్ డిగమిగాత్ సబ్ దేహ్ |

‘దయా’ మగస్ హరి రూప్ మేం దిస్ దిస్ అధిక్ సనేహ్ ||’

'నా పాదాలను ఎక్కడ పెట్టాలి, నా శరీరమంతా తడబడుతోంది.'

ఆ భక్తుడైన “దయ” హరి రూపములో మునిగిపోయి, వారి పట్ల ప్రేమ రోజుకి రోజు పెరుగుతోంది.'

అటువంటి పరిస్థితిని కోరుకుంటూ చైతన్య మహాప్రభువు ప్రార్థిస్తున్నారు –

నయన గలదశ్రుధారయావదనం గద్ గద్ రుద్ధయా గిరా |

పులకైర్నిచితంవపు: కదా తవ నామగ్రహణే భవిష్యతి ||

ఓ నాథ్! ఎప్పుడు మీ పేరు ఉచ్చరిస్తూంటే నా కళ్ళ నుండి కన్నీళ్ళు వస్తాయి, కృష్ణు!-కృష్ణు! అని నా గొంతు ఎప్పుడు గద్గదమౌతుంది , ఎప్పుడు నా తనువు పులకించిపోతుంది. మహర్షి అరవింద్ అలాంటి ప్రేమ కోసం ప్రార్థిస్తూ ఇలా అంటారు - ఓ ప్రభూ! నా హృదయం యొక్క అర్థాన్ని మేల్కొల్పు, తద్వారా నేను ప్రతిచోటా ప్రేమను అర్థం చేసుకొని, ప్రేమను అనుభవించగలిగేలా అవుతాను. ఈ భావనతో పరమాత్ముడితో ప్రార్థించండి, అది ఏమిటంటే, నా ప్రేమ అర్థరహితమైనది, దానిని విస్తృతంగా చెయ్యండి. ప్రేమ ఒక ప్రవహించే నది, చెరువు కాదు. ప్రేమ, స్వార్థం అనే చెరువులో బంధింపబడకూడదు, దానిని పరమార్థము అనే మహానదిలో విలీనం చేయాలి. నది సముద్రంలో విలీనం కానంత వరకు, అది ఆరాటపడుతూ ఉంటుంది, అది సముద్రంలో కలవగానే ,

శాంతబడుతుంది. అదేవిధంగా, ప్రాపంచిక ప్రేమలో చిక్కుకున్న ప్రేమికుడు ఆధ్యాత్మిక ప్రేమలో మునిగిపోయిన వెంటనే ప్రశాంతబడతాడు. ఇది ఎలాంటిదంటే సముద్రంతో నది కలయిక లాంటిది. ప్రేమలో విశాలమైన సముద్రం ఉంది, దీనిలో అన్ని రకాల భావాలు అదృశ్యమవుతాయి. ప్రేమ స్వచ్ఛంగా ఉండాలి, అది ప్రాపంచిక ప్రేమ అయినా లేక భగవంతుని ప్రేమ అయినా. నిర్లిప్తత అనేది ప్రేమ యొక్క ధర్మం, ప్రేమలో ఇవ్వడం మాత్రమే ఉంటుంది తీసుకోవడము ఉండదు పుష్పము నుండి నేర్చుకోవలసినది, ఏమిటంటే అది వికసించి ఇతరులకు ఆనందాన్ని ఇచ్చి, స్వయంగా వాడిపోతుంది. మహాపురుషుల జీవితం ఇతరుల సంక్షేమం మరియు ప్రయోజనం కోసమే – వారు పరోపకారాలలో నిమగ్నమై ఉంటారు - **'పరోపకారాయ సతాం విభూతయ:** '. సంత్ తులసీదాస్ జీ వాణి ఇదే సూచిస్తుంది.

సూధే మస్ సూదే బచన సూదీ సబ్ కరతూతి |

తులసీ సుధీ సకల బిధి రఘువర్ ప్రేమ ప్రసూతి ||

అంటే, మనస్సు సరళంగా, వాక్కు సరళంగా మరియు అన్ని చర్యలు సరళంగా ఉండే వ్యక్తికి భగవంతుని ప్రేమను ఉత్పన్నము చేసే అన్ని పద్ధతులు సరళమైనవి అంటే, నిష్కపటమైన మనస్సు, వాక్కు మరియు చర్యలతో, భగవంతుని ప్రేమను చాలా సులభంగా పొందవచ్చు. **'సరల్ సుభావ్ న మస్ కుటిలాఈ. జథా లాభ్ సంతోష్ సదాఈ.'** ఆహారం యొక్క ప్రతి ముద్ద, ఎలాగైతే తుష్టి, పుష్టి మరియు ఆకలిని తీరుస్తుందో, అలాగే భగవంతుడి శరణులో ఉన్న వ్యక్తికి ఈ మూడూ లభిస్తాయి - భగవంతుని పట్ల ప్రేమ, తన ప్రభువు యొక్క

స్వ రూపం యొక్క అనుభూతి చెందడము మరియు పూజించే ప్రతి క్షణంలో అన్ని ప్రాపంచిక వస్తువుల నుండి నిర్లిప్తతత ఈ మూడూ దొరుకుతాయి. జగద్గురు ఆది శంకరాచార్య గారి అభిప్రాయం ప్రకారం, భక్తుడు అద్వైత స్థితికి చేరుకున్నప్పుడు, అతనికి ఇంక సాధించడానికి ఏమీ మిగలదు. తొమ్మిది రకాల భక్తి -- శ్రవణ, కీర్తన, స్మరణ, పాద సేవ, అర్చన, వందనం, దాస్యభావం, సఖాభావం మరియు ఆత్మనివేదనం. ఆత్మ సమర్పణ యొక్క అంతిమ స్థితి అంటే ప్రియమైన వ్యక్తిలో తనను తాను విలీనం చేసే పద్ధతి, ఈ స్థితి అనన్య భక్తి లేదా శరణాగతి స్థితి, ఇక్కడ అన్వేషకుడు గురువు చేతిలో కీలుబొమ్మలా అవుతాడు. ఇది శరణాగతి స్థితి, సమర్పణ స్థితి, ఇక్కడ గురువు కోరికే శిష్యుడి కోరికగా మారిపోతుంది మరియు శిష్యుడి స్వంత కోరిక అనేది ఏమీ మిగిలిపోదు. చైతన్య మహాప్రభు వాణి ప్రేమ మరియు కోరికల మధ్య వ్యత్యాసాన్ని తెలియజేస్తుంది -

కృష్ణేన్ద్రియ సుఖవాసనాతారే బలి ప్రేమ|

ఆత్మేన్ద్రియ సుఖవాసనాతారే బలి కామ ||

అంటే, కోరికకు, ప్రేమకు మధ్య ఉన్న ప్రాథమిక వ్యత్యాసం ఇదే - శ్రీ కృష్ణుడి ఆనందం కోసం చేసే ప్రయత్నం ప్రేమ మరియు తమ స్వంత ఆనందం కోసం చేసే ప్రయత్నం 'కామం' లేదా కోరిక. తమ సమస్త కర్మలను భగవంతుడికి అర్పించి, మన ప్రియతముడి పరమేశ్వరుడి స్మరణ చేయడము, ఒక్క క్షణమైనా వారిని విస్మరిస్తే, అంతరాలు వ్యాకులతో నిండిపోయాయంటే ఇవన్నీ సంపన్న భక్తుడి లక్షణాలు. (తద్విస్మరణే పరమ వ్యాకులతేతి) ఎలాగైతే చేపకి నీటితో , చాతకకి

మేఘాలతో మరియు చకోర పక్షి కి చంద్రుడితో ప్రేమ ఉంటుందో అలాంటి ప్రేమే మనకి కూడా పరమాత్ముడితో కలగాలి. ఇలాంటి ఆతురత ఎవరి హృదయములో వ్యాపిస్తుందో వారికే ఆ ప్రియతముడి దర్శనం కలగడం మొదలవుతుంది, మరియు అతను వారినే చూస్తూ ఉండిపోతాడు.

అద్భుత్ ప్రియతమ్ కీ ప్రభా సబ్ మే రహీ సమాయ |

వ్యాకులతా జూ హియ బసై ప్రియతమ్ తాహి లఖాయ ||

వాస్తవములో ఎవరైతే ప్రేమించాలి అని కోరుకుంటారో వారు ఏమీ ఆశిం చరు , వారిని ఎవరైనా ప్రేమిస్తేనే వారు వారిని ప్రేమించాలని అనుకోరు. ప్రేమ లో ఏ నిబంధన ఉండదు మరియు ఏ నియమాలు ఉండవు. ప్రేమ హృదయము యొక్క అనుభూతి ఏదైతే మన స్వభావములో ఉందో. ప్రేమ మరియు భక్తిలో తర్క-వితర్కానికి ఏ స్థానము లేదు. మీరా కృష్ణుడిని, శబరి రాముడిని , గోపికలు కృష్ణుడిని

ప్రేమించారు. ఇందులో వీరిలో ఏ రకమైన స్వార్థము లేక ప్రయోజనము ఉండేది కాదు. వాస్తవానికి స్మరణము, జ్ఞానము మరియు విస్మరణే ప్రేమ. ఏ మార్గమైనా అది జ్ఞాన, కర్మ, యోగ, తంత్ర, లేక భక్తి అయినా పరమ ప్రేమ లేకుండా భగవంతుని ప్రాప్తి అంటే ఆకాశ కుసుమమే అనుకోండి. ఎందుకంటే “భావ-సాధన కిమ్ వా” ప్రేమ’ మార్గము ద్వారానే అహంకారము యొక్క విసర్జన అవుతుంది మరియు అహంకారము యొక్క పూర్తి (విసర్జన) లేక సమర్పణము లేకుండా భగవద్ ప్రాప్తి గురించి ఊహించడము కూడా సంభవము కాదు. సాధన మరియు సద్గురు ఈ అహంకారాన్ని తొలిగించడం లో సహాయకులు.

పరమాత్ముడు నివసించే స్థలం గురించి ఒక సూఫీ కవి మనకు ఇలా చెప్పారు :

హంసే పూఛో వః కాహాస్ ఔర కిస్ మస్కస్ మే హై |

దర్ద్ కీ బేతాబియొస్ మే కల్బ్ కీ ధడకస్ మే హై ||

దేవుడు ఎక్కడ నివసిస్తున్నాడో ఎవరైనా తెలుసుకోవాలను కుంటే? ఆయన ఎక్కడ దొరుకుతాడో తెలుసుకోవాలంటే? సమాధానం ఏమిటంటే ఆయన ప్రేమ మరియు బాధ యొక్క అశాంతితో పరితపించే హృదయంలో నివసిస్తాడు. ఆయనను ఎలా కనుగోవాలి? ఒక శాయర్ దీని కొరకు ఒక పద్ధతి చెప్పారు -

సర్ కే బల్ చలనే కా అయ్ దోస్త ముకామ్ ఆ పహుంచా |

నక్ష -ఏ-పా కోఈ నహీ మన్జిల్ – ఏ జానా కే కరీబ్ ||

ఓ మిత్రుడా! ఇంక ఆ స్థానము వచ్చేసింది ఎక్కడ నుండి అయితే ముందుకి వెళ్లడానికి మీకు కాళ్ళతో కాదు తలతో నడవాలి ఎందుకంటే ఆ ప్రేమస్వరూపుడైన పరమాత్ముడి చుట్టుపక్కల ఎవరి పదచిహ్నాలూ లేవు. భరతుడి లాంటి భక్తుడు కూడా ఎప్పుడైతే శ్రీ రాముడి తో కలవ డానికి చిత్రకూట్ వెళ్ళారో అప్పుడు వారు ఇదే అన్నారు.

సిర్ భర్ జూఊస్ ఉచిత్ అస్ మోరా, సబతేం సేవక ధరము కఠోరా |

దేఖి భరత గతి సుని మృదు బానీ,సబ్ సేవక గస్ గరహిం గలానీ |

రా. చ. మా. 202/7-8

పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ ఇలా వ్రాశారు – 'పరమాత్ముడితో మన ప్రేమ చేప మరియు నీటి లాగ ఉండాలి. ఏ విధముగానైతే నీటిలో వల వేస్తే నీరు అక్కడే ఉండి పోతుంది మరియు చేప పట్టుబడి పోతుందో, కానీ ఆ చేప కూడా

నీరు లేకుండా కొద్ది నిమిషాలు కూడా జీవించలేక పోతుంది.' నిజానికి ప్రేమనే పరాభక్తి అన్నారు ఏదైతే ఆఖరున వస్తుందో. ప్రేమ యొక్క చివరి అనుభవము పరమాత్ముడే. ప్రేమ యొక్క పరిధి పెరుగుతూన్నకొద్దీ పరమాత్ముడి సంగ్రహావలోకనం కావడము ప్రారంభిస్తుంది.

ఓ గురువుగారూ! ఇప్పుడు నా ఏకైక ప్రార్థన ఏమిటంటే, మీ పాదాల చెంత మనందరి హృదయాలు అలాంటి ఆ ప్రేమతో నిండి పోవాలి.

******

17. గురు - శిష్యుల సంబంధము

మనిషి జీవితం అమూల్యమైనది,ఇందులో అపరిమితమైన అద్భుతాలు దాగి ఉన్నాయి. వాస్తవములో మనం గడిచిపోయిన ఏ

క్షణాన్ని కూడా మరల పొందలేము. అందుకనే జీవితాన్ని జీవించడం అనే కళని అలవర్చుకోవాలి. జీవితంలో ఆయుష్షుని జత చేయడం కాదు, ఉన్న జీవితంలో జీవించాలి. దీర్ఘాయుష్కులమై బతకడము కన్నా అల్పాయుష్కులమై జీవించడము మేలు. మానవ మాత్రులకు వేదాల లో ఒక ఆదేశం ఉంది - **'ఉద్యానం తే పురుష నావయానం'.**

తాత్పర్యం -'ఓ పురుషుడా! నీ గతి ఊర్ధ్వ గతి ఉండాలేకాని అధోగతి కాకూడదు (పైకి లేవాలి కానీ క్రిందకు కాదు'.) ఒక ఆలోచనాపరుడు ఇలా వ్రాశాడు-'ప్రతి మనిషి మనస్సులో మహాభారతం జరుగుతూ ఉంటుంది. అందులో కృష్ణుడు, ధృతరాష్ట్రుడు, అర్జునుడు, దుర్యోధ నుడు మీ మనస్సులోనే ఉంటారు. మనస్సులో ఎవరిని కూర్చోబెట్టు కుంటారో, మీ అలవాట్లు కూడా అలానే అయిపోతాయి. ఒక్క సంఘటన అయినా కథను మలుపుతిప్పగలదు.'ఈ జీవితమనే మహాభారతంలో విజయాన్ని సాధించాలంటే అర్జునుడి లాగ మారవలసి ఉంటుంది. అప్పుడు మాత్రమే మనం కృష్ణుడిని పొందగలగడంలో సఫలీ కృతుల వుతాము. మహాభారత యుద్ధములో సహాయం కొరకు అర్జునుడు మరియు దుర్యోధనుడు కృష్ణుడిని సమీపిస్తారు. అప్పుడు భగవంతుడు తన భక్తుడైన అర్జునుడి ముందు రెండు అవకాశాలను

ఉంచాడు -'ఒక వైపు అజేయమైన నారాయణుడి సైన్యం మరొక వైపు స్వయంగా భగవంతుడే నిశ్శస్త్రుడిగా నిల్చుంటాడు. అప్పుడు అర్జునుడు నారాయణ సైన్యం వైపు కన్నెత్తి కూడా చూడక, నారాయణుడినే రథ సారథిగా చేసుకున్నాడు. ఇంక అతడికి పరాజయం ఎక్కడ? సంజయుడు ఈ విషయాన్ని ధృతరాష్ట్ర మహారాజుతో ఇలా చెప్పాడు –

"యత్ర యోగేశ్వరః, కృష్ణోయత్ర పార్థో ధనుర్ధరః

తత్ర శ్రీ ర్విజయో భూతిర్ధువా నీతిర్మతిర్మమ"గీత 18/78

మనము ఏమి చెయ్యాలో, ఈ జీవితానికి అంతరార్థం ఏమిటో, భగవంతుడు గీత ద్వారా అర్జునుడి లాంటి భక్తుడికి ఉపదేశించాడు- జీవితంలో పరమాత్ముడు లభించిన అనంతరం, దానికి మించిన ఏ లాభమూ ఉండదని ఒప్పుకోవడము, అది బాధ కలిగించినా మరొక అవకాశం కొరకు వెతకకూడదు ఎందుకంటే ఆ రూపం మాత్రమే మనకు మేలుచెయ్యగలదు.

'కవచ అభేద్ బిప్ర గురు పూజా, యహ్ సమ్ విజయ్ ఉపాయ్ న దూజా'

జీవితంలో రెండు విషయాలను గుర్తుంచుకోవాలి, శిష్యుని శ్రద్ధ మరియు గురువు యొక్క కృప. ఈ రెండింటి సమ్మేళనము ఎప్పుడైతే జరుగుతుందో అప్పుడే గెలుపు అనే జ్యోతి హృదయంలో ప్రజ్వలిస్తుంది. అప్పుడే హృదయంలో పరమాత్ముని సందర్శనం జరుగుతుంది. గురువు తన కృపను కురిపిస్తుండగా మరియు శిష్యుడు తన శ్రద్ధను పెంచుకుం టుండగా, ఈ

రెండింటి కలయికతో జీవితంలో ఒక కొత్త ధార ఉద్భవి స్తుం ది. మహాత్మ శాహ అబీదుల్లా సాహెబ్ గారు ఇలా చెప్పారు – శిష్యుడు చెయ్యాల్సినది ఏమిటంటే - తన మనస్సుని మరియు గురువు మనస్సుని కలిపి ఒకటిగా చేయాలి, ఇంక ఆ కలయిక ఎలా కలగాలంటే ఎటువంటి శ్వాసలో కూడా ఆ రెండు హృదయాలు విడిపో కూడదు. ఇంక మీ ఆలోచనలు మరియు గురువు ఆలోచనలు ఒకటిగా మారాలి. ఇలాగ చేయడం వల్ల మీకు ఎటువంటి వస్తువు దొరుకుతుంది అంటే దాని ముందర ఇంకేవస్తువు నిలబడలేదు.

జాయ్ కుస్ దర అన్దరుహా ఖ్వేశ్ రా,

దూర్ కుస్ ఉఖరాక్ గైర్ అందేశ్ రా||

తాత్పర్యము – భగవంతుడి యొక్క నిజమైన ఏ భక్తుడినైనా నీ హృదయ మందిరంలో ప్రతిష్టించు. ఇది తప్ప నీ హృదయంలో మిగతా ఏ రూపాలు ఉన్నాయో వాటిని బయటకు పారద్రోలు. ప్రబలమైన కోరిక మరియు వ్యాకులత (తపన) ఉంటే మాత్రమే భగవంతుడు లభిస్తాడు. చిన్న పిల్లవాడు ఏడవడం మొదలు పెడితే వాడి తల్లి అన్ని పనులను వదిలిపెట్టి వాడిని తన ఒడిలోకి తీసుకొని శాంతింపజేసి, వాడి కన్నీళ్లను తుడిచి తన పాలను తాగిపిస్తుంది. ఆ పిల్లవాడు ఈ ఆనందమయ స్థితి లో నిద్ర పోతాడు. ఆ బాలుడి బలం వాడి ఏడుపులోనే ఉంది. **'బాలానాం రోదనం బలం'**. ఈ ఏడుపులో చాల శక్తి ఉంటుంది. ఒక శాయర్ ఇలాంటి ఏడ్చే పద్ధతి గురించి చెబుతూ ఇలా అన్నారు -

అయ్ దిల్ ఇస్ తరహ్ సే రో కి ఆంఖ్ తర్ న హో

కేవల్ ఉంహే ఖబర్ హో ఔర్ కిసీ కో ఖబర్ న హో '

ప్రపంచంలో పరమేశ్వరుని చూసే ప్రయత్నం చెయ్యండి. గురువులో పరమేశ్వరుని చూసే ప్రయత్నం చేసినప్పుడు అది తొందరగా నెరవేరుతుంది. మొదట చెప్పిన ప్రయత్నంలో జీవితం ముగిసిపోతుంది కానీ మన చేతులు మాత్రం మొండిగానే మిగిలిపోతాయి. పరమ సంత్ బడే భైయ్య జీ ఇలా ఉద్ఘటించారు. భగవంతుడు జగత్తు రూపం చూపిం చడానికి మనుషులను, తన రూపాన్ని మనుషులకు చూపించ డానికి గురుదేవులను పంపించారు. నిజానికి ఆ రెండు రూపాలు భగ వంతు నివే అయినప్పటికీ, ఏ రూపమైతే తత్వాలలో బంధింపబడి ఉన్నా, అది ఆ తత్వాలకు దూరంగా ఉండి ఏ కొత్త రూపాన్నైనా నిర్మిస్తుందా? దీనిని శ్రీ గురుదేవులలో చూడండి. దీని కొరకు గురుదేవున్నే చూడా లి ఇంకా ఆ అనుభూతితోనే మరణించాలి. వారి రూప మాధుర్యముపై మనసు రూపమైన తేనెటీగను వాల్చాలి, అప్పుడే వారి ఈ గొప్ప రూపం అర్థం అవుతుంది. నిజానికి గురువు అంటే ఆ పరమేశ్వరుని శక్తికి ఒక పేరు, ఎవరయితే ఏ కాలంలోనూ లోపించరో. వారు తను చేయవలసిన పనులను ఒక్క క్షణం కూడా ఆపరు, కానీ దానిని సాధారణ కళ్ళతో చూడలేము. ఒక్కొక్కసారి వారి శక్తి ఎవరో ఒక మనిషి రూపంలో మన కు ప్రత్యక్షమవుతుంది. సంత్ పీపాగారు ఈ విధంగా సందేశం అందించారు

'పీపా పంజరి బసి రహో రామానంద కౌ రూప

సభై అంధేరో మిటి గయో దేఖ్యో రతస్ అనూప్ '

పరమ సమర్థ గురు మహారాజు గారు ఇలా అన్నారు- 'అర్జునుడి వంటి స్థాయి పొందడము కోసం ఒక మతం ఉద్భవించింది. దాన్నే సంత్ మతం అంటారు. ఇందులోని సభ్యులు ఎంత పట్టుదలతో ఉంటారు అంటే వారికి తమ గురువు ప్రాప్తించిన తరువాత వారు, వారి కొంగు వదలక వారిపై శ్రద్ధ మరియు విశ్వాసాన్ని నిలపెట్టుకోవాలి. వారు తమ గురువు ల ఆజ్ఞలను పాటిస్తూ, వారి కృప కొరకు ఎదురుచూస్తూ ఉండాలి. గురువులకు ఇష్టములేని కార్యాలను చెయ్యకుండా ఉండడానికి ప్రయత్నమూ చేస్తూ ఉండాలి, ఈ దారే ఇచ్చట కూడా ఉన్నది.

ఎవరైతే జీవితంలో ఏదైనా సాధించాలని అనుకుంటారో ఇంకా ఆ అవ్యయ పదాన్ని(ఉన్నత స్థానాన్ని) పొందాలనుకుంటారో – వారు మాన-మోహ రహితులు అవ్వాల్సి వస్తుంది. ఈ జగత్తులో పేరు పొందాలనే కోరిక ఒక తియ్యటి విషం వంటిది. ఈ పేరు పొందాలన్న కోరిక అన్నిం టిని త్యజించిన తరువాత కూడా ఉంటుంది. చుట్టూ ఉన్న వాళ్లు మనల్ని వీరు ఎంత గొప్ప దాత మరియు మహాత్ముడో అని గుర్తించి గౌరవించాలి అని అనిపిస్తుంది. పరమ పూజ్యులైన గురుమహారాజ్ గారు వారి అనుభవాలను ఇలా చెప్పుకొచ్చారు-'సాధకులలో ఎక్కువగా రెండు రకాల వ్యాధులు ఉన్నట్లు కనిపిస్తాయి. అవి - మొదటిది, పక్క వారికంటే తమని తాము ఎక్కువగా చూడటం మరొకటి- ఎదుటి వారిచే

గౌరవింపబడాలనే కోరిక. ఒకానొక సమయంలో ఈ రెండూ మమ్మల్ని కూడా వేధించాయి, వాటిని తొలగించుకోడానికి ఒక సంవత్సరం ఘోరమై న అవమానం మరియు పేదరికము అనుభవించవలసి వచ్చిం ది.' గురువు గారి ఈ మాటలు మనందరి సాధకులకు కనువిప్పు వంటివి. అందుకోసమే మనం గురు మహారాజు గారిని ఎల్లప్పుడూ ఒకటే ప్రార్థిస్తూ ఉండాలి, అది ఏమిటంటే వారు మనల్ని అందరినీ ఈ వ్యాధులనుంచి కాపాడే కృప చెయ్యాలని. సాధకుల కొరకు 'శారదా తిలక్'లో చదవగలిగిన మరియు గ్రహించుకో గలిగేలాంటి హెచ్చరికలు వ్రాసి ఉన్నాయి'.–'ఎవరైతే గొప్ప వారో, సదాచారులో, సిద్ధుల కొరకు తత్పరులో, వేదపాఠాలుచేసేవారో, తెలివైనవారో, కామవాసనరహితులో, సమస్త జీవుల కొరకు హితము కోరుకునేవారో, దైవం పై నమ్మకం కలిగి వుంటారో, దేవుడిని నమ్మని వారి నుండి దూరంగా ఉంటారో, తాను నమ్మే ధర్మాన్ని ఇష్టపడతారో, భక్తి భావముతో కూడి తల్లి తండ్రుల హితములో సంలగ్నమై(జాగ్రత్తగా చూసుకుంటూ) ఉంటారో, కర్మ (కార్యం) వాణి మరియు ధన పరంగా గురువు గారి సేవ చెయ్యడానికి సంసిద్ధులుగా ఉంటారో. గురుజనుల ఎదుట జాతి, విద్య ధనము వంటి అభిమానాలు ఉండవో. గురువు ఆజ్ఞలను పాటించడానికి మృత్యువు కొరకయినా సిద్ధముగా ఉంటారో, తమ పనులను కూడా వదిలి గురువు గారి పనులను సక్రమంగా నిర్వహిస్తారో, గురువు గారి దగ్గర దాసుడిలాగ నివసిస్తారో, శిశువుల వలె గురువు గారి ఆజ్ఞలను పాటిస్తారో, రాత్రిం బవళ్ళూ గురుదేవుని భక్తి లోనే మునిగిపోయి ఉంటారో, మరియు మనస్సు, వాణి , శరీరమూ మరియు కర్మల పరంగా

గురువు ఆజ్ఞను పాటిస్తారో, వారు మాత్రమే గురువు గారి శిష్యునిగా స్వీకరింపబడతారు మరెవరూ కారు'. పైన చెప్పబడిన లక్షణాలన్నీ ఆదర్శ శిష్యుడి లక్షణాలు. అటువంటి లక్షణాలను పొందడం కొరకు మనం నిరంతరం కృషి చెయ్యాలి, ఇంకా దీనితో పాటూ గురు దేవులను ప్రార్థిస్తూ ఉండాలి, వారు మనకు సహాయబడాలని. శ్వేతాశ్వతరోపనిషద్ లోని అమూల్యమైన వ్యాఖ్యలు **– యస్యదేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ, తస్యైతే కథితా హ్యర్థా: ప్రకాశన్తే మహాత్మనఃశ్వేతా.6/23**

తాత్పర్యము - ఎవరికైతే పరమాత్ముడైన పరమేశ్వరునిపై పరమ భక్తి ఉంటుందో, మరియు ఎలాంటి భక్తి అయితే పరమేశ్వరుని పట్ల ఉందో, అలాంటి భక్తే గురువు గారి పై కూడా ఉంటుందో అలాంటి మహాత్ముల, మనస్వీ పురుషుల హృదయాల్లోనే ఈ విధముగా చెప్పబడిన రహస్య మైన అర్థాలు ప్రకాశితమవుతాయి. పరమ భాగవత పండిత్ జీ మహారాజు గారి జీవితంలో గురువు పైన ఇలాంటి భక్తే కనిపిస్తుంది, వారి జీవిత ములో గురు మహారాజులు పూర్తిగా వ్యాపించిపోయారు. గురువు గారు ఇలా అంటారు-'గురువు నీకు ఎటువంటి వస్తువుని ఇచ్చేరంటే అది అనేక ధనాలకన్నా విలువైనది, అనేక వైభవాలకన్నామించినది. అది మృత్యు దు:ఖమునుండీ కాపాడే అమృతం. అందుకనే దీనిని జాగ్రత్తగా దాచుకోండి. వీరి కృప ఎలా కలిగిందో, ఈ పరమ ధనము ఎలా ప్రాప్తించిందో తెలియడంలేదు. గురువు తమ శిష్యుడి అంత:కరణము లో ప్రవేశించి, అక్కడ తనను స్థాపించి, వారి ఎదుగుదలకు

తోడ్పడతారు. ఒక వేళ ఇలా చేయలేకపోతే ఆ సాధకుడు జారు మార్గముపై ఆగలేడు, ఎచ్చటైతే గొప్ప-గొప్ప యోగులు, యతులు కూడా ఇప్పటిదాకా ఆగలేక పోయారో. శిష్యుడు గురువుకి తన సర్వస్వాన్ని సమర్పించిన తర్వాతే ఆ శిష్యుడు గురువు యొక్క సర్వస్వాన్ని పొందే అధికారి అవుతాడు. ఈ కారణం చేతనే నీవు నిజమైన సంతోషం పొందాలనుకుంటే ఎవరైనా సంత్ యొక్క పాదాలను పట్టుకో, వారే మీకు ఆ అనంత ప్రభువుతో ఏకము చేసి ఆ అనంత సుఖాన్ని అనుభవించగల యుక్తి చెప్తారు. ఎవరైతే గురువును పొంద గలిగారో వారు ధన్యులు మరియు ఎవరైతే గురువుని పొంది వారిని పోల్చుకున్నారో వారు మరింత ధన్యులు. గురువు గారి తర్వాత పూజ్యులైన పండిత్ జీ గురువు గారి భార్యలోనే (గురు మాత)గురువుగారిని దర్శించుకునేవారు. స్వయంగా గురువు గారు ఈ విధంగా వివరించేవారు -'నీవు సత్సంగము యొక్క సేవ చెయ్యాలనుకుంటే పెద్దవారిని ముందు ఉంచుకొని సేవ చెయ్యి, కానీ నీవు పెద్దరికాన్ని వహించకు. నేను కూడా గురుమాతను ముందర ఉంచుకొని గురువు గారికి సేవ చేసేవాడిని. వారు గురువు అయితే నేను సేవకుడిని, వారు తల్లి అయితే నేను పుత్రుడిని, ఒకవేళ వారు పరమేశ్వరులు అయితే నేను జీవుడిని.' తర్వాత అందరి సత్సంగుల కొరకు వారు వ్రాసారు-'మీరు గుర్తు పెట్టుకోండి ఈ సత్సంగానికి మీరు మీ కల్యాణము(మేలు) కొరకు వచ్చారు కానీ గురువు లేక ఉపదేష్టులు అవ్వడానికి కాదు. ఒకవేళ మీరు ఆ వైపుగా చిక్కుకుపోతే, మీరు ఉపదేష్టులు కావచ్చు కానీ ఏ వస్తువు కోసం అయితే మీరు ఇక్కడికి వచ్చారో ఆ వస్తువును మాత్రం పొందలేరు, దేన్ని పొందడానికైతే మీరు

ఇక్కడకి వచ్చారో. ఇంకా ఈ సత్సంగము జరుగుతూనే ఉండాలని జ్ఞాపకము ఉంచుకోండి.'

పరమ సమర్థులైన గురువుగారి సాన్నిధ్యంలో నిరంతరం ఉండడం వల్ల శిష్యులు ఆత్మజ్ఞానాన్ని సునాయాసముగా పొంది కృతార్థుల వుతారు. శాస్త్రజ్ఞులు మరియు మహాపురుషులు గురువుగారి కృప గురించి చాలా అన్నారు--వస్తుత: గురు కృప అవర్ణనీయమైనది, గురువు శిష్యుడిని తనకన్నా గొప్పగా చూడాలని అనుకుంటాడు. 'భగవంతుడైన శ్రీ కృష్ణుడు స్వయంగ జ్ఞానాన్ని అందింపజేయడం కోసం తన ప్రియ భక్తుడైన అర్జునునితో ఇలా చెప్పాడు, నీవు జ్ఞానాన్ని పొందడంకోసం సాష్టాంగ నమస్కారం, సేవ మరియు నిష్కపట బుద్ధి తో ప్రశ్నించి ఆ జ్ఞానాన్ని పొందు. అప్పుడు తత్వజ్ఞానులైన వారు నీకు జ్ఞానాన్ని ఉపదేశిస్తారు. ఆ తత్త్వదర్శి జ్ఞానులు నీకు ఆ జ్ఞానాన్ని ఉపదేశిస్తారు. గురువు అను శబ్ద మహిమను శాస్త్రాలు ఇలా వివరిస్తాయి --

గరతి సిఞ్చతి కర్ణయో:జ్ఞానామృతం- ఇతి గురుః

తాత్పర్యము- ఎవరైతే శిష్యుని యొక్క చెవిలో జ్ఞానామృతాన్ని చిలకరిస్తారో వారే గురువు .

గిరతి అజ్ఞానాంధకారం ఇతి గురుః - ఎవరైతే వారి సదుపదేశాలతో శిష్యుని లోని అజ్ఞానరూపమైన అంధకారాన్ని తొలిగించగలరో వారే గురువు '**గృణాతి ధర్మాది**

రహస్యం ఇతి గురుః ' ఎవరైతే శిష్యుడికి ధర్మాన్ని, తెలుసుకోవలసిన తథ్యాలను బోధిస్తారో వారే గురువు .

'గారయతే విజ్ఞాపయతి శాస్త్ర రహస్యం - ఇతి గురుః'

ఎవరైతే శాస్త్ర వేదాలలోని రహస్యాలను శిష్యుడికి తెలియ చెబుతారో వారే గురువు .

చివరిన ఈ మాట చెప్పడము మిగిలిపోయింది. **గురుర్బ్రహ్మా గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వరః గురు:సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమ: భక్తుడి యొక్క భావము – నాకు మునిగిపోయే ఏ భయము లేదు – సముంద్రం మీరే , మీరే తీరం. – పరం భగవత్ యొక్క భావము – హే గురో! మాకుకూడా ఇలాంటి మద్దతు ఇస్తూ ఉండండి.**

******

18.శరణాగతి ఒకటే ఉపాయము

సంత్ మహాత్ముల సాన్నిధ్యము చాలా దుర్లభమైనది మరియు అమోఘ మైనది (వృథా పోకుండా ఫలితము ఇచ్చేది) అని భక్తి సూత్రములో చెప్ప బడినది. అసలైన సంత్ మహాత్ములు మోక్షరూపమైన పరమ సుఖానికి కారణభూతులు. సంత్ యొక్క సాన్నిధ్యము ఒక క్షణ మాత్ర ము దొరికినా అది భవసాగరాన్ని తరించగలిగేది. సంత్ మహాపురుషులు నివృత్తి పరాయణులు (త్యాగపరులు). వేద వ్యాస్ గారి వాణిలో –సంత్ మహాత్ములు భవ జలములో (భవ సాగరములో) మునిగిపోతూన్నవారి కొరకు ఒక దృఢమైన నౌకలాంటి వారు. ఇలాంటి వారి సాన్నిధ్యము పరమాత్ముని కృప వలనే సంభవమవుతుంది. కాగ భుశుండి గారి సమక్షములో గరుడగారు ఈ విధముగా ప్రార్థించారు.

సంత్ బిసుద్ధ మిలహి పరితెహీ, చితవహి రామ్ కృపా కరి జేహీ|

రామ కృపా తవ దరసస్ భయఊ,తవ ప్రసాద్ సంసయ సబ్ గయఊ||

--రా.చ. మా.7/68/7-10

తాత్పర్యము—శుద్ధమైన(నిజమైన) సంత్ మహాత్ములు వారికే లభి స్తారు ఎవరైతే శ్రీరాముడి కృప కలిగి ఉంటారో, శ్రీరాముడి కృపవలన నాకు మీ దర్శనము కలిగింది, మరియు మీ కృప వలన నా సందేహము దూరమైంది.

ఇలాంటి సమర్థుల సాన్నిధ్యానికి చేరినప్పుడు శిష్యుడికి దొరకనిది ఏముంది? ఎవరైతే గురువుని తన వైపుకి ఆకర్షించేసుకున్నారో (fasinate) వారికి ఏమిదొరకదు? సాధకుడు గురువుకి ఎంత ఎక్కువ సాన్నిధ్యములో ఉంటాడో అంతే ఈశ్వరుని సాన్నిధ్యానికి చేరుతూ ఉంటాడు. పరమ భాగవత పండిత్ జీ మహారాజ్ గారి అనుభూత్ వాణి (అనుభవములోకి వచ్చిన వాణి)ఇదే సంకేతము ఇస్తోంది – నీటి చుక్క చిన్నది ఉండేది, దానికి ఒక పరిమితి ఉండేది. ఎవరో ఆ నీటి చుక్కని సముద్రములో వదిలేశారు, ఆ బిందు ఇంక సింధు అయిపోయింది. సముద్రమునకు ఆ నీటి చుక్కను తనలో కలుపుకునే సామర్థ్యత ఉండేది కాదు, ఆ నీటి చుక్కలోనూ ఆ సామర్థ్యత ఉండేది కాదు, ఆమహాత్ముడు కి (గురువు కి) జాలి వేసి దానిని తీసుకు వెళ్లి ఆ పూర్ణములో వదిలేశారు, ఆ జీవుడిని పరమాత్ముడితో కలిపేశారు. ఎంత ఉపకారము! జీవుడు ఎప్పుడైనా ఆ గురువుని మరువగలుగుతాడా? మీరు చూశారు గురువు ఏమి చేస్తారో? నీటి అభావములో ఉన్న నీళ్ళ కోసం గిలగిలా కొట్టుకుంటూన్న చేపను సముద్రముయొక్క అగాధమైన నీటిలో తీసుకువెళ్ళి వదిలేశారు. ఇదే గురువు యొక్క అహేతుకీ కృప (కారణము లేని కృప).

జీవుడికి పరమాత్ముని కృప వలన మానవ శరీరం దొరుకుతుంది మరియు గురువు దయ వలన పరమాత్ముడు దొరుకుతాడు. ఇందుకే అనబడినది: **పారస్ ఓర సంత్ మే యహీ అంతరో జాస్|**

యహ లోహా కంచస్ కరే వహ కరే ఆపు సమాస్||

పారసమణి తన స్పర్శతో ఇనుమును బంగారములోకి మార్చేస్తుంది, సంత్ జనులు తన స్పర్శతో తనలాగే చేసేస్తారు, ఇదే సంత్ మరియు పారస్ లో ఉన్న తేడా, ఏదైతే మనము తెలుసుకోవలసినదో.

గురు కృప నాలుగు విధాలుగా కలుగుతుంది. స్మరణ ద్వారా, దృష్టి ద్వారా, వాణి(శబ్దము) ద్వారా మరియు స్పర్శ ద్వారా. ఎలాగైతే తాబేలు ఇసుక లోపల గుడ్లు పెడుతుంది కానీ తను స్వయం నీళ్ళలో ఉండి తన గుడ్లని తల్చుకుంటూ ఉంటుంది దానివలనే ఆ గుడ్లు పరిపక్వ మైపో తాయి. ఇలాగే అస్తమానూ గురు స్మరణ చేస్తూవుంటే శిష్యుడు జ్ఞానాన్ని పొందుతాడు, దీనినే స్మరణ దీక్ష అంటారు. ఎలాగైతే చేప నీళ్ళల్లో ఉంటూ అప్పుడప్పుడు తన గుడ్లను చూస్తూ ఉంటుంది దాని వలన అవి పరిప క్వమైపోతాయి. ఇలాగే గురువు యొక్క కృపా దృష్టి వలన శిష్యుడికి జ్ఞానము లభిస్తుంది, ఇది దృష్టి దీక్ష. ఒక పక్షి (tern) (क्ररी) నేలపై గుడ్లు పెట్టి ఆకాశములో శబ్దము చేస్తూ ఎగురుతుంది, దాని శబ్దము వలన ఆ గుడ్లు పరిపక్వమైపోతాయి. ఇలాగే గురువు కూడా తన వాణి ద్వారా శిష్యుడికి జ్ఞానం ఇచ్చేస్తారు. ఇదే శబ్ద(వాణి) దీక్ష అనిపించు కుంటుంది. ఇలాగే నెమలి తన గుడ్డుపై కూర్చుంటుంది. కొన్నిరోజుల తరువాత దాని స్పర్శ మూలాన్న ఆ గుడ్డు పరిపక్వమై పోతుంది. ఇలాగే గురువు యొక్క చేతి స్పర్శ మాత్రము వలనే శిష్యునికి జ్ఞానము కలుగు తుంది. ఇది స్పర్శ దీక్ష . సూర్యుడిని_ తన ఇష్ట దేవుడు అనుకుని ప్రార్థి స్తేనే

ప్రకాశము దొరుకుతుందనికాదు, స్వతహాగానే సూర్యుడు కృప చేస్తా డు. ఇలాగే గురువు యొక్క స్వభావములోనే కృప ఉంది.

దృష్టి పరై గురుదేవ్ కీ దేఖత్ కరేం నిహాల్ |

ఔర్ మతి పలటై తబై బగులా హోత్ మరాల్||

తాత్పర్యము – గురు దేవుని దృష్టి వలన, వారి ఒక్క చూపుతోనే దయ

కలుగుతుంది సంతుష్టి, సాఫల్యము, మరియు మతి (బుద్ధి) మారిపో తుంది, అప్పుడే కొంగ, హంస అయిపోతుంది.

గురువు యొక్క దృష్టి భేద భావ రహిత మైనది. ఎవరిపై వారి కృపాదృష్టి కలుగుతుందో వారు కృతార్థులైపోతారు మరియు వారి బుద్ధి పూర్తిగా మారడము మొదలు పెడుతుంది. ఇప్పటిదాకా నేను, నాది అనే పరిమితమై ఉండేది, ఇప్పుడు నువ్వు, నీది అనే భావము నెమ్మది-నెమ్మదిగా రావడము ఆరంభిస్తుంది. గురువు అయితే పడుకున్నవారిని లేపేస్తారు, వారు మానవ మాత్రులకు ఇదే సందేశము ఇస్తారు. లేవండి మేలుకొనండి, మరియు శ్రేష్ఠ పురుషుల సమక్షము చేరి ఆ జ్ఞానాన్ని పొందండి, జీవితము యొక్క లాభాన్ని పొందండి.-

ఉత్తిష్ఠ జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత-కఠోపనిషద్ 1/3/14

ప్రసిద్ధ కవి జయ శంకర ప్రసాద్ గారి హృదయోద్గారము ఇదే కదా!

జగేం హం లగేన్ జగానే విశ్వ, లోక్ మే ఫిర్ ఫైలే ఆలోక్ - మనము మేలుకోవాలి, విశ్వాన్ని మేలుకోపెట్టాలి, లోకములో మళ్ళీ ప్రకాశము ప్రసరించాలి.

చైతన్య మహాప్రభు కూడా మానవ మాత్రులకు ఇదే సందేశము ఇచ్చారు

తృణాదపి సునీచేన తరోరివ సహిష్ణుతా |

అమానినా మానదేన కీర్తనీయ: సదా హరి: ||

తాత్పర్యము—తనని తాను మార్గములో పడిఉన్న తృణము(గడ్డిపోచ) కన్నా నీచమైనది(తక్కువది) అని అనుకుని, వృక్షము లాగ సహనశీ లుడై, మిథ్యా, సన్మానము యొక్క కోరిక పెట్టుకోకుండా, మరొకరికి సదా సమ్మానము ఇస్తూ, ఎప్పుడూ వినమ్ర భావముతో హరి సంకీర్తన చెయ్యా లి. — ఇదే కదా సంత్ మహాత్ముల జీవితములో చూడడానికి దొరుకు తుంది.

శ్రీమద్ భాగవతములో సంత్ మహాపురుషులు ఎలాగుంటారనే విషయ ములో వర్ణించి ఉంది. సంత్ మహాత్ములు అందరిపై దయ చూపేవారు, పరదోషాలరహితులు, సుఖ దు:ఖాలలో సమభావమైనవారు, తితుక్షులు (సహన శక్తి ఉన్నవారు), సత్యవాదులు, పరోపకారులు, విషయాలతో విచలితులు అవ్వనివారు, జితేంద్రియులు (ఇంద్రియాలు వశములో ఉన్నవారు), కోమల చిత్తులు(లేత మనస్సున్నవారు), పవిత్రులు, కామము (కోరికలు) లేనివారు,అల్పాహారులు, స్థిర శాంతి వంతులు, భక్త పరాయణులు,

మననశీలులు, జాగ్రతపరులు, గంభీరులు, కష్టములో ధైర్యముగా ఉండేవారు సమర్థవంతులు, మైత్రీ భావము కలిగిన వారు, కరుణాపరులు, జ్ఞానవంతులు ఉంటారు. ఇలాంటి లక్షణాలు ఏ మహాపురుషుడిలోనైతే కనిపిస్తాయో, వారే సంత్ పురుషులు. సంత్ Socrates లాంటి మహాత్ముడి భావము ఈ విధముగా ఉంది – ఎప్పుడైతే పరమజ్ఞానాన్ని పొందేస్తామో అప్పుడు ఇదే తెలుసుకోడానికి మిగిలిపో తుంది—నేను ఏమీ తెలుసుకోలేదని. జ్ఞాని యొక్క లక్షణము ఇదే, దేని గురించైతే తెలియ లేదో అదే ఒప్పుకుంటూ అనుకుంటూ ఉండాలి ఎందు కంటే ఆక్కడ వారి అహం నిర్మూలమైపోతుంది దాని అస్తిత్వమే మిగ లదు.

దాదా గురుమహరాజ్ గారు తన గురువు గారికి శ్రేయస్సు ఇస్తూ ఇలాగన్నారు --- ‘ నన్ను సాఫల్యము యొక్క రాజమార్గముపై నుంచో పెట్టేశారు, ఇంకా నన్ను నా పనులు చేసుకోవడానికి ఒకడినీ వదలలేదు, నా సద్గురు మహారాజ్ గారు తన సూక్ష్మ రూపము ధరించి నా చీకటైన, అపవిత్రమైన హృదయ గదిలో ఎప్పటికీ కూర్చుని ఉండడానికి చోటు చేసుకున్నారు, మళ్ళీ అలాగే, గురు మహారాజ్ గారు కూడా తన గురువు గారి కృప మరియు మహత్యము గురించి వ్రాస్తూ ఎప్పుడూ అలిసిపోలేదు. వారు వ్రాశారు—నా దగ్గర ఉన్నదంతా నా దగ్గర నుండి లాగేసుకొన్నారు మరి ఈ రోజు దాకా నాకు తిరిగి ఇవ్వలేదు, నేను పూర్తిగా ఖాళీ అయిపోయాను, చూడడానికి తప్పకుండా బతికి ఉన్నాను కానీ వాస్తవములో నా దగ్గర ఏమీలేదు. హృదయము మరియు మెదడు కూడా నావి కాకుండా పోయాయి, వీటిపై కూడా మరొకరి రాజ్యము

అయిపోయింది. ఇదేకదా గురువులో లయము అయ్యే స్థితి దేనినైతేసూఫీ సంత్ 'ఫనాఫిల్ షేఖ్' అంటారు.

ఆతం అనుభప్ జబ్ భయా తబ్ నహి హర్ష విషాద్.

చతుర్ దీప్ సమ్ హొయ్ రహా,తజ్ కర్ వాద్ వివాద్.

జ్ఞానీ భూలే జ్ఞాస్ కథ నికట రహా నిజ రూప |

బాహిర్ ఖోజే బాపురే, భీతర్ వస్తు అనూప్ ||

తాత్పర్యము – ఆత్మ యొక్క అనుభవము ఎప్పుడైతే అయిందో అప్పుడు హర్షము, విషాదము ఉండవు. చాతుర్యము ఉన్న దీపము లాగ అవుతూ, తర్క వితర్కము వదిలేస్తారు. ఎప్పుడైతే నిజస్వరూపము దగ్గరగా ఉంటుందో, అప్పుడు జ్ఞానవంతులు జ్ఞానము గురించి మాట్లాడడము మర్చిపోతారు. అనూపమైన వస్తువు లోపల ఉంది కానీ దానిని బైట వెతుకుతారు. .

'మహర్షి అరవింద యొక్క వాణి లో' – 'ఎవరైతే తమని భగవంతుడికి అప్పచేప్పేస్తారో, వారిని ఏమీ అడగరో, భగవంతుడు వారికి అన్నీ ఇవ్వడానికి తత్పరులై ఉంటారు, ఏదైతే వారి కొరకు చాలా మంచిదో.'

భక్తుల భావము చాలా విచిత్రముగా ఉంటుంది, ఇలాంటి భక్తుల గతివిధులను మనము చూస్తూనే ఉంటాము-

గాంఠి ముఠీ బాంధే నహీం మాంగత్ మేం సకుచాహిం |

పీఛే పీఛే హరి ఫిరెం భూఖే నహిం రహి జాహీం ||

జాగ్రత పడి ప్రతిదీ మూట కట్టి పెట్టుకోరు, అడగడానికి మొహమాటము , హరి ఇలాంటి వారి వెనక-వెనక తిరుగుతారు, తన భక్తుడు ఆకలిగా ఉండిపోకూడదని.

ఇలాగే రాజస్థాన్ లో 'రాంక జీ' అనే ఒక భక్తుడు ఉండే వారు, కానీ వారు ఏమీ కోరేవారే కాదు. వారు పొలాలలో పడి ఉన్న క్రమభిన్నమైన అన్న కణాలతోనే తనదీ తమ భార్యదీ భరణ పోషణ చేసుకునేవారు, భగవత్ ఆరాధనలో దత్తచిత్తులయి ఉండేవారు. భగవంతుడు వారి ఆవశ్యకతల గురించి అనుకునేవారు కానీ వీరు మాత్రము ఏమీ కోరే వారు కాదు. ప్రతిరోజులాగే ఒకరోజు వారు పొలానికి వెళ్ళారు శిలాన్నము ఏరుకోడానికి. రంకా గారు చూశారు, ఎన్నో స్వర్ణ ముద్రికలు అక్కడ పడి ఉండేవి. రంకాజి వాటిని మట్టితో కప్పెట్టడం మొదలు పెట్టేరు ఎందుకంటే భార్యకు వాటిపై ఆసక్తిపుట్టకూడదని. ఇంతలో వారి భార్య అక్కడకి చేరిపోయి అడిగింది—మీరు మట్టి పై మట్టి ఎందుకు వేస్తున్నారు అని ? ఆ భక్తుడు అన్నాడు –'అరే! నువ్వైతే నా కన్నా చాలా ఉన్నతమైన స్థితిలో ఉన్నావు. నిజంగానే నువ్వు అద్వితీయ రాలువి అని అన్నారు. ఇలాంటి భక్తులను చూసి భగవంతుడు ద్రవించి పోతాడు. శ్రీమద్ భాగవతములో ఇలాంటి వర్ణన వచ్చింది ఎక్కడైతే భగవంతుడి భావాలు పరిలక్షితమవుతాయో

నిరపేక్షం మునిం శాంతం, నిర్వైరం సమదర్శినం|

అనువ్రజామ్యహం నిత్యం పూయేయేత్యంఘ్రి రేనుభి: ||

శ్రీమద్ భగవత్ 11/14/16

ఎవరికైతే ఎవరిపైనా ఏ ఆశా ఉండదో, ఎవరైతే ప్రపంచం యొక్క చింతన-మనన నుండి సర్వదా దూరమై, భగవంతుని మననలోనే లీనమై ఉంటారో, మరియు రాగ ద్వేషాల రహితులై అందరి ప్రతి, సమభావము కలిగిఉంటారో అలాంటి భక్తుడి వెనక నేను నిరంతరము ఇదే ఆలోచించి తిరుగుతాను –వారి చరణధూళి నాపై ఎగిరి పడాలని, దేనివల్లనైతే నేను పవిత్రమైపోతానో. భగవంతుడైతే “శరణాగతం భక్తవత్సలం”

జీవితములో ఏమైనా పొందాలంటే మాత్రం సమర్థ మహాపురుషుల చరణాల శరణుకి చేరితే దొరికిపోతుంది, మరి వేరే ఏ ఉపాయము లేదు. పరమ సమర్థ గురు మహారాజ్ గారి అమోఘమైన వాణి ఇదే సంకేతము ఇస్తూన్నట్లు కనిపిస్తోంది- “జీవుడికి తనలో ఉన్న మైల (అపవిత్రత) యొక్క ఆలోచనే లేదు, తనని శుద్ధము మరియు పవిత్రము చేసుకోవ డానికి ఏ ప్రయత్నమూ తోచదు, అర్థము కాదు. తల్లి వొడిలో వెళ్ళి కూర్చోవడానికి పరితపించడము, తల్లిని పిలవడము మరియు ఏడ వడమే, మిగిలినది మనపని కాదు, అది తల్లే చెయ్యవలసి వస్తుంది మరి ఆవిడ ఏమి చేసైనా! మనని ఎత్తుకోవలసి ఉంటుంది, వాత్సల్యము ప్రేమ కురిపించవలసి ఉంటుంది. ఎవరో ఒక శాయర్ యొక్క పదాలు ఈ పాఠము నేర్పుతూన్నట్లు అనిపిస్తోంది.

జో మాంగ్నే కా తరీకా హాయ్ ఉస్ తరహ మాంగో |

దర్-ఏ కరీమ్ సే బందే కో క్యా నహీస్ మిలతా||

‘ చెయ్యి పట్టుకుని ఓ దీనానాథ! ఈ అపరాధిని తరించండి అని. తాత్పర్యము - ఏ పద్ధతిగానైతే అడగాలో అలాగే అడుగు ఆ దయా వంతుడి ద్వారముపై మనిషికి ఏమి దొరకదు? అన్నీ దొరుకుతాయి

ఇంక ఇంతే మన ప్రార్థన.

****

19. అహంకారం నుండి రక్షింపబడాలి

భగవంతుని అంశమైన ఈ జీవునికి అహంకారం వచ్చేసరికి తను ఆ 'అంశీ' (జీవుడు ఎవరి అంశామో) అనే ఆ పరమాత్ముడినే మరచిపోయాడు, ఈ శరీరం లోని ఈ సనాతనమైన జీవాత్మ నా అంశమని, అదే మనస్సును మరియు ప్రకృతిలో ఉన్న పంచేంద్రియాలను ఆకర్షిస్తోందని భగవంతుడు స్వయంగా అన్నారు. ఈ ప్రకృతితో ఉన్న సంబంధం కారణంగా, ఈ అవినాశి మరియు చేత న అంశంలో జడత్వం మరియు అజ్ఞానము నిండిపోయింది. ప్రకృతి నుండి మహ త్తత్వం మరియు మహత్తత్వం నుండి అహంకారము ఉద్భవిస్తుంది. ఈ విధముగా ఈ అహంకారము గుణాల కలకలం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రకృతి యొక్క ఒక వికారము. ఈ అహంకారానికి మూడు భేదాలు ఉన్నాయి అవి- సాత్విక, రాజ స్సు మరియు తామస్సు, ఈ అహంకారమే విశ్వంలోని అజ్ఞానానికి మరియు వైవిధ్యానికి మూల కారణం. ఈ ప్రకృతి రెండు రకాలది : జడ మరియు చేతన.

'అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా' - గీత 7/4

అంటే భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం, మనస్సు, బుద్ధి మరియు అహంకారం కూడా – ఈ విధంగానే ఎనిమిది రకాలుగా విభజించబడిన నా (భగవంతుని) ప్రకృతి. ఇది ఎనిమిది రకాల విభజనలతో కూడినదైతే 'అపరా' అంటే జడ్ ప్రకతి ఈ సమస్త జగత్తును కొనసాగించే రెండవది నా 'పరా' అంటే చేతన ప్రకృతి. అన్ని

జీవులు ఈ రెండు ప్రకృతిల నుండే పుట్టాయి మరియు ఈ సమస్త విశ్వా నికి మూలకారణం భగవంతుడు. ఈ విశ్వమంతా ఆ భగవంతునిలో సూత్రము లోని సూత్రపు పూసలవలె అల్లి ఉంది. ఆత్మ జ్ఞానస్వరూపం అయినప్పటికీ, దానికి ఈ పదార్థాలతో ఎటువంటి సంబంధం లేదు లేదా దాని గురించి ఎటువంటి వివాదం లేదు. అస్తి-నాస్తి (ఉంది-లేదు), సగుణ, నిర్గుణ, భావం-అభావము, సత్యం-అసత్యం మొదలైన వాదోపవాదాలన్నిటికీ మూలకారణం దృష్టి భేదమే- ఇదంతా అజ్ఞానమే అనిపించుకుంటుంది.

ప్రకృతి మరియు పురుషుడు లేదా జడ మరియు చేతన ఈ రెండు విభాగా లు ఉన్నాయి, జడ్ విభాగము నశించదగినది మరియు చేతన విభాగము అవినా శమైనది (నశింపబడనిది). 'గీతలో' జడ విభాగాన్ని ప్రకృతి, క్షేత్ర, క్షర ఆది పేరు లతో మరియు చేతన విభాగమును పురుష, క్షేత్రజ్ఞ, అక్షర నామాలతో వర్ణించ బడింది. నిజానికి, ఈ రెండు విభాగాలు చీకటి మరియు కాంతి వలె సంబంధం లేనివి - వాటి మధ్య ఎటువంటి సంబంధం లేదు. జడ విభాగము అసత్ దేనిదైతే అస్తిత్వమే లేదో మరియు చైతన్యం సత్, దేనిదైతే ఉనికిలో ఉన్నదో - **'నాసతో విద్యతే భావో, న భావో విద్యతే సతః' - గీత 2/16**

తాత్పర్యము – అసత్ (అవాస్తవికమైన) వస్తువుకు ఉనికిలేదు, సత్ కి (వాస్తవానికి) లేమి లేదు – సత్ ఏ కదా ప్రతిచోటా వ్యాపించి ఉంది, అన్ని కార్య కలాపాలు జడ్ విభాగంలో మాత్రమే జరుగుతాయి, కానీ చేతన విభాగంలో ఎటువంటి కార్యాచరణ లేనే లేదు, స్థూల శరీరం మరియు దాని నుండి సంభ

వించే కార్యకలాపాలు, సూక్ష్మ శరీరం మరియు దాని నుండి సంభవించే చింతన (ఆలోచన) మరియు కారణ శరీరం దాని నుండి సంభవించే స్థిరత్వం ఇవన్నీ జడ విభాగములోనే ఉన్నాయి. చేతన విభాగంలో భగవదాశ్రయం మరియు విశ్రాంతి ఉన్నాయి. నిజానికి, జడ విభాగంతో మన సంబంధము ఉన్నది అని అనుకోవడమే జనన మరణాలకు మూలకారణం – ఆత్మ నిరపేక్షమైనది,పాప-పుణ్య రూపమైన, క్రియలు జడ శరీరంతో మాత్రమే జరుగుతాయి. కానీ దాని ఫలితము జడతో తమ సంబంధాన్ని నమ్మేవాళ్లకు అంటే కర్తకు అనుభవించ వలసి వస్తుంది, వాస్తవములో చూస్తే శరీరము యొక్క సంబంధము ప్రపంచముతో ఉంది మరియు "స్వయం" యొక్క సంబంధము పరమాత్ముడితో ఉంది, ఎందు కంటే శరీరము ప్రకృతి యొక్క అంశము మరియు "స్వయం" పరమాత్ముడి యొక్క అంశము.

మన అహంకారమే ఆత్మజ్ఞానానికి ఆటంకము. ఎలా అనుభవము అవు తుందంటే ఎంతవరకైతే ఏదో సాధించాలనే తపన ఉంటుందో అంత వరకు మన ము అహంకారమయం అయిఉన్నట్లే. ఎప్పటివరకైతే అహంకారం ఉంటుందో, అప్పటివరకు అజ్ఞానం ఉంటుంది, వాస్తవిక జ్ఞానం కోసం అజ్ఞానం నుండి విము క్తి పొందడం అవసరం, జ్ఞానము యొక్క ప్రాప్తి స్వయంగా బయట పొందలేము, జ్ఞానంలో ఇంకేమీ మిగలనప్పుడు, అదే ముక్త స్వరూపమైన ఆత్మ, వాస్తవము లో 'స్వ'కు భిన్నంగా ఏదైతే ఉందో అదే 'పర', 'పర' (మరొకదాని) తోపాటూ అంగీకారం మరియు సేకరణలో మాత్రమే అహంకారం నిలబడి ఉంది. అహం

కారాన్ని సాక్షిగా ఉండి చూడడమే దానిని తొలగించే సాధన. ఈ సాధనలో శ్రమ కాదు, సహజమైన శాంతి యొక్క అవసరము ఉంది, ఆలోచన కాదు, ఆలోచ నారహితం అవడం అనేది కావాలి, ఏదైతే నిత్యం అందుపాటులో ఉందో దానిని ఆగి చూడాల్సిన అవసరము మాత్రమే ఉంది. ఎల్లవేళలా ఉన్నవాడు, ప్రతిచోటా ఉన్నవాడు, ఇప్పుడు ఉన్నవాడు, ఇక్కడే ఉన్నవాడు, ఆ సనాతన సత్యమే భగవంతుడు, స్వలో (తనలో) నిరంతరము స్థాపించబడ్డాడు.

'ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేకర్జున తిష్ఠతి గీత 18/61

ఇలాంటి పరమాత్మ ఎవరైతే 'స్వ' లోనే ఉన్నాడో వారిని ఎలాగ పొందాలి?

మిలహిస్ న రఘుపతి బిను అనురాగా|

కియేస్ జోగ్ తప్ జ్ఞాన విరాగా ||

అర్థాత్ -- యోగము, తపస్సు, జ్ఞానము మరియు వైరాగ్యము ఉన్నా కానీ 'అనురాగము లేకుండా రఘుపతి దొరకడు.

మనం ఈ లోకంలో వివేకము లేని మనుషులను ప్రతిరోజూ ఈ జగత్తులో చూస్తూనే ఉన్నాము ఎవరైతే భగవంతుని నుండి పొందిన వాటిని తమవిగా స్వీ కరించి అత్యాశతో, వ్యామోహాముతో గర్వపడుతున్నారో. ఇదంతా భగవంతుని దయ, అనుగ్రహం అని తెలుసుకోక, సంబంధిత వ్యక్తులను దయగలిగించే దాత లుగా భావించి వారి పట్ల రాగానికి లోనవుతున్నారు మరియు మరొకరిని

దుఃఖాన్నిఇచ్చే వారిగా భావించి ద్వేషానికి లోనవుతున్నారు- ఇదంతా అస్మిత (అహంకారం,అభిమానం) కారణంగానే జరుగుతోంది. గురువే మనల్ని హెచ్చరిస్తారు, మిమ్మల్ని మీరు సత్సంగి లేదా సాధకునిగా భావిస్తే, మీకు లభించిన ఏ ప్రాపంచిక వస్తువులనైనా శరీరము ఇత్యాది మీ స్వంతం అని భావించకుండా, అవి భగవంతుని అనుగ్రహమునుండి వచ్చినవని తెలుసు కోండి, వస్తువుల ప్రతి ఆసక్తి ద్వారానే వికారాలు ఉద్భవిస్తాయి. మన ద్వారానే మనలో ఉన్న సంగాసక్తి మమకారం, అహంకారాన్ని త్యజించాలి. గురువును ప్రార్థించడం వలలనే ఈ పని సులభమవుతుంది. వాస్తవానికి నిత్య యోగం ఈ విలాసవంతమైన ఆలోచనలతో కప్పబడి ఉంది. ఇవి సత్సంగం ద్వారా మాత్రమే శాంతించబడతాయి. సత్సంగము ఎవరిద్వారానైనా చేయబడదు, స్వతహాగా మనము మన ద్వారానే విలాసవంతమైన ఆలోచనలతో దూరమవ్వాలి. సత్సంగం కోసం, తనకు భిన్నంగా నశించే వాటి పట్ల ఉన్న అనుబంధాన్ని విడిచిపెట్టడం మంచిది. స్వామి రామతీర్థ జీ మహారాజ్ వాణిలో –

జమానా ఆయినా రామ్ కా హై హర ఏక సూరజ్ సే హై వహ పైదా |

జో చశ్మ్ రకవీ ఖులీ తో దేఖా కి రామ్ ముజహమే మెయిస్ రామ్ మే హూం||

ఎవరైతే అజ్ఞానులో, ఏమీ తెలియనివారో వారికి బోధించగలము. ఎవరైతే నిపుణులో మరియు విశేష జ్ఞానం ఉన్నవారో వారికి కేవలం సూచనతో ఏదైనా బోధించగలము, కానీ కొద్ది పాటి జ్ఞానంతో మరియు అహంకారము (దుర్విదగ్ధ) ఉన్నవారిని సంతోషపెట్టడము బ్రహ్మకు కూడా తరము కాదు, అలాంటి వారి

కోసం ఇలా అనబడింది – **"మూరఖ్ హృదయ న చేత్ జో గురు మిలహిస్ విరం చి సమ్** . అర్థాత్ –'విరంచి' లాంటి గురువు దొరికినాగానీ మూర్ఖుడి హృదయ ములో చేతన రాలేక పోతుంది. శ్రద్ధ మరియు జ్ఞానం లేని సంశయవాదులు మొదటి వర్గానికి చెందిన వారు, శ్రద్ధ మరియు జ్ఞానం ఉన్నవారు రెండవ వర్గానికి చెందినవారు, ఎవరిలోనైతే శ్రద్ధ లేనేలేదో వారు అధమ వర్గానికి చేరిన వారు. అయితే కానీ సంత్ మహాత్ముల సమక్షములోకి ఎలాంటివారు వచ్చినా ఎవరు వచ్చినా, వారిపై వారి కృప కలుగుతుంది. దాదా గురు మహారాజ్ గారి తో మనుషులు ఫిర్యాదు (శికాయత్) చేసేవారు–మీ సత్సంగములో పోకిరీలు దుష్టులు, దుర్మార్గులు, అహంకారులు, అబద్దాలు చెప్పేవారు మరియు మోస గాళ్ల నిండి ఉన్నారు. మీరు మనుషులను జాగ్రత్తగా చూసి చేర్చుకోవాలి.అందు కు సమాధానంగా వారు అన్నారు - 'నేను అలాంటి వారిని మెరుగుపరచడానికి మాత్రమే వచ్చాను. ఎవరైతే మంచివారో, వారు ఇప్పటికే మంచివారు కాబట్టి వారిని మార్చాల్సిన అవసరం ఏముంది? వారికి నా అవసరం లేదు లేదా వారి తో నాకు ఎలాంటి సంబంధం లేదు.

'సఠ సుధరహిస్ సత సంగతి పాఈ। 'పారస్ పరస్ కుధాతు సుహాఈ'

అర్థాత్ -మూర్ఖులు సంత్ మహాత్ముల సాన్నిధ్యములో మంచి వారీగా మారుతారు ఎలాగైతే పారస్ యొక్క స్పర్శ మాత్రాన్ని కుధాతు (ఇనుము)మంచి ధాతుగా (బంగారం)మారిపోతుందో.

మనిషికి జీవితంలో చాలా మంది స్నేహితులు, శత్రువులు ఉంటారు. ఎవరో అదృష్టవంతులు ఉంటారు వారు అజాత శత్రువులు, మిత్రులు మరియు శత్రువులు వ్యక్తులు మాత్రమే కాదు, మానవ భావోద్వేగాలు కూడా కావచ్చు. నిజానికి, అహం అనేది మనిషిలో పెరిగేటువంటి ఒక శత్రువు. ఇది ఎలాంటిదంటే భూమి, వేర్లు లేని విషపు తీగలాంటిది, ఇది ఇతర శత్రువులకు జన్మనిచ్చే శత్రువు. ఇలాంటి అహంకారంతో ఉన్న వ్యక్తులు లోభ, మోహము, ఆడంబరము మొదలైన దుర్గుణాలతో బాధపడుతూ ఉంటారు. నిజానికి, సద్గు రులు మరియు సాధన మాత్రమే ఈ అహాన్ని ఛేదించగల సమర్థులు. నిజానికి, మనకు ఏమీ తెలియదని గ్రహించిన రోజే, జ్ఞానానికి ఉన్న తలుపులు తెరుచు కుంటాయి. ఒకసారి గొప్ప ఆలోచనాపరుడు, అస్పెన్స్కీ, సంత్ గుజరియఫ్ వద్దకు వచ్చి తన ఉత్సుకతను వ్యక్తం చేశాడు. సంత్ గుజరియఫ్ కి తెలుసును ఆ వచ్చిన అతను గొప్ప పండితుడు అని మరియు అతనితో నేరుగా మాట్లాడటం వల్ల ప్రయోజనం ఉండదని. అందుకే ఖాళీ కాగితం ఇచ్చి ఎస్పెన్స్కీ! మీకు తెలిసిన వాటి గురించి ఈ కాగితంపై రాయండి, ఎందుకంటే మీకు ఇప్పటికే తెలిసిన వాటి గురించి చర్చించడం అనవసరము. అందువల్ల, మీకు తెలియని వాటిపై మాత్రమే చర్చ జరుగుతుంది. అప్పుడు ఆ మహావిద్వాంసుడుమహా విద్వాంసుడు పెద్ద సందిగ్ధంలో పడ్డాడు, అతనికి ఉన్న జ్ఞానం అంతా ముక్కలై పోయింది. అతను చాలా ఆలోచిస్తూ ఉండి, చివరకు ఆ ఖాళీ కాగితాన్ని ఆ సంత్ మహాత్ముడిమహాత్ముడి ముందు పెట్టి ఇలా అన్నాడు – నాకేమీ తెలియదు మహారాజ్! మీరు నా కళ్ళు తెరిపించారు. సరే, ఇప్పుడు మీకు ఏమీ తెలియదని

తెలుసుకోవడం మొదటి విషయం మీరు నేర్చుకున్నారు, ఇది జ్ఞానం యొక్క మొదటి మెట్టు, ఇప్పుడు మీకు ఏదైనా నేర్పించవచ్చు, వాస్తవంలో మనకు ఏమీ తెలియదు కాని మనము సర్వజ్ఞత యొక్క భారాన్ని మోస్తున్నాము. మన పరిస్థితి కూపస్థ మండూకము లాగ ఉంది, ఈ సంద ర్భంలో నాకు పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ జీవితకాలం నుండి ఒక సంఘటన గుర్తుకువస్తోంది. పండిత్ జీ మహారాజ్ గారెని వారణాసిలో ఒక సెమినార్ కు కొందరు విద్యావంతులు పిలిచారు. అందరూ మర్యాదగా తమ ప్రశ్నలు అడిగారు, వారిలో చాలా విషయాలలో M.A. చేసిన వ్యక్తి కూడా ఉన్నాడు. అతనికి తన జ్ఞానం గురించి చాలా గర్వంగా ఉండేది. ప్రతిసారీ అతను లేచి నిలబడడం లేదా చేతులు ఎత్తే వారు, అతను తన జ్ఞానాన్ని ప్రదర్శించడానికి చాలా ఉత్సుకతగా ఉన్నాడు. అక్కడ ఉన్న సోదరులు పండిత్ జీ మహారాజ్ కి అతనికి తన జ్ఞానం పట్ల గర్వంగా ఉందనిఉందని క్లుప్తంగా చెప్పారు. పండిత్ జీ మహరాజ్ అతనితో చెప్పారు సోదరా! మీరు మీ హృదయ పలకపై ఎంత వ్రాసి పెట్టారంటే ఇంకా ఆ వ్రాసిన వాటిపైననే ఇంకా- ఇంకా వ్రాస్తూనే ఉన్నారు. కాబట్టి ముందు మీ హృదయ పలకను శుభ్రం చేసుకోండి. అప్పుడు నా ఉద్దేశ్యం మీకు అర్థమవుతుంది. ఆ పెద్దమనిషి ఏమీ మాట్లాడకుండా ఉండిపోయిఉండి పోయి పండిత్ జీ మహారాజ్ పాదాలపై పడి క్షమాపణ అడగడం ప్రారంభించాడు.

'జే జ్ఞాస్ మాస్ విమత్త తవ భవ హరని భక్తి న ఆదరీ |

తే పాఇ సుర్ దుర్లభ పదాదపి పరత్ హమ్ దేఖత హరీ ||

రామ్ చరిత్ మానస్ 7/13/3

తాత్పర్యము -ఎవరైతే మిథ్యా జ్ఞానము యొక్క అభిమానములో పడి విశే షమైన మదముతో జన్మ మృత్యు యొక్క భయాన్ని హరించే మీ భక్తిని ఆద రించలేదో. ఓ హరి! వారిని దేవతలకు కూడా అతి కష్టతరమైన బ్రహ్మాదుల పదవులను పొంది కూడా పదవీచ్యుతులు అవడం మేము చూశాము ఈ జ్ఞానాభిమానం వ్యక్తులని అధోగతికి తగ్గిస్తుంది. వేదాలలో చెప్పబడినది - మేము జ్ఞానం గురించి గర్వించే వారి పతనాన్ని చూశాము. నేను పండితుడిని, నేను భక్తుడిని, నేను జ్ఞానిని - ఇలాంటి ఆలోచనలు వస్తాయి. ఇలాంటి అహంకారం భగవంతునినుండి వేరు చేస్తుంది

నిర్మానమోహా జితసంగదోషా అధ్యాత్మనిత్యా వినివృత్త కామాః |

ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖసంజ్ఞైర్గచ్ఛంత్యమూఢాః పదమవ్యయం తత్ || గీత 15/5

అర్థాత్- దురభిమానము మరియు మోహము లేకుండా ఉన్నవారు, మమకారా సక్తియనే అరిష్టాన్ని జయించినవారు, సతతమూ ఆత్మ, భగవంతుని చింతనలోనే ఉన్నవారు, ఇంద్రియ భోగములను అనుభవించాలని కోరికలు లేని వారు, సుఖదుఃఖ ములనెడి ద్వంద్వములకు అతీతులై ఉన్నవారు, ఇటువంటి ముక్తజీవులు నా పరమ పదమును చేరుకుంటారు.

ఎవరికైతే అహంకారం మరియు మొహం నశించిపోయాయో, ఆసక్తి అనే దుర్గుణాన్ని జయించారో, ఎవరికైతే భగవంతుని స్వరూపంలో స్థిరమైన స్థితి కలిగి ఉందో, మరియు ఎవరి కోరికలు పూర్తిగా నశించిపోయాయో వారు – సుఖ దుఃఖములనే ద్వంద్వాలనుండి విముక్తులైన జ్ఞానవంతులు ఆ నాశరహితమైన (అవినాశి) అత్యున్నత స్థితిని పొందుతారు. పరమ భాగవత్ పండిత్ జీ మహా రాజ్ గారి వాణిలో – పూర్తి పూజ ఎప్పుడు అనిపించుకుంటుందంటే ఎప్పుడైతే 'పూజారి పూజవస్తువుగా మారి, పూజ్యుడికి తనను తాను అర్పించు కుంటాడో అప్పుడు. ఎలాగైతే మీరు పుష్పాలను భగవంతుడికి అర్పితము చేసుకుంటారో అలాగే ఏదో ఒక రోజు మిమ్మల్ని మీరు భగవంతునికి అర్పించుకుంటారు ఆ రోజు మీ జన్మ ధన్యమైనట్లే. చివరగా,

ఓ గురూ! ఈ శుష్క జీవితంలో అలాంటి ధన్య దినము, ఆ 'ధన్య భాగ్యము ' రావాలని, మేము చేతులు జోడించి ప్రార్థిస్తున్నాము- అప్పుడే ఈ అహం నుండి తప్పించుకోగలుగుతాము.

******

20. వ్యవహారము మరియు అధ్యాత్మము

బాలగంగాధర్ తిలక్ వంటి మహానుభావులు ఇలా వ్రాశారు-'నమ్రత, ప్రేమపూరితమైన వ్యవహారము మరియు సహనంతో మానవులే కాదు దేవత లు కూడా మీ వశంలోకి వచ్చేస్తారు.' జీవితంలో సరళత, సమరసత మరియు సులభంగా జీవితం సాగేందుకు అనేక నిషేధాలు మరియు అనేక మార్గాలు సూచించబడ్డాయి. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించుకోవా లో దీని కోసం మహాపురుషులు కొన్ని నియమాలు చెప్పారు. జీవితాన్ని వంద సంవత్సరాలుగా పరిగణించి, నాలుగు ఆశ్రమాలుగా ఏర్పాట్లు చేయబడ్డాయి, ఒక్కొక్క ఆశ్రమము ఇరవై ఐదు-ఇరవై ఐదు సంవత్సరాల విధంగా గడిచిపోతా యి. మొదటి ఇరవై ఐదు సంవత్సరాలలో బ్రహ్మచర్యం, విద్యాధ్యయనం, బ్రహ్మ జ్ఞానం మరియు సమస్త జీవితాన్ని చక్కగా నిర్వహించే శిక్షణ బోధించబడతా యి. రెండవ ఇరవై ఐదు సంవత్సరాలు గృహస్థ ఆశ్రమానికి సంబంధించినవి. ఇందు లో సంసారం చేసి, సమాజము యొక్క ఋణమునుండి ముక్తి పొందడము కోసం వంశవృద్ధి, కుటుంబాన్ని పోషించడం కోసం పరిశ్రమవంతుడై, కర్తవ్యనిష్ఠుడై పరివారం మరియు సమాజం యొక్క సంచలనను సరైన పద్ధతిగా నిర్వహించాలి. మూడవ ఇరవై ఐదు సంవత్సరాలు వానప్రస్థ ఆశ్రమం. ఇందులో నెమ్మది నెమ్మదిగా ఇంటి పనుల నుంచి ఉపశమనం పొందే పరిస్థితి ఏర్పడాలి. చివరగా నాల్గవ దశలో సన్యాస ఆశ్రమం వస్తుంది, ఇందులో తన భారాన్ని రాబోయే తరానికి అప్పగించి అద్యాత్మ తపస్సులో, సాధనలో సమయం

గడపాలి. సమర్థుడైన గురువు యొక్క సాంగత్యంలో జీవితం యొక్క లక్ష్యాన్ని సాధించేందుకునే ప్రయత్నం చెయ్యాలి. వర్తమాన సమాజములో వ్యాపించి ఉన్న వికృతిని దూరం చేయడం కోసం పైన పేర్కొన్న మహానుభావుల ద్వారా ప్రతిపాదించిన ఈ నియమాలు ప్రస్తుత సమయంలో కూడా వ్యవహారములో ఉన్నాయి. ఇప్పుడు మనం రాబోయే తరాన్ని కూడా ఈ రూపములో తెచ్చే ప్రయత్నం చేయ్యాలి, అప్పుడే సమాజంలో నెలకొన్న భయంకరమైన పరిస్థితులను ఎదుర్కోకలుగుతాం. ఈ జీవితాన్ని అవకాశాలను కోల్పోయిన కథగా మారనివ్వవద్దు, మీకు మంచి అవకాశం దొరికినప్పుడల్లా, దానిని ఒడిసి పట్టుకొని మరియు వెనక్కి తిరిగి చూడకండి. జీవితంలో విజయం సాధించిన వ్యక్తులను చూడండి, వారి దినచర్య అన్ని విధాలుగా పద్ధతిగా ఉన్నట్లు కన బడుతుంది, అక్కడ ప్రతిదీ అద్దంలా స్పష్టంగా కనిపిస్తుంది.

జీవితం విలువైనదే కానీ నశ్వరమైనది (నిత్యం కాదు). అందువలన, జీవితంలోని ప్రతి క్షణాన్ని మనం సద్వినియోగం చేసుకోవడం చాలా అవసరం. నీతిశాస్త్ర నిపుణుడు మరియు విద్వాంసుడు అయిన ఆచార్య చాణక్యుడు ఇలా వ్రాశారు - 'ఏదైతే గడిచిపోయిందో దాని గురించి దుఃఖించకూడదు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందకూడదు. ఎవరైతే వర్తమానాన్ని సద్వినియోగం చేసుకుంటారో వారు అసాధారణ వ్యక్తులు. జీవితంయొక్క ప్రతి క్షణం విలువైనది. ఈ జీవితం ఎప్పుడు ముగుస్తుందో ఎవరికీ ఖచ్చితమైన బోధన లేదు. వర్తమానాన్ని ఒక వరముగా భావించి, వర్తమానాన్ని సద్వినియోగం

చేసుకోవడానికి పూర్తి శక్తితో సిద్ధంగా ఉండటములోనే హితము దాగి ఉంది.' నిజానికి వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవడంపైనే భవిష్యత్తు యొక్క అందం ఆధారపడి ఉంటుంది. క్షణమైతే నిరపేక్షమైనది కాని మనం దానికి సాపేక్షతను ఇస్తాం. మన స్వంత ఆలోచనలే క్షణాన్ని అనుకూలంగా లేదా ప్రతికూలంగా చేస్తాయి. వర్తమానం అయితే అంతులేని సమయ ప్రవాహము యొక్క ప్రవాహంలో ఒక భాగం, దేనికైతే స్థిరముగా ఎలా ఉండాలో తెలియదో. వర్తమానాన్ని ఉపేక్షించే వ్యక్తికి అందమైన భవిష్యత్తు ఎప్పటికీ ఉండదు, ఎందుకంటే వర్తమానమే భవిష్యత్తుకు ద్వారము. అందువలననే , ఈ రోజును నష్టపోనీకుండా జాగ్రత్త పడండి, ఇందులోనే మనకు శుభము ఉంది. మహాత్మా జరశుస్తుడు మానవులను హెచ్చరి స్తూ ఇలా చెప్పారు - భగవంతుడు మనకు ఈ జీవితంలో ఏది ఇచ్చినాడో అది కూడబెట్టుకొవడానికి కాదు, అర్హులైన వారికి ఇవ్వడం కోసమే. మనము ఒకే చోట పడిఉన్న చెరువులోని నీరులా కాకుండా ప్రవహించే నదిగా మారాలి. ఈ విధంగా, ఇతరులకు ఇవ్వడం ద్వారా, మన శక్తి, సంపద, జ్ఞానం, బలము లేదా ధర్మము మొదలైనవి ఎప్పుడూ తగ్గవు, ఇంకా విపరీతముగా అవి పెరుగుతాయి. అలాంటి వ్యక్తికి భగవంతుడు ఇంకా-ఇంకా ఎక్కువగా ఇస్తూనే ఉంటాడు. ఎలాగైతే మన శక్తి పెరుగుతుందో అలాగే మన సేవ మానవులకే కాదు ప్రతి జీవి కోసం కూడా పెరగాలి .సంత్ మహాత్ముల స్వభావము కూడా ఇలాగే ఉంటుంది.

పర ఉపకార బచన మస్ కాయా| సంత్ సహజ సుభావ ఖగరాయా||

అర్థాత్ - ఓ పక్షుల రాజా! గరుడా ! మనస్సుతో, వచనాలతో మరియు శరీరముతో మరొకరికి ఉపకారము చేయడమే సంత్ మహాత్ముల సహజమైన స్వభావము. పుష్ప ము నుండి నేర్చుకోండి, అది ప్రజలకు ఆనందాన్ని ఇవ్వడానికే వికసిస్తుంది తరువాత స్వయంగా వాడిపోతుంది.అదేవిధంగా సంత్ మహాత్ములు ఇతరుల కోసమే అవతరిస్తారు, శరీరాన్నిధరిస్తారు.

ఆ కాలంలోని గొప్ప మహర్షి అయిన దధీచి మహారాజ్ అందరికీ ఉపకారము చేసేవారు. ఒకప్పుడు వృత్తాసురుడు వంటి రాక్షసుడి వల్ల మానవులే కాదు దేవతలు కూడా బాధపడే వారు, వృత్తాసురుడి యొక్క హింసతో దిగులుపడి, దేవరాజ్ ఇంద్రుడు కూడా భయపడేవాడు. వారికి ఇతర మహర్షులతో చేసిన సంభాషణ ద్వారా మహర్షి దధీచి యొక్క అస్థికలతో నిర్మితమైన వజ్రముతో ఇలాంటి దుష్టుడి వధము సంభవము ఇది కాక వేరే ఏ ఉపాయం లేదు అని తెలిసింది . అందువలన, ఇంద్రుడు స్వయంగా మహర్షి దధీచి దగ్గరకు చేరుకొని చేతులూ జోడించి, మహర్షి దధీచి దేవరాజ్ ఇంద్రుడిని అడిగి, వచ్చిన కారణాన్ని తెలుసు కున్నాడు, దేవరాజ్ ఇంద్రుడు తన మరియు ప్రజలందరి కష్టాల కథను ఋషికి చెప్పారు. మహర్షి దేవరాజ్ ఇంద్రుడితో అన్నారు నేను కూడా ఇదే కోరుకుంటూ ఉండేవాడిని -ఈ శరీరం కూడా ఏదో ఒక పనికి ఉపయోగపడాలని, మీరు కొంత కాలం ఆగండి, నేను నా ఈ మర్త్య శరీరాన్ని సమర్పిస్తాను. తరువాత మహర్షి ఎంతో సంతోషంతో తన శరీరాన్ని త్యజించాడు. ఇంద్రుడు, మహర్షి చేసిన ఈ త్యాగాన్ని చూస్తూ ఉండి పోయాడు. ఒకరిద్దరే కాదు ఎందరో

మహానుభావులు తమ శరీరాలను ఇతరుల రక్షణ కోసం త్యాగం చేశారు. మహారాజ్ శిబి చక్రవర్తి , గురు తేగ్‌బహదూర్ జీ లాంటి ఎంతమందో మహానుభావులు ఉన్నారు. నేటి వాతావరణంలో రాబోయే తరాలకు నేర్పే ఒక పెద్ద బాధ్యత శిక్షకులకు మరియు అభిభావకులకు పెరిగిపోయింది అదేమిటంటే వారికి మంచి సంస్కారాలు ఇవ్వడము, వారిలో అంకిత భావాలు, త్యాగం, బలిదానము యొక్క భావాలను కూరి కూరి నింపాలి. పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ యొక్క అమోఘ వాణి ఈ వైపుకి సూచిస్తున్నట్లుగా ఉంది - 'ఆధ్యాత్మికత కేవలం సిద్ధాంతంలో మాత్రమే బంధించబడి, ఆచరణలోకి రాకపోతే, అటువంటి ఆధ్యాత్మికత ఫలించనిదిగా పరిగణించబడుతుంది. అందుకే ఆధ్యాత్మికతను అనుసరించేవారు (ఆధ్యాత్మికవేత్తలు) శుక్‌దేవ్‌ను అతని తండ్రి శ్రీ వ్యాసజీ మహారాజ్ రాజా జనక్ వద్దకు పంపారు ..... ఇతరుల ఆత్మలను సంతోషపెట్టడమే ఆనందాన్ని పొందే రహస్యం. ఒక వ్యక్తి ఎన్ని ఆత్మలను సంతోషపరుస్తాడో, అంతే ఆనందంగా ఉంటాడు, ఎందుకంటే ప్రతి హృదయం యొక్క శాంతి అతని హృదయంలో నిండుతుంది..... ఆధ్యాత్మిక జ్ఞానం ద్వారా ఒక వ్యక్తి యొక్క రూపము మారదు, కానీ అతని స్వభావము మరియు జీవనశైలి మారి పోతుంది. భగవంతుడు శాంతి స్వరూపుడు మరియు అతనిలో జీవం మరియు ఆనందం ఉంది. దానివలన సాధకుడికి శాంతి దొరుకుతుంది వారు ప్రసన్నచిత్తులయి ఉంటారు, నిశ్చింతగా మరియు నిర్భయంగా ఉంటారు, ఇదే ఆధ్యాత్మిక జ్ఞానం యొక్క రహస్యం. ఇటువంటి సంత్ మహాత్ములు తమ గురువులోనే తమను లీనము చేసేసుకుంటారు , ఇలాంటి శిష్యులు ఇతరులకు

సహాయం చేయడానికి ఏమి చేయగలిగినా అది వెంటనే గురువు హృదయములో అంకితము అయిపోతుంది, అలాంటి సద్గురువులు అంతర్యామిలు అయి ఉంటారు. పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ ద్వారా ఆకలితో తహ-తహ లాడుతూన్న అత్యంత పేద వ్యక్తి ఎవరైతే శుభ్రత చేసే కార్మికుడో, అతనికి చేసిన సహాయం గురు మహారాజ్ గారి హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది మరియు వారు చాలా సంతోషించారు. రెండు రోజుల తర్వాత పండిత్ జీ మహారాజ్‌కి వారు వ్రాసిన ఉత్తరము దొరికింది అందులో ఇదే వ్రాసి ఉండేది - గురు మహారాజ్ మీ పట్ల చాలా సంతోషంగా ఉన్నారు మరియు మిమ్మల్ని మరింత ముందుకు తీసుకెళ్లారు. వారు మీపై ఆశీస్సుల వర్షం కురిపిస్తూనే ఉండాలి. ఒక శాయర్ యొక్క అంతరాలనుండి వచ్చిన వాణి ఇలాగుంది –

తరీకే ఫనామే కదమ్ రఖకే పూఛో|

మోహబ్బత కీ రస్మోస్ మోహబ్బత్ కీ రాహేస్||

తాత్పర్యము - ఫనా యొక్క 'మార్గంలోకి అడుగుపెట్టి అడగండి. ప్రేమ యొక్క ఆచారము, ప్రేమ మార్గాలు.

శ్రీమద్భాగవత్‌లో, ద్రౌపది చీర హరణకు గురైన సమయంలో, అన్ని వైపుల నుండి నిరాశ చెందినప్పుడు, ఆమె శ్రీకృష్ణుడి వద్దకు వెళ్లి ఇలా ప్రార్థిస్తుంది -

గోవింద ద్వారకావాసిన కృష్ణ గోపీజన ప్రియ|

కౌరవై: పరిభూతాం కిం న జానాసి కేశవ ||

తాత్పర్యము --'ప్రియమైన గోవిందా, ద్వారకా నివాసా! నువ్వు గోపీజన ప్రియుడవు. కౌరవుల ద్వారా చేయబడిన ఈ అన్యాయము గురించి నీకు తెలియదా! ఓ కేశవా!

ఈ ప్రసంగములో ద్రౌపది శ్రీ కృష్ణుడిని – ఓ ద్వారకా నివాసి! అని సంబోధించినప్పుడు కృష్ణుడికి బాధగా అనిపించింది, ద్రౌపది నన్ను ద్వారకా నివాసి అని ఎందుకు పిలిచింది? నేను ద్రౌపది యొక్క హృదయంలోనే ఉన్నా ను, మరియు ఎలాగైతే 'కిం న జానాసి కేశవ' లాంటి పదాలతో తిరస్కరించినట్లు గా అనిపించిన వెంటనే చీరలను అందించాడు. భక్త సూరదాస్ జీ కూడా ఇదే కదా పాడుతున్నారు –

ఇతనే మే హరి ఆయి గయే బసనన ఆరూఢ భయే|

'సూరదాస్' ద్వారే ఠాడో ఆంధరో భిఖారీ |

ఆ గుడ్డి భక్తుడు సూరదాసుడు అన్నీ చూసేశాడు వారికి ఏమీ దాగిఉండ లేక పోయింది. ఎందుకంటే - **'హరి, హరి భక్తుడు ఒక్కరే, ఇద్దరు కారు కానీ ఈ విషయం ఎవరికోగానీ తెలియదు. సంత్ ప్రవర్ ఒరియా బాబా చెప్పేవారు - 'భుజించడము జీవి యొక్క ఆనందం, ఆహారం ఇవ్వడం భగవంతుని ఆనందం'.** పండిత్ జీ మహారాజ్ ఇలా వ్రాశారు - ఎప్పుడూ ఒంటరిగా నడవకండి, దేవుణ్ణి మీతో తీసుకెళ్లండి, మనం భగవంతుని సహవాసాన్ని విడిచిపెడితే, మనం ప్రతిదీ

విడిచిపెట్టినట్లే. భగవంతుడిని తన దగ్గర ఉంచుకోవడం ద్వారా, అర్జును డు మహాభారతం వంటి యుద్ధంలో గెలిచాడు మరియు దేవుడిని తనతో ఉంచుకోనప్పుడు, ఒక చిన్న భిల్లు గుంపుతో పని పడ్డప్పుడు, గాండీవము ఉన్నాకానీ, అర్జునుడే ఓడిపోయాడు. అందుకే వారు వ్రాసారు - **'గురువు చెప్పిన మాటలను నమ్మి ముందుకు సాగినప్పుడు ఎంత బాగుంటుంది, అలాంటప్పుడు విజయం చాలా దగ్గరగా ఉంటుంది, కానీ మీరు గురువు మాటల్లో మీ మాటలను కలపకుండా ఉండలేరు కదా! అందుకే మీరు దారి తప్పిపోతారు.'** ఇలాంటి అంకితభావంతో ఉన్న శిష్యుని ముఖంపై, ఆ ప్రేమించే గురువు యొక్క కాంతి ప్రకాశిస్తుంది, ఇదే గురువులో కలవడము. సంత్ కబీర్ దాస్ జీ వాణి లో ఇలా సూచించబడింది –

'పీఉ పర్చై తబ్ జానియే, పీవ సే హిల్ మిల్ హోయ్' |

పీవ కీ లాలీ ముక్ష పర , పరగట దీఖే సోయ్ ||

అప్పుడు నేను, మీరు (నా మరియు మీ) రెండూ ఉండవు అవి అదృశ్యము అయివోతాయి.

మైస్ జానా మైస్ ఔర థా , మైస్ తజి హో గయా సోయ్ |

మైస్ తేస్ దోఊ మిటి గయే రహే కహస్ కో దోయ్ ||

తాత్పర్యము- నేను ఏమి తెలుసుకున్నానంటే నేను, ఆ పరమాత్ముడు వేరు - వేరని|

నేను అనే అహంను వదిలేసినప్పుడు నేను నువ్వే అయిపోయాను, తరువాత నేను నువ్వు అనేవి రెండూ అదృశ్యము అయిపోయినప్పుడు, చెప్పడానికే ఇద్దరము, ఒక్కరైపోయాము.

కబీర్ సాహెబ్ లాంటి సంత్ మహాత్ములు తమ గురించి ఇలా చెబుతున్నారు-

దిగువన ప్రవహించే నీటిలో నీరు ఎలా కలిసిపోతుందో, అదేవిధంగా ఈ తంతువాయుడు (నేత కార్మికుడు) కబీర్ తన గురువుతో కలిసిపోయాడు. ఇప్పుడు, గురువు యొక్క వ్యవహారము, జ్ఞానం, ప్రేమ, దయ, సరళత మొదలైనవి అన్ని గుణాలు అటువంటి శిష్యునిలో దిగిపోతాయి మరియు శిష్యుడు ఇంక గురువులో ఏ భేదమూ ఉండదు. అందుకే ఓ గురో! ఇప్పుడు హృదయము నుండి ఇదే ప్రార్థన ఉప్పొంగుతోంది –

'దీనబంధు దీనానాథ్, మేరీ ఓర్ హేరియే |

మెరో కోఊ ఔర నా సో టేక్ ఏక్ తేరియే ||

హే దీనబంధు దీనానాథుడా నా వైపుకి చూడండి, మీరు తప్ప నాకు నా అనేవాళ్లు ఎవరూ లేరు, నాకు మీరు తప్ప ఏ ఆధారము లేదు.

******

21. ప్రసన్నతే జీవితము

ప్రసన్నతే జీవితం, ఈ సత్యం మన ఋషులకు బాగా తెలుసు. సంతోషంగా ఉండేందుకు అథర్వవేద మహర్షి ప్రేరేపిస్తూన్న వాణి ఈ విధంగా సూచిస్తోంది.

'విశ్వవహా సుమనా దీదిదీహ' అంటే ఓ మానవులారా! మీరు ఈ ప్రపంచం లో ప్రసన్నచిత్తులై స్వయంగా ప్రకాశవంతులై మరియు ఇతరులను కూడా ప్రకాశింపజేయండి. ప్రసన్నత యొక్క అభావము మానసిక క్షేత్రములో ఒకరకమైన నీరసాన్ని సృష్టించి ఒక వ్యక్తిని నిరాశమయుడు మరియు అకర్మ ణ్యుడు (ఉదాసీనుడుగా) చేస్తుంది. అందుకే మళ్లీ అంటారు - **'మా నిష్ఠ: పరాంమనా'** అంటే ఈ ప్రపంచంలో దిగులుపడిన మనస్సుతో (నిరాశతో) జీవిం చవద్దు. **'విశ్వదానీం సుమనసః స్యామ'** - ఈ లోకంలో మనము, పుష్పాలలా ఆనందంగా వికసిస్తూ ఉండాలి. నిజానికి, చిరునవ్వుతో ఉండడము , సంతోషంగా ఉండడం మరియు నవ్వడం అనేది మానవులకు మాత్రమే లభించిన ఒక వరం. భగవంతుడు ఈ గుణాన్ని ఏ ఇతర ప్రాణులకు ఇవ్వలేదు. నృత్యం చేస్తూ, పాడుతూ, నవ్వుతూఉన్న వాళ్ళు భగవంతుడిని సులభంగా పొందుతారు. చైతన్య మహాప్రభు వేరే ఏ ధ్యానం చేయలేదు, అతను నృత్యం చేస్తూ మరియు పాడుతూ నేరుగా భగవంతునిలోకి ప్రవేశించాడు. ఏమి చెప్ప బడిందంటే ఒక భక్తుడు తన మనోవికారాలను అన్నింటినీ భగవంతుని ముందు త్యజించి, తమ ఆత్మస్వరూపాన్ని భగవంతునిలో విలీనం చేస్తే, అతను వెంటనే భగవంతుని అనుభూతిని పొందుతాడు. ఆధునిక వైద్య శాస్త్రం కూడా నవ్వడం యొక్క

ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ప్రారంభించింది. నిజానికి, భక్తి అనేది రసమయమైనది, అందుకే దాని వ్యక్తీకరణంలో ఆనందం ఉంటుంది. భక్తి మాట్లాడదు, పాడుతుంది. ఇందులో ఆలోచన లేదు, ప్రసన్నత ఉంది, నృత్యం ఉంది. దాదాపు ప్రపంచంలోని భక్తులందరూ నృత్యం మరియు పాటల(భజనల) ద్వారా తమ భక్తిని వ్యక్తీకరించారు. గీతం మరియు నృత్యం యొక్క అర్థం ఏమిటంటే, భక్తి అనేది తర్కానికీ సంబంధించినది కాదు, ఆలోచనలకూ కాదు, హృదయానికి మరియు ప్రేమకు సంబంధించినది. సంత్ జ్ఞానేశ్వర్ జీ మహారాజ్ వాణిలో - మనం మనల్నే కోల్పోయాము–ఇలా అనుకోవాలి మిమ్మల్నేమీరు వెతుకుతూ ఉండండి మరియు మీకు మీరే దొరికిపోయారని అనుకుంటూ తమకుతాము ప్రసన్నచిత్తులమని, ఆనందితులమని భావించండి. ఉప్పు తన ఉప్పతనం యొక్క అహంకారాన్ని వదులుకుని, సముద్రములో కలిసిపోయి, మహాసముద్రము అవుతుంది, వాస్తవానికి ఈ ఆత్మ, ఆనందం యొక్క రూపమే 'సుఖమస్యాత్మనో రూపం'.

ఆచార్య చాణక్యుడు తన శిష్యులతో అన్నారు – మీరు డబ్బు సంపాదించి నా, సంపాదించకపోయినా, ఇంట్లో సుఖ- శాంతి మరియు ప్రసన్నతను తప్పక తీసుకురండి. అదే ఇల్లు అనిపించుకుంటుంది ఎక్కడైతే ఆనందం యొక్క వాతావరణము ఉంటుందో, ఇంటిని చక్క పెట్టుకోడం మన కర్తవ్యం. పరమ సమర్థ గురు మహారాజ్' జ్ఞానపథము యొక్క పది ఆలోకాలలో (ప్రకాశ స్తంభాలలో) ఇలా వ్రాశారు - 'మీ జీవితంలో ఆంతరిక ప్రసన్నత తెచ్చుకోండి. ఇది గొప్ప దైవిక

గుణము'. అనుభవజ్ఞులైన సంత్ మహాత్ములు మరియు ఆధ్యాత్మిక వేత్తల ద్వారా సంతోషాన్ని జీవితం యొక్క శృంగారము మరియు మధుర బావభూమిపై వికసించిన సువాసనగల పుష్పము మరియు వివేకానికి ప్రతీకగా (చిహ్నంగా) ఒప్పుకోబడింది. ప్రసన్నతను పొందేందుకు, ఒక వ్యక్తికి ఏ అనుష్ఠానము చేసే అవసరము లేదు మరియు ఏ విశేషజ్ఞుడి అవసరమూ లేదు. ప్రసన్నత ఒక మనోవృత్తి (వైఖరి) ప్రతిరోజూ దీని అభ్యాసము ద్వారా మనస్సులోపల దాగి ఉన్న దిగులు, నిరాశ వలన ఉద్భవించిన మనోవికారాలు తొలగిపోతాయి, వాస్తవములో ప్రసన్నత, అయస్కాంత శక్తితో కూడిన ఒక విశేషమైన గుణము ఏదైతే మరొకరి స్నేహము మరియు సహయోగముతో తమ వైపుకి సహజంగానే కలిగించడంలో సహాయబడుతుంది. ఏ వ్యక్తికైనా ప్రసన్నతగా ఉండాలంటే ఒక ఆటగాడి లాంటి జీవన శైలిని స్వంతం చేసుకోవాల్సి ఉంటుంది. మనిషి యొక్క జీవితములో విజయం- వైఫల్యం, లాభ-నష్టాలు, సుఖ-దు:ఖాలు చింతన యొక్క విషయము కాకుండా తమ లక్ష్యముపై అర్జునుడిలాంటి దృష్టి ఉండాలి. మనస్సు యొక్క ప్రసన్నత యొక్క సంబంధం వ్యక్తి యొక్క ఆలోచనల పై ఆధారబడి ఉంటుంది. ప్రసన్నచిత్తుడైన వ్యక్తి అనుకూల-ప్రతికూల పరిస్థితులలోనూ సమభావముతో వ్యవహరిస్తూ తమ లక్ష్యాన్ని తప్పక పొందేస్తాడు. భగవంతుడు శ్రీకృష్ణుడి వాణి ఈ విధముగా ఉంద--

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి ।

సమః సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ ।। గీత 18/54 ।

పరబ్రహ్మతో ఏకీభావ స్థితిలో ఉన్న వ్యక్తి మానసికంగా ప్రశాంతచిత్తముతో ఉంటాడు, దేనికీ శోకింపడు, దేనినీ కాంక్షింపడు. సర్వ భూతముల పట్ల సమత్వ భావముతో ఉంటూ, అటువంటి యోగి నా పరాభక్తిని పొందును. సచ్చిదానంద బ్రహ్మ లో ఏకాకీ భావముతో స్థిరబడిన సంతోషపూరితమైన మనస్సు ఉన్నవారు ఎవరికోసము బాధ పడరు, ఎవరి పై ఆకాంక్ష పెట్టుకోరు. ఇలాంటి సమస్త ప్రాణులపై సమభావములో ఉన్న యోగి నా పరా భక్తిని పొందుతాడు.

ఆదర్శవాణి కి నాలుగు సూత్రాలు ఉన్నాయి – మితభాషిత, మృదుభాషిత, సత్యభాషిత మరియు విచారభాషిత. ఆధ్యాత్మిక సాధనలో వాక్కు సంయమ ము అవసరం. వాస్తవములో వాచాలత్వము పతనానికి కారణమవుతుంది మరియు మౌనము ఉత్థానానికి (ఉన్నతికి) కారణము అవుతుంది మరియు బహిరంగంగా మాట్లాడడంవల్ల, (స్వరం ఉండటం వల్ల) చీలమండకు స్థానం కాళ్ళల్లో లభిస్తుంది మరియు నిశ్శబ్దం కారణంగా హారాన్ని కంఠములో ధరిస్తారు. మృదువుగా మాట్లాడే వారిని అందరూ ఇష్టపడతారు. మధురమైన మాటలతో శత్రువులు కూడా మిత్రులవుతారు. అందుకే అనబడినది -వాణిని వీణలా మార్చేసుకుంటే అడి వినే హృదయాన్ని గిలిగింతలు పెట్టేస్తుంది. అదే సమయంలో గమనిస్తూ ఉండాలి మన వాణి బాణాలలాగా పనిచేయడము లేదు కదా? బాణపు గాయం కొంత కాలం తర్వాత మానుతుంది కానీ మాటల గాయం ఎప్పటికీ మానదు.

'వ్యాస్ జీ మహారాజ్ వాణిలో – వాణిలో ఎలాంటి ప్రభావము తీసుకురావాలంటే అది హృదయాలలోకి దిగుతూ వెళ్లిపోవాలి లేకపోతే మౌనాన్ని పాటించాలి. సంత్

వినోబాజీ వ్రాశారు – 'శబ్దము బ్రహ్మ మరియు వాణి శక్తి, వీటి దురుపయోగము ఎప్పటికీ కాకూడదు, దీని గురించి మనము ఎప్పుడూ గుర్తుంచుకోవాలి., పరమ భాగవత్ పండిత్ జీ మహరాజ్ వ్రాశారు- 'అందరితో మధురంగా మాట్లాడటము మరియు అందరి మంచి కోరడమే అధ్యాత్మము. అధ్యాత్మ జ్ఞానముతో ముఖ వర్చస్సు మారిపోదు కానీ మనిషి యొక్క స్వభావము మరియు జీవన శైలి మారిపోతుంది. పరమేశ్వరుడు శాంత స్వరూపుడు మరియు వారిలో జీవము, ఆనందము ఉంది. దేనివలనైతే సాధకుడికి శాంతి కలుగుతుందో వారు ఎప్పటికీ ప్రసన్నచిత్తులుగా ఉంటారు, వారు నిశ్చింతగా మరియు నిర్భయముగా ఉండగలుగుతారు. ఇదే కదా అధ్యాత్మ జ్ఞానము యొక్క రహస్యము'. ప్రసన్నచిత్తులయిన మనుషులకు ఎక్కువ ఆయువు దొరుకుతుంది. నవ్వు మనస్సులో ఉన్న గ్రంథులను విప్పేస్తుంది, అది మన ఒకరి మనస్సుదే కాదు అందరి మనస్సుల గ్రంథులను విప్పేస్తుంది. ప్రసన్నత పరమాత్ముడి ద్వారా మనిషికి ఇవ్వబడిన ఉపహారాలలోంచి సర్వశ్రేష్ఠమైన వరము కావడము వలన అన్ని సద్గుణాలకు జననీ అనిపించుకుంటుంది. ప్రసన్నత వ్యక్తి యొక్క అంత:కరణాన్ని మృదువుగా మరియు కపటరహితమైన ఒక మూక అభివ్యక్తి (నిశ్శబ్దంగా వ్యక్తపరచదము). మనిషి యొక్క సంఘర్షణపూర్ణ జీవితము యొక్క దారిపై అసఫలతను సఫలతగా మార్చే అద్భుతమైన క్షమత తో పరిపూర్ణమై ఉంటుంది . ప్రసన్నత వ్యక్తి యొక్క ఒక దైవీ గుణము, ప్రసన్నచిత్తుడైన వ్యక్తి పరిస్థితులతో సంఘర్షణ చేస్తూ తమ లక్ష్యానికి తప్పక చేరతాడు. ఆధ్యాత్మికవేత్తలు ఏమన్నారంటే ప్రసన్నత జీవితం యొక్క శృంగారము.

ప్రసన్నత అయస్కాంత శక్తితో కూడిన ఒక విశిష్టమైన గుణము ఏదైతే అందరినీ తమ వైపుకి ఆకర్షిస్తూ మరొకరి స్నేహాన్ని మరి యు సహాయోగాన్ని పొందడానికి సమర్థులు అయిపోతారో. వాస్తవములో ప్రసన్నత ఒక వస్త్రములాంటిది ఏదైతే ప్రతి సభలోనూ, ప్రతి సమాజములోనూ ప్రతి ఋతువులో నూ ధరించబడుతుందో. ఇలాంటి ప్రసన్నచిత్తులయిన వారిని చూసి మరొకరు కూడా ప్రసన్నచిత్తులవుతారు .

ప్రపంచం మారదగినది, అశాశ్వతమైనది. ఇక్కడ దుఃఖం లేదా సంతోషం శాశ్వతం కాదు, కానీ ఎలాగ అనిపిస్తుంది అంటే జీవితం అనేది దు:ఖాల శృంఖలతో పరిపూ ర్ణమైన ఒక నాటకము ఎందులోనైతే సుఖం యొక్క ఘటన కొద్ది క్షణాలు మాత్రమే ఉంటుందో. చాలావరకు మనుష్యుల జీవితం దు:ఖాలు , కష్టాలు, చింతలతో పోరాడ బడుతూనే గడిచి పోతుంది. ఒక దాని తరువాత ఒకటి నిరంతరంగా వచ్చే సమస్యల ను ఎదుర్కొంటూ-ఎదుర్కొంటూ ఉండవలసి వస్తుంది . జీవితంలో ఎప్పుడూ శాంతి, భద్రత మరియు సంతోషాన్ని అనుభవించ లేకపోతారు. ఏడుపు వల్ల ఈ సమస్యలు ఇంకా పెరుగుతూనే ఉంటాయని ఓ తత్వవేత్త రాశారు.

“ When you weep your troubles heep

When you smile your troubles reconciled

When you laugh your troubles are off ”

"మీరు ఏడ్చినప్పుడు మీ కష్టాలు కుప్పలుగా ఉంటాయి. మీరు చిరు నవ్వు నవ్వి నప్పుడు మీ కష్టాలు రాజీపడతాయి. మీరు మనసారా నవ్వినప్పుడు మీ కష్టాలు తీరిపోతాయి."

సారాంశం ఏమిటంటే, జీవితాన్ని నవ్వుతూ-నవ్వుతూ జీవించడం నేర్చుకోండి. పరమ సమర్థ గురు మహారాజ్ యొక్క అమోఘ వాణిని చూడండి - 'మీరు ఏ వస్తువునైతే కోరుకుంటున్నారో , మీరు ఏ ఆనంద సాగరములోనైతే మునిగి తేలాల నుకుంటున్నారో , ఆ సముద్రము మీ నలువైపులా మీ లోపల, బయట, ,అలలుగా విస్తరిస్తోంది. మీరు దానిని గమనించడము లేదు. మీరైతే మరొక వైపుకి చూస్తారు, మీరు దేనిని చూస్తారో అదే కనిపిస్తుంది. మీ దృష్టిని ఇక్కడ నుండి తీసివేసి మరొకపక్కకు పెట్టండి, పని అయిపోయినట్లే. చేయవలసింది ఇంతే, ఇది తప్ప ఏ జపం, తపస్సు చేసే అవసరం లేదు. ఈ ఉపాయము వారిని తెలుసుకోడానికి, సుఖము యొక్క ధామానికి మనల్ని చేర్చడానికి మార్గం. ఒక శాయర్ యొక్క వాణి ఈ వైపుకి సూచిస్తోంది-

జినకీ ఆంఖేస్ నహీస్ ఉనకే లిఏ రాజ్ ఖఫీ |

ఆంఖ్ వాలోస్ కే లియే సబమే అయాస్ రహతా హై ||

తాత్పర్యము – కళ్లు లేనివారికి అంతా రహస్యమే , కళ్ళు ఉన్నవారికి అందరిలోనూ అది కనిపిస్తుంది.

చిరునవ్వు సంతోషాల గని, ఇలాంటి చిరునవ్వు సంత్ మహాత్ముల ముఖ మండలం పై వెలుగుతూనే ఉంటుంది. ఇలాంటి మనుషులు ఆనందపు యొక్క బుగ్గ (fountain). అటువంటి గొప్ప సాధువులు అనుకూలమైన మరియు ప్రతికూలమైన పరిస్థితులలో సమానత్వంతో జీవిస్తూ, సంతోషంగా ఉంటారు. నిజానికి పరమేశ్వరుడు

ఎవరిపై ప్రసన్నచిత్తులయి ఉంటాడో వారికి నది లాంటి దానశీలత, సూర్యుడి లాంటి ఉదారత, భూమివంటి సహనశీలత ప్రసాదిస్తారో, వారే సంత్ మహాత్ములు.

పర్ ఉపకార్ వచస్ మస్ కాయా | సంత్ సహజ్ సుభాఉ ఖగరాయా ||

తాత్పర్యము- ఓ పక్షుల రాజా! (గరుడా!) వచనాలతో, మనస్సుతో, శరీరముతో పరోపకారము చేయటమే సంత్ మహాత్ముల సహజమైన స్వభావము.

శివుని లలాటముపై ఉన్న చంద్రుడు మరియు వారి జటాజూటం నుండి గంగ ప్రవహించడము దేనిని సూచిస్తుందంటే అది మన మనస్సు మన మెదడుని చంద్రుడిలాగ చల్లగా మరియు సంతోషంగా ఉంచాలని. అప్పుడే మనలో గొప్ప ఆలోచనల గంగ ప్రవహించడం సాధ్యమవుతుంది. ఒక పాశ్చాత్య తత్వవేత్త ఇలా అంటారు - కొంచెం ఇంగితజ్ఞానం, కొంచెం సహనం, కొంచెం శిష్టాచారము, హాస్యం, మీ దగ్గర ఉంటే మీకు తెలియదు ఈ గ్రహము మీద మీరు మిమ్మల్ని ఎంత సుఖ పెట్టుకోగలరో.'

హే గురో ! మా అంతరాలలో కూడా ఇలాంటి స్థితి రాగలిగితే ఎంత బాగుండేది, మిమ్మల్ని అదే కోరుకుంటున్నాము. దాని కోసమే చేతులు జోడించి ప్రార్థిస్తున్నాము. మా పై కృప కలిగించండి.

******

22.వినమ్రతే అధ్యాత్మము

మానవ జీవితంలో 'కర్మ' మహత్తరమైనది, కర్మలు చేయడం మరియు క్రియలు చేస్తూ ఉండే ప్రవృత్తి మనిషిలో సహజంగానే ఉంటుంది. క్రియ జరుగుతూ ఉండడము కూడా సృష్టి యొక్క సహజమైన నియమం. ఖచ్చితంగా ఒక్క క్షణం కూడా పని చేయకుండా ఏ మానవుడు జీవించలేడు. భగవంతుడు స్వయంగా ఇలా చెప్పారు- కర్మ చేయకుండా ఉంటే జ్ఞానము లభించదు, కేవలం త్యాగం చేయడం వల్ల కూడా మనిషి సిద్ధిని పొందలేడు. కర్తవ్య పూరితమైన కర్మలు చేయకుండా జ్ఞానాన్ని పొందడము అసంభవము. మానసిక మరియు శారీరక కర్మలు లేకుండా జ్ఞానాన్ని పొందడము అసాధ్యం, చింతన-మననం కూడా మానసిక కర్మలే. సన్యాసి కూడా కర్మ హీనుడు అయి (పనిలేనివ్యక్తి) ఉండడు, వాస్తవానికి అతనుని:స్వార్థమైన కర్మద్వారా తనను తాను శ్రీ భగవంతుడి శరణులో అర్పించుకున్నట్లే. నిజానికి కర్మయొక్క గతి చాలా లోతైనది. మానవుడి ద్వారా కర్మ చెయ్యవలసి వచ్చినప్పుడు దానిని ఎలా చేయాలి? ఋగ్వేద ఋషులు కర్మ చేసే విధానాన్ని ఇలా చెప్పారు-...

సంగచ్ఛధ్వం సంవదధ్వం సం వొ మనాంసి జానతామ్ |

దేవాభాగం యథాపూర్వే సంజానానా ఉపాసతే ||

ఋగ్వేద 10/191/3

మనమందరము కలసి నడవాలి, ప్రేమపూర్వకముగా కలిసి వార్తాలాపము చెయ్యాలి. మన మనస్సు శాంత భావముతో ఆలోచనలలో లీనమై ఉండాలి. ఎలాగైతే మన విద్వాంసులు పూర్వజులు తమ-తమ భాగములో వచ్చే సంపదను కలిసి ఆలోచించి పరస్పర సహమతితో మరియు సమత యొక్క ఆధారముపై ప్రసాద రూపములో గ్రహించేవారో, అదే విధముగా మనము కూడా మతైక్యములోకి వచ్చి మన-మన అంశాన్ని స్వీకరించాలి. ఎవరు ఎన్ని ఏళ్ళు జీవించారు దీని పరిగణన చెయ్యకుండా మహత్వపూర్ణం అయినది ఏమిటంటే ఎవరు ఎలాంటి జీవితాన్ని జీవించారు అని. ఈ ప్రపంచమైతే భగవం తుడి చేతన యొక్క విస్తారము, ఈ అనుభవాన్ని ఎవరైతే అనుభవించారో వారే భక్తులు. పరమ్ భాగవత్ పండిత్ జీ మహరాజ్ యొక్క వాణి లో – జీవితాన్ని జీవించే కళ, జ్ఞానము నేర్పుతుంది మరియు ఆ జ్ఞానాన్ని ఇచ్చేవారు గురువు. శేఖ్ సాదీ లాంటి సూఫీ సంత్ యొక్క వాణి లో –పేదవాడి లాంటి వినమ్రుడైన ధనవంతుడు మరియు ధనవంతుడి లాంటి ఉదారత ఉన్నపేదవాడు ఈశ్వరుడి కృపాపాత్రులు అవుతారు. ఖలీల్ జిబ్రాన్ ఇలా వ్రాశారు-'ఈ శరీరం ఆత్మయొక్క సితార్ (వాద్య యంత్రము). మీరు ఈ వాద్య యంత్రముతో మధురమైన స్వరా న్ని ఝంకారము చేస్తారో లేక స్వరహీనమైన ధ్వనిని వాయిస్తారో అది మీ చేతులలో ఉన్నది.' వాస్తవికత ఏమిటంటే, మధుర స్వరాలు అప్పుడే ఝంకృతం అవుతాయి ఎప్పుడైతే అంతరాలు మాధుర్యముతో ఓతప్రోతం అయి ఉంటాయెు. అంతరాలలో చేదు నిండి ఉంటే, మీ వాణిలో మాధుర్యము ఎక్కడ

నుండి వస్తుంది? మన పరిస్థితి అయితే ఇలాగే ఉంది, చూపించడానికి అయితే చాలా ఉంది.

మస్ మలీస్ తన సుందర్ కైసే , విష రస భరా కనక ఘట జైసే .

తాత్పర్యము- విషంతో నిండిన కనక ఘటము లాగ, మనసు మాలిన్యముగా ఉన్నప్పుడు శరీరం ఎలా అందంగా ఉంటుంది? మనిషి తన జీవితంలో సద్గుణాలను అలవరచుకోవాలి మరియు, ఎల్లప్పుడూ కృత్రిమ జీవితముతో జా గ్రత పడాలి. మీ జీవితము ఎంత కృత్రిమంగా, అసహజముగా ఉంటుందో, మీరు అంతే అశాంతిగా ఉంటారు. మీరు ఎంత సూటిగా, నిజాయితీగా మరియు వినయపూర్వకంగా ఉంటారో, అంతే ఎక్కువగా మీరు శాంతి మరియు ఆనందా న్ని పొందుతారు. ఆవశ్యకతలను తగ్గించుకోండి, కోరికల వేగాన్ని ఆపండి, ఇలా చేస్తే మీరు ముందుకి సాగిపోతారు. అభిమానాన్ని(అహాన్ని) వినమ్రతతో గెలవండి మీకు అభివృద్ధి కలుగుతుంది. పరిస్థితులు ఎలాగ ఉన్నాసరే వాటితో సర్దుకుపోతూ, ఆవశ్యకతలను తగ్గించుకుంటూ వెళ్ళాలి. క్షమించడము అనే గుణము మనిషిని ఎక్కడి నుండి ఎక్కడికో చేర్చేస్తుంది.- ఛల్-కపట్, ఈర్ష్య, ఘ్రుణ ఆది అవగుణాలు జీవితాన్ని అసహ్యకరమైనవిగా చేసేస్తాయి. మనస్సు ను వీటితో దూరం పెట్టాలి అప్పుడే ఆ పరమాత్ముడు లేక గురువు ప్రసన్న చిత్తులవుతారు.: **'నిర్మల మన జన సో మోహి పావా |**

మోహి కపట ఛల ఛిద్ర న భావా||'

శేఖ్ ఫరీద్ లాంటి సూఫీ సంత్ మహాత్ములు వ్రాశారు-' ప్రతి మనిషి యొక్క మనస్సు ఒక మాణిక్యము లాంటిది దానిని దు:ఖపరచడము ఏ విధముగానూ మంచిది కాదు. మీరు ఆ ప్రియతముడి ప్రేమికుడు అయితే మీరు ఎవరి హృద యాన్ని హింసపెట్టవద్దు.'

వ్యవహారము–'వ్యవహారమే పరమార్థము యొక్క ప్రమాణము', అని గుర్తింప బడినది ఇది గుర్తింప బడటమే కాదు ఇది అక్షరాలా సత్యము. కాళిదాసు వంటి మహాకవి వ్రాశారు-'మేఘాలతో ఏ శిక్షణ దొరుకుతుందంటే ఏ వస్తువునైనా ఇవ్వడం కోసమే అని గ్రహించు' సంత్ మహాత్ముల జీవితములో ఏ వ్యవహార ము అయితే చూడడానికి దొరుకుతుందో దానిని మన మనస్సుల్లోకి అలవ రచుకోవాలి మరియు ఆ వ్యవహారమే మనము అందరితోనూ చెయ్యాలి. ప్రపంచము అయితే నూతిలోంచి వచ్చే ధ్వని లాంటిది, ఎలాంటి శబ్దము మనము మన నోటినుండి బయటకు వస్తుందో అలాంటి ప్రతిధ్వనే మనకు విని పిస్తుంది. అందుకే చాలా జాగ్రత్తగా మరియు ఆలోచించి మాట్లాడాలి.

వాణీ తో అనమోల్ హై జో కోఈ జానే బోల్ |

హృదయ తరాజూ తోలకే ఫిర్ ముఖ బాహిర్ ఖోల్ ||

తాత్పర్యము --ఎవరికైతే మాట్లాడడము వచ్చునో వారి కొరకు వాణి అమూల్య మైనది. మాటలను మీ హృదయరూపమైన తరాజులో తూచి అప్పుడు నోటినుంచి బయటకు పలకండి.

మనలో ఉన్న వినయాన్ని మరియు ప్రసన్నతను వ్యక్తీకరించడానికి వాణి ఒక మాధ్యమము. వేద్ వ్యాస్ జీ మహారాజ్ ఒక ఉపాయం చెప్పారు - ' మీ వాణిలో సానుకూల ప్రభావాన్ని సృష్టించుకోండి, అది హృదయాలలోకి చేరుతూ ఉండి పోవాలి, లేకపోతే మౌనంగా ఉండండి.'అందుకోసం మీ వాణిని వీణలాగ తయారు చెయ్యండి అది శ్రోతల హృదయాలను గిలిగింతలు పెట్టేలాగ ఉండాలి, అదే సమయంలో మన వాణి బాణాలలాగ మారకుండా చూసుకోవాలి. అంధుల (నేత్రహీనుల) కు అంధులే పుడతారు' అనే రాణి ద్రౌపది మాటే మహాభారతానికి కారణం అయింది. వాణి స్వంతవాళ్లను బయటి వాళ్లలాగా మరియు బయట వాళ్లను స్వంత వాళ్ళల్లా మార్చేస్తుంది. సంత్ మహాత్ముల సమక్షమున చేరిన ప్రతి వ్యక్తి వారి స్వంతం అయిపోతారు. సంత్ మహాత్ములు కటువుగా ఉన్న మాటలు వింటారు, కానీ వారు తీయగా మాట్లాడుతారు, పరమ భాగవత్ పండిత్ జీ మహారాజ్ వాణి లో – 'మన వ్యవహారము ఎలా ఉండాలంటే 'ప్రజలు మనని తల్చుకోవాలి, మన వెనకాల ఒక సుగంధాన్ని వదలిపెట్టాలి, అందరితోనూ మధురముగా మాట్లాడాలి. మనుషులు ధనాన్నిమర్చిపోగలరు, వస్తువులను మర్చిపోగలరు కానీ మీ మధుర వాణిని ఎప్పటికీ మర్చిపోలేరు .....వాణిలో మాధుర్యము, అందరి క్షేమము యొక్క భావము అప్పుడే రాగలుగుతుంది ఎప్పుడైతే మానవ మనస్సు అహంకార రహితము మరియు వివేకపూర్ణముగా ఉంటుందో. ఇందుకే కబీర్ దాస్ జీ అన్నారు -

ఐసీ బానీ బోలియే మన కా ఆపా ఖోయ, |

ఔరస్ కో శీతల కరై ఆపుహిస్ సీతల హోయ్||

ఒక జిజ్ఞాసుడు ఒక మహాత్ముడిని ఇలా అడిగాడు – జీవితములో నమ్రత ఎప్పుడు వస్తుంది? జవాబు ఏమిటంటే మిమ్మల్ని మీరు తెలుసుకున్నప్పుడు అని. న్యూటన్ వంటి మహా వైజ్ఞానికుడిని ఎవరో అడిగారు –'మీరు గొప్ప గణిత శాస్త్రజ్ఞులు, మీకు చాలా జ్ఞానము ఉంది అని . వారి జవాబు – జ్ఞానము ఒక విశాలమైన సముద్రములాగ వ్యాపించి ఉంది, అందులో ఎన్ని బిందువులు ఉండి ఉంటాయి? దానికి ఏ లెక్కాలేదు. ప్రతి బిందువుని సింధు అనుకుంటే, ఆ బిందు రూపమైన సింధు లోంచి ఒక చుక్క తీసుకుంటే, ఆ బిందువు అంత జ్ఞానము కూడా నాలో లేదు.' ఇది ఆ మహాపురుషుడి నిరహంకారిత (అహంకారం లేకపోవడము) మరియు నమ్రత. రామచరిత్ మానస్ లో కూడా ఇలాంటిదే చక్కటి ప్రసంగము వచ్చింది, ఎప్పుడైతే హనుమాన్ జీ సీతమ్మతల్లి యొక్క కుశల క్షేమము, లంక నుండి తిరిగి వచ్చి భగవంతుడు-రాముడికి వినిపించారో. భగవంతుడు ఆ వార్త వినగానే అత్యంత ఆర్ద్రచిత్తులై హనుమంతుడితో అతి నమ్రతాపూర్వకమైన వాణిలో ఇలా అన్నారు –

సును కపి తోహి సమాస్ ఉపకారీ, నహీస్ కోఊ సుర్ నర్ ముని తను ధారీ |

ప్రతి ఉపకార్ కరోస్ కా తోరా, సనముఖ్ హోఇ న సకత మన మోరా ||

సును సుత తోహి ఉరిన మైస్ నాహీస్ , దేఖేఉ కరి విచార మన మాహీస్|

పుని పుని కపిహి చితవ సుర్ త్రాతా , లోచస్ నీర్ పులక్ అతి గాతా ||

తాత్పర్యము– ఓ హనుమంతుడా! విను; మీ లాగ నా కోసం ఉపకారము చేసే దేవత, మనిషి లేక ముని ఏ శరీరధారి లేరు. నేను మీకు ప్రత్యుపకారము ఏమి చేస్తాను? నా మనస్సు కూడా మిమ్మల్ని ఎదురుకోలేదు. ఓ సుతుడా! విను; నేను మనస్సులో చాలా ఆలోచించి చూశాను నేను మీ ఋణము నుండి ముక్తి పొందలేను. దేవతల రక్షకుడు రాముడు అస్తమానూ హనుమంతుడి వైపుకి చూస్తూ ఉన్నారు. కళ్ళల్లో ప్రేమాశ్రువులు నిండిపోయాయి మరియు శరీరము అతిగా పులకరించింది. భగవంతుని హత్తుకునే మాటలు విని, కన్నీటితో నిండిన ఆయన ముఖాన్ని చూస్తూ హనుమంతుడు పరమానంద భరితుడై భగవంతుని పాదాలకు అతుక్కుపోయారు. భగవంతుడు భక్తుడిని పైకి లేవతీద్దామనుకుంటారు కానీ అతను లేవడు, అప్పుడు భగవంతుడు తన వరద హస్తాన్ని అతని తలపై ఉంచి ఆశీర్వదిస్తాడు. ఇంత అద్భుతమైన సన్నివేశాన్ని చూసినప్పుడు భగవంతుడు శంకరుడు ఆ ప్రేమలో నిమగ్నం అవడం వలన కథ ఆగిపోతుంది. కొంత సమయం తరువాత భావ సమాధి ముగింపుతో, హనుమంతుడు స్వయంగా తమ మనోదశను అతి వినమ్రతగా ఒప్పించారు, అది ఏమిటంటే ఏది సాధ్యమైందో, అదంతా మీ మహిమ వల్లనే జరిగిందని నివేదించారు

సాఖామృగ కై బడి మనుసాఈ, సాఖా తేం సాఖా పర జాఈ ||

నాఘి సింధు హాటకపుర్ జారా, నిశిచర్ గస్ బధి బిపిస్ ఉజారా ||

సో సబ్ తవ ప్రతాప్ రఘురాయఈ, నాథ్ న కఛు మొరి ప్రభుతాఈ ||

తాత్పర్యము – వానరుడిది ఇంతే పురుషార్థము అది ఏమిటంటే చెట్టు యొక్క ఒక కొమ్మ నుండి మరొక కొమ్మ పై వెళ్ళి పోతుంది. నేనైతే సముద్రాన్నిదాటి, బంగారు నగరాన్ని కాల్చి మరియు రాక్షస గణాన్ని చంపి అశోక వాటికను విధ్వంసించాను. ఓ రఘురామా! ఇదంతా మీ యొక్క ప్రతాపమే. ఓ నాథా! ఇందులో నా ప్రతాపము (గొప్పతనము) ఏమీ లేదు.

ఈ సమస్త సజీవ సృష్టిలో, వాక్కు అనేది మానవులకు దేవుడు ఇచ్చిన అద్వితీయ బహుమతి. భక్తునికి, వాక్కు ఊర్జాసిద్ధి (వాక్కు శక్తి) మరియు తమ గమ్యాన్ని చేరుకోవడానికి నిచ్చెనలాగ సహాయపడుతుంది. భక్తుని నోటి నుండి ఎటువంటి ఉద్దేశ్యం లేకుండా ఎటువంటి మాటా రాదు, అయితే ప్రాపంచిక వ్యక్తులకు, మాటలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే. ప్రాపంచిక మనుషులు వాణి యొక్క గౌరవాన్ని మరియు మహిమను (వైభవాన్ని) గురించి, పూర్తిగా అపరిచితులలాగానే ఉంటారు మరియు దానిని దుర్వినియోగం చేస్తూ ఉంటారు. భక్తుని హృదయం భగవంతుని ప్రేమరసముతో నిండి ఉంటుంది, అందుకే భక్తుని వాక్కు కూడా ఆ రసంలో తడిసిపోయి, మునిగి పోయి ఉంటుంది. భక్తుడి ప్రేమతో కూడిన మాటలను విని భగవంతుడు

సంతోషిస్తాడు. పూజలు, జపం-తపం, అర్చన ఏ సాధన చేసినా, ఆ భగవంతు నితో సంబంధాన్ని ఏర్పరచుకోవడం, తన ఆలోచనలను వ్యక్త పరచడం, తన మనోభావాలను ఆయనకు తెలియజేయడం కొరకే. ఈ సంభాషణ ప్రేమపూర్వ కంగా ఉంటే గనక, దాని మాటే ప్రత్యేకంగా ఉంటుంది మరియు దాని కారణంగా వారు ద్రవించిపోతారు. నావికుడు యొక్క వాణి ఏ విద్వత్తపూర్ణ మైనది లేదా శాస్త్ర యుక్తమైనదై ఉండి ఉంటుంది? దేనినైతే విని రాముడు సంతోషించాడో- నావికుడు కృతార్థుడు అయ్యాడు.

సుని కెవట్ కే బైన ప్రేమ లపెటే అటపటే,విహాసే కరుణాఎస్ చితయి జానకి లఖస్ తన|

తాత్పర్యము --ఆ నావికుడి 'ప్రేమతో చుట్టబడిన వింతగా ఉన్న వాణిని విని శ్రీరామ చంద్రుడు, జానకీ మరియు లక్ష్మణుడి వైపుకి చూసి చిరునవ్వు నవ్వేరు.

ప్రేమతో చుట్టబడిన ఇటువంటి వింతగా ఉన్న మాటలు సాధారణ మరియు అమాయక హృదయానికి గుర్తింపు. అథర్వవేదము రచించిన ఋషి యొక్క వాణి దీనినే సూచిస్తున్నాయి-'మీ శరీరాలు సమానత్వం వలన కలుస్తున్నాయి మీ మనస్సులు మరియు ఆలోచనలు ఏకం కావాలి. ఇతరులను మీతో చేర్చు కోవడానికి అనుమతించే ముందు, మీరు మీ మనస్సులో ఉన్న కపటాన్ని మోస పూరితమైన అవగుణాలను తొలగించాలి. స్వచ్ఛమైన హృదయం మాత్రమే సద్భావాలకు జన్మనిస్తుంది.' పరమ సమర్థ గురుదేవ్ యొక్క వాణిలో -- మనిషి ప్రేమించడం నేర్చుకోవాలి, అది ఎలా నేర్చుకోవాలి? అనేది సూచిస్తోంది. –

'పరమాత్ముడు ప్రేమ కోరుతాడు, ప్రేమ యొక్క నాడి మనిషి లోపల అణగబడి ఉంది. 'వారు చెప్పారు - ప్రేమించడం నేర్చుకోండి, నన్ను ప్రేమించండి, మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి మరియు నేను సృష్టించిన ప్రపంచాన్ని ప్రేమించండి. కానీ మనకు మనమే శత్రువులుగా ఉన్నాము. ఈ ప్రేమ యొక్క అభిరుచిని మేల్కొల్పడానికి, ప్రేమ యొక్క ప్రభావాన్ని లోపల మేల్కొల్పడా నికి మనిషిని ఈ ప్రపంచములో పంపించబడినది. స్త్రీ, సంతాన ము, ధనము, వైభవము, కుటుంబము, వంశము ఇత్యాది యొక్క వలలో ఎందుకు చిక్కించాడంటే మనము ప్రేమించడం నేర్చుకుంటామని తరువాత ఈ ప్రేమనే మరొక వైపుకి తిప్పేయ్యాలి, ఇంతే! పని అయిపోయినట్లే, గుర్రము ఏ వేగముతో దక్షిణ దిశకు పరుగు పెడుతూ ఉండేదో ఆ వేగముతోనే ఉత్తర దిక్కుకి పరుగు మొదలు పెట్టేస్తుంది, కళ్ళెం పట్టుకు లాగే అవసరం మనది అంతే...ఎవరికైతే ఈ ప్రపంచములో ఉన్న ప్రాణులతోనే ప్రేమలేదో, పరమాత్ముడి ద్వారా ఇవ్వబడిన వస్తువులతో ప్రేమలేదో ఇలాంటి కఠోర హృదయులకు వంద జన్మలలోనైనా ఈశ్వర దర్శనం కలగదు' . ఇందుకే సాధకుడు గురువును ప్రార్థిస్తాడు –

శ్రీ గురుదేవ్ చరణ రజ్ దీజై, హృదయ కఠోర నయస్ గర్వీలే ఇంకో కోమల కీజై ||

తాత్పర్యము – ఓ గురుదేవా! మీ చరణ ధూళి ఇవ్వండి, నా హృదయము కఠోరమైనది, కళ్లు గర్వముతో కూడినవి, వీటిని మృదువైనవి చెయ్యండి .

దీనికోసమే రెండు చేతులూ జోడించి చేసే ప్రార్థన ఏమిటంటే ఈ వజ్రము కన్నా కఠోరమైన ఈ హృదయము యొక్క కఠోరతను తొలగించండి, దానివలన మా

అందరి హృద యాలు కూడా ఎప్పటికైనా నమ్రత మరియు కోమలతతో నిండిపోవాలి, అందుకు మీ హేతురహితమైన కృప మాత్రమే ఆధారము. ఇదే కదా అధ్యాత్మము.

******